సంపుటము - V
నెం. 3

19, మార్చి, 1997,
బుధవారము,
(శక సం. 1918,
ఫాల్గుణం - 28)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

విషయ సూచిక

| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమం : రైతుల అరెస్టు. రైతులపైన లాఠీచార్జీ, నల్లగొండలో మసీదుపై దుమ్ము పోయుట గురించి వాయిదా తీర్మానముల అనుమతి గురించి | 343 |
| 2. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | 351 |
| 3. | స్వల్ప వ్యవధి ప్రశ్న - వాగ్రూప సమాధానము | 371 |
| 4. | జీరో అవర్ | 378 |
| 5. | సభా సమక్షంలో ఉంచిన పత్రము | 402 |
| 6. | ప్రభుత్వ బిల్లులు : | 403 |
| | 1. 1997, జాతీయ న్యాయశాస్త్ర అధ్యయనం, పరిశోధనల అకాడమి బిల్లు. | |
| | 2. 1997,ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఉద్యోగ (పదవీ విరమణ వయస్సును క్రమబద్ధము చేయు (సవరణ) బిల్లు | |
| | 3. 1997, భారత స్టాంపు (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు | |

(తరువాయి మూడవ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము,
హైదరాబాదునందు ముద్రించబడినది.
1997

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉపసభాపతి | : | శ్రీ ఎన్.మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | | శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | | శ్రీ కర్రా సుబ్బారెడ్డి |
| | | శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ పి. వెంకటేశన్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి. సుబ్బారావు |
| | | శ్రీ ఎస్. డి. కమలాకర్ |
| ఉపకార్యదర్శులు | : | శ్రీ బి.వి. శర్మ |
| | | శ్రీ ఎమ్. హెచ్. కేశవరావు. |
| | | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | | శ్రీ అహమద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనీబాయి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి .వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ షైకూర్ రెహమాన్ అన్సారి |
| | | శ్రీ ఆర్. అంజయ్య |
| | | శ్రీ సయ్యద్ అహమద్ |
| | | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి. కాశిబ్బాబు |
| చీఫ్ రిపోర్టర్ | | శ్రీ వి. లక్ష్మీనారాయణ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

( పదవ సమావేశము : ఇరవై ఆరవ రోజు)

బుధవారము, మార్చి 19, 1997

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో ఉన్నారు)

### సభాకార్యక్రమం

**రైతులు అరెస్ట్, రైతులపై లాఠీ ఛార్జీ, నల్లగొండలో మసీదుపై దుమ్ము పోయుట గురించి ఇచ్చిన వాయిదా తీర్మానములు అనుమతి గురించి.**

( All the Opposition Members were on their legs)

**Mr.Speaker** :- Let me read out. I have received three Adjournment Motions.

The first one is given notice of by Smt. N.Lakshmi Parvathi, Sri Gali Muddu Krishnama Naidu, Sri Gade lingappa. Sri TSL Naicker, Sri Appaiah Dora, Sri P. Indra Reddy, Sri S.Madhusudhana Chary, Sri P. Nageswar Rao and Sri P.Purushothama Rao with regard to arrest of nearly 150 farmers. both men and women, on 16th and registration of cases of attempt to murder for protesting on low voltage problem and to get remunerative prices. They are now in Chanchalguda and Mushirabad Jails. This has been disallowed. If you want to raise it, you can raise it after the Question Hour.

The Second one is given notice of by Sri Khanna Lakshminarayana, Sri Y.S.Vivekananda Reddy, Sri Redya Naik, Sri P. Rajashekaram, Sri K.Rambhupal Reddy, Sri Ch. Raji Reddy, Sri B. Venkateshwara Rao, Sri Rammohan Rao, Sri Gafoor and Sri N. Raghava Raddy with regard to lathi charge on nearly 150- farmers when they demonstrated on the low voltage problem on 18th March, 1997 in Yellareddy of Nizamabad district. It has been disallowed.

The third one is given notice of by Sri Asaduddin Owaisi with regard to throwing of dirt and and attempt to defile a mosque in Nalgonda on 18th by miscreants. If you want to raise the issue, you can raise after the Question Hour.

(Interruption by Congress Members)

**Mr. Speaker :-** I am sorry. Now Question Hour. I won't allow anything now. If you want to say anything, you can raise only after Question Hour. I will permit you to raise only after Question Hour. I don't allow any one at this juncture. Please don't disturb. I can't bear for a long time. Everybody this has become the activity. We have got so many issues to discuss on the floor of the House. This is not the way. Now Question Hour. Minister for Major Irrigation.

(The Minister for Major Irrigation Sri T. Nageshwar Rao tried to read out the answer)

( Repeated interrruptions from the Congress Members)

I don't allow any one during the Question Hour. I am sorry. if you want to raise, i will permit you after the Question Hour After Question Hour I will definetly permit if you want. At this juncture i don't permit. i am sorry. I don't permit. This is Question Hour. I don't permit any one. It is my ruling . I can't bear for a long time. If you really want to raise the issue, you raise it after the Question Hour and i will permit you. Not at this juncture.

(Then Sarvasri Gali Muddukrishnama Naidu, P. Indra Reddy, TSL Naicker, Gade Lingappa and Congress Membes rushed to the podium)

I don' t allow anything I don't allow. Please resume your seats. I can't bear for much time. If you want, you come in another form.

(Interruptions)

There are two alternatives. Please hear me. If you don't hear the Chair, I can't help. Please have patience. There are two alternatives. Please leave the podium. Please hear me. I will tell you two options. I f you want to discuss, you give notice and i will examine it land post it or else I will permit you ater the Question Hour.

(The Members persisted in distrubing the proceedings by standing near the podium)

You cannot occupy the podium. As per the procedure, you are not entitled to occupy the podium. Please resume your seats. After Question Hour you ask anything I will permit. Please resume you seats. I am sorry, everyday I cannot take up this issue. you come in another form or else you

raise it after the Question Hour. At this juncture I don't allow any one. I am very sorry. I don't allow any one at this juncture. If you are really serious. you raise it after the Question Hour but not now.

(While Sri kanna Lakshminarayana and Smt. lakshmi Parvathi tried to speak from their respective seats, the Members at the podium repeatedly interrupted the proceedings)

9.10 ఉ॥ శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్) :- ఇది మొత్తం రాష్ట్రంలో ఉన్న రైతాంగం సమస్య. గౌరవ ముఖ్యమంత్రిగారు ఖచ్చితంగా 9 గంటలు కరంటు ఇస్తామని చెప్పిన తర్వాత పంటలు వేసుకొన్నారు కరంటు రాకపోగా లోవోల్టేజీతో మోటార్లు కాలిపోతున్నాయి. వారు ఆందోళన చేస్తుంటే లాఠీ ఛార్జీచేసి జైళ్ళలో పెడుతున్నారు. ఖమ్మం. వరంగల్ జిల్లాల్లో ఇదేవిధంగా చేస్తున్నారు.

**Mr. Speaker :-** I am sorry. At any cost, I don't allow any one during the Question Hour. If you are serious, you raise it after the Question Hour. If you want to discuss it you come in another form by giving notice. These are the two alternatives available to you. Don't waste the time of the House. I am sorry. Already ten minutes are over. If the House feels that the matter is serious and there is no need for Question Hour. then I will take it up.

**Sri. Kanna Lakshminarayana:** - Suspend the Question Hour.

**Mr. Speaker** : -If the House feels that it should be taken up, then I will take it up. Let me take the opinion of the House. Few Members cannot demand anything they want. I request all the members to resume their seats.

శ్రీ పి. ఇంద్రారెడ్డి ( చెవెళ్ళ) :- లేడీస్ మీద కేసులు పెడుతున్నారు. వారిని లాఠీఛార్జి చేస్తున్నారు.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం) :- ముఖ్యమంత్రిగారిని 9 గంటలుకరంటు ఇవ్వమనండి. వారిపై కేసులు ఎత్తివేస్తామని 3 రోజుల క్రితం చెప్పారు. ఆడవారు 10 రోజుల నుండి జైలులో ఉన్నారు .

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- ఆడవారి మీద కేసులు పెడుతున్నారు అధ్యక్షా.

**Mr. Speaker:** - I request all the Members to resume their seats.

(పోడియం వద్దకు వచ్చిన గౌరవ సభ్యులందరూ తమ స్థానాలకు తిరిగి వెళ్ళారు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు అందరికీ తెలుసు. ఈ సమస్యపై హౌస్‌లో 10 గంటలు డిస్కస్ చేశాము. నేను కూడ దీనిమీదే మూడుర్రోజులు విజిట్‌కు వెళ్ళి వచ్చాను, ఈ రోజు ఉదయం వరంగల్ కలక్టరుతో మాట్లాడాము.

నిజామాబాద్ . మెదక్, నల్గొండ, కరీంనగర్ జిల్లాలలో ఈ సమస్య ఎక్కువగా ఉన్నందున అందరితోమాట్లాడటం జరిగింది. అంతే కాకుండా నేను చాలా సందర్భాలలో మీ అందరికీచెప్పడం జరిగింది. ఈరోజు తెలంగాణా ప్రాంతం రాయలసీమలోని కొన్ని ప్రాంతాలలో అనుకొన్న దానికంటే విపరీతంగా దాదాపు 50 శాతం ఎక్కువ పంట వేశారు. అదిరైతుల తప్పు కాదు. వర్షాలు బాగాపడ్డాయి. కాబట్టి నీటికి ఇబ్బంది ఉండదనే ఉద్దేశ్యంతో రైతులు పంటల వేసుకున్నారు. మనం ఇక్కడ డిస్కస్ చేసిన తరువాత, ఇండస్ట్రీస్‌కు మొత్తం మేజర్ ఇండస్ట్రీస్ గానీ, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కు 100 శాతం కట్ చేసి రైతులకు కరంటు ఇస్తున్నాము. వోల్టేజి పెరిగింది. గత నాలుగయిదు రోజుల నుండి చూస్తే వోల్టేజి పెరిగింది. కొంతమంది ఎం. ఎల్.ఏలు నా దృష్టికి తెచ్చిన విషయాలు కూడ అపరిష్కారం చేస్తాము. కావాలంటే సి. ఇ. ని పంపి అక్కడే కూర్చొబెట్టి పని చేయించుతాము. ప్రస్తుతం ఒక 5 కోట్ల రూపాయలు పెట్టి కావలసిన మెటీరియల్ తెప్పిస్తున్నాము. కావలసిన ట్రాన్స్‌ఫార్మర్లు కూడా తెప్పిస్తున్నాము.ఎంత సాధ్యమయితే అంత వోల్టేజి పెంచి పంటలను కాపాడడానికి ప్రభుత్వం చిత్త శుద్ధితోపనిచేస్తున్నది నిన్న మొన్న పేపర్లో కూడా చూస్తున్నారు. చెర్యాలలో ఒక సంఘటన జరిగింది. దానినికంట్రోల్ చేయగలిగాము ఇందులో కొంతమంది ఎక్స్‌ట్రీమిస్టులు ఎంటర్ అయ్యారు. కొన్ని జిల్లాల నుండి వచ్చిన సమాచారం ఎల్లారెడ్డిలో జరిగిన సమాచారం ఎక్స్‌ట్రీమిస్టులు లెటర్లు పంపి ఫోర్స్ చేసి తప్పకుండా ధర్నా చేయమనీ, రాస్తారొకో చేయమనీ, బంద్ చేయమనీ ఇంటర్‌ఫియర్ అవుతున్నారు. కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో గానీ, వరంగల్ జిల్లాల్లో గానీ ఎక్స్‌ట్రీమిస్టులు ఇంటర్‌ఫియర్ అయి వర్క్ చేస్తున్నారు.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్ :- అంటే రైతుల సమస్య లేదని అంటున్నారా ? ముఖ్యమంత్రిగారు లోవోల్టేజి సమస్య లేదని పరోక్షంగా చెబుతున్నారా?

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- మీకు ఇన్ఫర్మేషన్ కావాలంటే కూడా చెబుతాను. 18.3.1997న 12 గంటలకు పి డబ్ల్యు.జి ర్యాడికల్స్ చెర్లపల్లి జి. రాములు అలియాస్ రవి అలియాస్ సలీం మరొకరు రమేష్ అలియాస్ అజయ్ ఎల్లారెడ్డిలో దాడిచేయడం జరిగింది.పేర్లతోసహా చెబుతున్నాను. లెటర్లు వున్నాయి. ఈ ఎక్స్‌ట్రీమిస్టులు అన్ని రాజకీయ పార్టీల నాయకులకు లెటర్లు రాస్తూ, మీరంతా యాజిటేషన్ ధర్నా, రాస్తారోకో చేయాలని బెదిరిస్తూ గ్రామాలలో ఎంటరయి బెదిరిస్తున్నారు. ఆవేదన మీకే కాదు. నాకు కూడా ఉంది. బాధ ఉంది. చిత్తశుద్ధితో పని చేసి ఎంత వీలయితే అంత వోల్టేజి పెంచాలనీ పంటలను కాపాడాలని ప్రయత్నంచేస్తున్నాము. కావాలంటే సబ్‌స్టేషన్ల వారీగా కూడా సమాచారం ఉంది. 12వ తేదీ నుండి వరుసగా 17వ తేదీ వరకు తేదీలవారీగా సబ్‌స్టేషన్లలో ఎంత వోల్టేజీ ఉందో సమాచారం ఉంది. కావాలంటే ఇస్తాను. ఏదన్నా సబ్ స్టేషన్లో తేడా ఉంటే చెప్పండి. సి.ఇ.ని పంపి నేను వెళ్ళి చూచి పరిష్కారం చేద్దాము చెర్యాలలో జరిగింది. ఎక్స్‌ట్రీమిస్టులు ఎంటరయి రాళ్లువేయడం. నిప్పులు వేయడం వంటివి చేసి యాజిటేషన్, వయొలెన్స్ క్రియేట్ చేయాలని చూస్తున్నారు. సభ్యులకు నమస్కారం చేసి చెబుతున్నాను. నేను ఫార్మర్స్ కోసమే ఉన్నాము. సమస్య పరిష్కారం చేద్దాము. మీర్లు కూడా డెసిషన్ ఇవ్వండి. అవసరం అయితే

రండి. అందరం కలిసి వెళ్ళి సమస్య పరిష్కారంచేద్దాము. అవసరం అయితే ఈసమస్య మీద ప్రతిరోజూ ఒక అరగంట ఇక్కడ చర్చిస్తాము. ఏ ఏరియాలలో ఇబ్బంది ఉందో లిస్ట్ ఇస్తే,మేము వెళ్ళి గానీ లేకపోతే సి. ఇ.ని పంపి సాధ్యమయినంత చేద్దాము. మెటీరియల్ పంపుతాను. అందరి ఉద్దేశం ఇంకొక 10.15 రోజులు పంటలు కాపాడుకొంటే రైతులకు ఆందోళన తగ్గుతుంది. ఏదో రాజకీయం చేయాలనే. ఎక్స్ట్రీమిస్టులకు అవకాశం కలిగేవిధంగా, రైతాంగం ప్రయోజనాలు, దెబ్బతినేలా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తే మంచిది కాదు. దయచేసి అర్థం చేసుకోండి. లోవొల్టేజి ఏరియాలు నోట్ చేసుకొని నెక్స్టడే కావాలంటే మధ్యాహ్నామే సమాధానం చెబుతాను. మీరు సాటిస్ ఫై కాకపోతే నాతో రండి. మనం కలిసికట్టుగా పరిష్కరిద్దామని చెబుతూ. దయచేసి సభ్యులు సహకరించాలని, వయొలెన్స్ వస్తే, రైతులకే కాదు. ఆవిధంగా వయొలెన్స్ వచ్చి సబ్ స్టేషన్లు తగుల బెడితే రైతాంగం నష్టపోతుంది. వయొలెన్స్ కాదు. సమ్మిళితం కావాలి. ఓపిక కావాలి. మనం రాత్రింబగళ్లు కూడా కావాలంటే కూర్చొని సబ్ స్టేషన్ల పనులు చేస్తాము. ఏమన్నా తేడా వస్తే వెంటనే వెరిఫై చేయించి రైతులకు కరంటు ఇద్దామని మీకు తెలియచేస్తున్నాను. రాష్ట్రంలో వుండే రైతాంగాన్ని కోరుతున్నాను. మాకు రైతుల మీద కక్ష లేదు. కేసులు పెట్టము. ఎక్కడ పెట్టినా అవన్నీ విత్‌డ్రా చేస్తున్నారు. విత్‌డ్రా చేశారు కాబట్టి ఎక్స్ట్రీమిస్టులు పంపితే సబ్‌స్టేషన్లు తగులబెడితే నష్టపోయేది రైతులే. రాష్ట్రంలో ఉండే రైతాంగం ఓయతో సంయమనం పాటించండి. కావాలంటే శాంతియుతంగా ధర్నా చేయండి. మేము ఎటెండ్ అవుతాము. ఏ రోజు పరిస్థితి ఆరోజు
9.20 కావాలంటే, రేపటి నుండిఏఏ సబ్ స్టేషన్లకు ఎంత వోల్టేజి ఇచ్చామో పేపర్లో ఇస్తాము
ఉ॥ సో దట్ పీపుల్‌కు కూడా తెలుస్తుంది. ఒకవేళ ఆవిధంగా రాకపోతే అడిగే రైట్ కూడా వస్తుందని తెలియచేసుకుంటూ, దయచేసి సహకరించవలసిందిగా కొరుకుంటున్నాను.

(అంతరాయం)

(ప్రతిపక్ష పార్టీలకు చెందిన గౌరవ సభ్యులందరూ తమ తమ స్థానాలలో లేచి నిల్చున్నారు)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :- జెయిల్‌లో ఉన్న మహిలల గురించి చెప్పండి.

(అంతరాయం)

**Mr. Speaker** :- I will tell him. I will appeal on your behalf. Please take your seat. I will inform all these things. When the Leader of the House is on his legs, you should take your seat. It is the Parliamentary procedure. It is not good.

(Interruptions by Mrs. N. Lakshmi Parvathi.)

I don't permit. Please take your seat. You should know the Parliamentary practice. When the Leader of the House is on his legs, you should take your seat. You learn from other Members. You should follow the Parliamentary practice.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు కొంతమందిని జెయిల్‌లో పెట్టిన విషయం గురించి అడుగుతున్నారు. మహిళలతో సహా అందరినీ రిలీజ్ చేస్తున్నాను. ఒక అరగంటలోపల వారిని రిలీజ్ చేయడం జరుగుతంది. ఇప్పుడు ఆ సమస్యే లేదు. నేను మిమ్మల్ని అడిగేది జీరో అవర్‌లో కావాలంటే హాఫ్ ఏన్ అవర్ తీసుకోండి. సజెషన్స్ ఇవ్వండి. నేను ఇన్‌ఫర్మేషన్ ఇస్తాను. దయచేసి రాష్ట్రంలో కెయాస్ కలుగ చేయవద్దని కొరుకుంటున్నాను.

(కాంగ్రెసు పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

(Opposition Members on their legs seeking permission to speak)

(Sarvasri K. Rambhupal Reddy, P.Rajesekharam, D.S. Redya Naik and Y.S. Vivekananda Reddy rushed to the podium and began arguing with the Hon'ble Speaker, seeking permission to speak)

**Mr. Speaker** :- Please go to you seats. Whatever you have demanded, it is acceded. They are going to be realesed within one hour please. You take you seats.

(Congrss - I Members were standing at the podium and continued to interrupt)

Your demand is conceded. Please go back to your seats. I don't permit you here. If you don't go then I have to take action. If you want any further clarification you take your seats and I will ask the Government to clarify you. Please take your seats. Listen to me. The Chief Minister is on his legs to clarify. He wants to tell something but you are not allowing. Please go to you seats. He wants to say something. if you want to hear him and the Chair you take your seats please. The Government wants to further clarify. I don't permit you hear. Your demand has been conceded by the Government. please take you seats.

(Congress-I Members continued to stand at the podium)

I have to take action, if you don't resume your seats. I am asking you to please take your seats otherwise I have to name you.

Then, I have to name you, if you don't resume your seats.

(The Congress-I Members continued to interrupt standing at the podium)

I am naming Sri K.Rambhupal Reddy, Sri D.S. Redya Naik, Sri P. Rajesekharam and Sri Y.S.Vivekananda Reddy. They should leave the House.

(Tne Members named did not leave the Podium)

**Sri P. Ashok Gajapathi Raju (Minister for Finance and Legislative Affairs):-** Mr. Speaker Sir, I beg to move:

That under Rule 300 (2) Sri K. Rambhupal Reddy, Sri D.S.Redya Naik, Sri P.Rajasekharam and Sri Y.S. Vivekananda Reddy, be suspended for the day."

**Mr. Speaker:-** Motion moved.

The Question is:

"Tnat under Rule 300 (2) Sri K.Rambhupal Reaay, Sri D.S.Redya Naik, Sri P.Rajasekharam and Y.S.Vivekananda Redoy were suspended for the day.

Motion was adopted and Sarvasri K.Rambhupal Reddy, D.S.Redya Naik, P.Rajesekharam and Y.S. Vivekananda Reddy were suspended for tne day

Your are under suspension. Please leave the House, as you are under suspension for the day becaue you have rushed to the podium and went on arguing and shouting. You have not listened to the Chair. Please leave the House. Your are under suspension for the day. Please hear this and leave the podium, otherwise the Marshals wil lift you.

(Still the suspended members continued to interrupt the House)

You are under suspension for the day. Please leave the House.

(On tne instructions of the Hon'ble Speaker, Marsnals enterd the House and took the suspended members out of the House)

(At this juncture, Sri Kanna Lakshminarayana went into the well and squatted on the floor)

**Sri P.Ashok Gajapathi Raju:-** Mr. Speaker Sir, I beg to move;

"That under Rule 300(2) Sri Kanna Lakshminarayana, Member also be susended for the day.

**Mr. Speaker :-** Motion moved.

The Question is:

"That under Rule 300(2) Sri Kanna Lakshminarayana, Member also be suspended for the day."

Motion was adopted and Sri Kanna Laksnminarayana, Member was suspended for the day.

You please leave the House, as you are also suspended for the day.

(Sri Kanna Lakshminarayana continued to interrupt the proceedings sitting in the well)

When you have been suspended, you need not be here to argue with the Chair. Please leave the House.

(Then the Marshals entered the House)

Let him leave the House I am personally requesting you, you are under suspension for the day Please leave the House.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు) :- మెదక్ జిల్లాలో ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటే ముఖ్యమంత్రిగారు. గౌరవ మంత్రిగారు లేచి అక్కడ పంటలు బాగానే పండాయని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి లేచి ఇది నక్సలైట్ సమస్య తప్ప .

You are a ssenior Member, please leave the House.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- మా ఉద్దేశ్యం చెప్పనివ్వరా? ఈ రకంగా అప్రజాస్వామికంగా మా గొంతు నొక్కివేయాలని ప్రయత్నించడం చాలా దారుణం

(Sri Kanna Lakshminarayana was sent out of the House by the Marshals)

I want to inform the House that some Members who have been suspended are making Rasta roko at Gate No.I. I have already ordered my Marshals to lift them. This is for the information of the House. Because any Member under suspension is not supposed to make Rasta roko or Dharna within the precincts of the House. Because any Member under suspension is not supposed to make Rasta - roko or Dharna within the precincts of the House. This is for you information.

**Sri P. Nageswara Rao**:- If they do peaceful Dharna inside the House Sir?

**Mr. Speaker** :- Once they are under suspension they are supposed to leave the precinicts of the House. They should much entiquette. Peacuful sitting we have allowed but if they do Rasta-roko and dharna then, we do not allow. Even in the case of rasta-roko also, if any Member is prevented from coming to the House, that, definitely comes under privilege. When the Member wants to participate in the proceedings. he is not supposed to be prevented by any Member or by any other person.

(Interruptions)

After Question Hour, I will permit , you and if you want to raise you can raise. Already something has been answered.

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### డ్రైనేజీ సెస్సు ద్వారా వస్తున్న మొత్తం

221 -

*4141 - సర్వశ్రీ ఎం. పెదరత్తయ్య (ప్రత్తిపాడు), ఎం. కాశిరెడ్డి (కవిగిరి), జె. వెంకటరెడ్డి ( మార్కాపూర్), పి. కేశవ్ (ఉరవకొండ) :- పెద్ద తరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :-

(అ) ప్రస్తుతం రాష్ట్రంలో డ్రైనేజ సెస్సు రూపేణా వచ్చుచున్న మొత్తమెంత;

(ఆ) మొత్తమంతటినీ డ్రైన్ల మరమ్మతులకే ఖర్చు చేయుచున్నారా?

మధ్యతరహా సాగునీటి శాఖామంత్రి (తుమ్మల నాగేశ్వరరావు) :- (అ) 1983, డ్రయినేజ సెస్సు చట్టం 1995, నవంబరు నెలతో రద్దు అయింది. ప్రస్తుతం , డ్రయినేజి సెస్సును వసూలు చేయడమనే ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

9.30 ఉ॥ శ్రీయం. పెదరత్తయ్య :- తమద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే, 1985 లో ఈ చట్టం పరిమితి దాటింది. మళ్ళీ ఈ చట్టం ప్రవేశ పెట్టే ఉద్దేశ్యం ఉందా ? అంటే ఎప్పటిలోపు ప్రవేశపెడతారు. ఈ చట్టం లేనప్పుడు యధావిధిగా నిధులు కేటాయించి డ్రెయినేజ్ పనులు చేపడతారా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- ఈ చట్టం ప్రవేశపెట్టే ఆలోచన లేదు. రేపు వాటర్ యూజర్స్ అసోసియేషన్ వచ్చిన తరువాత వాటర్ రేట్‌ని మొత్తం రైతులకు అప్పజెప్పాలనే ఆలోచన ఉంది. కాబట్టి వాటర్ రేట్‌లోని డ్రైనేజ్ సెస్ విలీనం చేసి ప్రభుత్వానికి ఇవ్వాలని

ప్రభుత్వానికి ఉంది. తప్పకుండా ఆ కార్యక్రమాలను ప్రభుత్వపరంగా చేపట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. కాశిరెడ్డి :- 1969 లో డ్రైనేజ్ సెస్ యాక్ట్ రూపొందించారు. 1985లో, 1991లో తిరిగి ఈ యాక్ట్ చేయడం జరిగింది. ఈ యాక్ట్ ప్రకారంగా 43 క్రింద 21 సెక్షన్ ప్రకారం ఏ ప్రాంతంలో వసూలు చేసిన సెస్ ఆ హెడ్ క్రింద జమ చేసి ఖర్చు పెట్టాలి. ప్రభుత్వానికి మొత్తం జమ చేసి తిరిగి ఖర్చు పెట్టవలసినప్పుడు ప్రపోర్షనేట్‌గా రిలీజు చేయడం లేదు. ఇది వాస్తవం కాదా? అప్పటి నుండి కలెక్ట్ అయిన సెస్ దాని వివరాలు చెప్పమనండి. 1995కి ముందు వసూలు చేసిన సెస్ గురించి చెబుతున్నాను. 1992-93లో వరల్డ్ బ్యాంక్ గైడ్‌లైన్స్ ప్రకారంగా మేజర్ డ్రెయిన్స్ మాత్రమే చేపట్టాలి. ఆ డ్రైన్స్‌లో ఈ స్ట్రక్చర్ చేపట్టరాదని నియమనిబంధన ఉంది. అటువంటి నియమనిబంధలను ఉల్లంఘించి కొన్నిజిల్లాల్లో మాత్రం టేకప్ చేశారు. ప్రకాశం జిల్లాలో నక్కలవాగు రుబ్బేరు మొదలగు డ్రైన్స్ ఏవీ చేపట్టడం లేదు. అటువంటివి ఎప్పుడు చేపడతారు. వాటర్ యూజర్స్ యాక్ట్ ప్రకారంగా చేస్తామన్నారు. అది ఇరిగేషన్‌కి మాత్రమే. ఈ డ్రైనేజెసెస్‌కి ఏ విధంగా చేపడతారు. 26 లక్షల ఎకరాల వరిసాగు అవుతోంది. 40 శాతం డ్రైనేజ్ క్రింద ముంపుకు గురయిన ఈ లక్షలాది ఎకరాలకు ప్రమాదం ఉంది. కాబట్టి మంత్రిగారు ఏ విధమయిన నిర్ణయం తీసుకుంటారో సమాధానం తెలియచేయాలి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- డ్రైనేజ్ ఏరియాలలో వసూలు చేసిన సెస్ ఎప్పుడూ కూడా ఎక్కువ ఈ ప్రభుత్వ కార్యక్రమాలకు ఖర్చు పెడుతున్నాము. 1991-92లో 3.864 లక్షలు, 1992-93లో రు. 11,243 లక్షలు, 1993-94లో రు. 12.471 లక్షలకు, 1994-95లో రు. 5,466 లక్షలు, 1995-96లో రు. 16, 048 లక్షలు ఆయా ప్రాంతాలలో ఖర్చు పెట్టాము. గౌరవసభ్యులు చెప్పినట్లు రుబ్బేరు మిగతా డ్రైన్స్ రేపు వచ్చే వరల్డ్ బ్యాంక్ ప్రాజెక్ట్ క్రింద 77 కోట్ల 93 లక్షల కార్యక్రమంలో తీసుకొని ఉన్న సి.ఆర్.ఇ.పి.లో మిగిలిన డ్రైనేజ్ వర్క్స్ మైనర్, మీడియం. మేజర్ డ్రెన్స్‌ని ఈ సంవత్సరం టేకప్ చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది.

శ్రీ జె. వెంకటరెడ్డి :- ప్రకాశం జిల్లాలో రుబ్బేరు డ్రైన్ వరల్డ్ బ్యాంక్ క్రింద తీసుకుంటున్నారు. అది ఎందువల్ల అలా చెబుతున్నారు. సి. ఆర్.పి. క్రింద ప్రకాశం జిల్లాలో ఎన్ని డ్రైనేజ్ పనులు చేపట్టారు. దానికి ఎంత కేటాయించారు. పనులు ఎప్పుడు మొదలు పెడతారో తెలియ చేయగలరు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :-వరల్డ్ బ్యాంక్ నుండి 77 కోట్ల 93 లక్షలతో డ్రైనేజ్‌వారీగా ఆయా డెల్టా ఎరియాలో అంటే తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలకు సంబంధించి అంటే జిల్లాలవారీగా మొత్తం ఆరు జిల్లాలకు కలిపి 77 కోట్ల 93 లక్షలు కేటాయించామని గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను. వెంకటరెడ్డి గారు చెప్పిన రుబ్బేరు డ్రైన్‌ని ఈ కార్యక్రమంలో తీసుకున్నామని తెలియ చేస్తున్నాను.

శ్రీ పి. కేశవ్ :- సెస్ ద్వారా సేకరించినదానికన్నా ఎక్కువ మొత్తం కేటాయించాలన్నారు. అది ఎంతో అభినందనీయం. కాకపోతే గైడ్‌లైన్స్‌కి విరుద్ధంగా జరుగుతోంది. మేజర్ డ్రైన్స్ మాత్రమే చేపట్టాలంటే చాలా జిల్లాల్లో మైనర్ డ్రైన్స్ స్ట్రక్చర్స్ చేపట్టడం జరుగుతుంది. ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా చేసినవారి మీద ప్రభుత్వం తీసుకునే చర్యలు ఏమిటి? ఈ డ్రైనేజ్ సెస్ యాక్ట్‌లేనందువల్ల వాటర్ యూజర్స్ కమిటీ యాక్ట్‌తీసుకు వస్తున్నందున గతంలో

కన్న ఈ యాక్ట్‌లో చాలా లోటుపాట్లు ఉన్నాయని తెలుస్తోంది. అంతేకాకుండా కెనాల్‌వైజ్ చేశారు. కాని బేసిన్‌వైజ్ చేయలేదు. దీనివల్ల టెయిల్‌ఎండ్ యూజర్స్‌కి చాలా నష్టం జరుగుతోందని అన్నారు. కనీసం ఇప్పుడు కన్‌సల్‌టేటివ్ కమిటీ ఏర్పాటు చేసి ఆ లోటుపాట్లను సవరించే ప్రయత్నం ప్రభుత్వం ఏమయినా చేస్తోందా ?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- ఏవయితే గతంలో మిగిలిపోయిన వర్క్స్ ఉన్నాయో అవి అన్ని ఈసారి చేయాలనే ఆలోచన ఉంది. బేసిన్ వారీగా, జిల్లాల వారీగా పక్షపాతంగా ప్రక్కన పెట్టడం ఉండదు.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. రామచంద్రారావు :- గోదావరి, కృష్ణా, పెన్నా డెల్టాలలో మైనర్ డ్రైన్స్ త్రవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంత డబ్బు కేటాయించింది. ప్రపంచ బ్యాంక్ నిదులతోచేస్తున్న వాటికి ఎంత ఇచ్చారు. 1997 -98 సెస్ అని అన్నారు. తూటికాడ, గుర్రపు డెక్క వేయడానికి నిధులు కేటాయించారు. ఇప్పుడు వీరు వసూలు చేస్తున్న నీటి తీరువలో డ్రైన్స్‌కి ఏమయినా కేటాయిస్తున్నారా? ఎకరానికి ఇంత అని ఏమయినా కేటాయిస్తున్నారా?

శ్రీతుమ్మల నాగేశ్వరరావు :- రామచంద్రారావుగారు అడిగారు. తూర్పుగోదావరిలో మేజర్ డ్రైన్స్‌కి రు. 5 కోట్లు, మీడియం వాటికి రు. 1కోటి 99 లక్షలు, మైనర్ డ్రైన్స్‌కి రు. 3 కోట్లు 17 లక్షలు మొత్తం రు. 1,349 లక్షలు ఈ జిల్లాకు కేటాయించాము. ఈ సంవత్సరం నుండి మైనర్ డ్రైన్స్‌కి కూడా వరల్డ్ బ్యాంక్ స్కీమ్ టోటల్‌గా పెన్నా డెల్టా క్రింద అన్నీ పూర్తి అవుతాయని గౌరవసభ్యులకు మనవి చెస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎం. కాశిరెడ్డి :- నాన్ డెల్టా క్రింద ఉన్న మైనర్ డ్రైన్స్ ఏ విధంగా చేపడతారు.

శ్రీ పి. కేశవ్ :- మేజర్ డ్రైన్స్ మాత్రమే చేపట్టాలి. స్ట్రక్చర్, మైనర్‌డ్రైన్స్ చేపట్టకూడదని ఉంది. దానికి విరుద్ధంగా చేపట్టడం జరుగుతోంది. దానికి బాధ్యులయిన వారి మీద ఏమయినా చర్యలు తీసుకుంటారా?

9.40 ఉ॥ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- స్పెసిఫిక్‌గా ఉంటే యాక్షన్ తీసుకొంటాము. విరుద్ధంగా ఉంటే యాక్షన్ తీసుకోవడానికి అభ్యంతరం లేదు.

**Mr.Speaker** :- Question Nos. 4497 and 4597 are postponed at the request of the Member.

నవభారత్ కంపెనీకి విద్యుత్ సరఫరా

224 -

*1649 - శ్రీమతి వై. సీతాదేవి ( ముదినేపల్లి), సర్వశ్రీ ఎల్. బి. దుక్కు (శృంగవరపు కోట), కె. అప్పల నాయుడు (ఉత్తరాపల్లి) :- ముఖ్యమంత్రి దయచేసి ఈక్రింది విషయములు తెలిపెదరా:

(అ) నవభారత్ కంపెనీకి విద్యుచ్ఛక్తి సరఫరా చేయుటకై కె.టి.పి.ఎస్. నుండి 22 టవర్లతో నిర్మించిన హెచ్.టి. లైను 1993 నుండి నిరుపయోగంగా ఉన్నదా :

(ఆ) సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు ఒకరితోఒకరు లాలూచీపడి సుమారు 80 లక్షల రూపాయల విలువగల 2 అంగుళాల మందపు అల్యూమినియం తీగను దొంగిలించిన విషయం, దానిని విజయవాడలో అమ్మిన విషయం వాస్తవమేనా ;

(ఇ) అయినచో, అందుకు బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్యయేమి ?

ముఖ్యమంత్రి తరపున భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి ( శ్రీతుమ్మల నాగేశ్వరరావు) :- (అ),(ఆ) 13.1.89 తేదీన, సీతారాంపట్నంలోని 132 కె.వి. సబ్ స్టేషన్ నుండి నవభారత్ ఫెర్రో ఆలోయిస్‌కు విద్యుత్ సరఫరాను విడుదల చేసిన ఫలితంగా, 20 టవర్లు 29 ఎం.టీల జీబ్రా కండక్టరు వృధాగా ఉండిపోయింది. దరిమిలా 13 ఎం.టీ.ల జీబ్రా కండక్టరు 8 టవర్లు గల్లంతయినట్లుగా తెలిసింది. గల్లంతైన పరికరాల విలువ రూ. 16 లక్షలుగా అంచనా వేయడమయింది.

(ఇ) సీతారాం పట్నం ఏ.డి.ఇ. శ్రీ ఎస్. శ్రీమన్నారాయణను సస్పెండు చేయడం జరిగింది.సీతారాం పట్నం ఏ.డి.ఇ. శ్రీ డి. వెంకటేశ్వరరావును బదిలీ చేయడమయింది. ఇద్దరిపైనా చార్జిషీటు దాఖలు చేయడం జరిగింది. విచారణ జరుగుతున్నవి.

శ్రీమతి వై. సీతాదేవి :- ఎలక్ట్రిసిటీ బోర్డులో ఎన్ని అవకతవకలు జరుగుతున్నాయో ఈ ప్రశ్న సమాధానాన్ని చూస్తేనే అర్థమౌతుంది. ఇంత దారుణంగా డబ్బు దుర్వినియోగం అవడం వల్ల ప్రజలు ఎన్నో కష్టనష్టాలకు గురౌతున్నారని తెలుస్తోంది. ఎలక్ట్రిసిటీ బోర్డుకి నవభారత్ ఫెర్రో అలోయిస్ కంపెనీ ఎంత డబ్బుకట్టింది? పవర్ మళ్ళీ వారికి సప్లయి చేస్తున్నారా? అధికారులలో ఒకర్ని సస్పెండ్ చేశామని, ఒకర్ని ట్రాన్స్‌ఫర్ చేశామని సమాధానంలో చెప్పారు. ఇద్దర్నీ ఎందుకు సస్పెండ్ చేయలేదు. ఏ.ఇ. ఎస్.ఇ. వీరు ఇద్దరు బాధ్యులు కారా? వీరిపైన ఛార్జిషీట్ ఎందుకు పెట్టలేదు. వీరి వద్ద ఎంత మొత్తము రికవరీ చేశారు? కోర్టులో పెండింగ్ ఉందని రికవరీ చేయలేదా? వివరంగా సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీతుమ్మల నాగేశ్వరరరావు :- గతంలో 32 ఎం.వి. పవర్ సప్లయికి వేసిన లైన్స్‌తో బాటు క్రొత్తగా 4 ఎం.విలు ఆడ్ చేసి వేయమని వారు ప్రభుత్వాన్ని అడిగారు. దాని ద్వారా 38 ఎం.వి.ఏ. సరఫరాల కోసం క్రొత్త లైన్ వేశాము. పాతలైన్ వేస్టుగా ఉండడం జరిగింది. దీంట్లో ఉన్న సర్‌చార్జీ మొత్తము ఆ ఫ్యాక్టరీ కట్టింది. బకాయిలు ఏమీ లేవు. ఆ ఫెర్రోఅలాయిస్‌కి పవర్ ఇవ్వడం జరుగుతోంది.

శ్రీ కె. నాగేశ్వరరావు (కొత్తగూడెం) :- నవభారత్‌కంపెనీకి విద్యుత్ సరఫరాకై కె.టి.పి.ఎస్. విద్యుత్ కేంద్రం నుండి 22 టవర్లతో వేసిన హెచ్.టి. లైను 1993 నుండి నిరుపయోగంగా ఉన్నదా ? అని ప్రశ్నిస్తే దానికి మంత్రిగారు సమాధానం చెప్పలేదు. ఆ లైన్స్ వేశారా? లేదా? మీరు సీతారాంపట్నం సబ్‌స్టేషన్ నుంచి ఎందుకు ఇచ్చారు? డైరెక్ట్ కె.టి.పి.ఎస్. నుంచి లైన్ వేసిన తరువాత ఆ లైన్ మీద నుంచి కాక సీతారాం పట్నం నుంచి వీరికి ఎందుకు ఇవ్వాల్సి

వచ్చింది. ఒక అసిస్టెంట్ డైరక్టర్‌ని ట్రాన్స్‌ఫర్ చేశామన్నారు. మరో అసిస్టెంట్ డైరక్టర్ని సస్పెండ్ చేశామన్నారు. ఈ అసిస్టెంట్ డైరెక్టర్లే కాకుండా డి.ఇ. కూడా దీనికి సంబంధించిన వ్యక్తే. ఆయనపై ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు. కాంట్రాక్టర్లు ఎవరు? ఎ.డి. డి.ఇ. కాంట్రాక్టర్ అందరూ కుమ్మక్కై 16లక్షల రూపయల సరకు అమ్ముకొన్న మాట వాస్తవమా? డి.ఇ. పైన కాంట్రాక్టర్‌పైనా ఎటువంటి చర్యలు తీసుకొన్నారు.

శ్రీ పి. నాగేశ్వరరావు ( ఖమ్మం) :- అధ్యక్షా. సీతారాం పట్నం. క్రొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్‌కి దగ్గరగా ఉంటుంది. అందుకని చాలా మంది అధికారులు అంటారు. అక్కడ నుండి టవర్లు మాయమైపోయాయి. పెద్ద పెద్ద టవర్లు ఎత్తుకు పోతుంటే అవి మాయమై పోయాయని మీరు ఎప్పుడు గుర్తించారు. 1989లోనా 92 లేక 1993 వ సంవత్సరంలోనా? చెప్పండి. ఎప్పుడు మీరు అధికారులను సస్పెండ్ చేశారు? ఇప్పుడు నవభారత్ ఫెర్రో అలాయిస్ వారు క్యాప్‌టీవ్ యూనిట్ పెట్టుకుంటున్నారు. వారు క్యాప్‌టీవ్ యూనిట్ పెట్టు కున్న తరువాత నిరుపయోగంగా ఉన్న సామానుని దాచడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా. 1995 వ సంవత్సరంలో అది ప్రభుత్వం దృష్టికి వచ్చింది. వెంటనే అక్కడ ఉన్న అధికారులపై యాక్షన్ తీసుకొన్నాము. సంబంధిత అధికారులను సస్పెండ్ చేయడం జరిగింది. చీఫ్ ఇంజనీర్, శ్రీ.బి.ఎస్. పీటర్ గారి నేతృత్వంలో ఇంక్వయిరీ వేయిస్తున్నాము. రెండు నెలలలోపు రిపోర్ట్ ఇవ్వమని ఆయనకు చెప్పడం జరిగింది.

శ్రీ కోనేరు నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ డి.ఇ. మరియు సంబంధిత అధికారులు ఇన్‌వాల్వ్ అయినట్లు చెప్పారు. ఇంక్వయిరీ రిపోర్ట్ రాగానే యాక్షన్ తీసుకుకొంటాము.

శ్రీ పి. నాగేశ్వరరావు :- 1989లో వేసిన లైన్ వృథా అయిపోయింది. డిస్‌కనెక్ట్ చేసి వేరే ఇచ్చారు. 1989 నుంచి 1995 వరకు డిటెక్ట్ చేయడంలో లోపం జరిగింది. 1995 వ సంవత్సరంలో మాయమైనాయా?

శ్రీ టి. నాగేశ్వరరావు :- ఈ లైన్ వేస్ట్‌గా ఉన్న మాట వాస్తవమే. దీనికి కె.వి. వేరే లైన్ వేయడం వల్ల ఈ 22 టవర్స్ వేస్ట్‌గా ఉన్నాయి. అందులో కొన్ని వేరే చోట్ల ఉపయోగించినట్లు బోర్డు లెఖ్ఖల్లో ఉంది. ఇంతవరకు తెలియని వాటిపైన ఎంక్వయిరీ వేశాము. ఎంక్వయిరీ రిపోర్ట్ రాగానే ఎవరు బాధ్యులో తెలుసుకుని సంబంధిత అధికారులపైన కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకొంటున్నాము.

**Mr. Speaker** :- Question No. 1387 postponed at the request of the Member. Question No. 4718 need not be taken up as the Member is under suspension.

## Shifting of Ayurvedic Hospital

227 -

*3513 - Q - **Sri Asaduddin Owaisi** :- (Chairminar) Will the Minister for Medical and Health be pleased to state :

(a) whether it is a fact that a portion of the building of Charminar Unani HOspital, Charminar, Hyderabad has been given to Ayurvedic Hospital for about 10 years ago on temporary basis to have some better facilities to ayurvedic patients:

(b) whethr it is also a fact tha t during the regime of Dr. Chenna Reddy Government an amount of Rs. 1 crore were sanctioned to construct a new Hospital at Sanathnagar and to vacate the portion in two years;

(c) why the portion of Ayurvedic Hospital has not been shifted to Sanathnagar so far, immediately after its construction;

(d) what ar e the steps taken by the Government in this regard; and

(e) if not, the reasons. therefor ?

**Minister for Medical and Health ( Sri Janardhan Reddy ):-** (a) No, Sir. In the year 1941 the Government Ayurvedic Hospital was established in the building of Nizamia General Hospital Charminar, Hyderabad to have better facilities to patients and for treatment in Ayurveda.

(b) Yes, Sir. In the year 1992 administrative sanction for Rs. 69.80 lakhs was accorded for construction of (200) bedded Govt. Ayurvedic Hospital building in the premises of Dr. B.H. K.R. Government - Ayurvedic College at Erragedda, Hyderbad. There was no specific condition to vacate the Ayurvedic Hospital from its premises at Charminar.

(c, d, e) The accomodation created in Ayurvedic Hospital Erragadda, is only for 100 beds. Other infrastructure to run a full fledged hospital has not been build up. There was strong opposition from college students Associations and other for not shifting the Ayurvedic Hospital from Charminar. Their demand was to establish a new Hospital at Erragadda and to retain the existing hospital at Charminar keeping in view the need of the residents of old city. The new hospitl at Erragadda is functioning with 40 beds with limited staff.

**Sri Asaduddin Owisi :-** Sir, the Minister has repied that in the 1992 administrative sanction for Rs. 69.80 lakhs was accorded for construction of 200 bedded Government Ayurvedic Hospital. In reply to

Questions, (c), d and (e), the Minister has replied that the infrastrcuture to run a full fledged hospital has not been built up. when the amount has been snctioned for construction of 200 bedded hospital, why did you not complete it ? The Minister has also stated tha t the Ayurvedic Hospital was formed in 1941. This answer is completely far from truth. It was in this House when Dr. M. Chenna Reddy was the Chief Minister he said that the Ayurvedic Hospital was going to be constrcuted and it will be shifted. Is it not true that there is no separate grant given to the Ayurvedic Hospital and the grant given to Unani HOspital is inclusive of the Ayurvedic Hospital also ? This Ayurvedic Hospital is working with the grant given to the Unani Hospital This Hospital is not working properly. More over, an assurance was given by the then Chief Minister in this august House that an hospital would be constructed and it would be shifted.

**Dr. N. Janardhan Reddy** :- Sir, this hospital was established in 1935-36 in Sultan Bazaar. In 1941, the then Government of Nizam shifted it to this premises. Actually, this is for the entire Old City. The Ayurvedic Hospital constructed at Erragadda is of hundred beds only. The Ayurvedic College needs 250 beds. Actually we need extra beds for the teaching side.

(Urdu)

Even in the Unani Hospital the occupancy is 60 to 70 per cent of the total bed strength. Even on the Unani side, fi there is any difficulty, we will think over it.

9.50 ఉ॥ **శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణ గుట్ట)** :- అధ్యక్షా, ఇది బిల్డింగ్ షిఫ్టింగుకు సంబంధించింది. ఈ విషయమై ఈ ఆగస్టు హౌస్‌లో అప్పుడున్న హెల్త్ మినిష్టర్ శ్రీనల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఒక వాగ్దానం చేశారు. ప్రొసీడంగ్స్ ఉన్నాయి. సనత్ నగర్‌లో ఈ బిల్డింగ్ కంప్లీట్ అయింది. విదిన్ నో టైమ్ అంటే బడ్జెటు లోపు దీనిని షిఫ్ట్ చేస్తామని వారు వాగ్దానం చేశారు. మరి మీరు 1941 లో ఇది వచ్చింది. నిజాం హయాంలో వచ్చింది అంటున్నారు. ఇది సత్యదూరం. దీనిని తాత్కాలికంగా that building was constructed for Unani Hospital మీరు ప్రొసీడింగ్స్ చూడండి. That was constructed for Unani Hosipital only. ఎస్టాబ్లిష్‌మెంట్ చూడండి. దీని గురించి హాస్పటల్ ఓల్డ్ సిటీలోనే ఉండాలనే విద్యార్థులు పోరాటం చేస్తున్నారు. దీని కోసం బడ్జెటు కూడా కేటాయించారు. 69 లక్షల

రూపాల బడ్జెటుతో కేటాయించారు. మరి ఇప్పుడు లేదు అంటున్నారు. కావాలంటే ఆ హాస్పిటల్‌ను ఇంకా ఎక్కడైనా పెట్టండి. యునానీ హాస్పటల్‌లోనే ఎందుకు ఆయుర్వేదిక్ హాస్పటల్‌ను పెట్టాలని అడుగుతున్నారు. యునాని, ఆయుర్వేదం రెండూ ఇండియన్ మెడిసన్స్ మరి మీరు యిలాగ చేస్తే ఎలాగండి. ఈ హౌస్‌లో దీని గూర్చి గతంలో వాగ్దానం చేయబడింది. గవర్నమెంటు అన్నది కంటిన్యూస్ ప్రాసెస్. మీరు ఇలా చేస్తే ఎలాగండీ?

డాక్టర్ ఎస్. జనార్ధన్ రెడ్డి :- అధ్యక్షా, 1941 లో ఈ హాస్పిటల్ 22 బెడ్స్‌తో స్టార్ట్ చేయడం జరిగింది. అయితే ఇప్పుడు ఉన్న యునాని హాస్పటల్స్‌లో దాదాపు 60,70 శాతం బెడ్స్ ఫిలప్ కావడం లేదు. ఓల్డ్ సిటీలో ఆయుర్వేద హాస్పటల్ ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఈ విషయంలో గతంలో శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డిగారు ఏదైనా హామీ ఇచ్చి వుంటే దానిని తప్పకుండ ఎగ్జామిన్ చేస్తాము.

శ్రీ బద్దం బాల్ రెడ్డి (కార్వాన్) :- అధ్యక్షా. ఇప్పుడు యునాని మరియు ఆయుర్వేద హాస్పటల్స్‌కు మాత్రం తేడాలేదు. ఎందుకంటే ఒకదానిని సమర్థించి ఒక దానిని వ్యతిరేకించడం మంచిది కాదు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :- మీరు ఎక్కడైనా పెట్టుకోండి. ఇక్కడే, ఓల్డ్ సిటీలోనే పెట్టాలని ఏముంది ఉంది?

**Mr. Speaker :-** Why do you quarrel with each other? Whatever you want, you ask.

**Sri Mohd. Amanulla Khan :-** That building was constructed for Unani Hospital only.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :- పాతపట్టణంలో క్రిక్కిరిసిన జనాభా ఉంది. అక్కడ ఆయుర్వేదానికి చాలా డిమాండు ఉంది. ఇప్పుడు యునాని హాస్పటల్ బిల్డింగులోనే ఈ ఆయుర్వేద హాస్పిటల్ కూడా నడుస్తున్నది. అది అక్కడే వుండాలని దానిని షిఫ్ట్ చేయవద్దనిప్రజలు కోరుతున్నారు. కనుక ఈ విషయాన్ని తమరు పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

**Mr. Speaker :-** Let him speak whatever he wants. Government will reply.

(Interruptions)

(Sri Mohd. Amanulla Khan and Sri Baddam Bal Reddy tried to speak)

Please resume your seats. I request both of you.

**డాక్టర్ ఎస్. జనార్ధన్‌రెడ్డి :-** అమానుల్లాఖాన్ గారు చెప్పినట్లు ఆయుర్వేద కళాశాలలో 250 బెడ్స్ కావాలి. అంటే 50 సీట్లు ఉన్నాయి. అయిదుగురు రోగులకు ఒకస్టూడెంట్ చొప్పున నార్మ్స్ ఉన్నాయి.వాటి ప్రకారం ఓల్డ్ సిటీలో ఉన్న హాస్పిటల్‌ను షిఫ్ట్ చేసేందుకు ప్రస్తుతం అవకాశం లేదు.

(Interrruption by Sri Baddam Bal Reddy)

**Mr. Speaker :-** This is a question put by some other Member. Bal Reddy garu, this is not good. You cannot misutilise. Let the reply be over. You cannot divert the question. Please resume your seat.

**Sri Asaduddin Owaisi :-** Mr. Speaker, Sir, I would like to know from the hon. Minister whether one grant is given for the maintenance of two hospitals. When this holpital was established, it was known as Shifa Khana Hospital, especially for Unani medicine. Why is it that the Minister is insisting that? The Minister has stated that in 1941, Ayurvedic Hospital was established It is not true. It is known as Unani Hospital only. You kindly move the Ayurvedic Hospital from there.

(అంతరాయం)

**శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :-** ఈ గవర్నమెంటుకు, ఈ టి.డి.పి. గవర్నమెంటుకు చంద్రబాబు నాయుడు గవర్నమెంటుకు మైనార్టీల మీద ఎంత ప్రేమ ఉందో చూడండి. వారి వెల్ఫేర్ కోసం ఎలా చేస్తున్నారో... మాకు ఆయుర్వేదిక్ మెడిసన్స్ మీద వ్యతిరేకతలేదు. యునాని ఆయుర్వేద్ రెండై ఇండియన్ మెడిసన్సే. అయితే మాకు యునాని హాస్పటల్ ఓల్డ్ సిటీలోనే కావాలి. మీరు మా రెస్క్యూకు రండి. గవర్నమెంటు అన్నది కంటిన్యూస్ ప్రాసెస్. ఈ హౌస్‌లో గతంలో శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డిగారు వాగ్దానం చేశారు. ప్రొసీడింగ్స్ తెప్పించుకుని చూడండి.

(Interrruption by Sri Baddam Bal Reddy)

**Mr. Speaker :-** You already spoke. The question is put by Mr. Asaduddin Owaisi. Under discretion, you have got the chance.

**Sri Mohd. Amanulla Khan :-** Sir, Government is a continuous process.

I will get the proceedings examined. Then I will direct the Government.

(Interruption of Sri Asaduddin Owaisi and Sri Mohd. Amanulla Khan)

I will get it examined. If there is any assurance, then I will direct the Government.

రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి

228 -

*3860 - సర్వశ్రీ ఎ. సుదర్శన్ (సూర్యాపేట్),శీతంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం), జి.విజయ రామారావు (గజ్వేల్), శ్రీమతి వై. సీతాదేవి :- సమాచారం. పౌరసంబంధాలు, పర్యటన శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

J. 89-3

(అ) రాష్ట్రంలో టూరిజాన్ని అభివృద్ధి చేయుటకై ఆర్థిక సహాయం కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కోరిందా;

(ఆ)అయినచో సహాయ మొత్తమెంత, తలపెట్టిన వివిధ ప్రాజెక్టులేవి;

(ఇ) సాంస్కృతిక వారసత్వాన్ని ప్రత్యేకంగా బౌద్ధ సంస్కృతిని అభివృద్ధి చేయుటకు ఓ.ఇ.సి.ఎఫ్. క్రింద జపాను అందిస్తున్న రూ. 396 కోట్ల నుండి ఏదైనా సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందా,

(ఈ) లేనిచో, అందుకు కారణాలేవి ?

సమాచార పౌర సంబంధాలు, పర్యాటక శాఖమంత్రి (శ్రీ.టి. సీతారాం) :- (అ) అవునండి.

(ఆ) రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం నుండి 18 పథకాలకుగాను రూ. 10,532. 64 లక్షల మేరకు ఆర్థిక సహాయాన్ని కోరింది. కేంద్ర ప్రభుత్వానికి పంపిన పథకాల వివరాల పట్టికను శాసనసభ సమక్షంలో ఉంచడమయినది.

(ఇ) బౌద్ధమత వారసత్వ ప్రదేశాలను, సంస్కృతిని అభివృద్ధి చేయడానికై ప్రపంచ బ్యాంకు/ఎడిబి/ఓఇసిఎఫ్ వంటి సంస్థల నుండి సహాయం పొందడానికై, 3-7 96 తేదీన రాష్ట్ర ప్రభుత్వం రూ. 100.00 కోట్లు అంచనా వ్యయం కాగల ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపింది.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు :-అధ్యక్షా, టూరిజం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం నుండి 10. 532 లక్షల 64 వేల రూపాయలను కోరితే కేవలం 96 లక్షల రూపాయలను మాత్రమే విడుదల చేసినట్లుగా తమరు చెప్పారు.

ఇక్కడి చివరలో 1996-97 సంవత్సరానికి 12,13 ఐటమ్స్‌కు 35 లక్షల రూపాయల చొప్పున 70 లక్షల రూపాయలను 13.12.1996న 26వ లక్షల రూపాయలు విడుదల చేశారు అంటే ఎంత తేడా ఉందో గమనించండి. దీనిని రాబట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? ఈ 18 పథకాలను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చని పక్షంలో మరి రాష్ట్ర ప్రభుత్వం ఈ అభివృద్ధిని ఏవిధంగా చేస్తుంది అన్న
10.00 విషయాన్ని తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. ఆంధ్ర రాష్ట్రంలో పర్యాటక
ఉ॥ కేంద్రాలలో పర్యాటకులకు చాలా ఇబ్బందులు ఉన్నాయి. అవి అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా అభివృద్ధిచేస్తుంది? రాష్ట్రంలో కొత్తగా పర్యాటక కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం వద్ద ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా? తూర్పు గోదావరి జిల్లాలో మారేడుమిల్లి అటవీప్రాంతం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ఏమైనా చర్యలు తీసుకొంటారా?

శ్రీ టి. సీతారామ్ : - అధ్యక్షా, గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు ప్లాన్ సబ్‌మిట్ చేశాము. వారు చెప్పినట్లు మనం కూడా 15 కోట్ల పై చిలుకు మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వవలసి

ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం వారు 90 కోట్ల రూపాయలు ఇవ్వవలసిఉంటుంది. మనం ప్రతిసారి కేంద్ర ప్రభుత్వానికి ఫండ్సు రిలీజ్ చేయమని చిత్త శుద్ధిగా ప్రయత్నం చేస్తున్నాము. వాళ్ళ తాలుకు నిస్సహాయత మన ప్రభుత్వానికి తెలియ చేయడం జరిగింది. అతిస్వల్ప వ్యవధిలోనే రాష్ట్ర ప్రభుత్వం టూరిజం పాలసీ ప్రకటించబోతోంది. ఆ టూరిజం పాలసీలోనే ఇన్‌కార్పొరేట్ చేసి ప్రకటించడం జరుగుతుంది. టూరిజం శాఖకు జిల్లా స్థాయిలో పసరిపాలనా పరిమైన అడ్మినిస్ట్రేషన్ ఏదీ లేకుండా పోయింది. కాబట్టి జిల్లాలో ఉన్నటువంటి పర్యాటక కేంద్రాలను బాగుచేసే నిమిత్తం సరైనటువంటి కాన్‌సెంట్రేషన్ లేకుండా పోయింది. జిల్లా కలక్టర్లు ఛైర్మెన్‌గా డి.పి. ఆర్.ఓ.ను కన్వీనర్‌గా పెట్టి కమిటీని వేయడం జరిగింది. పర్యాటక కేంద్రాలకు సంబంధించి జిల్లా వారిగా బాక్‌గ్రౌండ్ ప్రభుత్వానికి ఇవ్వమని అడిగాము. దాంట్లో కొన్ని జిల్లాలనుంచి సమాచారం వచ్చింది. కా కొన్ని జిల్లాలనుంచి సమాచారం రావలసి ఉంది. రాష్ట్రం మొత్తాన్ని దృష్టిలో పెట్టుకొని ఒక యాక్షన్ ప్లాన్ కూడా తయారు చేయడం జరుగుతుంది. కలక్టర్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన ప్రతిపాదనలు శాసన సభ్యులకు తప్పని సరిగా వివారాలను అందచేయడం జరుగుతుంది. తరువాత ప్రభుత్వానికి శాసన సభ్యులు సలహాలు ఇవ్వవచ్చునని మీ ద్వారా తెలియ చేస్తున్నాను.

**Dr. G. Vijaya Rama Rao :-** Sir, as per the statement of the Hon'ble Minister, the scope of the tourism in Andhra Pradesh and the potentiality of the tourism in the State does not appear to have been exploited by the State Government. There are several places where the tourists can be attracted by developing the centres in Andhra Pradesh. బౌద్ధమతానికి చెందిన టూరిస్టు స్పాట్సు ఏ జిల్లాల్లో ఎన్ని ఉన్నాయి? సెంట్రల్ గవర్నమెంట్ కాంపొనెంట్ ఎంత? స్టేటు గవర్నమెంటు కాంపొనెంటు ఎంత? జిల్లాలో బౌద్ధ మతానికి సంబంధించిన టూరిస్టు స్పాట్సు డెవలప్ చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

**శ్రీ టి. సీతారామ్ :** - అధ్యక్షా, రాష్ట్రం మొత్తం 57 మత స్థావరాలు బయట పడ్డాయి. బౌద్ధ సర్క్యూట్సును డెవలప్ చేయడానికి కోసం ప్రభుత్వం ఒక స్కీమ్‌ను కేంద్ర ప్రభుత్వానికి ఆల్‌రెడీ సబ్‌మిట్ చేయడం జరిగింది. బౌద్ధమత సెంటర్సు ఏవైతే గుర్తించామో వాటిని అన్నిటిని కలుపుతూ ఒకసర్క్యూటు రోడ్డుకు మనం ప్రతిపాదనలు చేశాము. బయట కేంద్రాలలో అభివృద్ధి చేసే దానికి యాంత్రిక నివాసాలు ఏర్పాటు చేయడమే కాకుండా మ్యూజియంను కూడా నిర్మించడానికి ప్రతిపాదనలు పంపించాము. కేంద్ర ప్రభుత్వం స్పెసిఫిక్‌గా ఇండికేషన్ మనకు ఇస్తే మనం ఇతర దేశాల నుంచి కూడా ఆర్థిక సహాయాన్ని అందుకోవాలన్న ప్రయత్నంలో ఉన్నాము. బుద్ధిస్టు ఇనిస్టిట్యూషన్స్‌కు కూడా ఇన్‌టిమేషన్ ఇవ్వడం జరిగింది. లుంబినీ ఫెస్టివల్‌కు కూడా వాళ్ళు వచ్చారు దానికి ఇంకా కరస్పాండెన్స్ నెగోషియేషన్స్ చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వాన్ని కూడా మనం అడుగుతున్నాము. తప్పని సరిగా సభ్యులకు సమాచారం తమ ద్వారా అందచేయడం జరుగుతుంది.

**శ్రీమతి వై. సీతాదేవి :-** అధ్యక్షా, వరల్డు బ్యాంకు కాంపొనెంటు ఎంత అనేది ఇంతవరకు చెప్పలేదు.

శ్రీ టి. సీతారామ్ :- అధ్యక్షా. నేను చెప్పడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి 90 కోట్ల రూపాయలు రాష్ట్రప్రభుత్వం నుంచి 15 కోట్లు రూపాయలు.

శ్రీమతి వై. సీతాదేవి :- అధ్యక్షా. విజయవాడలో బోట్ల గురించి 26 లక్షల రూపాయలు శాంక్షన్ చేశారు. ఎన్ని బోట్లు కొన్నారు? భవానీ ఐలాండ్ ఏమైనా అభివృద్ధి చేస్తేనే ఆ బోట్లు ఉపయోగ పడతాయి అది ఏమైనా చేస్తారా?

శ్రీ టి. సీతారామ్ :- అధ్యక్షా. బోట్ల గురించి మనం ప్రతిపాదనలు పెట్టాము. దానికి సంబంధించి 2 కోట్ల రూపాయలు పెట్టడం జరిగింది. అయితే ఇంకా క్లియరెన్సు రావలసి ఉంది. భవానీ ల్యాండ్ గురించి గతంలో ప్రకటించడం జరిగింది. దాని మీద కొన్ని ఆరోపణలు దృష్ట్యా నిలుపుదల చేయడం జరిగింది. ప్రభుత్వం టూరిజం పాలసీలో ఇవి అన్నీ క్లియర్ చేస్తాము

శ్రీ ఇ. పెద్దిరెడ్డి (హుజూరాబాద్ ):- అధ్యక్షా. ట్రాన్సుపోర్టు యూనిట్‌లో ప్రస్తుతం ఎన్నిబస్సులు ఉన్నాయి. ఆ బస్సులు రాష్ట్రంలో ఎక్కడెక్కడ తిప్పడం జరుగుతోంది. బస్సులను కొనే ఆలోచన ప్రభుత్వానికి ఉందా?

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి ( వనపర్తి) :- అధ్యక్షా, టూరిజం ఇండస్ట్రీని 1986 లో గుర్తించారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా ఎంత డబ్బు రైజ్ చేశారు.

శ్రీ ముత్తా గోపాలకృష్ణ (కాకినాడ) :- అధ్యక్షా, ఈ టూరిజం ఇండస్ట్రీని ఎంకరేజ్ చేయడానికి హోటల్ ఇండస్ట్రీకి ఏమైనా రాయితీలు ప్రకటించారా? ప్రకటిస్తే విశాఖపట్టణంలో బీచ్‌లో ఉన్నహోటల్సుకు ఒకరాయితీ విశాఖపట్టణంలోనేఇతర ప్రాంతాలల్లోని హోటల్సుకు ఒక రాయితీ ప్రకటించిన మాట వాస్తవమేనా? ఇది ఎంతవరకు సబబు.

శ్రీ. టి.డి. నాగరాజరెడ్డి (నల్లమడ) :- అధ్యక్షా, హార్సిలీ హిల్సులోని గవర్నరు బంగాళాకు నీరు లేకుండా ఉన్నది. నీటి సరఫరాకు నిధులు కేటాయిస్తారా? కదిరి ప్రాంతంలో సింహంమ్మక్రిమాను ఉన్నది. దానికినిధులు కేటాయించి రక్షించవలసిన అవసరంఉన్నది. వీటికిఏమైనా నిధులు కేటాయిస్తారా?

10. 10 ఉ॥ శ్రీ చింత రామచంద్రా రెడ్డి (వాయల్పాడు) :- టూరిజం డిపార్టమెంట్‌కి ఫండ్స్ వస్తున్నాయని మంత్రిగారు చెప్పారు. చిత్తూరు జిల్లాలో హార్సిలీ హిల్స్, తలకోన కళ్యాణి, డ్యామ్ కానిపాకం, దుంకురాళ్ళ, కైలాసకోనలు ఇంపార్టెంట్ టూరిస్టు స్పాట్స్ చాలామంది పర్యాటకులను ఆకర్షించే స్పాట్స్. వీటి విషయంలో ప్రతిపాదనలు ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్నాయి, టూరిజం డిపార్టుమెంట్స్ వారు ప్రతిసారి డెవలప్ చేస్తామని చెబుతున్నారు. చేసింది ఏమీ లేదు. వీటన్నింటినీ డెవలప్ చేస్తారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి ( ఎచ్చెర్ల) :-గౌరవనీయులైన ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేషనల్ హైవేస్‌కి సంబంధించి,. ఇటు బాంబే హైవే కానీయండి. [illegible]దాను హైవే కానీయండి. మెటార్స్ కాంట్రాక్ట్ త్రూ టూరిజం అనేది ప్రపోజల్‌లో ఉండినది. [illegible]ఇప్పుడు ఎంతవరకు వచ్చినదని అడుగుతున్నాను.

శ్రీ ఎ.కె.వి. బుచ్చి మహేశ్వరరావు (అల్లవరం) :- రాజోలు ప్రాంతం ఆదూరు వద్ద బౌద్ధ స్థూపం ఒకటి బయల్పడింది. దానిని ప్రభుత్వం వారు గుర్తించి వదిలేసారు. పైసలు ఖర్చు పెట్టలేదు. ఇది చాలా ఇంపార్టెంట్ పూర్వంనుండి ఉంది. డెవలప్ చేస్తామన్నారు. ఈ సంవత్సరం ఏమైనా కేటాయింపు జరిగిందా? అంతర్వేది ఓడలరేవు అనే ప్రాంతంలో గోదావరి సముద్రంలో కలిసే చోటు పర్యాటక కేంద్రంగా ప్రభుత్వం ఎనౌన్స్ చేయడం జరిగింది. వాటికి గ్రాంట్స్ ఏమైనా రిలీజ్ చేశారా?

శ్రీ ఆర్. ఎస్.డి. పి అప్పల నరసింహరాజు ( భీముని పట్నం) :- భీమిలి రాష్ట్రంలోనే మొట్టమొదటి పురపాలక సంఘం. అక్కడ జరిగిన త్రవ్వకాలలో బయల్పడిన బౌద్ధులకు చెందిన వస్తువులను తీసుకు వచ్చి హైదరాబాదులోని మ్యూజియంలో పెట్టారు. అక్కడ మ్యూజియంను పెట్టాలని దానిని పర్యాటక కేంద్రంగా గుర్తించాలని కోరుతున్నాను. అటువంటి గుర్తింపు ఇస్తారా?

శ్రీ హెచ్. అప్పయ్య దొర (టెక్కలి) :- అధ్యక్షా. పర్యాటకశాఖామంత్రి మా జిల్లా వారే అనే విషయాన్ని మీరు ఇప్పుడే గుర్తు చేశారు. అందుకనే ఒక్క రూపాయికూడా లేకుండా పోయింది. బారువ, కళింగపట్నం, భావనపాడులు మా జిల్లాలో ముఖ్యమైన పర్యాటక కేంద్రాలు. కళింగపట్నం వెళ్ళే దారిలోనే శాలివాహనం అనే పురాతనమైన బౌద్ధారామం ఉన్నది. శాలివాహన రాజులు పరిపాలన చేసేప్పుడు శాలివాహనహుండం నుండి ఆ పేరు ఉత్పన్నమైనది.అది అప్పటి ధనాగారం. దీనిని నిర్లక్ష్యం చేయటం జరుగుతోంది. భావనపాడుఎంతోమంది పర్యాటకులను ఆకర్షిస్తుంది. ప్రతి నిత్యం వందలమంది అక్కడకు పోతున్నారు. ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం అక్కడ ఉంది. ముసలివారు వెళ్ళినా సరే చాలా ఆహ్లాదకరంగా ఉండడం వలన మనసులోని బాధలను మరచిపోవటానికి అవకాశం ఉంది. అటువంటి ప్రదేశానికి ఇంతవరకు రోడ్డు కూడా లేదు. అది వేయించాలని కోరుతున్నాను.

శ్రీకె. సుబ్బరాజు (విజయవాడ) :- విజయవాడ భవాని ఐలాండ్ కోసమై గతంలోపిలిచిన టెండర్సను ఏవో కారణాల చేత రద్దుచేయటం జరిగింది. మరలా గ్లోబల్ టెండర్స్ పిలిచివెంటనే చేయడానికి అవకాశం ఉందా?నగరపాలక సంస్థవారు కోరారు కాబట్టి వారికి ఇస్తారా? ఎన్ని రోజులలో నిర్ణయంతీసుకుంటారు? వాటర్ స్పోర్ట్సను డెవలప్ చేయటానికి మన ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నఒకే ఒక్క ప్రదేశం విజయవాడ భవాని ఐలాండ్. భవాని ఐలాండ్‌లో మరిన్ని బోట్లు ప్రవేశపెట్టడానికి ఏమి చర్యలు తీసుకోబోతున్నారు.

శ్రీ ఎన్. నరసింహరెడ్డి ( నల్గొండ) :- నాగార్జున సాగర్ యాత్రవిహార కేంద్రం యాత్రికుల కొరకు అక్కడ ఒక గెస్ట్ హౌస్ కట్టారు. దీనిలో చాలా పురాతనమైన సౌకర్యాలు ఉన్నాయి. ఇవి కూడా పోయాయి అందువలన యాత్రికులు గెస్ట్‌హౌస్‌లో నివాసం ఉండకుండా వస్తున్నారు. దానిని రిపేర్ చేసి యాత్రికులను ఆకర్షించటానికి ఏమైనాచర్యలు తీసుకుంటారా?

(అంతరాయం)

శ్రీ. జి.ఎమ్. ఎన్.వి. ప్రసాద్ ( తాడికొండ) :- గుంటూరు జిల్లాలో పర్యాటకులను ఆకర్షించే ప్రదేశాలు చాలా ఉన్నాయి. దానిలో అమరావతి చాలా ప్రసిద్ధిచెందిన ప్రదేశము.

అక్కడ మ్యూజియం కూడా ఉంది. దానిలోబుద్ధుని నగలు, చాలా ప్రసిద్ధమైన మరియు లక్షలాది విలువ గల నగలు కూడా ఉన్నాయి. టూరిజం వారు గెస్ట్ హౌస్ కూడాకట్టారు. దానిని ప్రారంభించవలసిన అవసరం ఉన్నది. అక్కడ ఆలయం కృష్ణా నది ప్రక్కనే ఉన్నది. టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయడానికై అక్కడ ఒక చిన్నపార్క్ లాంటిది ఏర్పాటుచేస్తే బాగుంటుంది. దానిని అభివృద్ధిచేయుటకు పూర్తి కేటాయింపులు బడ్జెట్‌లో ఇవ్వవలెనని మనవి చేస్తున్నాను.

శ్రీ ఇ. సీతారామమ్మ (కూచినపూడి) :- అధ్యక్షా, గుంటూరు జిల్లాలో అమరావతి ప్రసిద్ధిచెందిన బౌద్ధ క్షేత్రం. అలాగే నిజాంపట్నం. భట్టిప్రోలు మండలంలో ఒక బౌద్ధ స్థూపం ఉన్నది. అనేక మంది ప్రజల రాకపోకలు అక్కడ జరుగుతున్నాయి. చలామంది వచ్చి చూస్తున్నారు. టూరిజం వారు దానిని ఇంకా అభివృద్ధి చేయటానికి సహాయసహకారాలు అందిస్తారా? దొరగారు మాట్లాడుతూ కేవలం 'ముసలివారు' అనే మాటను వాడినారు. ఆ మాటను రికార్డ్స్ నుండి తీసివేయాలి. ఆహ్లాదకరమైన విషయానికి వస్తే టూరిజంకు సంబంధించిన విషయంలో ఎవరైనా తెలుసుకోవలసిన అవసరం ఉన్నది.

(అంతరాయం)

శ్రీ హెచ్ ,అప్పయ్యదొర :- వారిని ఉద్దేశించి అనలేదు అధ్యక్షా,

శ్రీ గాదె లింగప్ప (గూటి) :- విశాఖ పట్నంలో జిల్లా ఋషికొండలో టూరిజం వారు రెండున్నర కోట్లు ఖర్చుపెట్టి ఒక గెస్ట్‌హౌస్ కట్టారు. దానిని నేను చూశాను. ఆ కన్‌స్ట్రక్షన్ మొత్తంకూడా కొలాప్స్ అయినది. చెక్కలతో చేసిన డోర్స్ అన్నీ చెదలు తినేసి పూర్తి శిథిలావస్థలో ఉంది. ఇంకా దానిని ఓపెన్ చేయడం కూడా జరగలేదు. దానిని కాంట్రాక్టర్‌కో,లీజుకో ఇచ్చారని తెలిసింది. దీనిపై ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. సీతారాం :- గౌరవ సభ్యులు చాలా సప్లిమెంటరీలు చేసారు. దీనికి సంబంధించి బసెస్ ఎన్ని ఉన్నాయని గౌరవ సభ్యులు అడిగారు. హైదరాబాదులో 9 బస్సులు. విశాఖపట్నంలో 2 బస్సులు. తిరుపతిలో 3 బస్సులు ఉన్నాయి. అయితే ఇవి చాలా వరకు కండిషన్ బాగా లేనటువంటి పరిస్థితిలో ఉన్నాయి. ఈ రోజు ముఖ్యమంత్రిగారి దగ్గర టూరిజం పాలసీపైన డిస్కషన్ జరుగుతుంది. అంటే రెవ్యూ జరుగుతంది. ఆ రెవ్యూలో కొత్త బస్సులను తీసుకోవాలనే ప్రతిపాదన ఉంది. ప్రభుత్వం దానిమీద నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. అట్లాగే 1986 నుండి దీనిపై ఎంత ఫైనాన్స్ చేయటం జరిగిందన్నారు. టూరిజం డిపార్ట్‌మెంట్ మీద కరెక్ట్ డైరెక్షన్ లేకపోవడం వలన, ఏవిధంగా చూస్తే ఫైనాన్స్‌ను పుల్ అప్ చేసుకోగలమో అనే ఆలోచన కొరవడడం మూలంగా ఇది చాలా వెనుకకు నెట్టి వేయబడింది. కొన్ని రాష్ట్రాలలో టూరిజం వలనే రాష్ట్ర ప్రభుత్వాలు నడుస్తున్నాయి. దురదృష్టవశాత్తు ఆ కల్చర్‌ను మనము ఎక్స్‌పోజ్ చేసుకోలేకపోయాము. రీసెంట్‌గా టూరిజం పాలసీని మేము ఎవాల్వ్ చేస్తున్నాము. దానిలో ఫైనాన్స్‌ను ఎల్లా పుల్‌అప్ చేసుకోవాలి. గవర్నమెంట్ నుండి ఎట్లా తీసుకోవాలన్నది దృష్టిలోకి తీసుకోవడం జరుగుతుంది. హార్సిలీ హిల్స్‌లో మంచినీటి

10.20 గురించి అడిగారు. దీని కోసం కొంత డబ్బు కేటాయించడం జరిగింది. ఫిల్మ్

ఉ॥ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు అక్కడ సినిమా షూటింగ్‌ల కోసం, మంచినీటిని

అక్కడి కి తీసుకురావడం కోసం అడుగుతున్నారు. ఈ ప్రతిపాదన ఇంకా ఫైనలైజ్ కాలేదు. అక్కడ ల్యాండ్‌స్కేపింగ్ చేయాలన్న దానిమీద ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవలసి ఉంది. అలాగే అరకులోయ, భీముని పట్నం లో కూడా ల్యాండ్ స్కేపింగ్ చేసి, దాని ద్వారా ఫ్లోరికల్చర్‌ను చేసి, దాని ద్వారా డిపార్ట్‌మెంట్‌కు ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఉన్నది. అలాగే చిత్తూరు జిల్లాలో గాని, ఇంకా ఇతర జిల్లాల గురించి గాని సభ్యులు చాలా ప్రశ్నలు వేశారు. టూరిజం డిపార్ట్‌మెంట్‌కు జిల్లా స్థాయిలో పరిపాలనా పరమైన చెక్‌పాయింట్ లేకపోవడం వల్ల ఏమి చేయాలనేది సరియైన విధంగా నిర్ణయించే అవకాశం లేదు గనుక ఇప్పుడు జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టరు ఛైర్మన్‌గా ఒక యాక్షన్ కమిటీని వేయడం జరిగింది. గౌరవ సభ్యులు బుచ్చి మహేశ్వరరావు గారు, ప్రసాద్ గారు తదితరులు అడిగిన వాటన్నింటిని జిల్లా స్థాయి యాక్షన్ ప్లాన్‌లో పెట్టి పంపితే వాటిని రాష్ట్ర స్థాయి యాక్షన్ ప్లాన్‌లో చేర్చడం జరుగుతుంది. శాసనసభ్యులు సూచించిన విషయాలను యాక్షన్ ప్లాన్లలో చేర్చమని కలెక్టర్లకు ఆదేశాలివ్వడం జరిగింది.

గౌరవ సభ్యులు శ్రీమతి ప్రతిభాభారతిగారు రోడ్డు ప్రక్క సౌకర్యాల గురించి అడిగారు. ఇప్పటికే బీచుపల్లి, సూర్యాపేటలో రెండు రెల్స్ పెట్టాము. సూర్యాపేటలో ఎపిక్యూరస్‌అనే ప్రయివేట్ సంస్థవారికి నెలకు పన్నెండు వేల రూపాయల లీజు ప్రకారం ఇవ్వడం జరిగింది. అలాగే బీచుపల్లిలోని మోటెల్‌ను ఒక వ్యక్తికి లీజుకివ్వడం జరిగింది. హిందూపూర్‌లో నిర్మాణంపూర్తయి, ప్రారంభానికి సిద్ధంగా ఉంది. అలాగే మిగతా చోట్ల ఈ మోటెల్స్ నిర్మాణానికిగాను స్థలాలను ఎంపిక చేసి ఇవ్వమని జిల్లా కలెక్టర్లను కోరాము. ఈ జిల్లా స్థాయి కమిటీలకు కలెక్టర్లను అధ్యక్షులుగా ఉంచడంలో అంతరార్థం ఏమంటే స్థలాలను ఇవ్వడానికి గాని, వాటిలో తలెత్తే సమస్యలను పరిష్కరించడంలో గాని కలెక్టరు కృషి చేస్తారు.

అలాగే బావికొండ, భీమిలి పర్యాటక కేంద్రాలకు యాక్షన్ ప్లాన్‌ను తయారు చేశాము. గౌరవ సభ్యులు అప్పయ్యదొరగారు బారువా, శాలిహుండం, బావనపాడు, కళింగపట్నం బీచ్ వీటి గురించి అడిగారు. ఇవన్నీ కూడా జిల్లా యాక్షన్ ప్లాన్‌లో చేర్చడం జరిగిందని తెలియచేస్తున్నాను.

అలాగే నాగార్జునసాగర్‌లోని గెస్ట్‌హౌస్‌ల గురించి అడిగారు. గతంలో అవి ఏవిధంగా ఉన్నాయో నాకు తెలియదు కాని ఇప్పుడు మాత్రం అక్కడి విజయవిహార్ గెస్ట్‌హౌస్‌ను చూస్తే తెలుస్తుంది.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :- విజయ విహార్ గెస్ట్‌హౌస్ కాదు. వేరే గెస్ట్‌హౌస్‌లు.

శ్రీ టి. సీతారామ్ :- అలాగే సాగర పర్యాటక విహార్ అని ఇంకొక గెస్ట్‌హౌస్ ఉంది. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన 8 గెస్ట్‌హౌస్‌లను వారు సక్రమంగా నిర్వహించలేకపోతున్నారు. వాటిని కూడా మేము అడిగాము. నాగార్జునసాగర్‌లో ఇప్పుడున్న వసతులు కాని, సౌకర్యాలు కాని ఒకసారి గౌరవసభ్యులు వెళ్లి చూసి ఇంకా ఏమైనా చేయవలసిన అవసరముందంటే సలహాలు ఇవ్వండి. వాటిని సరిదిద్దుకుంటాము. నేను ఈ మధ్యనే యూనిట్‌వైజ్ రివ్యూ

చేయడం జరిగింది. రెవ్యూ చేసిన తరువాత సంవత్సరానికి పది లక్షల రూపాయల ఆదాయం వస్తుందని తేలింది. టూరిజం డిపార్ట్మెంట్‌లో ఒక కొత్త డైరెక్షన్ ఇచ్చి మాసివ్‌గా, అగ్రెసివ్‌గా వెళ్ళాలన్న ముఖ్యమంత్రిగారి ఆదేశాలకనుగుణంగా కొత్త టూరిజం పాలసీని త్వరలోనే ప్రకటించబోతున్నాము. కాబట్టి మీరు ఏమైనా సలహాలు ఇస్తే వాటిని అందులో చేరుస్తాము.

రుషికొండ వాటి గాని భవాని ద్వీపం గాని ప్రభుత్వం చిత్తశుద్ధితో నిర్ణయం తీసుకొని ప్రయత్నించడం జరిగింది. కాని దురదృష్టవశాత్తూ వాని మీద కొన్ని అవకతవకలు జరిగాయని ఆరోపణలు రావడం జరిగింది. మేము క్లియర్‌గా ఉన్నాము. ఎవరికైనా ఏమైనా అనుమానాలుంటే మా దగ్గరకు వస్తే మేము అనుమాన నివృత్తి చేసి ముందుకు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నాము. రాబోయే కొత్త టూరిజం పాలసీలో వీటని కూడా చేరుస్తాము. రుషికొండను అతి తక్కువ కాలంలోనే పూర్తి చేసి. ప్రారంభిస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, హోటల్ ఇండస్ట్రీ గురించి గౌరవ సభ్యులు గోపాలకృష్ణ గారు అడిగారు. విశాఖపట్నంలో కొన్నింటిని ఇండస్ట్రీస్‌గా గుర్తించి సదుపాయాలను ఇస్తున్నారు. కాకినాడలో ఇవ్వడం లేదన్నారు. ఈవిషయాన్ని ఈ రోజే పరిశీలించి సరిచేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను.

డాక్టర్ అబ్దుల్ రెహమాన్. ఎస్. (విశాఖపట్నం) :-అధ్యక్షా, మంత్రిగారి సుదీర్ఘ ఉపన్యాసం తరువాత ఒకచిన్న ప్రశ్న. విశాఖపట్నంలో విశాఖ ఉత్సవ్‌ను నిర్వహించారు. చాలా సంతోషం. నేను బ్యూరాక్రాట్లను అనడం లేదు కాని. అందులో స్థానిక ప్రజా ప్రతినిధులను విస్మరించారు. కనీసం ఇకముందైనా ఆలా జరగకుండా చూడాలని మీ ద్వారా వారికి నా సూచన.

శ్రీ డి. చినమల్లయ్య (ఇండుర్తి) :- అధ్యక్షా. కరీంనగర్ జిల్లా రామగిరి ఖిల్లా చాలా ప్రాముఖ్యమైన అతి ప్రాచీన మైన. శ్రీరాముడు నివసించినటువంటి ప్రాంతం. ఆ ఖిల్లా పూర్తిగా కూలిపోయింది. శిథిలావస్థలో ఉంది. ఇంతకుముందు సమావేశాలలో కూడా దీనిని టూరిజం డిపార్ట్మెంట్ క్రింద తీసుకుంటామని అంగీకరించారు. దీనిమీద ఇప్పటివరకు ఏ చర్యా తీసుకోలేదు. ఇప్పటికయినా టూరిజం డిపార్ట్మెంట్ వారు దీనిని తీసుకునే ఆలోచనచేస్తారా?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి :- అధ్యక్షా. మీ ద్వారా మంత్రిగారిని ఒక ప్రశ్న అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లోని పర్యాటకకేంద్రాలన్నీ దాదాపుగా శిథిలావస్థలో ఉన్నాయి. నాగార్జున సాగర్‌ను దీనికి ఒక ఉదాహరణగా తీసుకోవచ్చు. ఎంతో విలువైన కట్టడాలు అక్కడ నిర్మించినప్పటికీ అక్కడ సౌకర్యాలు కల్పించక పోవడం వల్ల ప్రయాణీకులు సరిగా రావడం లేదు. అవి ప్రయాణీకులను ఆకర్షించడం లేదు. కొండవీడు అమరావతి లాంటి చారిత్రాత్మక ప్రదేశాలరక్షణ కోసం ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగింది ? అసలు బడ్జెట్‌లో ఈ పర్యాటక ప్రాంతాలతోబాటు చారిత్రాత్మక కట్టడాలను నిలబెట్టుకోవడం కోసం ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకుంటుంది. దానికి ఎన్ని నిధులు కేటాయించారని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ టి. సీతారామ్ :- అధ్యక్షా. ఈ బౌద్ధారామాల విషయంలో ఒక సమస్య ఉంది. వాటిని టూరిజం డిపార్ట్‌మెంట్ నేరుగా తీసుకొనడానికి వీలు లేదు. అవి పురావస్తుశాఖ పరిధిక

వస్తాయి. మ్యూజియాల నిర్మాణం గాని, బడ్జెట్ కేటాయింపు గాని పురావస్తు శాఖ చూస్తే, టూరిస్ట్ కేంద్రంగా చేయడం.. మిగతా వాటిని మేము చేస్తున్నాము. అలాగే చారిత్రాత్మక కట్టడాలకు సంబంధించినంతవరకు జిల్లాస్థాయి కమిటీలను అడగడం జరిగింది. శిధిలావస్థలో ఉన్నవాటిని ఏవిధంగా పునరుద్ధరించాలన్న విషయాలను ఈ కొత్త పాలసీలో పెట్టడం జరుగుతుంది. గౌరవ సభ్యులు ఏ సూచనలు చేశారో వాటిని అందులో చేర్చడం జరుగుతుంది. తరువాత వాటిని పర్యాటక కెంద్రాలుగా అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తాము. కాబట్టి ఇలాంటి ప్రతిపాదనలను దయచేసి జిల్లా కలెక్టర్లకు ఇవ్వండి. ఎందుకంటే టూరిజంకు సంబంధించినంత వరకు జిల్లా కలెక్టరు చైర్మెన్ కాబట్టి వారికివ్వండి.

గౌరవ సభ్యులు రెహమాన్‌గారు విశాఖ ఉత్సవ్‌లో ప్రజాప్రతినిధులను పిలవలేదని చెప్పారు. వారికి చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ప్రొటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములను చేయమన్నాము. ఇక ముందు అలాంటివి జరగకుండా చర్యలు తీసుకుంటాము. కమిటీల గురించి అడిగారు. ఇవి జిల్లాస్థాయిలో అధికారపరమైన ఎగ్జిక్యూటివ్ కమిటీలు. అలాగే జిల్లా స్థాయిలో సలహా కమిటీలను కూడా వేస్తున్నాము. వాటిలో ప్రజాప్రతినిధులను. విభిన్న రంగాలకు చెందిన ప్రముఖులను నిష్ణాతులను సభ్యులుగా వేయడం జరుగుతుంది

శ్రీమతి ఎన్. లక్ష్మీ పార్వతి :- నిధులు ఎంత కేటాయించారో చెప్పలేదు. అధ్యక్షా, విలువైన ఈ కళాఖండాలన్నీ అంతరించి పోతున్నాయి. దీనికోసం తగిన చర్యలు తీసుకొనడానికి ఏవిధమైన చర్యలు చేపట్టారు ? మంత్రిగారు స్పష్టంగా చెప్పలేదు. అసలు ప్రభుత్వం వద్ద దీనికి సమాచారం ఉందా, మీరు నిధులు ఎన్ని కేటాయించారని అడుగుతున్నాను.

10.30 ఉ॥ శ్రీ టి. సీతారాం :- అధ్యక్షా, నేను గౌరవసభ్యులకు మనవి చేసుకుంటున్నాను ఏవయితే కళాఖాండాలు శిధిలావస్థలో ఉన్నాయో, వాటిమీద ప్రభుత్వానికి భిన్నాభిప్రాయం లేదు. మేము కూడా ఏకీభవిస్తున్నాం. దీన్ని న్యూ టూరిజమ్ పాలసీలో ఒక సబ్జెక్ట్ క్రింది తీసుకోవడం జరుగుతుంది. ఆ పాలసీలో గవర్నమెంటు విధానపరమయిన నిర్ణయం ఇంకా ప్రకటించవలసి ఉంది. పాలసీ చేసి తగు చర్యలు తీసుకుంటాం గవర్నమెంటు నుంచి ఈ పాలసీని ఎవాల్వ్ చేసినపుడు , ఈ కండిషన్స్ పరిధిలోకి దాన్ని తీసుకొని కావలసిన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

కొబ్బరి చెట్లపై పన్ను

229 -

*3948 - శ్రీ ఎ.జె.వి.బి. మహేశ్వరరావు :- పెద్ద తరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) గోదావరినది గట్లపై ఉన్న కొబ్బరి చెట్లపై సంవత్సరానికి విధించుచున్న పన్ను ఎంత.

(ఆ) 99 సంవత్సరాలకు లీజుకు ఇచ్చిన నదిగట్లపై ఉన్న కొబ్బరి చెట్లపై సంవత్సరానికి పన్ను ఎంత.

(ఇ) లీజు అనుమతి లేకుండా పెంచిన కొబ్బరి చెట్లపై వసూలు చేసుకున్న పన్ను మొత్తమెంత ?

భారీ, మధ్య తరహా సాగునీటి శాఖామంత్రి (శ్రీతుమ్మల నాగేశ్వరరావు) :- (అ) సంవత్సరానికి చెట్టు ఒక్కంటికి రూ. 10/-

(ఆ) మొదట్లో, 99 సంవత్సరాలపాటు సంవత్సరానికి చెట్టు ఒక్కంటికి రూ 1/ దరిమిలా, కౌలు కాలపరిమితిని 50 సంవత్సరాలకు తగ్గిస్తూ ఈ పన్నును సంవత్సరానికి చెట్టు ఒక్కంటికి రూ. 5/- రూ. 10/- లకు దశలవారీగా పెంచడం జరిగింది.

(ఇ) ఏమీ లేదు. పన్ను విధింపు విధానం పరిశీలనలో ఉంది.

శ్రీ ఎ. జె.వి బుచ్చి మహేశ్వరరావు :- అధ్యక్షా, వేలాది కొబ్బరి చెట్లు ధనవంతుల చేతుల్లో ఉండడం వల్ల, ఏటి గట్లమీద ఉన్న కొబ్బరిచెట్టును 99 సం॥లకు లీజ్‌కు తీసుకోవడం వల్ల మన ప్రభుత్వానికి వచ్చే ఆదాయం చాలా తక్కువ ఒక్క రూపాయి అంటే ఇది ఎంతవరకు సమంజసం అని అడుగుతున్నాను. ఇంతవరకు అనుభవించారు గనుక ఇప్పుడైనా ప్రభుత్వం పబ్లిక్ ఆక్షన్ పెట్టినట్లయితే మన రాష్ట్ర ఆర్థికపరిస్థితిని మెరుగుపరచుకోవడానికి అవకాశం ఉంటుంది. పబ్లిక్ ఆక్షన్ పెట్టడానికి ఏమయినా చర్యలు తీసుకుంటారా? అని మంత్రివర్యులకు అడుగుతున్నాను. అలాగే ఈ చెట్లను 99 సంవత్సరాలకు లీజ్‌కు ఇవ్వడం దారుణమయిన విషయం; బాధాకరమయిన విషయం. ఇంతవరకు ఒక్క రూపాయి పన్నుతో ఎంత వసూలు వచ్చింది. ఒక్క రూపాయి కూడా కట్టనటువంటి పరిస్థితులున్నాయి. ఇవన్నీ ధనవంతుల చేతుల్లో ఉన్నవారి చేతుల్లో ఉన్నాయి. పేదవారి చేతుల్లో లేవు. కాబట్టి పబ్లిక్ ఆక్షన్ పెట్టి ఈ పన్నును పెంపు చేయడం వల్ల త్వరిగతిన లక్షలాది రూపాయలు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఇంతవరకు ఎంత వసూలు వచ్చిందని మంత్రివర్యులను అడుగుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- గౌరవ సభ్యులు చెప్పింది ప్రభుత్వ ఆలోచనలో ఉంది. ఇప్పటి వరకు 50 సంవత్సరాలకు 10 రూపయల చొప్పున వసూలు చేస్తున్నాం. అదేవిధంగా ఓపెన్ ఆక్షన్ పెట్టాలి. వాటర్ యూజర్స్ అసోసియేషన్‌లో పంట కాల్వల మీద, ఏటి గట్ల మీద ఉన్నటువంటి చెట్లను రైతులకు అప్పచెప్పాలి. సభ్యులయొక్క ఆలోచన తీసుకొని, బిల్లులో దానికి అనుగుణంగా కార్యక్రమం చేపడుతామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ.జె.వి బుచ్చి మహేశ్వరరావు :- కాని ఎంత వచ్చిందో చెప్పలేదు అధ్యక్షా,

**(పోస్ట్‌పోన్డ్ ఎల్. ఎ. క్యు నెం 3720 - ఎస్. నెం 147 4 - 3- 1997 న ఆన్సర్ చేయబడినది.)**

శ్రీ . ఎం. రంగారెడ్డి (మలక్‌పేట) :- అధ్యక్షా, ఆరోజు ఈ మహబూబ్ మాన్షన్ గురించి క్లియర్‌గా అడిగాం. అక్కడ ఉన్నటువంటి దుకాణాలు, ఎలక్ట్రిక్ దుకాణాలు గాని, బాణ పంచా దుకాణాలు గాని, స్కూటర్ దుకాణాలు గాని ఎవరి పేరు మీద ఉన్నాయి? మీ దగ్గర ఏమయినా సమాచారం ఉందా ? ఉంటే మీరు ఎందుకు యాక్షన్ తీసుకోలేదు. చట్టంలో అలా రాసి ఉందని మీరు మొన్న అన్నారు. ఆవిధంగా ఉంటే ఇల్లీగల్‌గా విడిపిస్తున్నప్పుడు చట్టం తెచ్చిదాన్ని ఎందుకు క్యాన్సిల్ చేయడం లేదు.

శ్రీ వై. ఎల్లారెడ్డి :- అధ్యక్షా, ఈ విషయంలో అడ్వకేట్ జనరల్ గారి సలహా తీసుకొని తప్పకుండా చర్యలు తీసుకోవడానికి ప్రయత్నంచేస్తాం.

శ్రీ ఎం. రంగారెడ్డి :- సార్, రైతులకు సంబంధించిన మార్కెట్ ఇది. రైతుల వినియోగం కోసం ఇది ఏర్పాటు చేయబడింది సార్. అయితే కొంతమంది వ్యాపారీలు అధికార్లతో కుమ్మక్కై, అక్కడ షాప్‌లు కబ్జాచేసి మార్చి వెయడం జరిగింది. ఇది రైతులకు సంబంధించిన విషయం సార్. రైతులకు సంబంధించినటువంటి విత్తనాల కొసం, క్రిమిసంహారక మందుల కోసం ఈ షాప్‌లను వాడుకోవాలి. అవసరమయితే అసెంబ్లీలో బిల్లు తెచ్చి అక్కడ ఉన్నటువంటి ఇల్లీగల్ ఆక్యుపెంట్స్‌ను తొలగించాలి.

డా. జి. విజయరామారావు :- స్పీకర్ సార్, ఇది ప్రధానంగా మార్కెట్ కమిటీ కాబట్టి వ్యవసాయానికి సంబంధించినటువంటి యాక్టివిటీస్ మాత్రమే ఈ మార్కెట్ కమిటీలో జరగాలి. అలా జరుగకుండా, దీంట్లో ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించినటువంటి, మరి ఇతర వాటికి సంబంధించి వ్యాపారాలు జరుగుతున్నాయి. అగ్రికల్చర్ మార్కెటింగ్‌ను వేరేవిధంగా వేరే అవసరాలకు వాడుకునెందుకు మార్చడానికి కారణాలు ఏమి? ఇలా ఎందుకు మార్చవలసి వచ్చింది? రైతులకు సేవలను అందించకుండా ఈ మార్కెట్‌ను వేరే విధంగా ఉపయోగించడానికి ముఖ్యమయిన కారణాలు ఏమి?

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి :- అధ్యక్షా, ఏవయితే షాప్‌లు అలాట్ చేశారో, వాటి వల్ల ప్రభుత్వానికి నష్టంచేసే విధంగా ఉన్నాయి. ఎందుకంటె 99 సంవత్సరాలకు లీజ్‌కు ఇచ్చి మార్కెట్‌తో సంబంధం లేని వాళ్ళకు అక్కడ ఫ్లాట్స్ ఇచ్చిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? వస్తే వాళ్ళను వెకెట్ చెయించడానికి ఏ విధమయిన చర్యలు తీసుకున్నారు.

శ్రీ సి. కృష్ణ యాదవ్ (హిమాయత్ నగర్) :- అధ్యక్షా ఈ మహబూబ్ మాన్షన్ మార్కెట్‌లో బినామి పేర్ల మీద ఉన్నటువంటి షాప్‌లు మార్కెట్‌కు సంబంధం లేని షాప్‌లు మొదలగు వాటికి సంబంధించి నిబంధనలలో ఉన్న విషయం వాస్తవమేనా ఈ మార్కెట్‌లో బినామి పేర్ల మీద ఎవరయితే షాప్‌లు నడిపిస్తున్నారొ, వారి పేర్లను సభముందు ఉంచుతారా? ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆవిదంగా వాళ్ళు షాప్‌లు కట్టడానికి అనుమతి ఇస్తారా? లేకుంటె ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- అధ్యక్షా, ఉస్మాన్‌గంజ్‌ను మహబూబ్ మాన్షన్‌కు మార్చడం జరిగింది. బినామి పేర్లమీద చాలామందికి అలాట్‌చేయడం జరిగింది. ఎవరయితే అక్కడ మొదటి నుంచి ఉన్నారో, కమీషన్ ఏజెంట్స్‌గాని, రైతులు గాని, అటువంటి వాళ్లకు వీటిని అలాట్ చేయాలి. ఒక్కొక్కరికి 10 షాప్‌లు కూడా ఉన్నాయి. వాటిని క్యాన్సిల్ చేసి, లేని వాళ్ళకు అలాట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ వై. ఎల్లారెడ్డి :- అధ్యక్షా, ఇపుడు బినామి పేర్ల మీద వ్యాపారం చేస్తున్నారన్నది ఒక సమస్య తర్వాత నాన్ - నోటిఫైడ్ కమోడిటీస్‌ను కూడా సేల్ చేస్తున్నారన్నది మరొక సమస్య. ఈ రెండు కూడా అప్పటి ప్రభుత్వం యిన్‌స్ట్రక్షన్స్ ప్రకారం, అపుడు ఏర్పాటు చేసిన లీజ్ డీడ్ ఏదయితే ఉందో, దాని ప్రకారం, అందులో ఉన్నటువంటి షరతుల ప్రకారం

తీసుకున్నటువంటి వ్యాపారస్తులు తమ ప్లాట్‌లోగాని పూర్తిగా గాని, కొంత భాగం గాని ఇతరులకు సబ్‌లీజ్‌కు ఇవ్వడానికి డీడ్‌లో అవకాశం కల్పించడంవల్ల ఆవిధంగా చేశారు.

తర్వాత నాన్ - నోటిఫైడ్ కమోడిటీస్‌ను కూడ అమ్మడానికి 82 షాప్‌లకు అనుమతి ఇవ్వడం జరిగింది. ఆవిధంగా వీటిని అమ్ముతున్న మాట వాస్తవమే. 19-6-80 నాడు ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ ప్రకారం రైతులకు ఉపయోగపడే ఏ కమోడిటీ అయినా సరే ఆ మార్కెట్‌లో అమ్మడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అయినప్పటికి గౌరవ సభ్యుల సూచనల మేరకు, ఈ ప్రభుత్వం కూడా అడ్వకేట్ జనరల్ సలహా తీసుకొని, ఏ విధంగా వాళ్ళను ఖాళీ చేయించాలి, ఏవిధంగా అక్కడ సక్రమంగా వ్యవసాయ వృత్తికి సంబంధించిన ఉత్పత్తులు మాత్రమే అమ్మడానికి, ఆలోచించి తగిన చర్యలు తీసుకుంటాం.

శ్రీ సి. కృష్ణ యాదవ్ :- అధ్యక్షా, అడ్వకేట్ జనరల్ సలహా అవసరం లేదు. సార్. ఆ మార్కెట్‌ను ఏ ఉద్దేశంతో అక్కడకు షిఫ్ట్ చేశామో...

(అంతరాయం)

బినామి పేర్ల మీద ఒక్కొక్కరికి 4 షాప్‌లున్నాయి. మార్కెట్‌లో సంబంధం లేని వాళ్ళను ఇమీడియట్‌గా ఖాళీచేయించి, ఇతరులకు న్యాయం చేయండి.

10 .40 ఉ॥ శ్రీ ఎమ్. రంగారెడ్డి :- అధ్యక్షా, నా మనవి ఒకటే. ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి వేలాది మందిరైతులకు అన్యాయం జరుగుతోంది. అక్కడ ఉన్నటువంటి మధ్యదళారుల చేతుల్లో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. అందువల్ల హౌస్ కమిటీని వేసి సమగ్రమైన దర్యాప్తుజరిపించండి. లేకుంటే రాష్ట్రంలోని రైతులు ఇట్లాగే అన్యాయానికి గురౌతారు.

శ్రీవై. ఎల్లారెడ్డి :- అధ్యక్షా, మేము తప్పకుండా సమగ్రంగా విచారించి న్యాయపరమైన సలహా తీసుకొని చర్య తీసుకొంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఎంక్వయిరీ చేయిస్తామన్నారు కదా ? కూర్చోండి..

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- లేనివాళ్లకు ఇచ్చారు. ప్రొటక్షన్ ఇవ్వండి.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, హైదరాబాదు సిటీలో ట్రాఫిక్ పెరిగిపోయినందు వల్ల సిటీలో మార్కెట్ ఉన్నందువల్ల ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురౌతున్నాయన్న ఉద్దేశంతో ఎగ్రికల్చరల్ మార్కెట్‌ను ఔట్‌స్కర్ట్స్‌కు తరలించడం జరిగింది.దీనిని కమర్షియల్‌గా మార్చడానికి వీలు లేదు. అలా చేసినట్లయితే లీజ్‌ను కేన్సిల్ చేయడానికి అవకాశం ఉంటుంది. కనక దీనిని గురించి థరోగా ఎగ్జామిన్ చేసి ఎక్స్‌పిడైట్ చేయాలని కోరుతున్నాను.

**Mr. Speaker** :- You get it enquired. If there are any benami transactions , you direct them, to remove.

శ్రీ వై. ఎల్లారెడ్డి :- సభ్యుల అభిప్రాయాలను అర్థం చేసుకొని తప్పకుండా సమగ్రంగా విచారించి చర్య తీసుకొంటామని మరొకసారి మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్. నరసింహా రెడ్డి :-అధ్యక్షా, ఇది కోట్ల రూపాయల ఆస్తి...

మిస్టర్ స్పీకర్ :- ఎంక్వయిరీ చేసి చర్యతీసుకొంటామన్నారు. కూర్చోండి.

శ్రీమతి రెడ్డి రంగారెడ్డి :- హౌస్ కమిటీ వేయమనండి.

**Mr. Speaker** :- No House Committee.

## స్వల్ప వ్యవధి ప్రశ్న - వ్రాగూప సమాధానము

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 4718-(ఎఫ్)- సర్వశ్రీ బి. వెంకటేశ్వరరావు, పి. రామయ్య, జె. వెంకయ్య, యన్. రాఘవరెడ్డి. యస్. రామమోహన్‌రావు, సిహెచ్. రాజిరెడ్డి, శ్రీమతి పి. భారతి, శ్రీ డి. రాజగోపాల్, శ్రీ జె. రంగారెడ్డి, శ్రీయన్. నరసింహా రెడ్డి :- వ్యవసాయశాఖ మంత్రి దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా :

(అ) రాష్ట్రంలో కాంప్లెక్స్ ఎరువుల దరలను పెంచేందుకు అనుమతించిన విషయం నిజమేనా ;

(ఆ) రాష్ట్రంలోని వివిధ పంటల ఉత్పత్తి వ్యయం వాటి ప్రభావంఎలా ఉంటుంది.

(ఇ) రాష్ట్రంలోని రైతుల ప్రయోజనాలను ప్రత్యేకంగా చిన్న. సన్నకారు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ఏవిధమైనచర్యలు తీసుకున్నారు. అయితే వారి వివరాలుఏమిటి?

వ్యవసాయ శాఖామంత్రి ( శ్రీ కె. విద్యాధరరావు) :- (అ) అవునండి.

(ఆ) వివిధరకాలైన పంటలకు ఎరువుల మోతాదులు వివిధ రకాలుగా మారుతుంటాయి. కాబట్టి, పంటతీరును బట్టి హెక్టారుకు దాదాపు రూ. 60/- నుండి రూ. 100/- ల వరకు కాంప్లెక్సు ఎరువుల ధరలలో వ్యత్యాసం ఉండవచ్చు.

(ఇ) రాష్ట్రంలోని రైతులందరికి పొటాష్, నత్రజని ఎరువులను సబ్సిడీ ధరలపై సరఫరా చేయడం జరుగుతున్నది. రైతులకు గరిష్ట రిటైల్ ధరలపై ఎరువులను సకాలంలో సరఫరా చేసేందుకు అన్ని చర్యలను తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) :- అధ్యక్షా, పోయిన సంవత్సరం జనవరిలో పెంచారు. ఈ సంవత్సరం జనవరిలో పెంచారు. ధరను ఎన్నిసార్లు పెంచారు? దానితోపాటు మేము (బి) ప్రశ్నలో ఎరువుల ధర పెంపకం వల్ల ఆహార ధాన్యాల ఉత్పత్తి ఖర్చు ఎంత పెరుగుతుందని అడిగాం. అందుకు సమాధానంగా పంట తీరును బట్టి హెక్టారుకు దాదాపు రూ. 60ల నుండి రూ. 100ల వరకు కాంప్లెక్సు ఎరువుల ధరలలో వ్యత్యాసం ఉండవచ్చునన్నారు.

ధరలను ఏ దామాషా ప్రకారం పెంచారు? రాష్ట్రంలోని రైతులందరికి నత్రజని ఎరువులను సబ్సిడీ ధరలపై సరఫరా చేయడం జరుగుతున్నదని చెప్పారు. కాని ఇప్పుడు పరిస్థితి చూస్తే కాంప్లెక్స్ ఎరువుల ధరలను విపరీతంగా పెంచారు. 346 రూపాయలు ఉన్న 20:20 ధర అమాంతంగా 380 రూపాయలకు పెరిగింది. అంటే 34 రూపాయలు పెరిగింది. కాదంటే మీరు పరిశీలించండి. మీరు ధర పెంచడం వల్ల ఫ్యాక్ట్ కంపెనీ 60వేల టన్నులు సరఫరా చేస్తామన్నారు కాని 40వేల టన్నులను మాత్రమే చేయదలచుకొన్న మాట నిజం. అట్లాగే మద్రాస్ ఫెర్టిలైజర్ కంపెనీ ప్రభుత్వం ధర పెంచినందువల్ల మరొక 50 వేల టన్నుల కాంప్లెక్స్ ఎరువులను పంపిస్తామన్నారు. వారుకూడా ముందు 25 వేల టన్నులను సరఫరా చేసిన మాట వాస్తవం కాదా? ఇకపోతే వ్యవసాయ శాస్త్రజ్ఞులు ఎరువులను ఎక్కువగా వాడడం వల్ల భూమి చెడిపోతుంది. కాబట్టి ఎక్కువగా ఎరువులు వేయవద్దన్నారు. ఇక పాత ధరల ప్రకారంగా వాటిని సరఫరాచేసేందుకు కలక్టర్లకు ఉత్తర్వులు పంపామన్నారు. మీ ఏ జిల్లాలో ఎంతెంత సరుకును అక్రమంగా ఉన్నదానిని బయటకు లాగి సరఫరా చేశారో ఆ వివరాలు ఇస్తారా. నేను రెలవంట్ ప్రశ్నలు అడిగాను. కాబట్టి సమాధానం చెప్పాలి. మీరు సబ్సిడీ మీద ఎరువులు ఇవ్వ లేదు. పైగా ధర పెంచారు. వ్యవసాయ శాఖవారు చాలా చోట్ల డీలర్స్‌తో కుమ్మక్కయ్యారు. ఎరువుల ధరలను ఒకసారి కాదు. రెండుసార్లు పెంచారు అన్నది వాస్తవం కాదా? ఎక్కడెక్కడ మీరు ఎరువులను సరఫరాచేశారు ?

శ్రీ కె విద్యాధరరావు :- అధ్యక్షా, పెద్దలుబోడెపూడి వారు సూటిగానే ప్రశ్నలు అడిగారు. బహుశా వారి దృష్టికి కొన్ని వాస్తవాలు రాలేదనుకొంటాను కొంత సమాచారం లోపించిందేమో క్షమించవలసిందిగా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వారు చెప్పినట్లు రెండుసార్లు కొన్నిరకాల ఎరువుల ధర పెరిగిన మాట వాస్తవం ఎన్.పి.కె నైట్రొజన్. పొటాష్..ఫాస్ఫరేట్ ఎక్కువగా ఇక్కడ ఉన్నది కాదు. విదేశాలనుంచి రాకే పాస్ఫరస్‌ను ఇంపోర్ట్‌చేసుకోవడం జరుగుతోంది. అందువల్ల కాంప్లెక్స్‌ఎరువుల ధరలు ఇంపోర్ట్ చేసుకొనే మెటీరియల్ ధరవరల మీద ఆధారపడి ఉంటాయి. ఇక రెండవది ఇది డీకంట్రోల్ ఫెర్టిలైజర్ అన్నది వారు గుర్తుంచుకోవాలి. వారువక్తగా చెప్పారు. నైట్రోజన్ ఎక్కువగా వాడడం వల్ల భూసారం దెబ్బతినే పరిస్థితి ఉందని అన్నారు నేనుకాదనడం లేదు. దీనివల్ల చౌడు తేలిపోయే పరిస్థితి ఉంది. అందువల్ల నైట్రొజన్‌ను ఎక్కువగా వాడడాన్ని డిస్కరేజ్ చేసి ఎక్కువ పొటాష్ వాడడాన్ని ఎంకరేజ్ చేయవలసిన అవసరంఉంది. గతంలో కేంద్ర ప్రభుత్వానికి పదేపదే చెప్పిన గత కాంగ్రెస్ ప్రభుత్వంలో వత్తిడి చేసినా అప్పుడు పట్టించుకోలేదు. కేంద్రంలో దేవగౌడ ప్రధానమంత్రి అయిన తరువాత ముఖ్యమంత్రిగారు చొరవతీసుకోవడం వల్ల పొటాషియం,. పాస్ఫేట్ మీద సబ్సిడీ ఇవ్వడం వల్ల ధరలు తగ్గాయి. అయితే. 6.7.96 న 1996-97లో ఖరీఫ్ పంట సమయంలో రేట్లు పెరగడం మూలంగా 5 పర్సంట్ వరకు పెంచినప్పటికీ మానుఫ్యాక్చరర్స్‌కు గిట్టుబాటు కాలేదు. ఫ్యాక్ట్ కంపెనీ 17 :17:17 ను ఉత్పత్తిచేస్తున్న సంగతి మీకు తెలుసు. ఆలాగే 20 :20 ఉంది. మెగాస్ ఫెర్టిలైజర్స్ ఉంది 17:17:17 బస్తాకు మద్రాసులో 397 రూపాయలు ఇస్తుంటే మన రాష్ట్రంలో 360 రూ. లు ఫిక్స్ చేశాం. దాని

వల్ల 17:17:17 ప్రొడక్షన్‌ను 40 పర్సంట్ తగ్గించడం జరిగింది. దానిని మన రాష్ట్రంలో 1 లక్షా 80 వేల టన్నులు వాడుతుంటే కేవలం 10 వేల టన్నులను మాత్రం విడుదల చేయడానికి వారు అంగీకరించారు. ఫలితంగా ఎరువులకు మన రాష్ట్రంలో విపరీతమైన కొరత ఏర్పడి తమిళనాడు మధ్యప్రదేశ్ వంటి సరిహద్దు రాష్ట్రాల నుంచి కొన్ని జిల్లాలకు ఎరువుల్ని తెచ్చి అమ్మడం ప్రారంభించారు. ఇక్కడి రైతులు పొరుగు రాష్ట్రాలలోని సరిహద్దు జిల్లాలకు వెళ్ళి కొనుగోలు చేయడం మొదలు పెట్టారు. మన రాష్ట్రంలో ఈ వెరైటీస్ అంటే 17:17:17, 20:20 వాడతారన్నది అందరికీ తెలుసు. రిటైల్‌లోగాని, హోల్‌సేల్‌లోని ధరలు పెరిగాయని కాకుండా అసలు మానుఫ్యాక్చర్స్‌కే కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ పెరిగిపోయి ధర గిట్టుబాటు కాకపోవడంతో ప్రొడక్షన్‌నే 40శాతం తగ్గించివేశారు. దీనివల్ల రైతులకు ఇబ్బంది కలుగుతున్నదనే విషయాన్ని గుర్తించి మన రాష్ట్రంలో 20 : 20 కి సంబంధించి 22.10.96 న ధరను 10 రూపాయలు పెంచడం జరిగింది. వారు బ్లాక్ మార్కెట్‌కు తరలించిఎక్కువ ధరకు అమ్ముకునే అవకాశం లేకుండా 20 : 20 కి 10రూపాయలు 17 :1 7 : 17 కు 20రూపాయల చొప్పున ధరలను పెంచడం జరిగింది. తద్వారా 17 : 17 :17 ను 60 వేల టన్నుల దాకా మనరాష్ట్రానికి ఒక్క నెలలో పంపించడం జరిగింది. 20 : 20 గణనీయంగా 60 వేల 10.50 టన్నులకు పైగా పంపించడం జరిగింది. ఈ 317. 20 - 20 ఎంఆర్‌పి ఫిక్సు ఉ॥ చేశాము. ప్రత్యేకమైనకేసుల్లో కావాలంటె కొనుగోలు చేస్తున్నారు.కొనుగోలు చేయడానికి అవకాశంగా అందుబాటులో ఉంచడం జరిగింది. బయట మార్కెట్‌లో40-50 రూపాయలు ఇచ్చి బ్లాకులో దొంగతనంగా అమ్మితే ఫెర్టిలైజరును కొనుక్కోవడం జరుగుతుందని, 10రూపాయలు పెంచడం జరిగింది. అవిధంగా ఈనాడు పెంచడం జరిగింది. ది. 1.4.95 నుంచి కేంద్ర ప్రభుత్వం మళ్ళీ కాంప్లెక్స్ ఎరువులను, నైట్రొజన్ - యూరియా ఎక్కువ వాడుతున్నారని ధరను కొద్దిగా పెంచి కాంప్లెక్సు ఎరువులకుసబ్సిడీలు ఇవ్వడం జరిగింది. టేబుల్ మీద ఆ వివరాలు పెడదతానని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ వి. వెంకటేశ్వరరావు :- ఫాక్టు కంపెనీ 20 - 20 ధర పెంచినట్లయితే, ఒకసారి 1996-97 వేల టన్నులు సరఫరా చేయలేదు. ధర పెంచితే ఇంకా 60వేల టన్నులు ఇస్తామన్నారు. అప్పుడు మొత్తం లక్ష 10వేల టన్నులు ఇవ్వాలి - ఇవ్వలేదు. 1996 సంవత్సరంలో మిర్చి ఇతర రబి పంటలకు కావాలని రైతులుఅడిగితే మీరు ధర పెంచుతూ ఇవ్వలేదు. ఏమి చర్య తీసుకున్నారు? ధర పెంచితే ఇస్తామన్నారు. ఎందుకు ఇవ్వలేదు. 317 ఉత్పత్తి తక్కువ అయింది.మద్రాసు ఫెర్టిలైజర్స్ కంపెనీ వారుకూడా ఇస్తామని ఇవ్వలేదు. ధర పెంచినందువల్ల జరిగింది ఏమిటి? సన్నకారు చిన్నకారు రైతుల విషయంలో మేము అడుగుతున్నాము. పెంచిన ధరల ప్రకారం పేద రైతులు ఎవరూ కొనే స్థితిలోలేరు. కాంప్లెక్సు ఎరువులు వేయకపోతే పంటలురావు. ఇప్పటికే మన రాష్ట్రంలో 1988-89 లో 129 లక్షల టన్నుల ఆహారధాన్యాలు పండిస్తే గత సంవత్సరం 116లక్షల టన్నులకు పడిపోయింది. కాలువల్లో నీరు అందక, ఎరువులు అందక పడిపోయిందని శాస్త్రజ్ఞుల అంచనా. ఈ సంవత్సరం అవసరమైన ఎరువులు సరఫరా చేయడానికి దిగుమతి చేసుకోవడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంది? సన్నకారు, చిన్నకారు రైతులకు సబ్సిడి ఇస్తారా లేదా యని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. నర్సింహరెడ్డి :- నైట్రోజన్ గరిష్ట ధరలకు సరఫరా చేస్తున్నారు అంటున్నారు. ఖరీఫ్‌లోగాని, రబీలో గాని ప్రభుత్వం నిర్ణయించిన దానికంటె ఎక్కువ ధరలకు వ్యాపారస్తులు అమ్మారు. మేము స్పష్టంగా ఎరువుల దరలతోసహా ఎవిడెన్సు చూపించాము. కారణాలు ఏమిటంటే, 50 శాతం డీలర్లు, 50 శాతం పబ్లిక్ సెక్టారు, ప్రభుత్వ సంస్థలకు సొసైటీలు అని చెప్పారు. ఇది దొరికినపుడు అది దొరకకుండా చేయడం. అది దొరికినప్పుడు ఇది దొరకకుండా చేసిషార్టేజీనిసృష్టించి బ్లాకుమార్కెట్‌లో అమ్మిన విషయం మీ దృష్టికి వచ్చిందా? రెండవది -భవిష్యత్తులో బ్లాకు మార్కెటు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారా లేదా? మూడవది - ఈ బ్లాకుమార్కెట్ జరిగే సందర్భంలో అధికారులు నిరాసక్తితో ఉన్నవారిపై తగిన చర్య తీసుకుంటారా లేదా?

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి (జనగామ) :- మంత్రిగారికి దీనికి సంబంధించి -మంత్రిగారు చెప్పినదానికి నా దగ్గర ఎవిడెన్సు ఉన్నది -పంపిస్తున్నాను. కృష్ణా జిల్లా, మైలవరం గ్రామంలో ఎక్కువ ధరలకు అమ్మితె రైతులు పట్టుకుని వ్యవసాయ శాఖకు అప్పగించారు.దీని మీద విచారణజరిపి డీలరును సస్పెండు చేస్తున్నామని జడ్‌పిటిసి మెంబరు, శ్రీ జమ్మలయ్యకు లెటర్ ఇచ్చారు. 8రోజుల తరువాత ఎక్కువ ధరకు అమ్మలేదని డీలరు మాత్రం సక్రమంగా వ్యవసాయదారులకు సప్లయి చేయడం జరిగిందని లెటరు యిచ్చారు. అధికారులు, డీలర్లు కుమ్మక్కు అయ్యారు. వాస్తవంగా ఇప్పటి వరకు దరఖాస్తులు పెట్టారు. చర్య తీసుకోలేదు. ఇలువంటి పరిస్థితుల్లో ముందు జరిగినా, ఎక్కువ ధరలకు అమ్మినా 8 రోజులు సస్పెండు చేసి మళ్ళీ డీలరుతో కుమ్మక్కు అయితేమీరు ఏమి చర్య తీసుకున్నారు? అధికారులకు ఇచ్చిన దరఖాస్తులపై విచారణ జరిపిస్తామని చెప్పారు. ఏమి చర్య తీసుకుంటున్నారు. ఎప్పటి నుంచో, అధికారులు, డీలర్లు కుమ్మక్కు అయితే రైతులు ఎట్లా బ్రతుకుతారు చెప్పండి? మా దగ్గర ఎవిడెన్సు ఉంది. అధికారులపైతీసుకుంటారా లేదా?

శ్రీమతి పి.భారతి (సత్తెనపల్లి) :- కాంప్లెక్సు ఎరువుల ధరలుపదే పదే పెంచుతున్నారు. దాంతో పాటు ఏ ఎరువులు అయితే రైతులకు సకాలంలో అవసరం అవుతాయో, వాటిని బ్లాకుమార్కెట్ చేసి మార్కెట్‌లో లేకుండా చేస్తున్నారు. దీనికి ప్రధానంగా అక్కడ ఉన్న డెమాన్‌స్ట్రేటర్లు, సంబంధిత అధికారులు, కొల్యూడ్ అవుతున్నారు. దానికి కారణంగా 10 రూపాలు, 25 రూపాయలు అదనంగా పెంచినరేటుతో 20 రూపాయలు పెడితేగాని ఆ ఎరువులు సకాలంలో దొరకని పరిస్థితి ఉన్నది. రెండవది -బినామి పేర్లతో వేరే కవర్లతో, సీళ్ళలో ముద్రించి వారే ప్రైవేటుగా కూడా తయారు చేస్తున్న పరిస్థితి ఉన్నది. గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్లలో గత సంవత్సరంలో పట్టుబడిన పరిస్థితి ఉన్నది. వారిమీద కేసులు పెట్టారు. ఏమి చర్యతీసుకున్నారు? నైట్రోజన్ ఎక్కువ అయినందువల్ల అదనంగా వాడడం వల్ల భూసారం తగ్గిపోతుంది. వర్షాలు ఎక్కువ అయినపుడు కుళ్ళిపోయే పరిస్థితుల్లో తప్పనిసరిగా యూరియా మీద ఆధారపడుతున్నారు. అప్పుడు దొరక్కుండా చేస్తారు. ఆ సమయంలో పాతిక రూపాయలు ఎక్కువ యిస్తేగాని బయటికి రావడం లేదు.. అందుకని, పాతిక రూపాయలు యిస్తే ఎక్కడ నుంచి వస్తున్నది? ముందు జాగ్రత్తగా వర్షాకాలంలో మురుగు వచ్చే భూముల్లో పైర్లు కాపాడుకోవడానికి సప్లయి చేయడానికి జాగ్రత్తచర్యలు

తీసుకోలేదు. డెమాన్‌స్ట్రేటర్లు అధికారులు ఏకం అయి రైతులను ఇబ్బంది పెడుతున్న పరిస్థితులున్నాయి. ముందు ముందు అయినా అటువంటివి జరగకుండా జాగ్రత్త తీసుకుంటారా?

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ) :- ఈ కాంప్లెక్స్ ఎరువుల సమస్య ప్రధానంగా మా జిల్లాలో నాగార్జున సాగర్ లెఫ్టు కెనాల్ ఆయకట్టు ఏరియాలో ఉన్న రైతులు ప్రతి సీజన్‌లో కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు. పోయిన కారులోగాని, తరువాత వేసిన పైరులకు ఎరువులు దొరకక రైతులు చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉన్నది. మంత్రిగారు చెప్పుతున్నారు. వారు నిర్ణయించిన రేటుకు కాకుండా అదనంగా 20 -30 రూపాయలు డీలర్లు తీసుకొని రైతులకు సప్లయి చేయడం జరిగిందని ఆ విషయాన్ని మీరు జిల్లా కలక్టరుగారికి, పై అధికారులకు తెలియ చేయడం జరిగిందా ? స్వయంగా వచ్చి విచారించారా? అది వాస్తవమని తెలియ చేయడం జరిగింది.జిల్లాకు సంబందించిన డీలర్లు, డెమాన్‌స్ట్రేటర్లు అందరూ ఒక అండర్‌స్టాండింగుకు వచ్చి ఒక దగ్గర నుంచి ఇంకొక దగ్గరికి సప్లయి చేసుకొని నిర్ణయించిన రేటుకు కాకుండా 20 - 30 - 40 రూపాయలు అమ్మి ఎక్కువ తీసుకోవడం జరుగుతున్నది. డీలరు ఆ రకంగా బ్లాకు మార్కెట్‌లో అమ్ముతున్నప్పుడు వారిపై ఎలాంటి చర్య తీసుకుంటున్నారు ఎలాంటి చర్య తీసుకోని కరాణంగా ప్రతి సంవత్సరం ప్రతి సీజన్‌లో రైతులు పెద్ద ఎత్తున నష్టపోవడం జరుగుతున్నది. మేము ఎన్నో టన్నులు ఇస్తున్నామని మంత్రిగారు చెప్పారు. పత్రికల్లో వచ్చింది. పేపరు మీద బాగానే కనిపిస్తుంది కాని, ఆవిధంగా కిందికి రావడం లేదు. దాని వల్ల రైతులు చాలా నష్ట పోతున్నారు. ముఖ్యంగా మిర్యాలగూడలో చూస్తే పెద్ద మొత్తంలో ఎక్కువ ధరలకు ఎరువులను అమ్మడం జరిగింది. అలాంటి సందర్భంలో డీలరుపై ఏరకమైన చర్య తీసుకుంటున్నారు? ఇప్పటివరకు ఏమి చర్య తీసుకున్నారు ? మీ దృష్టికి రాలేదా? దయచేసి. ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని బ్లాకు మార్కెటులో అమ్ముకునే వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోకపోతే రైతులు ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో కష్టాలు ఎదుర్కోవలసి వస్తుందని తెలియచేస్తున్నాను.

(శ్రీమతి కె. ప్రతిభాభారతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా, మధ్యాహ్నం ఎగ్రికల్చరు డిమాండు ఉన్నది. సుదీర్ఘంగా చర్చించవచ్చు; వివరాలు ఇస్తాను. బోడెపూడిగారితో గారు అంగీకరిస్తాను అనుకుంటాను. నేను స్పష్టంగా చెప్పాను. మొట్ట మొదట 5 శాతం ఎక్కువ ఫ్లోర్ లీడర్సుతో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగింది. దాని ప్రకారంగా మాన్యుఫాక్చరు ధర కంటె తక్కువగా ఉండడం వల్ల ప్రక్క రాష్ట్రాల కంటె ధర తక్కువగా ఉండడం వల్ల వారు ప్రొడక్షన్‌ను తగ్గించేసుకుని మన రాష్ట్రానికి ఎరువుల సరఫరా చేయడం లేదు. 317 మన రాష్ట్రంలో గతంలో ఉన్న సరఫరా కంటె 10 వేల టన్నులు తక్కువ రిలీజ్ చేశారు. దాదాపు బ్లాక్ మార్కెట్‌లో కొనుక్కునే పరిస్థితి రైతాంగానికి వచ్చింది. బ్లాకు మార్కెట్‌లో అందిన మాట
11.00 వాస్తవమే. నిర్మొహమాటంగా - దాపరికం లేకుండా చెపుతున్నాను. 2 లక్షల
ఉ॥ టన్నులు మనకు అవసరం ఉంటే 10 వేల టన్నులు సరఫరా అయితే,రైతాంగానికి కావలసిన ఎరువులు ఎక్కడి నుంచి వచ్చాయి ? బ్లాక్‌మార్కెట్‌లో పొరుగు రాష్ట్రాల నుంచి తెచ్చుకున్నారు. ఆ వాస్తవ పరిస్థితిని తిరిగి నేను పరిశీలించి. పదవ నెలలో (అక్టోబర్) 3 : 17 కి మెడ్రాస్‌లో రు. 397 రేటుని ఆ గవర్నమెంట్ నిర్ణయిస్తే నేను రు. 380 కు గాను వారిని

ఒప్పించాను. ఎందుకంటే మన రాష్ట్రంలో మార్కెట్‌లో కన్‌సంప్షన్ 45 శాతం ఉంది. మన రాష్ట్రం లేకపోతే వారికి మార్కెట్ లేదు. అందువల్ల మెడ్రాస్ నుంచి కొంటే, ట్రాన్స్‌పోర్టేషన్ అదనంగా పెట్టినప్పటికీ. మీ ప్రాఫిట్‌లో. మీ మ్యాన్యుఫ్యాక్చరింగ్ ధరకే రైతులకు రెండవ పంటకు సరఫరా చేయండి. అని నేను వత్తిడి చేసిన కారణంగా 3 : 17 ను 65 వేల టన్నులు సరఫరా చేశారు. ఈనాడు 34 వేల టన్నులు అదనంగా మన వద్ద స్టాక్ ఉంది. 20 :20 ఇతర రాష్ట్రాలకంటే 5 శాతం మన రాష్ట్రం పెంచినా. ధర గిట్టుబాటు కాక,వారు సరఫరా చెయ్యడం తగ్గించారు. ఒప్పుకున్న ప్రకారం కూడా సరఫరా చెయ్యలేదు. అది పబ్లిక్ అండర్‌టేకింగ్ కంపెనీ, 'స్పాక్ట్' అనేది పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు. చతురానన్‌మిశ్రాకు ముఖ్యమంత్రిగారు ఉత్తరం వ్రాశారు. ఈ విధంగా మా రాష్ట్రంలో 'ఫ్యాక్ట్' అవసరం. సరఫరా కావడం లేదు. అంటే. వారు ఒకసలహా ఇచ్చారు. కనీసం మ్యాన్యుఫ్యాక్చరింగ్ ధర అయినా ఇవ్వకుండా నిర్ణయిస్తే. మీకు నష్టానికి సరఫరా చెయ్యడమంటే ఎక్కడి నుంచి చేస్తారు. ఇది పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ. ప్రైస్‌ను నెగోషియేట్ చెయ్యమన్నారు. ఆనాడు నేను మళ్ళీ మరొక రు. 10 పెంచడం జరిగింది. దాని కారణంగా వారు 60 వేల టన్నులు అదనంగా సరఫరా చేశారు. ఆ మాసంలో మొత్తం 94, 574 టన్నుల 20 : 20 సరఫరా అయ్యింది. ఈనాడు 4500 టన్నులు స్టాక్ ఉంది. ఈ సంవత్సరం అన్ని చర్యలను తీసుకోవడం జరుగుతుంది. ఏరకమైన కొరత లేకుండా చెయ్యడం జరుగుతుంది. చిన్న, సన్నకారు రైతులు ఏవిధంగా పెరిగిన ధరలు భరిస్తారు. సబ్సిడీ ఇచ్చే ఆలోచన ఉందాఅన్నారు. ఫాస్ఫాటిక్ కాంప్లెక్స్ ఎరువులకు గాను అడిగారు. బి. వెంకటేశ్వరరావుగారు., ఇతర కామ్రేడ్స్ సోదరులు. భారతిగారు అడిగారు.మేము గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు రిప్రజెంట్ చెయ్యడం వల్ల యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్ కేంద్రంలో ఏర్పడినతరువాత 6.7.96 నుంచి డిఎపికి గతంలో రు.1000 మాత్రమే టన్నుకి సబ్సిడీ అంటే. దానిని రు. 3 వేలకు పెంచడం జరిగింది. రు. 720 వరకూమళ్ళీ పెంచడం జరిగింది.1.4.97 నుంచి రు. 3, 750 వరకు సబ్సిడీ పెరిగింది.బస్తాకు రు. 37.50 పైసలు సబ్సిడీ అదనంగా పెంచారు. ఆవిధంగా వివిధ రకాల కాంప్లెక్స్ ఎరువులకు అన్నిటికీ కూడా సబ్సిడీ పెంచారు. అయితే భారతిగారు అడిగారు. వెంకటేశ్వరరావుగారేమో, యూరియా ఎక్కువ వాడితే భూసారం దెబ్బతింటుందని, చవుడు తేలుతుందని అన్నారు. భారతిగారు అంటారు. వర్షం ఎక్కువ వస్తే, యూరియా లేకపోతే ఇసక తేలుతుంది అంటారు. వారిద్దరే తేల్చుకోవాలి. కానీ ఈనాడు ఒకటే చెప్పదలచుకున్నాను. భారత ప్రజలు యూరియా ఎక్కువగా వాడడంవల్ల ప్రమాదమైన స్కాండల్స్‌వచ్చాయి. దిగుబడి నష్టపోయే పరిస్థితి వచ్చింది. దీని వల్ల దానిని బ్యాలెన్స్ చెయ్యడానికి అన్నికాంప్లెక్స్ ఎరువుల ధరలకి. సబ్సిడీ పెంచడం జరిగింది. యూరియాకు కొంచెం పెంచడం వల్ల తగ్గించగలుగుతున్నామని మనవి చేస్తున్నాను. ఎరువుల నకిలీ బ్రాండ్స్ వేసి అమ్ముతున్నారని అన్నారు. ఎన్ని రెయిడ్స్ జరిగాయి. గుంటూరులో ఎంత మందిని పట్టుకున్నారు. ఎంత స్టాక్ సీజ్ చేశారు అనేది ఈరోజు సాయంత్రం అగ్రికల్చర్ డిమాండ్ మీద ఇచ్చే రిప్లయ్‌లో చెబుతాను. పురుగు మందులు, ఎరువులు, అన్నిటి గురించి ప్రత్యేకంగా గుంటూరు గురించి వివరణ ఇస్తానని సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- మంత్రిగారు ఒక్క వాక్యాన్ని పట్టుకుని అంటున్నారు.

ఛైర్‌పర్సన్ :- వెంకటేశ్వరరావుగారూ సాయంత్రం డిమాండ్ ఉంది. మీరు మాట్లాడవచ్చు. మంత్రిగారి ఆన్సర్ సంపూర్ణంగా ఉంటుంది. కూర్చోండి. జీరో అవర్ తీసుకుందాము.

శ్రీ కె. విద్యాధరరావు :- మైలవరం విషయం అడిగారు. యాక్షన్ తీసుకుంటున్నాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ.వి.వెంకటేశ్వరరావు :- నత్రజని కూడా ఇవ్వలేదు అంటే అది ఎక్కువ ఇవ్వాలన్నారనడం అవాస్తవం. నత్రజని కూడా రాలేదు. యూరియా సప్లయ్ చెయ్యలేకపోతున్నారు. సమయంలో ఇవ్వలేదు. తరుణం దాటిన తరువాత ఇచ్చారు. దానివల్ల మిగిలిపోయింది. దానిని సాకుగా తీసుకుని మిగిలింది అంటే సబబు కాదు. ఇప్పుడైనా ఆలోచించండి. జిల్లాలలో పాత స్టాక్‌ని కలెక్టర్స్ డీలర్స్ నుంచి తీసుకుని ఎంత ఇచ్చారో లెక్క చెబుతారా? నిజామాబాదు జిల్లాలో ఒకడీలర్ 50 కె.జీ.లను 40 కె.జీ.లను అమ్ముతుంటే రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని, అప్పగించాము. ఆ డీలర్‌ని ఏంచేశారు? కేసు గాలికి పోయింది. బ్లాక్ మార్కెటర్స్ విషయంలో వ్యవసాయ శాఖ వారికి ఏ మాత్రం పట్టనట్లు ఉంది. ఎవరయినా సిన్సియర్‌గా ఉంటే వుండవచ్చు. అందుకే అడిగాను రైతులు నలిగి పోతున్నారు. ఎరువులు ఎక్కడున్నాయో స్టాక్‌తీసి, ఇప్పించడానికి శ్రద్ధ తీసుకుంటారా? ఇకముందయినా ఇది అవసరం. సీజన్ వెళ్ళిపోయిన తరువాత ఇస్తే ఎట్లా?

ఛైర్ పర్సన్ :- సాయంత్రం డిమాండ్స్ ఉన్నాయి. అప్పుడు ఆన్సర్ తెప్పించుకోవచ్చును.

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా. వెంకటేశ్వరరావుగారు అడిగిన ప్రతిదానికి సమాధానం చెప్పాను. స్టాక్ వివరాలు ఇస్తాను. స్టాక్స్‌ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నాం. కానీ వారు ఒకఅన్యాయమైన ఆరోపణ చేశారని అనుమానం. నిజామాబాద్ విషయం వారికి తెలుసు. నేను మొదట వ్యవసాయ శాఖ మంత్రిగా ఉండగా ఎంత కఠినంగా చర్య తీసుకున్నానో, ఏవిధంగా కోర్టు తీర్పు వచ్చే వరకూ ఆపి. వారిని ముప్పు తిప్పలు పెట్టానో వారికి తెలుసు. ఎన్ని లక్షల స్టాక్ విడుదల చెయ్యకుండా పాతరేట్లకే తిరిగి రైతులకు ఇచ్చామో వారికి తెలుసు. వారు అభినందించారు. చర్య తీసుకోలేదనిఇప్పుడు అనడం అన్యాయం. పెద్ద వారు గుర్తు చేసుకోవాలి.

శ్రీబి. వెంకటేశ్వరరావు :- వారికి శిక్ష పడిందా చెప్పండి.

శ్రీ. కె. విద్యాధరరావు :- యూరియా గురించి చెప్పారు. 1991-92లో 14 లక్షల 90 వేల మెట్రిక్ టన్నులు సరఫరా అయితే. అది క్రమేణా పెరుగుతూ ఈనాడు 18 లక్షల 62 వేల మెట్రిక్ టన్నుల యూరియాను ఈనాడు సరఫరా చేస్తున్నాము. యూరియా కొరత లేదు. కొరత ఉందనేది ఎవరి దృష్టికయినా వస్తే నా దృష్టికి తీసుకు వస్తే వెంటనే సరఫరా చేయిస్తాను. 20 : 20 , 3 : 17 రకాలు సకాలంలో విడుదల కాలేదన్నారు. నానిష్టయం వల్ల జనవరిలో సరఫరా చేశాము. ఎక్కడెక్కడ ఎంత అవసరమో అంతా చేశాము. కానీ కొంత ట్రాన్స్‌పోర్ట్

ఇబ్బంది ఉంది. నిజామాబాదుకు రైలు మీద పంపాలంటే, బ్రాడ్‌గేజ్ మీద వచ్చి, మళ్ళీ మీటర్‌గేజ్‌కి పంపాలి. లేట్ అవుతుందని లారీల మీద పంపాము. నిజామాబాదులో 20 : 20 ఎక్కువ వాడడంలేదు.వరంగల్, రంగారెడ్డికి పంపాము. ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవడం జరిగింది. 6.7.96 న రేట్స్ అన్‌రియలస్టిక్‌గా ఉండడం వల్ల తిరిగి అక్టోబర్ నెలలో రేట్స్ రివైజ్ చెయ్యడం వల్ల జనవరిలో సప్లయ్ చెయ్యగలిగామని తెలియచేస్తున్నాను.

11.10 ఉ॥ శ్రీ ఎన్.రాఘవరెడ్డి (నక్రేకల్) :- ఇప్పుడు మంత్రిగారు చాలా వివరంగా సమాధానం చెప్పారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తగ్గించిన ధర వల్ల ఎంత దిగింది? మీరు ఎరువులు ఉన్నాయిఅంటున్నారు. నత్రజని మస్తుగా ఉంది అంటున్నారు. కాని వారు ఎక్కువ ధరకు అమ్ముతున్నారని మేము చెప్పండ జరిగింది. సగం కో ఆపరేటివ్ సొసైటీల ద్వారా ఇవ్వాలని అన్నారు. వారి దగ్గర డబ్బు లేదు. మేము కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుని అడిగేది ఏమంటే వీరి వాటా ధనంలో సగం ఇచ్చి ఈ వ్యాపారం చేసేట్లు చేయండి. వారి వాటా ధనం సెంట్రల్ బ్యాంక్‌లో నిలువ ఉంది. మీరు కో ఆపరేటివ్ మనిస్టర్ గారితోమాట్లాడి ఎక్కువధరకు అమ్మకుండా ఎప్పుడూ దొరికే అవకాశం పెడుతూ ఈ వ్యాపారం చేసేట్లు చేయండి.వారు ఆవిధంగా సగం కోటా ఎత్తినట్లయితే అందరికీ ఎరువులు కరక్టుగా అందుతాయి. కరక్టుగా బజారులో దొరకడానికి వీలవుతుంది. పోతే సెంట్రల్ గవర్నమెంట్ నుంచి ఎంత ధరతగ్గింది?

శ్రీ కె. విద్యాధర రావు :- 1992 నుండి కాంప్లెక్స్ ఎరువులు డీ నోటిఫై చేశారు.మనకు అధికారం లేదు. లేకపోయినప్పటికి ప్రభుత్వం తనకున్న అవకాశాలను వినియోగించుకుని నేను వ్యవసాయ శాఖమంత్రిగా ఉన్నప్పుడు ఇప్పుడు కూడా 50శాతం గవర్నమెంట్ ఏజెన్సీలు అంటే మార్క్‌ఫెడ్ , ఆగ్రోస్.డి.సి.ఎమ్. ఎస్. ఫ్యాక్స్ ద్వారా విక్రయించడానికి చర్య తీసుకున్నాము. కాని కొన్నిచోట్ల ఫనాన్షియల్ ఇబ్బందుల వల్ల కో ఆపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్ ముందుకు రావడం లేదు. రేపు ఖరీఫ్ సీజన్‌లో తప్పకుండా ఎక్కడయితే ముందుకు వస్తారో ఆప్కాబ్ ఎం.డి.తో మాట్లాడి ఫైనాన్షియల్‌అవకాశం ఉన్నంతవరకు ఫైనాన్షియల్ సిస్టం అరేంజ్ చేసి 50 శాతం ముందుగా గవర్నమెంట్ ఏజెన్సీలకు ఇచ్చిన తరువాత ప్రైవేట్ ఏజెన్సీలకు రిలీజ్ అయ్యే విధంగా ముఖ్యమైన ఎరువులు, డిమాండ్ ఎరువుల మీద అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది.

**Sri Asaduddin Owaisi** :- Madam, I have given Adjournment Motion. The Speaker said that it would be taken up after the Question Hour. He disallowed it in the morning. I, therefore request to take it up now.

**Chair Person** :- First let me take up Zero Hour.

## జీరో అవర్

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్) :- అధ్యక్షా, ఇది మంత్రి వీరా రెడ్డి గారికి సంబంధించిన విషయం. కడప పట్టణంలో ప్రొద్దుటూరులో 15 వ తేదీ నుంచి మిల్క్ ఫ్యాక్టరీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ సంఘాలు అదేవిధంగా కడప జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి ఓబులేసుగారు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. ఈవిషయం అసెంబ్లీలో కూడా గతంలో రెండు, మూడు సార్లు ప్రస్తావనకు వచ్చింది. అనేకసార్లు ప్రతిపక్షాలు వాకౌట్ చేయడం జరిగింది. అయినా సరే పరిష్కారం కానందువల్ల కడపజిల్లా వ్యాప్తంగా.. వివిధ కార్మిక

సంఘాలు, మహిళా సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టడం జరిగింది. ప్రొద్దుటూరు మిల్క్ ఫ్యాక్టరీ 1979లో కంపెనీస్ యాక్ట్ క్రింది ప్రారంభం అయ్యి దాదాపు 293 మంది అందులో ఉద్యోగస్థులుగా పనిచేస్తున్నారు. 14.2.1985 లో కడప జిల్లా మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ వారికి లీజ్‌కి ఇవ్వడం జరిగింది. లీజ్‌కి ఇచ్చిన సందర్భంలో ఉద్యోగస్థులను ఎలాంటి రిట్రెంచ్‌మెంట్ చేయమని అదే విధంగా సర్వీస్ కండిషన్స్ యధావిధిగా కొనసాగుతాయని గతంలో ఏ విధంగా బెనిఫిట్స్ పొందుతున్నారో ఆ బెనిఫిట్స్‌వారికి ఇవ్వడం జరుగుతుందని షరతులు విధించడం జరిగింది. ముఖ్యంగా మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్స్ ఫెయిల్ కావడం వల్ల సక్రమంగా నిర్వహించనందున 12.4.95లో కలక్టర్‌గారిని స్పెషల్ ఆఫీసర్‌గా వేసి ఆమెకు అప్పగించడం జరిగింది. 18 నెలలుగా మూత పడి వర్కర్స్ ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు 16 సంవత్సరాలు సర్వీస్ ఉన్న ఉద్యోగస్థులు అందరూ కూడా ఇతర ఏ ఉద్యోగాలకుపోలేని పరిస్థితి ఉంది. కొంతమంది రిక్షా పుల్లర్స్‌గా, కొన్ని ఇతర చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుని చాలామంది ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా మనవి చేసేది అనేకసార్లు అసెంబ్లీలో చర్చకు వచ్చింది. ఒకసారి మొత్తం మిల్క్ ఫ్యాక్టరీ కార్మికులు అసెంబ్లీ వద్ద ప్రదర్శన చేశారు. ఈ ప్రభుత్వం కనీసం వారితో చర్చలు చేయలేదు. అనేక ఇబ్బందులు పడుతూ చర్చలు చేయనందువల్ల వారందరు జిల్లా వ్యాప్తంగా రాస్తారోకోలు చేస్తున్నారు. అదేవిధంగా 15 నుంచి పందలాది మంది మహిళలు జర్నలిస్టులు, కార్మిక సంఘాలు రిలేనిరాహార దీక్షలు చేశారు. ఓబులేసుగారు అమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. ఆయన ఆరోగ్యం దెబ్బతింది. ఈ రోజు పరిస్థితి మరింత తీవ్రం అయ్యి రేపు ప్రొద్దుటూరు బందుకు పిలుపు ఇవ్వడం జరిగింది. 21 న కడప బందుకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఎంతో తీవ్రమైన సమస్య. ఈ విషయంలో మంత్రిగారికి మనవి చేస్తున్నాను. కలక్టరుగారు ఒక నివేదిక పంపించారు. ఇక్కడ పని చేస్తున్న ఉద్యోగస్తులను వివిధ డిపార్టుమెంటులకు బదిలీ చేస్తే తద్వారా కొంత వరకు సమస్యపరిష్కారం కావడానికి అవకాశం ఉంది. లేదంటే మిల్క్ ఫ్యాక్టరీని తెరిపించి వారికి ఇవ్వాలి. దానితోబాటుప్రత్యేకంగా మనవి చేసేది పాలు పోసిన రైతులకు డబ్బు ఇవ్వాలి. ఎంతో కష్టపడి పాలపైన ఆధార పడి జీవించే రైతుల విషయం ఎన్నిసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినా సరేడబ్బు ఇవ్వలేదు. మంత్రిగారు ఈ జిల్లా వారే. వారికి ప్రతి విషయం బాగా తెలుసు. ఆయన కూడా ప్రయత్నం చేశారు. ప్రభుత్వానికి చాలా చెడ్డ పేరు వస్తున్నది. మంత్రిగారు పెద్ద మనిషి. ఆయనకు ఆ జిల్లాలో ఉన్నమంచి పేరు బాగా తగ్గుతూ వస్తున్నది. 10మంచి పనులు చేసి దీని వల్ల చెడు పేరు తెచ్చుకోవడం సమంజసం కాదు. ఇప్పటికే చాలా ఆలస్యం అయింది. రావలసిన చెడ్డ పేరు ప్రభుత్వానికివచ్చింది. వెంటనే జిల్ల కలక్టర్‌ను అక్కడకు పంపి దీక్ష విరమింప చేసి వారిని చర్చలకు పిలిపించి వారి సమస్య పరిష్కారం చేయాలని మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ బి.వీరారెడ్డి :- గత సంవత్సరం ఈ ప్రొద్దుటూరు పాల పాడి ఫ్యాక్టరీ వర్కర్స్‌యూనియన్స్‌ని వర్కర్స్‌ని పిలిచి ముఖ్యమంత్రిగారి సమక్షంలో చర్చలు జరిపాము. ఆరోజు ముఖ్యమంత్రి దగ్గర చర్చలలో వారు పాల్గొని 6 నెలలు 50 శాతం సాలరీతో పని చేస్తామని ఒప్పుకున్నారు. ఆ కండిషన్స్ మేరకు అగ్రిమెంట్ కాకుండా వారు వెనుకకు పోయినందు వల్ల ఈ ఫ్యాక్టరీ ఈ విధంగా జరిగేదానికి అవకాశం కలిగింది.

15 నుంచి యూనియన్‌నాయకులు నిరాహారదీక్షలో ఉన్నారు. ఈ విషయం ముఖ్య మంత్రి దృష్టికి నిన్న తీసుకువెళ్లాము. త్వరలో పరిష్కారం చేస్తాము. అన్నారు. 25, 26 తేదీ

లోపల కార్మిక నాయకులతో, యూనియన్ లీడర్స్‌తో ముఖ్యమంత్రి గారి సమక్షంలో మాట్లాడి తుది నిర్ణయం గైకొనబడుతుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు :- ఇప్పటికె 6 రోజులు అయింది. ఓబు లేసుగారు హి ఈజ్ లూజింగ్ హిజ్ స్ట్రెంగ్త్. ఎవరినయినా అధికారులను పంపించి చర్య తీసుకోండి.

(అంతరాయం)

శ్రీవంకా సత్యనారాయణ (పెనుగొండ) :- ఆచరణ కావాలి.

ఛైర్‌పర్సన్ :- జీరో అవర్‌లో ఇంతకంటే పెద్ద ఆన్సర్ ఎలా ఎక్స్‌పెక్ట్ చేస్తారు?

శ్రీ పి. వీరారెడ్డి :- దయచేసి వారు నిరాహార దీక్ష విరమించుకోవలసిందిగా సభా ముఖంగా మనవి చేస్తున్నాను. సంతృప్తికరంగా అది పరిష్కారం చేస్తాము. ముఖ్యమంత్రిగారి దగ్గరకు పిలిపించి, చర్చించి వారి సలహాలు కూడా తీసుకుని తుది నిర్ణయం గైకొంటాము.

ఛైర్‌పర్సన్ :- జీరో అవర్ డిస్కషన్ చేసేది కాదు కదా?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- డిస్కషన్ వల్ల లాభం లేదు. మంత్రిగారు సమాధానంలో నిరసన దీక్ష విరమించుకోమని చెప్పారు. నిజమే. నిరసన దీక్ష విరమించు కోవాలంటే వారు తృప్తిపడాలి. ముఖ్యమంత్రి గారు కాని, ముఖ్యమంత్రి గారి తరపున మీరు కాని వారికి స్పష్టంగా కావలసిన సమస్య పరిష్కారానికి ఏ చర్య తీసుకుంటారో చెప్పకుండా విరమించుకోమంటే ఎలాచేస్తారు? వారిని కలవకుండా వారి సమస్య పూర్తిగానో, పాక్షికంగానో పరిష్కారం చేస్తారా? 50 లక్షలు ఇవ్వవలసిన చోట 25 లక్షలు ఇస్తారా? ఏదో ఒక మేరకు అస్యూరెన్స్ ఇవ్వకపోతే విరమించుకోవడం ఎలా చెప్పండి.

శ్రీ కె. విద్యాధరరావు :- ఇది గతంలో శాసనసభలో పదే పదే చర్చకు వచ్చింది. పెద్దలు రాజేశ్వరరావుగారు ముఖ్యమంత్రిగారు వెళ్ళాలి అన్నారు. సభ్యులకు తెలుసు. ఈ సమస్య పరిష్కారం చేయాలంటే పబ్లిక్ అండర్ టేకింగ్స్ లేకపోతే కో ఆపరేటివ్ ఇనిస్టిట్యూషన్స్ కాని అటానమస్. ప్రొద్దుటూరు పాలపొడి కేంద్రం అటానమస్‌గా ఉంది. అయినప్పటికీ కూడా ప్రభుత్వం ప్రత్యేకంగా దీనిని శ్రద్ధ తీసుకుని దీని వల్ల ఇతర పబ్లిక్ అండర్ టేకింగ్స్ ఇంకా మూసి పెట్టే సంబంధించి ఉన్నప్పటికీ కూడా అక్కడ కూడా ఇదే సమస్యఉన్నప్పటికీ వీరి విషయం ప్రత్యేకంగా తీసుకుని గౌరవ మంత్రిగారు శ్రద్ధ తీసుకుని, ముఖ్యమంత్రిగారితో

11.20 చర్చించి వారి నాయకులతో చర్చించి ఒక ఒప్పందానికి వచ్చారు. ఆ అగ్రిమెంట్

ఉ॥ ప్రకారం కార్మికులే వెనక్కు పోవడం మూలాన ఆ నాడు పేమెంట్ జరగలేదు.

(అంతరాయం)

ముందు వినండి. దయచేసి నన్ను పూర్తి చేయనివ్వండి. కార్మికులు వెనక్కు పోవడం జరిగింది. అయినప్పటికీ ఇది ఆందోళనకరంగా ఉన్నందున దీని మీద చర్చ చేయవలసిన అవసరం ఉన్నది. The Government is also concerned, as the Hon'ble Minister has said వీలైనంతవరకూ వారిని మరల ముఖ్యమంత్రిగారి దగ్గరకు రప్పించి అయినా పరిష్కారం

చేద్దాము. గతంలో ఒక ఒప్పందానికి వచ్చాము. అది అమలుజరగలేదు. అందుచేత ఆ ఒప్పందం ఎందుకు అమలు జరగలేదు. దానిని ఏ విధంగా పరిష్కారం చేయడానికి అవకాశం ఉన్నదో ఆ ప్రకారంగాముఖ్యమంత్రిగారి దగ్గర మంత్రిగారు చొరవ తీసుకొని చర్చ ప్రారంభించి, పరిష్కారం చేయడానికి అన్ని విధాల ప్రయత్నం చేయగలుగుతాము. అంతే కానీ ఈ నిమిషానికి నిమిషమే చెప్పాలంటే కష్టం. చర్చ జరిగింది. ఒక రకమైన ఒప్పందం జరిగింది. ఆ ఒప్పందం అమలు జరగలేదు కాబట్టి వెనక్కు పోవడం జరిగింది. ఇవాళే సమస్యకు పరిష్కారం చెప్పలేము కాబట్టి దయచేసి పెద్దలు అర్థం చేసుకొని ముఖ్యమంత్రిగారి దగ్గర చర్చించి సమస్య పరిష్కారం చేయడానికి ప్రయత్నం జరుగుతుంది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :- అధ్యక్షా, సప్లిమెంటరీ...

ఛైర్‌పర్సన్ :- రాజేశ్వరరావుగారు తమరు పెద్దలు. సప్లిమెంటరీ ఎలా అండీ జీరో అవర్‌లో ఎంతవరకు మెన్షన్ చేయవచ్చు.

శ్రీ కె. రామకృష్ణ :- అధ్యక్షా...

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు :- సభ సమయాన్ని వృథా చేయకూడదు. He is very much concerned about going for hunger strike ... అందరికి అవకాశం ఇవ్వాలి.

ఛైర్ పర్సన్ :- నాగేశ్వరరావుగారు తమరికి 'రూల్స్, రెగ్యులేషన్స్ అన్నీ తెలుసు. తెలిసిన వారు మీరు కూడా ఇలా మాట్లాడితే ఎలా? వేరే సబ్జక్ట్ కూడా ఉన్నాయి.

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా, we are also very much bothered and as much concerned with the issue as the Hon'ble Memoers are. Difinitely, what solution we will achieve, we will inform and we will bring it to the notice of the Hon'ble Chief Minister an solve it. అంతే కానీ, వారు ఇక్కడే రెయిజ్ చేసిన వెంటనే సమాధానం రావాలనేది ఎంతవరకు సమంజసం. ఒక్కసారి ఆలోచించండి. అందుకని It is already discussed. Ther were some conditions which were agreed to. మరల చర్చించి పరిష్కారం చేద్దామని అన్నాను.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరావు :- అధ్యక్షా, Government has gone back వారికి తెలుసు. We know it.

శ్రీ కె. రామకృష్ణ :- అధ్యక్షా, మేము అడుగుతూవే సమాధానం చెప్పమని కాదు. ఎన్నో సార్లు చర్చకు వచ్చింది.. గంటలు,గంటలు చర్చించాము. పోడియం దగ్గరకు వెళ్ళి పెద్ద అల్లరి అయింది. అందరికి తెలుసు. అగ్రిమెంట్ అయిన తరువాత వర్కర్స్ వెనక్కు పోలేదు. అక్కడ ఎం.వి.రమణారెడ్డి గారికి తొత్తులుగా ఉండే కొంతమంది వర్కర్స్ మాత్రం దాని మీద సంతకాలు చేయలేదనే నెపంతో అగ్రిమెంట్ అమలులో పెట్టలేదు. అగ్రిమెంట్ చేయలేదు.

ఛాలెంజ్ చేసి చెబుతున్నాను. మంత్రిగారు వినండి. ఏ అగ్రిమెంట్ అయితే ఆ రోజు సంతకాలు చేసినాము అంటామో దానిని మేము అమలులో పెట్టిస్తాము. ప్రభుత్వం సిద్ధంగా ఉంటే చేయండి. అది చేయకుండా ఇలాకడుపు కొట్టే పద్ధతి సరైనది కాదు. నేను తమద్వారా ప్రభుత్వానికి మనవి చేసేది ఇప్పటికే జిల్లాల్లో చాలా అల్లరి పట్టాము. వెంటనే వారిని పిలిపించి శాస్వత పరిష్కారం చేయండి. లేదు అంటే మేము చేయమని చెప్పండి. ఈ పద్ధతి మాత్రం సరైనది కాదు. పదే, పదే ఇలా జాప్యంచేస్తూ అగ్రిమెంట్ చేశాము అంటే ఎం. వి. రమణారెడ్డి ఆ స్థలం కొనాలనే దురుద్దేశ్యంతో కొంత మంది వర్కర్స్‌తో ఇలా చేయించారు. మంత్రి వీరారెడ్డి గారికి బాగాతెలుసు. అక్కడున్న స్థానిక రాజకీయాలు తెలుసు. కడప జిల్లాలో ఎం.ఎల్.ఎలుగా ఉన్న ప్రతి ఒక్కరికి తెలుసు. తెలుగుదేశం పార్టీ ఎం.ఎల్.ఎ లను కూడా అడగండి. రాజకీయం చేసి కార్మికుల కడుపులు కొడితే చాలా అన్యాయం జరగుతుంది. ప్రభుత్వం తరపున అధికారులు వెళ్ళి వాళ్ళను పిలుచుకొని వచ్చి చర్చలు జరిపి వారికి చేతనయిన పరిష్కారం చేయండి. ఏమీ చేయకపోవడం సమంజసం కాదు. సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇది మంచిది కాదు.

శ్రీ బి. వీరారెడ్డి :- అధ్యక్షా. రమణారెడ్డిగారు కాదు. ఆ రోజు యూనియన్ లీడర్‌గా ఉన్న లింగారెడ్డిగారి సమక్షంలో కార్మికులు ఒప్పుకున్నారు. ఒప్పుకున్న వాళ్ళు వెనక్కు పోయినందు వలన లింగారెడ్డి యూనియన్ నాయకత్వానికి రాజీనామా ఇచ్చినది వాస్తవం. కాబట్టి ఇప్పుడు తుది నిర్ణయంగా ముఖ్యమంత్రిగారి దగ్గర 25 వ తేదీ లేదా 26 వ తేదీలలో యూనియన్ లీడర్స్‌ను పిలిపించి తుది పరిష్కారం చేయడానికి తగు నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి :- అధ్యక్షా.... you convey this through the District Collectors to the party..

శ్రీ పి.నాగేశ్వరరావు :- అధ్యక్షా.

**Chair Person** :- This is not the way. I am not allowing anybody. Please resume your seat Mr.Bal Reddygaru.

శ్రీ బి. వీరారెడ్డి :- కలెక్టర్ గారికి ఫోన్‌లో చెప్పి 25 వతేదీ కానీ లేకపోతే 26వ తేదీ కానీ ముఖ్యమంత్రిగారి దగ్గర యూనియన్ లీడర్స్‌ను పిలుస్తాము. నిరాహారదీక్ష విరమింప చేయమని వారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి :- అధ్యక్షా, చిత్తూరు జిల్లా కె.వి పురం మండలం దిగువ పాత్తూరు గ్రామంలో గోవింద శెట్టి అనే పేద రైతు కాళహస్తికి సంబంధించిన కో ఆపరేటివ్ బ్యాంక్ అధికారులు లోను మంజూరు చేసినా ఇవ్వకుండా రెండు మాసాలు త్రిప్పి త్రిప్పి విసిగించిన కారణం చేత ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఇతను చాలా పేద రైతు. 50 వేల రూపాయలు అప్పు అయింది. పోయిన సారి తుఫానులో మొత్తం పంట అంతా కొట్టుకు పోయింది. అతనికి నష్ట పరిహారం అందలేదు. రెండవ పంట వేసుకుంటే చీడరోగాలు వచ్చి పంట పూర్తిగా దెబ్బతిన్నది. ఈసారి అయినా ప్రయత్నం చేద్దామని చెప్పి ఎ.డి.గారి దగ్గరకు

వెళ్ళి బ్రతిమలాడితే ఎ.డిగారు లోను మంజూరు చేస్తే. రెండు మాసాలుగా ఈ కాగితం లేదు, ఆ కాగితం లేదని త్రిప్పి. త్రిప్పి విసిగిస్తే విధిలేని పరిస్థితులలో పురుగుమందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నారు. అతనికి ఏడు సంవత్సరాలలోపు పిల్లలు ముగ్గురు ఉన్నారు. చాలా పేద రైతు. అతని జిల్లా గౌరవ ముఖ్యమంత్రి గారి జిల్లా ఒక్కటే. పేద రైతును ఈ విధంగా ఇబ్బందుల పాలు చేసిన బ్యాంక్ అధికారులపై చర్య తీసుకోవడంతో పాటు ఆ కుటుంబాన్ని కాపాడవలసిన బాధ్యత ఉన్నది. చాలా చిన్న పిల్లలు కాబట్టి ముగ్గురు పిల్లలకు మూడు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని 50 వేల రూపాయల బ్యాంక్‌లోన్ మాఫీ చేయాలని, ఆ విధంగా పేద రైతును ఆదుకోడానికి ప్రభుత్వం వెంటనే స్పందించి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ఈ సందర్భంగాప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను. నిన్న కాళహస్తిలో మొత్తం రైతులందరు కలిసి అన్యాయాన్ని ప్రతిఘటిస్తూ అధికారులపై చర్య తీసుకోవాలని ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఇప్పుడు అక్కడ సమస్య చాలాసీరియస్‌గా ఉన్నది. వరద, తుఫానులో పంట కొట్టుకుపోయిన రైతాంగం అంతా మా గతి ఇంతేనా, అనే పద్ధతిలో ఫీలవుతున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

డా. మెట్ల సత్యనారాయణ రావు :- అధ్యక్షా శ్రీ కాళహస్తిలో గోవింద శెట్టి అప్పు నిమిత్తం దరఖాస్తు పెట్టి రుణం ఇవ్వని కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడనే దాని మీద ఒక సీనియర్ ఆఫీసర్‌ను ఇక్కడి నుంచి నిన్ననే కాళహస్తికి పంపించాము. మరి ఒకటి, లేదా రెండు రోజులలో విచారణ పూర్తి అవగానే తగిన చర్యలు తీసుకొంటాము.

శ్రీ వై. కిష్టారెడ్డి ( కల్వకుర్తి) :-ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి.

శ్రీ డి. రాజగోపాల్ (ఆచంట) :- ఎక్స్‌గ్రేషియా విషయం చెప్పాలి.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు (పుత్తూరు) :- ముఖ్యమంత్రిగారి జిల్లాయె.

ఛైర్ పర్సన్ :- మెన్షన్ చేయడం జరిగింది. మంత్రిగారు జవాబు చెప్పారు. ఇంకా ఫర్‌దర్‌గా సమాచారం కావాలంటే వేరే రూపంలో రండి.

శ్రీ ఎం. ఎ.గఫూర్ (కర్నూలు) :- ఎక్స్‌గ్రేషియా ఇస్తారా, ఇవ్వరా అనేది చెప్పాలి గదా రైతు ఆత్మహత్య చేసుకున్నాడు.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- అధ్యక్షా, నాకు అవకాశం..

ఛైర్‌పర్సన్ :- మంత్రిగారు సమాధానం చెప్పారు ఇక ఇంతకంటే ఏమి వ్యక్తీకరిస్తారు. వారు చెప్పాల్సింది చెప్పారు. ఫర్‌దర్‌గా సమాచారం కావాలంటే వేరే రూపంలో రండి. దయచేసి కూర్చోండి.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి :- పేదరైతు ఎ రకంగా చచ్చారో చూడండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- అధ్యక్షా,

చైర్‌పర్సన్ :- బాల్‌రెడ్డి గారు కూర్చోండి. ఇది పద్ధతి కాదు. నేను ఎవ్వరిని ఎలౌవ్ చేయను.

శ్రీ ఎం.ఎ. గఫూర్ :- విచారణ చేయిస్తామన్నారు. స్టేమెంట్ తరువాత ఇవ్వమనండి.

చైర్ పర్సన్ :- మంత్రిగారు ఏమయినా చెబుతారా?

11.30 ఉ. **Sri P. Ashok Gajapathi Raju** :- Sir, the Minister has already answered. He has already deputed an Officer and he is obtaining the hold of the facts. After those facts have come, definitely, the Government will consider the facts అని చెప్పి ఉన్నారు. అంతకన్నా ఏమి కావాలి?

శ్రీ కె. విద్యాధరరావు :- ఆఫీసరును డిప్యూట్ చేశామని అన్నారు. జీరో అవర్‌లో ఇంతకంటే ఏమి ఆన్సర్ వస్తుంది.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్ :- సరియగు సమాధానంచెప్పమనండి. ఎంక్వయిరీ రిపోర్టు వచ్చిన తరువాత కన్సిడర్ చేస్తామని అన్నారు. సభకు తెలియాలి కదా. క్లియర్‌గా చెప్పమనండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- మేడం స్పీకర్, మైక్ ఇవ్వండి.

చైర్ పర్సన్ :-జీరో అవర్‌లో ఒక పార్టీ వారు రెయిజ్ చేసిన అంశాన్నే మీరు కూడా రెయిజ్ చేస్తే ఎట్లా? ఆ పార్టీ వారే రెయిజ్ చేయవలసి ఉంటుంది.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- అంతకుముందు ఎట్లా ఇచ్చారు? అంతా మీ ఇష్టమేనా: మీ ఇష్టంతో హౌజ్ నడవదు. మీ ఇష్టం వచ్చినట్లు మీరు చెప్పడానికి వీలు లేదు.

చైర్ పర్సన్ :- You cannot speak like that. మీకు ఇష్టం వచ్చినట్లు మీరు మాట్లాడడానికి వీలు లేదు.

(శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు నుండి ఇంటరప్షన్ )

ముద్దు కృష్ణమనాయుడు గారూ, మీరు శాసనసభను డిక్టేట్ చేయడానికి వీలులేదు, బాల్‌రెడ్డి గారూ, దయచేసి మాట్లాడండి.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :- అధ్యక్షా, వారు ఇంటర్‌ఫియర్ అవుతున్నారు. ఎట్లా మాట్లాడమంటారు మేడం.

**Chairperson** :- Iam not allowing any body.

బాల్‌రెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- మేడం స్పీకర్, మాట్లాడాలంటే సభ ఆర్డర్‌లో ఉండాలి కదా?

చైర్ పర్సన్ :- బాల్‌రెడ్డిగారూ మాట్లడతారా లేదా? జీరో అవర్లో రెయిజ్ చేసిన సభ్యులు శాటిస్‌ఫై అయినారు. Then, why should I give an opportunity to another member. No . I cannot give I am sorry I will not give opportunity.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు :- మేడం స్పీకర్, ఒకవ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వరా?

ఛైర్ పర్సన్ :- రెయిజ్ చేసిన సభ్యుడు శాటిస్‌ఫై అయినారు. మళ్ళీ అదే సమస్య మీద అడుగుతే ఆపర్‌ట్యూనిటీ ఇవ్వను.

(ఇంటరప్షన్స్)

ఐ యాం సారీ. నేను అవకాశం ఇవ్వను.

(ఇంటరప్షన్స్)

అవును ఇవ్వను, బాల్‌రెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :- మేడం స్పీకర్. విద్యుత్ కొరత వల్ల రైతుల పంట ఎండిపోయి, రైతులు నష్టపోతున్నారు. కరెంట్ లేక ఎన్నో ఇబ్బందులకు గురి కావలసి వస్తోంది. ధర్నాలు, పికెటింగ్‌లు , రాస్తారోకో కార్యక్రమాలు రైతులు చేస్తున్నప్పటికీ రైతులను ఆదుకోలేక పోతున్నాము. విద్యార్థులకు పరీక్షలు మొదలయ్యాయి. పవర్ కట్ వల్ల వారు చదువుకోలేక పోతున్నారు. అల్లావుద్దీన్ అద్భుతదీపం మాదిరిగా ఒక్క రోజులో కరెంట్ తీసుకురావాలని నేను అనడం లేదు.

(ఇంటరప్షన్)

( శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు తన ముందున్న మైకును విరిచి టేబుల్‌పై కొట్టసాగారు)

1993నుండి కూడా ప్రైవేటైజేషన్ విధానంలో విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తామని గతంలోకాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఈ ప్రభుత్వం కూడా అంటోంది. గత కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణ పట్నంలో జివికె వారికి 1000 మెగావాట్లు కొరకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది.

(ఇంటరప్షన్)

ఛైర్‌పర్సన్ :- ఛైర్‌ను త్రెట్‌చేసి అవకాశం పొందాలంటె it is highly impossible for you. I am telling you.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :- గత ప్రభుత్వంలో జివికె వారికి కృష్ణపట్నంలో 1000 మెగావాట్ల ఉత్పత్తికి పర్మిషన్ ఇవ్వడం జరిగింది. మరలా ఈ ప్రభుత్వం వచ్చాక రద్దు చేయడం , మరలా తిరిగి ఇవ్వడం జరిగింది. యన్.టి.రామారావు గారు ఇవ్వడం జరిగింది. చంద్రబాబునాయుడు గారు వచ్చిన తరువాత జ.వి.కె వారికి. బి.పి.యల్ వారికి ఇస్తామని హామీ ఇచ్చారు.

(ఇంటరప్షన్)

ఛైర్ పర్సన్ :- ఐయాం సారీ . ముద్దుకృష్ణమనాయుడుగారు. మీ బిహేవియర్ ఏమీబాగా లేదు. మెన్షన్ చేసిన సభ్యుడు జవాబుతో శాటిస్‌ఫై అయినారు.

**Sri P.Ashok Gajapathi Raju:-** Madam Speaker, since Sri G.Muddukrishnama Naidu has grossly misbehaved and even broke the mike of the House, I have to move a Resolution.

Madam Chairperson I beg to move:

"That under Rule 300 (2) Sri G.Muddukrishnama Naidu, be suspended for three days, from the service of the House."

**Chair person:-** Motion moved.

The question is:

"That under Rule 300(2) Sri G. Muddukrishnama Naidu, be suspended for three days, from the service of the House."

(Pause)

Motion was adopted and the Member was suspended for three days.

As the Membes did not leave the House, Marshals entered and took him out.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :- జెవికె వారికి 500 మెగావాట్ల కొరకు తిరిగి ఇవ్వడం జరిగింది. బిపియల్‌వారికి రామగుండంలో 1000 మెగావాట్ల కొరకు అనుమతి ఇచ్చినట్లుగా చెప్పారు. శంకరపల్లిలో 500 మెగావాట్ల కొరకు విదేశీ కంపెనీలకు ఇస్తామని చెప్పారు. ఈ రకంగా..

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. ఇంద్రా రెడ్డి :- రైతు ఆత్మహత్య గురించి చెప్పినందుకు సస్పెండు చేస్తున్నారు. ఇదెక్కడి న్యాయం.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- ఇది కూడా రైతులకు సంబంధించినదే. చెప్పనివ్వు ఇంద్రన్నా ఈ ప్రాజెక్టులకు ఎందుకుఅనుమతి ఇవ్వలేకపోతున్నారు. 1993 నుంచి ఎందుకు ప్రారంభించలేకపోతున్నారు? ఉత్పత్తి పెరగలేదు. ఒక్క సంవత్సరానికి 500 మెగావాట్లు ఉత్పత్తి అయినా ఈ నాలుగు సంవత్సరాల్లో మొత్తం 2.000 మెగావాట్లు ఉత్పత్తి అయ్యేది. షార్ట్‌గెస్టేషన్ ప్రాజెక్టులకు ఇస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. 1996 ఆగస్టులో వారు చెప్పడం జరిగింది. ఆరు కంపెనీలకు ప్రైవేట్ రంగంలోయల్. వో. ఐ. ఇచ్చారు. యల్. ఓ. ఐ ఇచ్చినప్పటికి పవర్ పరఛేజ్ అగ్రిమెంట్ ఇవ్వలేదు. పిపిఎ మీద ఇంతవరకు ఎందుకు సంతకం చేయలేదు? యల్ఒఐ క్రింద అనుమతి ఇచ్చిన పిపిఎ ఎందుకు చేయలేకపోతున్నారు. ఎందుకు జాప్యం జరుగుతోంది? ప్రభుత్వం రైతులను ఆదుకోవాలంటే పరిశ్రమలు దెబ్బతినకుండా చూడాలంటే యన్ ఆర్ ఐస్ యిన్‌వెస్ట్ చేయడానికి అవకాశం కల్పించాలంటే, ఇంకా ఇతర

ఇబ్బందులు తొలగాలంటే విద్యుత్ ఉత్పత్తి చాలా అవసరం. ఈ విద్యుత్ ఉత్పత్తి విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. చిత్తశుద్ధితో ప్రభుత్వం కృషి చేసి ప్రైవేట్‌వారికి అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

ఎవరైనా చిన్న ప్రాజెక్టుగా చేపట్టడానికి ముందుకు వస్తే అనుమతించాలని తమ ద్వారా కోరుతున్నాను. దీనిపైన ముఖ్యమంత్రిగారు కానీ, ఆర్థిక మంత్రిగారు కానీ వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

ఈవిధంగా ప్రతిపక్ష సభ్యులను రోజూ సస్పెండ్ చేస్తూ బయటకు పంపుతూ ఉంటే ఎలా? సభ ఎట్లా నడుస్తుంది. వారు రైతు ఆత్మహత్య గురించి ఆ జిల్లా సభ్యునిగా మాట్లాడుతున్నాడు. ప్రతిరోజూ ఈ రకంగా సస్పెండ్ చేస్తూ పోతేఎలా:

చైర్‌పర్సన్ :- వారి బిహేవియర్ ఎట్లా ఉంది? మైక్ విరగ్గొట్టడం మంచి పద్ధతా ? బాల్ రెడ్డిగారు, మీరు ఒక పక్షాన మాట్లాడటం భావ్యం కాదు, ఐయాం సారీ.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- మార్షల్స్‌తో రోజూ బైటకి పంపడం మంచిపద్ధతా? అది మంచి పద్ధతి కాదు.

శ్రీ పి. అశోక గజపతిరాజు :- అధ్యక్షా మైకులు విరగ్గొట్టడం. నానా కంగాళీ చేయడం చేస్తే సస్పెండ్ చేయక ఏమి చేయాలి. నాకు బాధగా ఉంటుంది. అధ్యక్షా, ఉద్యోగ ధర్మం కనుక తప్పదు అధ్యక్షా, గౌరవ బాల్‌రెడ్డిగారు ఒకఅంశం జీరో అవర్‌లో లేవనెత్తారు. పవర్ కట్ గురించి, యల్‌ఓ ఐ గురించి పిపిఎ గురించి అడిగారు. ఇవన్నీ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నవి. తప్పకుండా పరిశీలిస్తాము. We will do it. I have answered Mr. Bal Reddygaru.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- ఆ సభ్యులకు కూడా అవకాశం ఇవ్వాలి. ఈ రకంగా బయటకు పంపడం న్యాయం కాదు. అధికార బలం ఉంది కాబట్టి మార్షల్స్‌తో బయటకు పంపడం మంచి పద్ధతి కాదు. తమకున్న అధికారాన్ని ఉపయోగించి ఆ సభ్యుడి సస్పెన్షన్ తొలగించండి. ప్రభుత్వంలో ఉన్నవారు ఏది చెబితే అది చేస్తే ఎట్లా?

చైర్‌పర్సన్ :- జీరో అవర్‌లో వారికిఅవకాశం ఇవ్వాలా?మీరూ అదే సజెస్ట్ చేస్తున్నారా?

(తెలుగుదేశం పార్టీలోని కొంత మంది సభ్యులనుంచి యన్.టి. ఆర్. జిందాబాద్ అనినినాదాలు)

11.40 ఉ॥ శ్రీ బద్దంబాల్ రెడ్డి :- మాకు సమాధానం రాలేదు సార్.

చైర్‌పర్సన్ :- వారు చెప్పుతున్నప్పుడు వింటే కదా!

**Sri P. Ashok Gajapathi Raju:-** Though our friends, Balreddy garu was other wise busy he had raised the problem of persistent power cuts and how it was afftecting the agriculturists and the students and the P.P.S. agreements. All these matters are being looked in to by the Government. It is good to solve the problems not only on temporary basis but medium-term and longterm basis.

**Sri Asaduddin Owaisi:-** I have raised this issue before the house earlier during Zero-Hour. It concerns the Home Minister and the Education Department. In Donakonda in Prakasham district the Zilla Parishad School Headmaster is misbehaving in a very dracunian way which does not benifit the Headmaster. In the month of Ramzan he told the minority students somethings which are against the religion and which hurt the sentiments of the people. The Hon ble Minister for Education said that they would enquire and if action needs to be taken they would take and suspend him. The Headmaster is threatening the students. He asked the students how the MLA had raised the issue in the House. From 26th the examinations are going to start. He has threatned the students that he would debar the students. The students are afraid of the threats of the Headmaster. You kindly transfer and order enquiry and put another person in charge of the Headmaster so that the students can study properly for the examinations. Everday this Headmaster is threatening the students of the Zilla Parishad High School, Donakonda. Instead of imparting teaching and training he is behaving in a barbaric way. You order Police enquiry into the allegation. It is open to verification. The students are fearful to study. The Headmaster should be transferred.

**Sri A.Madhava Reddy :-** Tomorrow I will give statement.

**Sri Asaduddin Owaisi:-** This is the second time that I have brought the issue before this House. The students ar so scared of the Headmaster. You suspend him immediately.

శ్రీఎం.ఎ. గఫూర్ :- ఇంతకు ముందు కూడ సభలోచెప్పడం జరిగింది. ఆ రోజు హామీ ఇచ్చారు. ఆ రోజు కూడ శాసనసభ దృష్టికి తీసుకొని వచ్చినా, ఏమి యాక్షన్ తీసుకోలేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి :- అధ్యక్షా. నా దృష్టికి రాలేదు.

శ్రీఎం.ఎ. గఫూర్ :- సభ దృష్టికండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి :- ఇప్పుడే హోమ్ మినిష్టర్ కు సంబంధించిందని మెన్షన్ చేశారు కాబట్టి చెపుతున్నాను.

**Chair Person:** - Tomorrow the Home Minister will give statement.

**Sri Asaduddin Owaisi:** - He is openly threatening the students. The examinations are starting from 26th.

శ్రీ ఎం.ఎ. గఫూర్ :- హోమ్‌కు సంబంధం లేదు. ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌కు సంబంధించింది మేడమ్. ఆరోజు చెప్పారు. నెల రోజులయింది.

**Chair person:**- The Home Minister will give statement tomorrow. . Do you want answer from the Home Minister or the Minister for Education?

**Sri Asaduddin Owaisi:**- I want an answer so that the students can be satisfied and that they can sit for examinations. The Headmaster is asking how could the issue be raised in the House and that he would debar the students. Students in the age group of ten and fourteen are there.

**Chair person:**- Do you want assurance?

**Sri Asaduddin Owaisi:**- I want assurance from the Education Minister that the Headmaster will be transfered from that place. You can enquire about my allegation. This is the second time. The Head Master told the students not to pray. he is openly telling. What the Government is going to do about that?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

ఛైర్‌పర్సన్ :- జీరో అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉండదు. మీరు సీనియర్ మెంబర్ దయచేసి కూర్చోండి.

**Sri Asaduddin Owaisi:**- Let the Home Minister State. He (Headmaster) is inciting communal feelings among the students.

శ్రీ జి.ఎం. సి. బాలయోగి :- మేడమ్ స్పీకర్. ఇది హెడ్‌మాస్టర్‌కు సంబంధించిన విషయం కాబట్టి సెకండరీ ఎడ్యుకేషన్ మినిష్టర్‌కు సంబంధించినది. ఆ మంత్రిగారు కూడ వస్తారు. నేను కూడ గౌరవ సభ్యులు చెప్పిన అన్ని విషయాలు నోట్ చేసుకున్నాను. ఈ విషయంలో రిపోర్టు రప్పించుకొని, సరైన యాక్షన్ తీసుకోవలసిందిగా మినిష్టర్‌గారికికూడా కమ్యూనికేట్ చేస్తాను.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి :- అధ్యక్షా. పాయింట్ ఆఫ్ ఆర్డర్.

**Sri Asaduddin Owaisi:**- He is stating that he will debar the students from the examinations starting from 26th. 300 students are there . Let the Home Minsiter say. He (Headmaster) can be booked under IPC for inciting communal feelings.

చైర్‌పర్సన్ :- రాఘువరెడ్డి గారు మీరు సీనియర్ సభ్యులై ఉండి జీరో అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటండీ? దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- సీనియర్ సభ్యుడిని కాబట్టే చెపుతాను అంటున్నాను.

శ్రీఎం. ఎ. గఫూర్ :- సేమ్ ఇష్యూ ఇక్కడ ఇంతకు ముందు రెయిజ్ చేశాం. ఏమి చేయలేదు.

చైర్‌పర్సన్ :- మినిష్టర్‌గారు నోట్ చేసుకొన్నారు. హి విల్ గివ్‌ది ఆన్సర్.

శ్రీ జి.ఎం.సి. బాలయోగి :- మేడమ్ దానిని సరిగా సెకండరీ ఎడ్యుకేషన్ మినిస్టర్ గారికి కమ్యూనికేట్ చేసి. వారినుండి స్టేట్‌మెంట్ వచ్చేలా వారికి కమ్యూనికేట్ చేస్తాను.

శ్రీఎన్. రాఘవరెడ్డి :- అమ్మా, కొంచెం వినండి.

చైర్‌పర్సన్ :- నేనుచెప్పేది వినండి.

శ్రీఎన్. రాఘవరెడ్డి :- నేనుచెప్పేది వినండి.

చైర్‌పర్సన్ :- మీరు దయచేసి వినండి. జీరో అవర్‌లో వారు మెన్షన్ చేశారు. మళ్లీ మీకు అవకాశం ఇస్తే. మిగతా సభ్యులందరికీ కూడా ఇవ్వాలి. దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- కూర్చొంటే నేను అక్కడకు (పోడియం) దగ్గరకు వచ్చి కూర్చొంటాను వినడంలో తప్పేముంది? వినకుండా తీర్పు చెప్పడం విచిత్రంగా ఉంది.

చైర్‌పర్సన్ :-చెప్పండి.

శ్రీఎన్. రాఘవరెడ్డి :- బి.ఎ.సి. లో ఒకనిర్ణయం తీసుకొన్నారు. ఏమిటంటే, జీరో అవర్‌లో లేవనెత్తే అంశాలకు మూడు రోజుల్లో రిటన్ ఆన్సర్ ఇవ్వాలని. ఈవేళ లేవనెత్తిన అంశం వారం రోజుల క్రిందటకూడ లేవనెత్తడం జరిగింది. ఈనాటి వరకూ సమాధానం రాలేదు. రిపోర్టు రాలేదు. అదే అంశాన్ని ఇవ్వాళ మరో సభ్యుడు లేవనెత్తితే మాకు తెలియదని మంత్రి సమాధానం ఇస్తున్నాడు. బి.ఎ.సి. లో తీసుకొన్న నిర్ణయానికి. స్పీకర్ ఇచ్చిన రూలింగ్‌కు ఇక ఏమి విలువ ఉంటుందో దయచేసి సమాధానం చెప్పండి. అధ్యక్షా, తమరే చెప్పండి.

(మిస్టర్ డిప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

**Sri Asaduddin Owaisi** : Sir, he is inciting communal feelings.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మినిస్టర్ గారూ, దొనకొండ. జిల్లాపరిషత్ హెడ్ మాస్టర్ గురించి చెప్పింది వాస్తవమే. ఇమ్మీడియేట్ యాక్షన్ తీసుకొని. అతన్ని సస్పెండ్ చేయండి లేదా ట్రాన్స్‌ఫర్ అయినా చేయండి.

శ్రీ జి. ఎం.సి. బాలయోగి :- కన్సర్న్డ్ మినిష్టర్ గారు బయటకు వెళ్లారు. వారికి తప్పనిసరిగా కమ్యూనికేట్ చేసి. హెడ్‌మాస్టర్ మీద యాక్షన్ తీసుకోవలసిందిగా చెపుతానని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

**Sri Asaduddin Owaisi:-** He is inciting communal feelings. Being Headmaster he is not supposed to do like that.

**Mr.Deputy Speaker :-** I will advise.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- తమరి రూలింగ్‌కు ఏమైన విలువ ఉందా? మూడు రోజుల్లో రిటన్ ఆన్సర్ ఇవ్వవలసి ఉండగా, ఎందుకు ఇవ్వలేదు అని అడుగుతున్నాను. దయచేసి శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగారు చెప్పాలి.

**Sri P.Ashok Gajapathi Raju:-** Sir, I am not on the issue. I am on this Zero-Hour mention which the Hon'ble Member has raised. They know the rules governing the Zero-Hour. What is the suggestion? A reply has to come? A reply has to come in three days and that is the request made by the Hon'ble Members. There is no doubt about it. I was made by the Member. What is it that we have to tell? we have to understand what they have clearly said. There are no rules governing Zero-Hour. Where information is solicted we are willing to give. నీవు "దొంగ" అని ఆరోపణ చేస్తే నేనేమి చేయాలి? "నువ్వు దొంగవు" అనడం సమాధానం కాదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- దొంగ అని కాదు సార్.

**Sri P.Ashok Gajapathi Raju:-** So, where information is solicited we will give . we are ready to give information. The Government is not hiding anything. Just raising so many things during Zero-Hour nd expecting answer. This morning. for instance, things were raised. We are here to solve problems. I am trying to set the record straight. The record is simply set right. There is no rule governing zero-Hour. However, if you solicite information during Zero-Hour we will provide information. There is no doubt about it.

11.50 ఉ॥ శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- బి.ఎ.సి. లో నిర్ణయం జరిగింది. అది మంత్రిగారు కూడా అంగీకరించారు. మూడు రోజులలో రిటెన్ ఆన్సర్ ఇవ్వమని చెప్పారు. ఇప్పుడు రూలు లేదని అంటే ప్రభుత్వం వెనక్కి పోయి తప్పుకుంటే మేము మీ ముందు సత్యాగ్రహం చేయాల్సిన పరిస్థితి వస్తుంది. ఒక హెడ్మాస్టరు గురించి సీరియస్ విషయానికి సంబంధించింది. వారం రోజులలో మరొక సభ్యుడు లేవనెత్తితే ప్రభుత్వం బాధ్యత తీసుకోకపోవడం ఎంతవరకూ సబబు?

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, ఇష్యూ గౌరవ మంత్రి గారు చెప్పారు. నేను కూడా పార్లమెంటరీ ప్రాక్టీసెస్‌లోనే ఉన్నాను. బి.ఎ.సి. లో ఉన్నాను. There are no rules

governing Zero-Hour, Zero-Hour is only a convention. కాదంటారా? అధ్యక్షా విషయాలను వక్రీకరించి చెబితే ఏం చెబుతాం? మేము మాట్లాడితే , నేను I am the villain of the peace. Whatever information the Hon'ble Members want, it is our duty to supply and we will supply. విషయాలను వక్రీకరించి చెబితే అన్యాయమని తమ ద్వారా చెబుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- రూల్సు సబ్ కమిటీ సమావేశమైనప్పుడు ఈమంత్రిగారు అంగీకరించారు. 3 రోజులలో రిటెన్‌గా ఇస్తామని. అప్పటికప్పుడు సమాధానం చెప్పడం గందరగోళం అవుతుందని. ఆ మాట్లాడిన మంత్రిగారే అంగీకరించారు. మళ్లీ వెనక్కిపోతున్నారు.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :- రూల్సు కమిటీలో ఫ్లోరు లీడర్సు నందరినీ పిలిచారు అధ్యక్షా. స్పీకరు గారు అధ్యక్షత వహించారు. సుదీర్ఘంగా ఆలోచించడం జరిగింది. రూల్సులో ఇది చేర్చకున్నా, మనందరం ఒక నిర్ణయం చేశాం. జీరో అవర్‌లో ఎవరైనా పాయింట్ రెయిజ్ చేస్తే దానికి 2 రోజులలో లేక 3 రోజులలో రెయిజ్ చేసిన వారికి రిటెన్‌గా రిప్లయి ఇవ్వాలని అంగీకరించడం జరిగింది. మేము కూడా అంగీకరించాము. కాని దానికి విరుద్ధంగా ఇపుడువేరే విధంగా చెప్పడం సరైనది కాదు. 3 రోజులలో రిటెన్ రిప్లయి ఇవ్వాలి. దానికి అంగీకరించేక వేరే మార్గంలో ప్రయాణించడం చేస్తే అది సరైనది కాదు. వారు అంగీకరించారు కాబట్టి దాని ప్రకారం కార్యక్రమం జరగాలని అని మీ ద్వారా కోరుతున్నాను. దానికి విరుద్ధంగా పోవడానికి వీలు లేదు.

శ్రీ పిహెచ్. విద్యాసాగరరావు :- లెజిస్లేటివ్ మినిస్టరుగారు జీరో అవర్లో అడిగినదానికి జవాబు ఇవ్వడం అనే అంశం గురించి చెబుతున్నారు, వారు లేదంటున్నారు. ఇది శాసనసభ నియమావళిలో కాకుండా బి.ఎ.సిలో జరిగిన ఒప్పందం. బి. ఎ.సి. లో జీరో అవర్లో మంత్రిగారు సమాధానం అప్పుడు ఇస్తే ఇవ్వవచ్చు. సమాధానం లేని పక్షంలో 3 రోజుల తర్వాత సభ్యులకు తెలియ చేయాలని ఎగ్రిమెంటు ఉంది. అశోకగజపతిరాజు గారు ఒత్తిడి మీద కాంట్రవర్సీలోకి పోవడం ఆయనకు రోజూ ఏదో విధంగా బెండర్ అపాలజీ అనే విధంగా ఉంది. జవాబు ఖచ్చితంగా 3 రోజులలో ఇవ్వాలి. రిటెన్‌గా ఇస్తామని అన్నారు. ఆ విధంగా ఇవ్వకపోతే అది మా హక్కులకు భంగం. సభను తప్పుదోవ పట్టించడం అవుతుంది.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :- స్పీకర్‌సర్. జీరో అవర్లో బాధ్యత లేకపోతే మరి హౌజ్ టైము ఎందుకు వేస్టు కదా? ఎందుకు ఈ అగస్టు హౌజ్ టైము వేస్ట్ చేయాలి. బి.ఎ.సి లోనిర్ణయం వచ్చింది. ఒకసారి యిమ్మీడియట్‌గా రిప్లయి లేకుంటే, నోట్ చేసుకుని తరువాత 3 రోజులలో పంపించాలని. నిర్ణయం తీసుకున్నారు మళ్ళీ సబ్ కమిటీలో నిర్ణయం వచ్చింది. చర్చ ఫస్ట్ టైమ్‌కాదు. అంతకుముందు వచ్చింది. ఆ హెడ్‌మాస్టర్ పైన తప్పక చర్య తీసుకోవాలి, ఆయనను సస్పెండు చేయాలి. ఇట్లాచేస్తే ఎట్లా? చెప్పండి. నిర్ణయం తీసుకోండి.

శ్రీ జి. ఎం.సి. బాలయోగి :- మంత్రిగారి తరపున నోట్ చేసుకున్నాను. ఆయన త్వరలోనే వస్తారు. ఆయన ఒకటి రెండు రోజులలో రిపోర్టు రాగానే ఆహెడ్మాస్టరు మీద యాక్షన్ తీసుకుంటారు.

శ్రీ ఎన్.రాఘవ రెడ్డి :- దయచేసి వినండి. రూల్సు సబ్ కమిటీలో చూస్తా మని చెప్పారు. ఇదే వాదన వస్తే వారంగీకరించారు. 3 రోజుల లోపున రిప్లయి ఇస్తామని రూల్సు ఇన్‌కార్పొరేట్ చేయాల్సిన బాధ్యత వారిది కాని మీది కాదు. రూల్సుకమిటీలో అంగీకరించారు. కన్వెన్షనును అంగీకరించారు. గవర్నమెంటు వెనక్కి పోవడం జరుగుతోంది. స్పీకరు గారి అధ్యక్షతన మీటింగు జరిగింది. మరి దీనికి విలువ ఉందా లేదా? మినిష్టరు గారు సమాధానం పంపించాలి. ఇది శాసనసభలో మాట్లాడుకున్న పద్ధతి లేకపెట్టు కింద మాట్లాడినట్టా? ఏమిటి దీనికి విలువ? తమరుదీని మీద రూలింగు ఇవ్వాలి.

**Sri P.Ashok Gajapathi Raju:-** I can only make my submission if the Hon'ble Members do not interrupt. Yesturday because of interruption and because of erroneous word which I have never used and after perusing the record.

(Interruptions)

I had to apologise. I do not kind for apologising. I have done it. Sir, the whole house is aware that Zero Hour is a convention in our Parliamentary practices. There is no doubt that Members would like to raise certain issues and get information from the Government and it is necessary for any Government to provide information to members. There was a discussion and as convention and it mignt be healthy to introduce such a type of convention where members get answer. If the Government do not have information readily available, they will try to provide the information later. We should try to develop a healthy convention. Conventions are one angle. Rights are another angle. So, I am not going into the isssue of rights. We just want to develop conventions. sir. my submission is that. unfortunately, Zero Hour has been misused in this August house. Allegations particularly, unfounded, **12.00 P.M.** have been levelled. What I want to say is that Zero Hour is taking number of hours. The Floor Leaders on a analyse. When they say that I am a thief then, I have to say that I am not a thief. This is what I want to tell.

**Sri Asaduddin Owaisi:-**This thing is there in B.A.C. it is a convention.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- స్పీకర్ సార్. కన్వెన్షన్‌ను ప్రభుత్వం గౌరవించాలి గానీ కన్వెన్షన్ పై చర్చకు దారితీయడం సబబు కాదు. జీరో అవర్ కన్వెన్షన్ Zero Hour is not a part and parcel of our rules ఇదివరకు రూల్స్ ఉన్నాయి. అది మార్పిడం వలన జీరో అవర్‌కు వచ్చింది. It is a power as rule. దీనికి పవర్ తక్కువ లేదు. కన్వెన్షన్ మారింది. ఇదిరూల్స్ కమిటీలోచర్చకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఉన్నప్రజా సమస్యలను ప్రభుత్వదృష్టికి

తేవడానికి ఉపయోగిస్తాము. కన్వెన్షన్ లే[illegible]వా వెడతారా? అనవసరంగా వెడతారా? సభ్యులు సమస్యలు లేవదీసినప్పుడు మీ [illegible]గ్గర రెడీగా ఒక సమాధానం ఉంటే చెప్పండి. జీరో అవర్లో అత్యవసరమయిన సమ[illegible] [illegible]చి ప్రభుత్వ దృష్టికి తెస్తారు. అది కామన్ అండర్ స్టాండింగ్. మీకు వీలుంటే [illegible] లేకపోతే రెండు మూడు రోజుల లోపలయినా తప్పకుండా మంత్రిగారు స[illegible]నం [illegible]వ్వవచ్చు. వ్రాతపూర్వకంగా ఉంటే అందచేయవచ్చు. అత్యవసర సమస్యలు [illegible] దృష్టికి తెచ్చినప్పుడు మీరు చేయగలిగింది ఏమీ చేశారో మాకు అర్థం కావాలి. ఇది జీరో అ[illegible] ఇది రూల్స్‌లో ప్రత్యేకించి రాసుకోకపోయినా చర్చలో కన్వెన్షన్‌ను గౌరవించాలి అని అనుకొన్నాము. అనవసర ఎలిగేషన్స్ పెట్టి అనవసర చర్చ పెడితే జవాబు మా ఇష్టం. దాని గురించి జీరో అవర్ ప్రాముఖ్యత తగ్గించవలసిన అవసరం లేదు. మంత్రిగారిని సమాధానం ఇవ్వమనండి. ఈ కన్వెన్షన్ పాటించండి. కన్వెన్షన్ రాతపూర్వకంగా ఉండదు. కన్వెన్షన్‌ను గౌ[illegible]డం ఉంటుంది. గౌరవించే శక్తి లేకపోతే అంతా దండుగ.

**Sri P.Ashok Gajapthi Raju:-** Sir, with regard to what Sri Ch. Rajeswara Rao garu told I have to tell that I have said the samething. I am not saying something else. We should try to develop healthy conventions. There is nothing wrong to develop healthy conventions. Whenever I am on my legs one Member or some other Member interrupts me so that I cannot answer across. This is my problem. Nothing more and nothing less.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరురూలింగ్ ఇవ్వండి సార్.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఎందుకండీ . ఆల్ రెడీ మంత్రిగారుచెప్పారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, మీరు రూలింగ్ ఇవ్వడం ఆలస్యం అయినందున మామీద వారు అభియోగం మోపుతున్నారు. రూల్స్ కమిటీలో నిర్ణయం అయిన తరువాత తొందరపడకుండా వారుఎందుకు బాధ పడతున్నారో, మేము కూడా బాధ పడుతున్నాము. మేమేదో ప్రొవోక్ అవుతున్నాము. అని, ప్రతిపక్ష నాయకులు జీరో అవర్‌ను మిస్‌యూజ్ చేస్తున్నారు అంటున్నారు. మేము ఎలిగేషన్స్ చేశామా చెప్పండి? మేము మిస్‌యూజ్ చేస్తున్నాము అంటున్నారు. మేము మిస్ యూజ్ చేశామా? చెప్పండి. మామీద అభియోగం మోపుతున్నారు. జీరో అవర్లో లేవనెత్తిన అంశానికి ఖచ్చితంగా మూడు రోజులలో సమాధానం ఇవ్వాలి. మీరుదీనిపై ప్రభుత్వానికి డైరెక్షన్ ఇవ్వండి. ఇదే కన్వెన్షన్ రూల్స్ కమిటీలో ఒప్పుకున్నారు. జీరో అవర్లో ఏ ప్రస్తావన వచ్చినా మంత్రుల వద్ద వెంటనే సమాధానం ఉంటే ఇవ్వండి. లేకపోతే మూడు రోజులలో రిటెన్ సమాధానం సభ్యులకు ఇప్పించండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- వారు కూడా ఒప్పుకున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- ఏమి ఒప్పుకున్నారో ఏమో , మీరుచెప్పండి దీనిపై . మీరు రూలింగ్ ఇవ్వండి

శ్రీ పి. అశోక్ గజపతి రాజు :- అధ్యక్షా, వారు అడ్వకేటులు, నేను కోర్టులో డాక్‌లో ఉన్నట్లుగా నన్ను క్రాస్ ఎగ్జామిన్ చేస్తున్నారు. ఇది అసెంబ్లీ We are trying to develop healthy conventions. We are trying to translate the concept of making the Government accountable to the people through this August House. That is what we are trying to do. They are trying to do it and I am trying to do. It and everybody is trying to do it. This is the principle on which we are working here. Despite working honestly and efficiently on it we are getting blamed. This is unusual.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- రూల్స్ కమిటీలో ఏరకంగా మాట్లాడారో దానినే దయచేసి ఫాలో అవ్వండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- రూల్స్ కమిటీలో చర్చ జరిగింది. ఈ విధంగా చేద్దామని ఎగ్రిమెంట్ జరిగింది. కన్వెన్షన్ డెవలప్ చేయడానికి ప్రయత్నం చేస్తామని మంత్రిగారు అంటున్నారు. సంతోషం. మంత్రిగారిని అడిగేది ఏమిటంటే ఇది ఒక వారంరోజుల క్రితం జీరో అవర్లో లేవదీశారు. ఏమి కన్వెన్షన్ డెవలప్ చేశారు. వ్రాత పూర్వకమయిన సమాధానం ప్రభుత్వం ఇవ్వకపోతే ఇంకా విశ్వాసం ఎట్లా ఉంటుంది. ఒక హెడ్ మాస్టర్ విద్యార్థిని ఒక మతాన్ని న్యూనతపరిచే విధంగా ప్రశ్నించారు అంటే సీరియస్‌గా తీసుకోవలసింది తీసుకోకపోగా వారం రోజుల తరువాత మళ్ళీ కన్వెన్షన్ అని మాట్లాడి. సమాధానం ఇవ్వమంటే ఏదో అలవాటైన ధోరణిలోమాట్లాడితే ప్రభుత్వ బాధ్యత ఏమిటి? అని తమద్వారా ప్రశ్నిస్తున్నాను. ఎంతో సీరియస్‌గా ఈ అంశాన్ని ప్రభుత్వం తీసుకోవాలి. ఎమర్జన్సీ విషయం కాదని అనుకొన్నారా? దీనికి సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని అనుకొన్నారా ? దీనిని ప్రభుత్వం ఏరకంగా తీసుకుంది? చెప్పాలని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ జి.ఎం.సి. బాలయోగి :- గౌరవ సభ్యులు చెప్పిన విషయం సీరియస్‌గా నోట్‌చేసుకున్నాము. మంత్రిగారు వచ్చినతరువాత వారి దృష్టికి తీసుకొని వెళ్ళి ఒకటి రెండు రోజులలో ఆహెడ్మాష్టర్‌పై రిపోర్టు తెప్పించుకొని చర్య తీసుకోవలసిందిగా సంబంధిత మంత్రిగారికి చెప్పడం జరుగుతుంది.

شری محمد امان اللہ خان :۔ ایسی حرکات تقریباً ۶ مہینہ سے شہر حیدرآباد بالخصوص
اضلاع میں جیسے نلگنڈہ اور محبوب نگر کے اندر مساجد کے اندر سوروں کو کاٹ کر ڈال رہے ہیں۔
ہماری مسجدوں کی بے حرمتی کر رہے ہیں۔ محبوب نگر کے واقعہ میں ایک ۱۶ سالہ لڑکے کو گرفتار

کیا گیا تھا۔ لیکن اسکے خلاف کوئی کارروائی نہیں کی گئی۔ نلگنڈہ کے اندر مسجد قبا میں بھی لال رنگ
سے (اوم) بنائے اور رنگ ادھر ادھر بکھر دیئے۔ لیکن پولیس کسی کو بھی گرفتار نہیں کی ہے۔ آخر
پولیس کیا کر رہی ہے۔ آپ کی انٹلیجنس کیا کر رہی ہے۔ نلگنڈہ ضلع سے خود ھوم منسٹر صاحب تعلق
رکھتے ہیں۔ ان کا حلقہ بھی ہے۔ وہاں پر پولیس مسلمانوں کو گرفتار کر رہی ہے۔ معصوم بچوں کو
گرفتار کر رہی ہے۔ نلگنڈہ کے اندر ۳ مہینہ پہلے ایک درگاہ کی بے حرمتی کی گئی۔ خود ھوم منسٹر
صاحب نے وہاں کا دورہ بھی کیا تھا۔ لیکن کسی کی بھی گرفتاری عمل میں نہیں آئی۔ ھوم منسٹر صاحب
خود ان چیزوں کو دیکھیں تھے۔ آخر لا اینڈ آرڈر کہاں ہے۔

شری اسدالدین اویسی :۔ ڈپٹی اسپیکر صاحب مجھے بھی بولنے کا موقع دیں۔

شری محمد امان اللہ خان :۔ واقعی میں بہت دلی تکلیف ہو رہی ہے۔ ھوم منسٹر
صاحب اس تعلق سے دلچسپی لیں۔ آخر لا اینڈ آرڈر کہاں پر ہے۔ میں سمجھتا ہوں کہ آپ کی حکومت
کو بدنام کرنیکے لئے ایسا کیا جا رہا ہے۔

شری اسدالدین اویسی :۔ میں نے بھی اس تعلق سے اسپیکر صاحب کو ایک تحریک
التواء دیا تھا۔

مسٹر ڈپٹی اسپیکر :۔ زیرو اوور کے بعد بات کیجیئے۔

شری محمد امان اللہ خان :۔ یہ جو واقعات ہو رہے ہیں اسکے پیچھے کون ہیں۔ آپ
کی انٹلیجنس کیا کر رہی ہے۔ مسجد اور درگاہوں کی بے حرمتی کی جا رہی ہے ۳ مہینہ پہلے بھی بے
حرمتی کی گئی ایسے واقعات کیوں رونما ہو رہے ہیں۔ ان کے پیچھے کن کا ہاتھ ہے۔

مسٹر ڈپٹی اسپیکر :۔ منسٹر صاحب جواب دینگے۔

شری اسدالدین اویسی :۔ مجھے بھی بات کرنیکا موقع دیں۔

12.10 P.M. **Sri Asaduddin Owaisi:**– Sir, I have given adojurnment motion regarding defiling of the Mosque in Nalgonda Town. The Hon'ble Speaker had disallowed it. He told me to raise it after the Question-Hour.

Even last year on the eve of Eagd at Devarakonda, in Nalgonda district the whole Edga was defiled and the police entered it. These incidents are occuring everyday. The reason is that the police are not taking stringent action whenever it comes to minority religious places. As long as Vara Prasad is there as Inspector of Nalgonda Town this sort of incidents will occur. Vara Prasad is encouraging people who are after minority religious places. Through you, I request this Government that the Inspector should be transferred immediately. He is responsible for all that.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :- సర్. నల్గొండలో గత 1, 2 సంవత్సరాల కాలంగా కొంతమంది మత విద్వేష శక్తులు ప్రార్థనా మందిరాలలో మత విద్వేషాన్ని రెచ్చగొట్టేటట్లు వ్రాస్తున్నారు. గతంలో 2,3 సంవత్సరాలలో కూడా జరిగింది.మసీదులో 'ఓం' అని వ్రాసి అక్కడ మత విద్వేషాన్ని రెచ్చగొడుతున్న ఇటువంటి సంఘ విద్రోహ శక్తుల మీద, మత విద్వేశ శక్తుల మీద కఠిన చర్యలను తీసుకొవలసిన అవసరం ఉంది. అలా తీసుకోక పోయినట్లయితే రాష్ట్రమంతా ఇది విజృంభించే అవకాశం ఉంది. దేవరకొండలో అదే పరిస్థితి ఉంది. నల్గొండలో అదే పరిస్థితి ఉంది. ఇటువంటి విషయాలలో సరియైన పోలీసు చర్య తీసుకోక పోతే ఇది మరింత వ్యాపించే అవకాశం ఉంది. ఇది చాలా అందోళనకరమైన విషయం.

శ్రీ ఎ. మాధవరెడ్డి :- గౌరవసభ్యులు అమానుల్లా ఖాన్‌గారూ, ఒవైసీగారూ, స్థానిక శాసనసభ్యులు నరసింహారెడ్డిగారు చెప్పారు. 15వ తేదీనాడు రాత్రి మసీదు ముందు వుండే స్ట్రక్చర్ మీద ఓం అని వ్రాసి కుంకుమ వేయడం జరిగింది. 18వ తేదీ నాడు నమాజుకు వెళ్ళినపుడు ముస్లిం సోదరులు చూసారు. సి.ఐ. కూడా అక్కడకు వెళ్ళి చూశారు. ఎందుకంటే ఈ మసీదు చాలా ఇంటీరియర్ ప్లేస్‌లో ఉంది. వెంటనే ముస్లిం లీడర్స్‌తోనూ, వివిధ పార్టీలకు చెందిన లీడర్స్‌తోనూ కూడా మాట్లాడటం జరిగింది. ముస్లిం లీడర్స్‌కు కూడా నచ్చచెప్పాము. ఎవరైతే కల్‌ప్రిట్స్ ఉన్నారో వారిని డిటెక్ట్‌పై చేసి చర్య తీసుకోవడం జరిగుతుందని వారికి నచ్చ చెప్పటం జరిగింది. ప్రస్తుతం పరిస్థితి బాగుంది. గత సంవత్సరంలో ఇటువంటి సంఘటన జరిగినపుడు నేను కూడా వెళ్లాను. స్థానిక నాయకులు కూడా వచ్చారు. అందుకని మతసామరస్యాన్ని కాపాడడం కోసం వివిధ పార్టీలకు చెందిన నాయకులతో మాట్లాడడం కూడా జరిగింది. ఇన్‌స్పెక్టర్ కాని, డి.ఎస్. పి. కాని వెంటనేఅక్కడకు వెళ్ళారు, తగు చర్యలు తీసుకున్నారు.

شری اسدالدین اویسی :- انسپکٹر اس کا ذمہ دار ہے۔ وہ کھلے عام بول رہا ہے

గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. ఈ మసీదు ఇంటీరియర్ ప్లేస్‌లో ఉంది. 15వ తేదీనాటి రాత్రి చల్లడం జరిగింది. 18వ తేదీ ఉదయం ముస్లిం సోదరులు నమాజ్‌కు వెళ్ళినపుడు చూశారు. పోలీసులు వెంటనే వెళ్ళారు. వారితో డిస్కస్ చేసారు.

وہ کیا بول رہے ہیں میں سن لیا ہوں وہاں کے متعلقہ ایم ایل اے بھی کہہ چکے ہیں ۔

ڈپٹی اسپیکر :۔ پورے انفارمیشن منگوانے کے بعد وہ جواب دینگے

శ్రీ ఎ. మాధవరెడ్డి :- పోలీసు డిపార్టుమెంటు వెంటనే స్పందించింది. కల్‌ప్రిట్స్‌ను పట్టుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. నేను ఒక్క నిమిషంలో ఇన్‌ఫర్మేషను ఇచ్చాను. ఇక ఇంతకంటె ఇన్‌ఫర్మేషన్ ఏముంటుంది అధ్యక్షా ?

شری محمد امان اللہ خان :۔ مجھے صرف ایک منٹ بات کرنیکا موقع دیجیئے ۔

مسٹر ڈپٹی اسپیکر :۔ وہ انفارمیشن منگواکر جواب دینگے ۔

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :- సర్. ఒక్క నిమిషం - ఇది చాలా సీరియస్ ఇష్యూ.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :-నాకూ తెలుసు. సీరియస్ కాబట్టే హోం మంత్రిగారు జవాబు చెప్పారు. మీ కంటె నాకు ఎమోషన్ ఎక్కువ.

وہ انفارمیشن منگواکر جواب دونگا کہہ رہے ہیں ۔

شری اسدالدین اویسی :۔ ورا پرساد انسپکٹر ہی اس کا ذمہ دار ہے وہی گڑبڑی کر رہا ہے ۔ اس کا تبادلہ کردینا ضروری ہے ۔ وہ غیر سماجی عناصر لوگوں کی ہمت افزائی کر رہا ہے ۔

శ్రీమతి ఎన్. లక్ష్మీ పార్వతి :- సర్. వారు పెద్దవారు, ఒక్క నిమిషం టైము ఇవ్వండి వారికి.

శ్రీమహమ్మద్ అమానుల్లాఖాన్ :- సర్, ఇది ఫస్ట్‌టైమ్ కాదు. మీరు ఇన్‌ఫర్మేషన్ తీసుకురండి. మేము జీరో అవర్‌లో రెయిజ్ చేశాము. నల్గొండలో ఇది ఫస్ట్ టైమ్ కాదు. జరుగుతూనే ఉంది. 3 నెలల క్రిందట అక్కడ దర్గా డేమేజ్ చేశారు. తరువాత గోడలపై మలం వేశారు. హోం మినిస్టర్ గారు చూసి వచ్చారు. అప్పుడు కల్‌ప్రిట్స్‌ను పట్టుకోలేదు. ఈ సంఘటన వెనుక వున్న వ్యక్తులను వెంటనే పట్టుకొని వారికి తగిన విధంగా శిక్ష వేయాలి.

شری اسدالدین اویسی :۔ ورا پرساد ہی اس کا ذمہ دار ہے ۔ اس کے خلاف کارروائی کرنا چاہیئے ۔

శ్రీ ఎ. మాధవ రెడ్డి :- గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. 15వ తేదీనాటి రాత్రి సంఘటన జరిగితే 18 నాటి ఉదయం ముస్లిం సోదరులు ప్రార్థనకు వెళ్లినపుడు...

( శ్రీ అసదుద్దీన్ ఒవైసీచే అంతరాయం)

اگر اس کا ٹرانسفر کردیں تو اس کے بعد یہ مسئلہ کیا حل ہو جائیگا ۔

شری اسدالدین اویسی :۔ آپ کی ہم مدد کرنا چاہتے ہیں ۔

గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. పోలీసు డిపార్టుమెంటు వెంటనే స్పందించింది. 15 వ తేదీనాటి రాత్రి సంఘటన జరిగితే, 18వ తేదీ నాడు ఎం. ఐ.ఎం. లీడర్స్‌తోనూ, మసీదు కమిటీ లీడర్స్‌తోనూ మాట్లాడడం జరిగింది. ఇక్కడ వచ్చిన ఇబ్బంది ఏమిటంటే, స్థానికంగా ఉండే నాయకులు కన్విన్స్ అవుతున్నారు. వారు కన్విన్స్ అయినప్పటికీ వీరిని కన్విన్స్ చేయడం కష్టం అవుతోంది. ఎం.ఐ.ఎం. నాయకులతో, మసీదు సమితి కమిటీ నాయకులతోనూ మాట్లాడడం జరిగింది. వారికి పోలీసుల మీద నమ్మకంఉంది. చిన్నవాటిని పెద్దగా చేసి మీరు కన్విన్స్ కాలేకపోతున్నారు. ఇప్పుడు అక్కడ పరిస్థితి బాగుంది. దానిని అర్థం చేసుకొని కోపరేట్ చెయ్యాలి. మీరు కోపరేట్ చేయడం లేదు. మీ లోకల్ లీడర్స్ కోపరేట్ చేస్తున్నారు. మీరు చేయకపోతే ఎట్లా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- వారు జిల్లా మంత్రి

شری اسدالدین اویسی :۔ چار چار بچوں کو جو معصوم ہیں لاکر مار رہا ہے۔ وہ پیسہ وصول کررہا ہے ۔ اس کے خلاف سارے تلگنڈہ کے مسلمان خلاف ہیں۔ ہوم منسٹر صاحب ہم ضرور آپ کی مدد کرنے کیلئے تیار ہیں ۔ آپ اس انسپکٹر کا تبادلہ کردیں۔

శ్రీమతి ఎన్. లక్ష్మీ పార్వతి :- స్పీకర్ సర్. రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల వల్ల, పెంచిన పన్నుల వల్ల ఈనాడు ముఖ్యంగా రైతులు, కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఈ పరిస్థితులలో 2 రోజులుగా వినవస్తున్నది ఏమిటంటే విద్యార్థుల ఫీజులను పెంచి లక్షలాది మంది పేద విద్యార్థులకు చదువు ఒక ఇబ్బందికరమైన ప్రశ్నగా మారబోతున్న పరిస్థితులలో నిన్ననే చూడడం జరిగింది. అడ్మిషన్ ఫీజులు ట్యూషన్ పీజులు, ఎగ్జామినేషన్ ఫీజులు 100శాతానికి కళాశాలల్లో పెంచడం వల్ల విద్యార్థినీ విద్యార్థులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొని చదువును ఒక సమస్యగా పరిగణించి, ప్రోత్సాహ కరంగా లేనివిధానం కొనసాగుతున్న పరిస్తితి ఉంది. ఈనాడు 70 శాతంపైన విద్యార్థులు
12.20 ఉన్నారు. అందులో కొద్ది మంది మాత్రమే ధనికులు ఉన్నారు. ఇందులోనూ
మ॥ ఎస్.టి., ఎస్.సి., బి.సి మైనారిటీలు ఎక్కువ మంది ఉన్నందున ఈ ఫీజు పెంపుదల వల్ల వారందరికి ఇబ్బందులు కలుగుతున్నాయి. దీని మీద ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోబోతోంది. ? అధిక శాతం ఫీజు పెంచడం వల్ల వారిని ప్రభుత్వం చేతులారా తుంచి వేస్తోంది. కాబట్టి పేద విద్యార్థులకు ఫీజులు తగ్గించాలని మా పార్టీ డిమాండ్ చేస్తోంది.

శ్రీ జి.ఎం.సి. బాలయోగి :- నిన్న సభకు తెలియ చేసిన విషయాలు గౌరవ సభ్యులు సభలో ఉంచడం జరిగింది. అడ్మిషన్ ఫీజులు పెంచ లేదు. కాని ట్యూషన్ ఫీజు విషయానికి వచ్చినట్లయితే 30 సంవత్సరాల క్రితం పెట్టినవి. కాలేజీలలో కొంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయడానికి మిగతా రాష్ట్రంలో ఈ విషయాలో చాలామటుకు పెంచారు. ఇక్కడ మేధావులతో పరిశీలించిన తరువాత ట్యూషన్ ఫీజు విషయంలో కొంత మేరకు పెంచాలనే ఉద్దేశంతో స్టేట్‌మెంట్ సభకు సమర్పించడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు పరిశీలించి తగినచర్యలు తీసుకుంటామని తెలియ చేస్తున్నాను.

శ్రీ పి. కనకసుందరరావు ( తాడేపల్లి గూడెం) :- పశ్చిమ గోదావరి జిల్లాలో నేను శాసనసభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్న తాడేపల్లిగూడెం రూరల్ మండలంలో యయాతిపురం సబ్ స్టేషన్‌లో 8 ఎం.ఎపవర్ ట్రాన్స్‌ఫార్మర్స్ రెండు ఉండవలసిన అవసరం ఎంతయినా ఉంది. కాని ప్రస్తుతం ఆ సబ్‌స్టేషన్‌లో ఒక 8. ఎం. ఎ.ట్రాన్స్‌ఫార్మర్ ఒక 5 ఎం.ఎ ట్రాన్స్ ఫార్మర్ ఉన్నాయి. అక్కడ లోడ్ ఎక్కువ అవ్వడం వల్ల ఈ రైతాంగానికి పవర్ సరిగ్గాసప్లయి చేయలేకపోతున్నాము. అందువల్ల ఈ సభ దృష్టికి నేను ఉవిషయాన్ని తీసుకువస్తున్నాను. మన ముఖ్యమంత్రి వారాచంద్రబాబునాయుడుగారు రైతులను ఆదుకోడానికి పవర్ ఇంక్రీజ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి ఆ సబ్ స్టేన్‌లో రెండవ 8 ఎం.ఎ ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే ఏర్పాటుచేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడం వల్ల రైతాంగానికే కాకుండా, మెట్టప్రాంతాలకు. మారుమూల కొన్నిప్రాంతాలకు మంచినీరు లేదు. అందువల్ల తక్షణం 8 ఎం.ఎ ట్రాన్స్‌పార్మర్ రెండవది వేయాలని కోరుతున్నాను. లోడ్ ఎక్కువ అవుతున్నందున కుంచిన పల్లి గ్రామాలలో సబ్‌స్టేషన్ నిర్మించడానికి అధికారులు రెకమెండ్ చేశారు. ఆ కొత్త సబ్‌స్టేషన్ ఎప్పుడు చేస్తారు. 8 ఎం. ఎ ట్రాన్స్‌ఫార్మర్ ఎప్పుడు వేస్తారో చెప్పవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- కనకసుందరరావు గారు తాడేపల్లి గూడెంలో 8ఎం.ఎ ట్రాన్స్‌ఫార్మర్ పెట్టాలని కోరారు. ఆ విషయం సంబంధిత బోర్డువారికి దృష్టికి తీసుకువెళ్ళి అయ్యేటట్లు ప్రయత్నం చేస్తాను.

శ్రీ పి. బ్రహ్మయ్య ( రాజంపేట) :- అధ్యక్షా, కడప జిల్లాలో తెలుగుగంగలో అంతర్భాగమయిన సోమశిల ప్రాజెక్ట్ ముంపు ప్రదేశాల్లో దళితులకు జరిగిన అన్యాయాన్ని సభాముఖంగా తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. అక్కడివారు రేపటి నుండి రాజంపేట సబ్ కలెక్టర్ ఆఫీసు ముందు నిరాహార దీక్ష చేయబోతున్నారు. ఆ వార్త అందిన కారణంగా ఈ విషయాన్ని తమ దృష్టికి తెస్తున్నాను. సోమశిల ప్రాజెక్టు ముంపు ప్రాంతాల్లో 305 కాంటూర్ లెవల్ వరకూ నీరు ఉంటే మునక ప్రాంతాల్లో ఉండే ఊట చెరువుల మీద ఆధారపడిన వారి ఇళ్ళన్నీ కూడా మునిగిపోవడం జరుగుతుంది. 1995 నుండి ప్రభుత్వం అక్కడ ఉన్న నివాసస్తుల గృహాలను, తమ సేద్యపు భూములను డి.ఎన్. అండ్ డి.డి. చేసి రెండు సంవత్సరాల లోపల అవార్డ్ చేసి నష్టపరిహారం చెల్లించవలసిందిగా అన్నారు. కాని అధికారుల నిర్లక్ష్యమో, ఆ దళితులు చేసుకున్న దురదృష్టమో ఆ.డి. ఎన్. అండ్ డి.డి.టైమ్ అయినా కూడా అంటే 1997 మార్చ్ 15 కి రెండు సంవత్సరాలు అయినా అవార్డ్ చేయకుండా ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేసారు. దీనిలో ముఖ్యమయిన విషయం ఏమిటంటే, సాగు చేసుకోవాలని అనుకుంటే ఆ భూములు మునకలో ఉన్నాయి. సాగు చేసుకొని ధాన్యం వేసుకునే టైమ్‌కి 6 అడుగులలోతులో నీరు ఉంటోంది. ఆ భూములకు ఏలేరు స్కాం మాదిరిగా కోట్ల రూపాయలు అవసరం లేదు. రెండు సార్లు పైర్లు పండించుకోడానికి ఎకరానికి రు. 20,000/- అయితే సంతృప్తి పడతారు. వారి ఆర్థిక పరిస్థితి బాగా లేదు. వారు ఎక్కడయినా పోవాలంటే అటువంటి భూమి ఎకరానికి లక్షరూపాయలు పెట్టినా దొరకదు. డి.ఎన్. అండ్ డి.డి. అయిన తరువాత 783 గృహాలు దాదాపు అన్ని కూడా దళితులవే అగ్నికి ఆహుతి అయ్యాయి. డి.ఎన్.అండ్. డి.డి. అయిపోయింది. ఈ ప్రకృతి భీభత్సం వల్ల ఆరోజు సంబంధిత జాయింట్ కలెక్టర్ విచారించారు. అందులో ఒక బాలింత కూడా చనిపోయింది. వారి గుడిసెలు లేకుండా పోయాయి. వారంతా చెట్ల క్రింద ఉండడం జరిగింది. చనిపోయారు కూడా. అక్కడ వారంతా ఇబ్బంది పడ్డారు. ప్రయాణ సౌకర్యాలు కూడా లేవు. త్రాగునీటి సౌకర్యం లేదు. రేపు జరపబోయే నిరాహారదీక్ష ఆపి ఆ ప్రాంతం వారికి న్యాయమయిన నష్టపరిహారం చెల్లించవలసిందిగా తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువెళుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- గౌరవ సభ్యులు చెప్పింది నేను నోట్ చేసుకున్నాను. సమస్య ఉంది. వాస్తవమే. దానికి తగిన విధంగా ముఖ్యమంత్రిగారితో మాట్లాడి పరిష్కరిస్తాము.

శ్రీ వై. కిష్టారెడ్డి :- అధ్యక్షా, ఇది కల్వకుర్తి నియోజకవర్గానికి సంబంధించింది. నిన్న పడిన వడగండ్ల వర్షము వల్ల నష్టపోయిన రైతాంగాన్ని అంతటినీ ఆదుకోవలసిన అంశం. రెవిన్యూ మినిష్టర్ గారు మానవతాదృక్పధంతో వెంటనే స్పందించి బాధితులను ఆదుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను. మంగళవారం సాయంత్రం, కల్వకుర్తి నియోజకవర్గంలో ఆమనగల్లు, మాడుగుల మండలాల్లో దాదాపు 12 గ్రామాల్లో కురిసిన వడగండ్ల వర్షం వల్ల

రైతులు నష్టపోయారు. వేలాది ఎకరాల్లో లక్షలాది రూపాయల విలువ చేసే వరి, మిర్చి టమాటాతో బాటు ఇతర కూరగాయలు అన్ని పూర్తిగా నష్ట పోవడం జరిగింది. సంబంధిత సర్పంచులు టెలిఫోన్‌లో ఈ విషయం నాకు తెలిపారు. జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడం వల్ల జాయింట్ కలెక్టర్‌తో నేను మాట్లాడాను. వెంటనే సర్వే చేయించి నష్టపోయిన పంటల వివరాలతో నివేదిక తయారుచేసి రైతులను ఆదుకోడానికి గాను ప్రభుత్వానికి ఆ నివేదికను పంపించవలసిందిగా వారిని కోరాను. ఈ రోజు ఉదయం 5 గంటలకు నా నియోజక వర్గంలో వడగండ్ల వాన కురిసిన గ్రామాలను సందర్శించి హృదయవిదారక పరిస్థితులను పరిశీలించాను. గత సంవత్సరం ఏప్రిల్ నెలలో అదే విధంగా జరిగింది. 50 సంవత్సరాల నుండి పడని పెద్ద వడగండ్లవర్షం పడింది. అప్పుడు జిల్లా మంత్రిగా ఉన్న గౌరవ జనార్ధన్ రెడ్డిగారు ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ గిరిజన రైతులు' కుటుంబాలతోసహా రొమ్ము బాదుకుంటూ రోదిస్తున్నారు. ఈ సంవత్సరంకూడా తుఫాను వర్షాల వల్ల మంచిగా ఉన్న ఆముదం పంట బూజుపట్టి నష్టపోవడం జరిగింది. ఇప్పుడున్న పంటలు పూర్తిగా నష్టపోవడం జరిగింది. వెంటనే వారందరినీ ఆదుకోవాలని ఆందోళన చేస్తున్నారు. నూటికి 40 మంది గిరిజన రైతులు అక్కడ ఉన్నారు. ఆ ప్రాంతంలో గిరిజనుల సంఖ్య పెద్ద మొత్తంలో ఉంది.

12.30 గత సంవత్సరం అమన్‌గల్లులో వడగళ్ళ వర్షం పడింది. నేనుకూడా వెళ్ళి

మ॥ మండలంలో వర్షం పడింది. మీ ద్వారా మంత్రిగార్కి మనవి చేసేదేమంటే, నివేదిక వచ్చిన వెంటనే వీలైనంత త్వరగా రైతులకు ప్రభుత్వం సహాయం చేయాలి. తుఫాను సంభవించిన ప్రాంతాలలో రైతులను ఆదుకోడానికి ప్రభుత్వం ఏరకంగా యుద్ధ ప్రాతిపదికపై చర్యలు తీసుకుందో ఆ విధంగానే ఈ వడగళ్ళ వర్షం వల్ల నష్టపోయిన రైతాంగానికి సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తూ ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను.

**శ్రీ టి. దేవేందర్ గౌడ్ :-** అధ్యక్షా, అక్కడ వడగళ్ళ వర్షం కురిసిందనే వార్తను చూశాము. ఆ ప్రాంతం నాకు బాగాతెలుసు. అది చాలా వెనుకబడిన ప్రాంతం. బీద ప్రజలు పేద రైతాంగం ఎక్కువగా ఉన్న ప్రాంతము. నేను వెంటనే కలెక్టర్ గారి వద్దనుండి రిపోర్ట్ తెప్పించుకొని తగిన విధంగా సహాయం తప్పనిసరిగా చేయిస్తాను.

## సభాసమక్షంలో ఉంచిన పత్రము

**Sri P.Ashok Gajapathi Raju:-** Sir I beg to lay on the Table of the House a copy of the Report of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 1996 No.1 (Commercial) for 1995-96 under Clause (2) of Article 151 of the Constitution of India.

**Mr. Deputy Speaker : -** Paper laid.

## ప్రభుత్వ బిల్లులు

### (1) 1997, జాతీయ న్యాయశాస్త్ర అధ్యయనం, పరిశోధనల అకాడమీ బిల్లు

**Sri P.Ashok Gajapathi Raju(Deputising the Chief Minister):-** Sir, with your permission. I beg to move:

"That leave be granted to introduce the National Academy of Legal Studies and Research Bill, 1997."

**Mr. Deputy Speaker:-** Motion moved. The question is:

"That leave be granted to introduce the National Academy of Legal Studies and Research Bill, 1997."

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

### (2) 1997, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఉద్యోగ (పదవీ విరమణ వయస్సును క్రమబద్ధము చేయు) (సవరణ)బిల్లు

**Sri P.Ashok Gajapathi Raju:-** Sir, with your permission. I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 1997."

**Mr. Deputy Speaker:-** Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Public Employment (Regulation of age of Superannuation) (Amendment) Bill, 1997."

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

### (3) 1997, భారత స్టాంపు (ఆంధ్రప్రదేశ్ సవరణ ) బిల్లు

**Sri T.Devender Goud:-** Sir, I beg to move:

"That leave be granted to introduce the Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 1997."

**Mr. Deputy Speaker:** Motion moved. The question is:

"That leave be granted to introduce the Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 1997."

(Pause)

The Motion was adopted and the Bill was introduced

(4) 1997 భారత స్టాంపు (ఆంధ్రప్రదేశ్ రెండవ సవరణ) బిల్లు

**Sri. T. Devender Goud:-** Sir, with your permission, I beg to move:

"That leave be granted to introduce the Indian Stamp(Andhra Pradesh Second Amendment) Bill, 1997 "

**Mr. Deputy Speaker** - Motion moved. The question is:

"That leave be granted to introduce Indian Stamp (Andhra Pradesh Second Amendment) Bill, 1997."

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

(5) 1997, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసులకు నియామకాలలో రిజర్వేషనుల క్రమబద్ధీకరణ బిల్లు

**Minister For Social Welfare (Sri K.Srihari):-** Sir, with your permission, I beg to move

"That leave be granted to introduce the Andhra Pradesh Regulation of Reservation for Appointment to Public Services Bill, 1997."

**Mr. Deputy Speaker:-** Motion moved. The question is.

"That leave be granted to introduce the Andhra Pradesh Regulation of Reservations for Appointment to Public Service Bill, 1997."

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

## 1996 -97 సంవత్సరమునకు వ్యయపు అనుబంధ అంచనాల సమర్పణ

**Sri P.Ashok Gajapathi Raju:-** Sir, with your permission, I beg to present:

"The Supplementary Estimates of Expenditure for 1996-97

**Mr. Deputy Speaker:-** The Supplemantary Estimates of Expenditure for 1996-97 presented.

## 1997 - 98 సంవత్సరమునకు బడ్జెట్ (ఆదాయ, వ్యయపట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

**Sri K. Srihari (Minister For Social Welfare) :-** Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 873,80,20,000/- under Demand No. XXIV-Social Welfare."

**Smt. P. Aruna (Minister for Women and Child Welfare):-** Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.167,09,41,000/- under Demand No.XXVII - Women and Child Welfare".

**Sri G. Nagesh (Minister for Tribal Welfare):-** Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 233,34,10,000/- under Demand No.XXV- Tribal Welfare," and

"That the Government be granted a sum not exceedig Rs, 191. 92,81,000/- under Demand No. XXVI-Tribal Sub-Plan."

**Mr. Deputy Speaker:** - Demands Moved.

**DEMAND NO. XXIV - SOCIAL WELFARE Rs. 873,80,20,000/-**

**Sri P.Janardhan Reddy :-** Sir I beg t omove.

To reduce the allotment of Rs. 873.80,20,000/- for Social Welfare by Rs.100/-

For not developing the Lands of the Schduled Caste people.

To reduce the allotment of Rs. 873.80,20,000/- for Social Welfare by Rs.100/-

For not acquiring House-sites to all the Scheduled Caste people.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రంలోని వికలాంగులకు కావలసిన సదుపాయాలు సమకూర్చని ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

To ıeduce the allotment of Rs. 873.80,20,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రములోని వివిధ ఎస్. సి. ఎస్.టి. బి.సి బాల బాలికల హాస్టల్సునందు సరియైన నాణ్యమైన ఆహారము సరపరా చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873.80,20,000/- for Social Welfare by Rs.100/-

Most of the Officers in the Government Services enjoying as Class I Officer in Government Deparnments and produced themselves as S.C., S.T.s, it is necessary to check for their original Caste.

To reduce the allotment of Rs. 873.80,20,000/- for Social Welfare by Rs.100/-

తూర్పుగోదావరి జిల్లా వెంకటాపురంలో నలుగురు దళిత యువకులకు అగ్రవర్ణాల వారు శిరోముండనం గురించి నిరసనగా

To reduce the allotmenı of Rs. 873.80,20,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రంలో హరిజన గిరిజనుల వెనుకబడిన తరగతుల వారిపై దాడులు జరుగుతున్న దానికి నిరసనగా

**Sri B.Venkateswara Rao: -** Sir. I beg to move :

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

అనంతపురం జిల్లా గుత్తి మండలం, బసినేపల్లి గ్రామం ప్రజలకు ఇండ్ల స్థలముల కోసం సేకరించ తలపెట్టిన భూసేకరణ కార్యక్రమంలో అనేక అక్రమాలు జరుగుతున్నట్లు తెలియుచున్నందున ఆవిషయం సమగ్ర దర్యాప్తు జరిపించనందుకు నిరసనగా

**Sri Ch.Vidyasagar Rao:-** Sir, I beg to move:

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

కరీమ్‌నగర్ జిల్లా ఇబ్రహీం పట్టణం మండలంలోని యామాపూర్ గ్రామంలో అర్హులైన దళితులకు వారు 30 సంవత్సరాలనుండి సాగు చేసుకుంటున్నా భూమి సర్వే నంబరు 326 భూమిని అర్హులైన వారికి పట్టా మంజూరు చేయమని కోరినను పట్టాలు మంజూరు చేయనందుకు నిరసన తెలుపుతున్నాను.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రాజమండ్రి హుకుం పేటలోని డగ్లస్ మెమోరియల్ రెసిడెన్షియల్ స్కూలుని ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది సమస్యల పరిష్కారానికై ఎన్నిమార్లు అర్జీలు ఇచ్చినను చర్యలు తీసుకోనందున నిరసన తెలియచేస్తున్నాము.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

గుంటూరు జిల్లా, రెంటచింతల మండలం మరియు గ్రామం, హరిజన కాలనీలో నాపరాయి క్వారీ యజమానులు దౌర్జన్యముగా కాలనీ మధ్య లోనుంచి లారీలు నడుపులను నిరోధించమని కోరినను ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసన తెలుపుతున్నాము.

**Sri. D.Rajagopal:-** Sir, I beg to move:

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలము పాలమూరు హరిజన పేటలో కమ్యూనిటి హాలు నిర్మాణం చేయమని వివిధ పర్యాయములు కోరినను ఇంతవరకు ఎటువంటి చర్యలు చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

పోడూరు మండలము మినిమించిలిపాడు గ్రామ పంచాయతీ హరిజన పేటలో కమ్యూనిటీ హాలు నిర్మాణం చేయమని కోరిననను ఇంతవరకు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

పోడూరు మండలము జగన్నాథపురం గ్రామ పంచాయతిలో ఇండ్ల స్థలాలకు కేటాయించి పట్టాలు ఇచ్చిన స్థలము పల్లము ప్రాంతములో ఉన్నందున మట్టితో పూడికకు చర్యలు చేపట్టాలని కోరినను ఇంతవరకు ఏచర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

పోడూరు మండలం తూర్పు పాలెం గ్రామ పంచాయతి ఆనందపేట హరిజన పేటలో కమ్యూనిటి హాలు నిర్మాణం చేయమని కోరినను ఇంతవరకు ఏ చర్యా తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలము వేడంగి గ్రామ పంచాయతి పెద హరిజన పేటలో కమ్యూనిటీ హాలు నిర్మాణం చేయమని కోరినను ఎటువంటి చర్యలు చేపట్టనందుకు నిరసనగా

To reduce tne allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

పెనుగొండ మండలము చినమల్లం గ్రామ పంచాయతి హరిజన పేటలో కమ్యునిటి హాలు నిర్మాణం చేయమని కోరినను ఇంతవరకు నిర్మాణ గ్రాంటు మంజూరు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

పెనుగొండ మండలము ములపర్రు గ్రామపంచాయతీ పులిలి వారి హరిజన పేటలో కమ్యూనటీ హాలు నిర్మాణం చేయమని కోరినను ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

పెనుగొండ మండలము ములపర్రు గ్రామ పంచాయతీ రాజమ్మ చెర్వు హరిజన పేటలోమంచినీటి చెర్వు నిమిత్తం స్థలము ఉన్నప్పటికి ఇంతవరకు తవ్వనందుకు నిరసనగా

To reduce tne allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

యలమంచిలి మండలము పెనుమర్రు గ్రామములో హరిజన బడుగు వర్గాల ఇండ్ల స్థలాల నిమిత్తము ల్యాండ్ ఎక్విజిషన్ చేయమని కోరినను ఇంతవరకు ఏ చర్య తీసికోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలము గుమ్మలూరు గ్రామ పంచాయతీ పెద హరిజన పేటలో కమ్యూనిటీ హాలు నిర్మాణంచేయమని కోరినను ఇంతవరకు చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80.20,000/- for Social Welfare by Rs.100/-

పెనుగొండ మండలము దేవగ్రామ పంచాయతీ పెదహరిజన పేటలో కమ్యూనిటీ హాలు నిర్మాణం చేయమని కోరినను ఇంతవరకు ఏ చర్యా తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

ఆచంట మండలము పెదమల్లం పంచాయతీ లంకహరిజన పేటలో కమ్యూనిటీ హాలు నిర్మాణం చేయమని అనేక సార్లు కోరినను ఇంతవరకు ఎటువంటి చర్య తీసికోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80.20,000/- for Social Welfare by Rs.100/-

ఆచంట మండలము పెనుమంచిలి గ్రామపంచాయతీ వర్ధనపు గర్వు హరిజనపేటలో కమ్యూనిటీ హాలు నిర్మాణం చేయమని అనేకసార్లు కోరినను ఇంతవరకు చేయనందుకు నిరసనగా

**Sri Jakka Venkaiah:-** Sir I beg to move:

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని ఉన్నత పాఠశాల లున్న గ్రామాల్లోని విద్యార్థులకు సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలను బాల , బాలికలకు వేర్వేరుగా ఏర్పరచనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80.20,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రంలో వెనుకబడ్డ వారి ఆర్థిక సంస్థ ద్వారా పేదలకు తగు సహాయ సహకార ఋణాలను అందచేయడంలోవిఫలమైన ప్రభుత్వ విధానాన్ని నిరసించుటకు

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రంలో ఇంజనీరింగు మరియు వైద్య విద్యలనభ్యసించు ఎస్.సి., ఎస్.టి. మరియు వెనుకబడ్డ కులాలకు చెందిన విద్యార్థులకు మంజూరు చేయుచున్న ఉపకార వేతనాలతో నిమిత్తం లేకుండా విద్యాభివృద్ధికి అవసరమైన ఇతర రుణాలను దీర్ఘకాల ప్రాతిపదికపై చెల్లించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80.20,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థిని, విద్యార్థులకు, సకాలంలో పాఠ్యపుస్తకాలు, దుస్తులు ఇవ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలను ఆయా ప్రాంత ఉన్నత పాఠశాలలకు అనుబంధించి, రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్పు చేయమని కోరుటకు

**Sri Ch. Raji Reddy:-** Sir I beg to move:

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

జనగామ నియోజక వర్గంలో బి.సి. కార్పొరేషన్ వారు బావులు మంజూరి చేయనందుకు నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా

**Sri K.Subba Raju:-** Sir, I beg to move:

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

విజయవాడ సింగ్ నగర్‌లో అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించనందుకు దళితులకు భూసేకరణ నిమిత్తం చర్యలు చేపట్టనందులకు

**Sri K. Ramulu :-** Sir, I beg to move;

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా మంచాల మండలము ఆరుట్ల గ్రామంలో ఎస్.సి. బాలుర వసతి గృహము ప్రభుత్వము నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873.80,20,000/- for Social Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నక్కెర్త మేడిపల్లి గ్రామంలో ఎస్.సి. బాలుర వసతి గృహం ప్రభుత్వము చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం నియోజకవర్గంలో ఎస్.సి. కమ్యూనిటీ భవనముల నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పటన్, నియోజక వర్గములో వెనుకబడిన తరగతులు కమ్యూనిటీ భవనములు నిర్మానము చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873.80,20,000/- for Social Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ మండలములో నడుచుచున్న రెసిడెన్షియల్ స్కూల్ భవనము నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా

**Sri Julakanti Ranga Reddy:-** Sir . I beg to move:

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

నల్లగొండ జిల్లామిర్యాల గూడ నియోజక వర్గం పరిధిలో గల హాస్టల్ బిల్డింగ్ ప్రైవేటు అద్దె భవనాలలో ఉండటము వలన ఎలాంటి సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుచున్నా ప్రభుత్వ బిల్డింగ్‌లు నిర్మాణము చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873.80,20,000/- for Social Welfare by Rs.100/-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలము అమృతీపురంలోగల చెవిటి, మూగ, బాల, బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువు కొనుచున్నవిద్యార్థులకు వినికిడి యంత్రాలు కనీస సౌకర్యాలు కల్పించనందుకు నిరసనగా

**Sri Nandyala Narsimha Reddy: -** Sir, I beg to move:

To reduce the allotment of Rs. 873.80,20,000/- for Social Welfare by Rs.100/-

నల్లగొండ అసెంబ్లీ నియోజక వర్గంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌కు శాశ్వత భవనములు నిర్మించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

నల్లగొండ పట్టణం సాంఘికసంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాల ఏర్పాటు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

నల్లగొండ అసెంబ్లీ నియోజక వర్గంలో తిప్పర్తి, ఎజ్జారు, ఎల్లారెడ్డి గూడ, అనంతారం. గ్రామంలోఎసైన్‌మెంట్ భూములలో బోరుబావులు. మోటార్లు ఇవ్వనందుకు నిరసనగా -

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

నల్లగొండ జిల్లాలోని వికలాంగులకు నిర్మించిన చర్లపల్లి ప్రొడక్షన్ సెంటర్‌ను నేటికి ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

వికలాంగుల సంక్షేమ కార్పొరేషన్ సిబ్బందికి వేతనములు ఇవ్వకుండా పస్తులతో వున్నదానికి నిరసనగా

**Smt. Putumbaka Bharati:** - Sir, I beg to move:

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

గుంటూరు జిల్లా నత్తెనపల్లి నియోజకవర్గమునకు చెందిన ఫిరంగిపురం మండలములోని 113 తాళ్లూరు గ్రామానికి చెందిన మైనారిటీ వర్గానికి శ్మశాన వాటికగా ఉపయోగించుటకు చెరువు పోరంబోకును కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

సత్తెనపల్లినియోజక వర్గానికిచెందిన పలుదేవర్ల పాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో అత్యాచారానికి గురికాబడిన విద్యార్థినులకు ఎక్స్‌గ్రేషియాను ప్రకటించి దానిని చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రంలో వికలాంగులకు గృహ సదుపాయం, రుణ సదుపాయం, పెన్షన్లు 3చక్రాల బండ్లు, రేషనుకార్డులు, స్కాలర్‌షిప్‌లు మంజూరుచేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.1/-

గుంటూరు జిల్లా సత్తెన పల్లి నియోజక వర్గానికిచెందిన ఎస్. సి. ఎస్.టి.బి.సి బాలుర బాలకల, హాస్టళ్ళలో మధ్యాన్నం ఇస్తున్న అల్పాహారం నిలుపు చేసినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.1/-

రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాల, జాతుల తెగల హాస్టళ్ళలోని విద్యార్థులకు ఇస్తున్న కాస్మోటిక్స్ వస్తువులు ప్రతినెలా క్రమం తప్పకుండా సరఫరా చేయలేక పోతున్నందుకు నిరసనగా

**Sri K.Ramulu:-** I beg to move:

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.1/-

రాష్ట్రంలోని అన్ని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలను ఆయా ప్రాంత ఉన్నత పాఠశాలలకు అనుబంధించి రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చుచేయమని కోరుటకు

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.1/-

రాష్ట్రంలోని అన్ని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థిని . విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు, దుస్తులు ఇవ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పటన్ నియోజక వర్గంలోని హాస్టల్స్‌లో చదువుకొనుచున్న విద్యార్థులకు తేలికరకము దుప్పట్లు ఇస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా బి.సి సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులకు నోట్ పుస్తకాల విషయంలో వివక్షత చూపిస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రములో వార్డెన్ల కొరత తీర్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మేట్రిన్ల పోస్టులను భర్తీచేయనందుకు నిరసనగా

**Sri Paturu Ramaiah :-** Sir, I beg to move:

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రంలో దళిత వాడలు, తదితర బలహీన వర్గాల నివాసప్రాంతాల్లో ఇళ్ళస్థలాలను మెరక చేసుకొనుటకు, ఇంటర్నల్ రోడ్లు వేసుకొనుటకు నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రంలో దళిత వాడల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి తగినంత నిధులను మంజూరు చేయనందుకు నిరసనగా

**Sri D. Chinna Malliah :-** Sir, I beg to move:

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

ఎస్.సి బి.సిల పేర్లతో తప్పుడు సర్టిఫికెట్లను పొంది, విద్యా, ఉద్యోగాలలో ఎస్.సి బిసి లకు జరుగుతున్న మోసాలను అరికట్టబడలేనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for Social Welfare by Rs.100/-

ఎస్.సి. ఎస్ టి ల మాదిరిగా బి సి లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు లేనందులకు అదేవిధంగా నిరుపేదలైన బి సిలకు భూములు కొనిచ్చి వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు ఇవ్వనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for **Social Welfare** by **Rs.100/-**

బి.సిలకు ఆశ్రమ పాఠశాలలు, కాలేజీలు, మంజూరి చేయుట లేనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for **Social Welfare** by **Rs.100/-**

బి.సిలకు విద్యావిధానంలో మరియు ఉద్యోగాలలో రిజర్వేషన్‌లు సరిగా అమలు చేయబడుట లేనందుకు మరియు అసెంబ్లీ. పార్లమెంట్‌లో రిజర్వేషన్ పాటించబడుట లేనందులకు నిరసనగా

**Sri S.Venkata Veeraiah:-** Sir, I beg to Move:

To reduce the allotment of Rs. 873,80,20,000/- for **Social Welfare** by **Rs.100/-**

ముదిగొండ మండలములోని గంధశిరి గ్రామంలో ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా నిర్మాణం పూర్తి అయినప్పటికి ఆ లిఫ్ట్‌కు కరెంటు కనెక్షన్ ఇవ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 873,80,20,000/- for **Social Welfare** by **Rs.100/-**

ఘనాపూర్ హవేలిలో నిర్మాణంలో ఉన్న అంబేద్కర్ ఆడిటోరియంలో నిధులు విడుదల చేయాల్సినప్పటికి ఇంతవరకు చేయనందుకు నిరసనగా

**DEMAND NO.XXV - TRIBAL WELFARE Rs. 233,34,10,000/-**

**Sri P. Janardhan Reddy :-** Sir I beg to move:

To reduce the allotment of Rs. 233,34,10,000/-for **Tribal Welfare** by **Rs.100/-**

గిరిజన విద్యార్థుల బాగు కొరకు అన్ని గిరిజన ప్రాంతాలలో ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 233,34,10,000/-for **Tribal Welfare** by **Rs.100/-**

రాష్ట్రంలోని వివిధ గిరిజన ప్రాంతాలలో సేకరించే వివిధ వస్తువులు , **కుంకుళ్ళు**, చింతపండు, తేనె మొ. వాటిని సరసమైన ధరలు కల్పించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 233,34.10,000/-for Tribal Welfare by Rs.100/-

For not providing sufficient number of C.I. Wells.

To reduce the allotment of Rs. 233,34.10.000/-for Tribal Welfare by Rs.100/-

For not electrifying all the Tribal Villages.

**Sri B.Venkateswara Rao:-** Sir. I beg to move:

To reduce the allotment of Rs. 233,34,10.000/-for Tribal Welfare by Rs.100/-

రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో పని చేయు ఉపాధ్యాయులకు గల ఏజెన్సీ అలవెన్స్లు ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలు మరికొన్ని సమస్యలు దీర్ఘకాలంగా పరిష్కరించక హామీలు మాత్రం సమావేశాల్లో ఇచ్చినా అమలుకు నోచుకొని విషయం పరిష్కరించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 233,34.10.000/-for Tribal Welfare by Rs.100/-

ఖమ్మం జిల్లా వెంకటాపురం మండలం ఎదిర పంచాయతీ ఒంటి కొత్త గూడెం గ్రామంలో గిరిజన విద్యార్థులకు ప్రాధమిక పాఠశాలలను ఏర్పాటు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 233,34,10,000/-for Tribal Welfare by Rs.100/-

ముముకొండ గిరిజన కుటుంబాలకు పక్కా ఇళ్ళ నిర్మాణమునకు చర్యలు గైకొనని వైఖరిని నిరసించుటకు

**Sri Julakanti Ranga Reddy:-** Sir, I beg to move:

To reduce the allotment of Rs. 233,34,10,000/-for Tribal Welfare by Rs.100/-

నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో ఎస్.టి. రెసిడెన్షియల్ స్కూల్లేనందున నిరసనగా

To reduce the allotment of Rs. 233,34,10,000/-for Tribal Welfare by Rs.100/-

నల్లగొండ జిల్లా మరంపల్లి మండలము గుజంబోడులో ఉన్న హాస్టల్లో కరెంటు, మంచినీరు, కాంపౌండు వాల్, మొదలగు కనీస సౌకర్యాలు కల్పించనందుకు నిరసనగా

**Sri Jakka Venkaiah:-** Sir, I beg to move:

To reduce the allotment of Rs. 23з,34,10,000/-for Tribal Welfare by Rs.100/-

రాష్ట్రంలో విముక్తి మరియు సంచార జాతులు విద్యార్థినీ విద్యార్థులకు తగిన ప్రోత్సాహకాలిచ్చి వారిని, ఆజాతులనుండి బిక్షాటన నుండి విముక్తి కలుగజేయని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకు గాను

To reduce the allotment of Rs. 233,34,10,000/-for Tribal Welfare by Rs.100/-

రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో గిరిజనాభ్యుదయ శాఖచే ఆశ్రమ పాఠశాలలను అన్ని ప్రదేశాల్లో ఏర్పాటు చేయనందుకు నిరసనగా

**Sri D.Rajagopal:-** Sir, I beg to move:

To reduce the allotment of Rs. 233,34,10,000/-for Tribal Welfare by Rs.100/-

పశ్చిమ గోదావరి జిల్లాలో ఏజన్సీ ప్రాంతములోభూస్వాముల. పెద్ద రైతులు గిరిజనేతరుల భూములను సర్వేచేయించాలని అనేకసార్లు కోరినను ఇంతవరకు ఎచర్య తీసుకోనందుకు నిరసనగా

**Sri.K.Subba Raju:-** Sir, I beg to move:

To reduce the allotment of Rs. 233,34,10,000/-for Tribal Welfare by Rs.100/-

విజయవాడ నగరంలో షెడ్యూలు తెగల ప్రజల సౌకర్యార్థం కమ్యూనిటీ హాలు నిర్మాణార్థం నిధులు కేటాయించనందులకు .

**Sri K.Ramulu:-** Sir, I beg to move:

To reduce the allotment of Rs. 233,34,10,000/-for Tribal Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజక వర్గములోని గిరిజన తండాలలో గిరిజన కమ్యూనిటీ భవనములు నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 233,34,10,000/-for Tribal Welfare by Rs.100/-

రాష్ట్రంలో గిరిజనులకు. గిరిజనేతరులకు మధ్య జరుగుతున్నభూవివాదాల్లో ప్రభుత్వం జోక్యం కలిగించుకొని గిరిజనుల హక్కులను కాపాడాలేని అసమర్థ వైఖరిని నిరసించుటకు.

To reduce the allotment of Rs. 233,34,10,000/-for Tribal Welfare by Rs.100/-

రాష్ట్రంలో గిరిజనేతర ప్రాంతాల నుండి భద్రాచలం ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు 1969, 1970 సంవత్సరాల్లో ప్రభుత్వ సర్వేశాఖలో సర్వేయర్లుగా పనిచేయుచు ఆక్సిడేమరణించిన వారి భార్య పిల్లల్లో కనీసం ఒక్కొక్కరికైనా మానవతా దృష్టితో ఒక్కొక్క ఉద్యోగం మంజూరు చేయమని కోరుటకుగాను

To reduce the allotment of Rs. 233,34,10,000/-for Tribal Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపటన్ నియోజకవర్గములోని 70 తండాల గిరిజనులకు హాస్టలు వసతి కలిగించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 233,34,10,000/-for Tribal Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్ల ఇబ్రహింపటన్ నియెజకవర్గములోని 70 తండాల గిరిజనులకు, మాడా స్కీమ్ వర్తించుటకు నిబంధనలను సవరించనందుకు నిరసనగా

**Sri Nandyala Narsimaha Reddy** : - Sir, I beg to move:

To reduce the allotment of Rs. 233,34,10,000/-for Tribal Welfare by Rs.100/-

నల్లగొండ జిల్లాలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టలు దుస్తులు కుట్టిన చార్జీలు 1995 నుండి నేటి వరకు చెల్లించకుండా ఉన్న దానికి నిరసనగా

To reduce the allotment of Rs. 233,34,10,000/-for Tribal Welfare by Rs.100/-

నల్లగొండలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌కు శాశ్వత భవనము నిర్మించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 233,34,10,000/-for Tribal Welfare by Rs.100/-

నల్లగొండ జిల్లాలో మాడా లో జరిగిన అవినీతి విషయంలో నేటికి ఎలాంటి చర్య తీసుకోనందుకు నిరసనగా

**Sri Paturu Ramaiah:** - Sir, I beg to move:

To reduce the allotment of Rs. 233,34,10,000/- for Tribal Welfare by Rs.100/-

రాష్ట్రంలోని తునికాకు (బీడీఆకు) సేకరణరేటు వంద ఆకులకట్ట రూ. 1.50 (నూట యేబది) పైసలు నిర్ణయించి అమలు జరపనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 233,34,10,000/-for Tribal Welfare by Rs.100/-

రాష్ట్రంలో అటవీప్రాంతాల్లో గిరిజనులు సేకరించే అటవీ ఉత్పత్తులకు జి.సి.సి గిట్టు బాటు ధరలు ఇవ్వనందుకు నిరసనగా

**Sri S.Venkata Veeraiah:-** Sir, I beg to move:

To reduce the allotment of Rs. 233.34,10,000/- for Tribal Welfare by Rs.100/-

కుసుమంచిలో గిరిజన విద్యార్థులకు ఆశ్రమ పాఠశాల నిర్మాణమునకు తగు ప్రతిపాదన ఉన్నప్పటికి నిర్మాణంకు తగు చర్యలు తీసుకోనందుకు నిరసనగా

**Sri D.Chinna Mallaiah:-** Sir, I beg to move:

To reduce the allotment of Rs. 233,34,10,000/-for Tribal Welfare by Rs.100/-

ఇందుర్తి నియోజకవర్గంలోని హుస్నాబాదు కోహెడ్ మండలాల్లో గల లంబాడీలు వారి తండాలు వేలాది మంది ఉన్నను రోడ్లు, యిండ్లు, పాఠశాలలు, విద్యుత్ మరియు ఆరోగ్య కేంద్రాలు వగైరా వసతులు కల్పించుటలో విఫలమై నందులకునిరసనగా

**Sri Julakanti Ranga Reddy:-** Sir, i beg to move:

To reduce the allotment of Rs. 233,34,10,000/-for Tribal Welfare by Rs.100/-

నల్లగొండ జిల్లాలో గిరిజనులుగణనీయమైన సంఖ్యలో ఉన్నప్పటికీ మిర్యాల గూడెములో ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలను (గిరిజన) స్థాపించుటకు అవకాశాలు ఉండి. అభ్యర్థించినా ఇంతవరకు నిర్ణయం చేయకుండా ఆలస్యం చేస్తున్నందుకు నిరసనగా

**Smt. Putumbaka Bharati:** - Sir, I beg to move:

To reduce the allotment of Rs. 233,34,10,000/-for Tribal Welfare by Rs.1/-

గుంటూరు జిల్లా ఫిరంగి పురం మండల తక్కెళ్ళ పాడు గ్రామానికి చెందిన వెనుకబడిన జాతులకు నివేశన స్థలమునకు గత అనేక సంవత్సరాలుగా పట్టాలు మంజూరు చేయనందుకు నిరసనగా

## DEMAND NO. XXVI - TRIBAL SUB-PLAN RS. 191,92,81,000/-

**Sri Jakka Venkaiah:-** Sir, I beg to move:

To reduce the allotment of Rs 191,92,81,000/- for Tribal Sub-Plan by Rs.100/-

రాష్ట్రంలోని గిరిజనులు సేకరించిన అటవి ఫలసాయాలకు, తగిన ధరలిచ్చి గిరిజన సహకార కార్పొరేషన్ సేకరించు. సక్రమమైన విక్రయ కేంద్రాలను నిర్వహించి గిరిజనుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడని ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసించుటకు

To reduce the allotment of Rs 191,92,81,000/- for Tribal Sub-Plan by Rs.100/-

రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతర ప్రాంతాల నుండి వచ్చిన ప్రభుత్వోద్యోగుల అకాలమరణానికి గురైన సందర్భాల్లో వారి సంతతిలో కుటుంబాల్లో కనీసం ఒక్కొక్కరికైనా ప్రభుత్వ ఉద్యోగులుగా మానవతా దృష్టితో నియమించనందుకు నిరసనగాను, అట్టికుటుంబాల వారికి సహకరించవలసినదిగా కోరుచు

To reduce the allotment of Rs 191,92,81,000/- for Tribal Sub-Plan by Rs.1/-

రాష్ట్రంలో జన జాతి ప్రణాళిక క్రింద నిధులను వెచ్చించి, ఆహార ధాన్యాల నిలువకు గిడ్డంగులను నిర్మించని ప్రభుత్వ ఉదాసీన వైఖరిని నిరసించుటకుగాను

To reduce the allotment of Rs. 191,92,81,000/- for Tribal Sub-Plan by Rs.1/-

రాష్ట్రంలో జనజాతి ఉప ప్రణాళికా నిధులనుండి పౌష్టికాహారా పంపిణీని. భూసార జల సంరక్షణను గావించలేని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకు గాను

**Sri K. Subba Raju:-** Sir, I beg to move:

To reduce the allotment of Rs. 191,92,81,000/- for Tribal Sub-Plan by Rs.100/-

విజయవాడలో షెడ్యూలు తెగల వారికి ఇండ్ల స్థలాల సేకరణకు నిధులు కేటాయించనందులకు నిరసనగా

**Sri D. Chinna Malliah:-** Sir, I beg to move:

To reduce the allotment of Rs. 191,92,81,000/- for by

హుస్నాబాద్ కొహెడ్ మండలాల్లో గల ట్రైబల్‌కు బడలేనందుకు నిరసనగా

## DEMAND NO. XXVII - WOMEN AND CHILD WELFARE
## Rs. 167,09,41,000/-

**Sri. P.Janardhan Reddy :-** Sir, I beg to move:

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.100/-

అన్ని ప్రభుత్వ శాఖలలో మహిళలకు 33 శాతం ఉద్యోగ రిజర్వేషన్లు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.100/-

రాష్ట్రంలోని అన్నిమండల కేంద్రలలో ప్రసూతి కేంద్రాలను ఏర్పాటు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.100/-

జనాభాలో మహిళలు సగము ఉన్నప్పటికి బడ్జెట్‌లో వారికి సరియైన కేటాయింపులు చేయనందుకు నిరసనగా

**Sri Jakka Venkaiah:** - Sir. I beg to move:

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘ పట్టణ కేంద్రాల్లో ఆ పట్టణాల్లో పనిచేయు మహిళా ఉద్యోగినుల సౌకర్యార్థం వసతి గృహాలను నిర్మించుటకు గాను

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లోను మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఉద్యోగ సౌకర్యాలను అమలు చేయని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకు, మరియు అన్ని పురపాలక సంఘకేంద్రాల్లో ప్రసూతి కేంద్రాలను ఏర్పాటు చేయమనికొరుటకు

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare by Rs.100/-

రాష్ట్రంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ నిధుల నుండి, గర్భవతులైన స్త్రీలకు పౌష్టికాహార మును సరఫరా చేయని ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసించుటకు

**Sri K.Subba Raju:-** Sir, I beg to move:

To reduce the allotment of Rs. 167.09.41,000/- for Women and Child Welfare by Rs.100/-

విజయవాడ నగరంలో మహిళా. శిశు సంక్షేమ శాఖకు సొంత భవన నిర్మాణానికి చర్యలు చేపట్ట నందులకు నిరసనగా

**Sri K.Ramulu :-** Sir, I beg to move:

To reduce the allotment of Rs. 167.09,41.000/- for Women and Child Welfare for Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపటన్. నియోజక వర్గములోని రిజిస్టర్ కాబడిన మహిళా మండలులకు భవననిర్మాణము చేపట్ట నందుకు నిరసనగా

**Sri. Nandyala Narsimha Reddy: -** Sir, I beg to move:

To reduce the allotment of Rs. 167.09.41,000/- for Women and Child Welfare for Rs.1/-

నల్లగొండ తాలూకాలో ఐ.సి.డి.యస్. ప్రాజెక్ట్ మంజూరి అయినా నేటికి అమలు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 167.09,41,000/- for Women and Child Welfare for Rs.1/-

జనాభాలో సగభాగమున్న మహిళలకు బడ్జెట్టులో తక్కువ నిధులు కేటాయించినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 167.09,41,000/- for Women and Child Welfare for Rs.1/-

నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలో మహిళా ఉపాధి కార్యక్రమాలు మండల స్థాయిలో అమలు చేయనందుకు నిరసనగా

**Smt. Putumbaka Bharathi: -** Sir. I beg to move:

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare for Rs.1/-

గుంటూరు జిల్లా వేరే చర్ల గ్రామంలో శిశువులకు ఉయ్యాల కేంద్రాలు లేకుండా ఉన్నట్లు రికార్డులలో చూపనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 167,09.41,000/- for **Women and Child** Welfare for **Rs.100/-**

సత్తెనపల్లి నియోజక వర్గ పరిధిలోని పల్లు దేవర్ల పాడుగ్రామంలో **బాలవాడి కేంద్రం** లేకుండానే అన్ని ఖర్చులకు బిల్లులకు సృష్టించిన వారిపై తగు చర్యలు **తీసుకోనందుకు** నిరసనగా

**Sri D.Chinna Mallaiah:** - Sir, I beg to move

To reduce the allotment of Rs. 167,09,41,000/- for **Women and Child** Welfare for **Rs.100/-**

మహిళలకు శాసనసభ, మరియు పార్లమెంటులో రిజర్వేషన్ కల్పించ **బడుట** లేనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 167,09,41,000/- for **Women and Child** Welfare for **Rs.100/-**

మహిళలకు ఇంతవరకు చేయబడిన చట్టాలను అనగా. వరకట్న నిషేధ **బాల్య** వివాహ పురుషులతో సమానమైన హక్కులను కల్పించడంలో వైఫల్యం చెందుతున్నందుకులకు నిరసనగా

To reduce the allotment of Rs. 167,09,41,000/- for **Women and Child** Welfare for **Rs.100/-**

గ్రామీణ పేదలకు దారిద్ర రేఖ దిగువ ఉన్నవారి ఒకరు లేదా ఇద్దరు **ఆడపిల్లలు** ఉన్నవారి సంక్షేమంకు రు. 5000 ఫిక్సెడ్ డిపాజిట్ చేస్తానన్న స్కీం సరిగా అమలు జరచుట లేనందులకు నిరసనగా

**Sri K.Ramulu:** - Sir, I beg to move:

To reduce the allotment of Rs. 167,09,41,000/- for **Women and Child** Welfare for **Rs.100/-**

రంగారెడ్డి జిల్లాలో ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టులలో పనిచేయుచున్న కార్యకర్తలను సహాయకులను స్థాన చలనము చేయుచున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 167,09,41,000/- for **Women and Child** Welfare for **Rs.100/-**

రంగారెడ్డి జిల్లాలో కందకూరు మండలములో ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 167,09.41,000/- for **Women and Child** Welfare for **Rs.100/-**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరము మండలములో ఐ.సి.డి.యస్ ప్రాజెక్టు ఏర్పాటు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 167,09,41,000/- for Women and Child Welfare for Rs.100/-

రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘ పట్టణాల్లో మహిళా ఉద్యోగినుల వసతి గృహాలను నిర్మించుటను గాను.

**Mr. Deputy Speaker:-** Cut Motions moved:

ప్రకటన :

ప్రభుత్వ విద్యాసంస్థల పనితీరును మెరుగుపరచేందుకు చేపట్టవలసిన చర్యల గురించి

డాక్టర్ పి. వి. రత్తయ్య :- అధ్యక్షా, గత కొద్ది కాలముగా ప్రభుత్వం విద్యాసంస్థల పని తీరుమమెరుగు పరచేందుకు చర్యలు చేపట్టాలని యోచిస్తున్నది. వివిధ సంస్థ ప్రతినిధులతో పిరియాడికల్‌గా సంప్రదింపులు జరిగాయి. ప్రక్క రాష్ట్రాలలో వాడుకలో ఉన్న కొన్ని విధానాలు ప్రభుత్వం అధ్యయనం చేయడం జరిగింది. ప్రభుత్వం ఈ క్రింది సంస్కరణలను అమలు పరచాలని ప్రతిపాదించింది. ముఖ్యంగా విద్యావిషయక అకెడిమిక్ క్యాలండరు. సంవత్సరం ప్రారంభంలోనే అడ్మిషన్లు మొదలుకొని ఫలితాల వరకు అకెడమిక్ క్యాలండర్ నిర్ణయించడం జరిగింది. అడ్మిషన్‌లకు కట్ ఆఫ్ తేదీలు ఇవ్వడం జరిగింది. అడ్మిషన్లు' అనేవి చివరి వరకు జరుగుతున్న అలవాటు ఉంది. అడ్మిషన్స్‌కి ఒక కట్‌ఆఫ్‌డేట్స్ పెట్టి ఆ తేదీలోపే అడ్మిషన్స్ క్లోజ్ చేయాలని, ఆ తరువాత అడ్మిషన్లు అమలు చేయడానికి వీలులేనట్లు ఆప్ డేట్స్ నిర్ణయించడం జరిగింది. అన్ని విశ్వవిద్యాలయాలలో, కళాశాలలలో పని భారానికి సంబంధించి ప్రస్ఫుటమైన నిర్ధారణను చేపట్టడమవుతున్నది. అంతేకాక ప్రమాణాలను ఖచ్చితంగా కట్టుబడి ఉండాలని తెలియచేయడమౌతుంది. అభ్యసిస్తూనే ఆర్జించడమనేది ఈనాడు ప్రభుత్వం సంస్కరణలలో ఒక భాగంగా తీసుకొంది. ఉదాహరణకు ఎం.ఎ. చదివే వారు గ్రాడ్యుయేట్స్‌కి పార్ట్‌టైం క్రింద పనిచేసే అవకాశం ఉంది. అదేవిధంగా ఎం.ఫిల్ చేసే వారు అండర్ గ్రాడ్యుయేట్స్‌కి లెక్చరర్స్‌గా టీచ్ చేయడం వల్ల పార్ట్ టైం చేయడం వల్ల కొంత సంపాదన వచ్చే అవకాశం ఉంది. బోధనా రుసుం విషయానికి వస్తే చాలా కాలం క్రితం నిర్ణయించిన ఫీజులు ఉన్నాయి. కాలానుగుణంగా ఫీజులు పెరుగుతున్నాయి. అందువల్ల ట్యూషన్ ఫీజ్ కొంత పెంచాలని ప్రతిపాదించడమైనది. ఉపాధ్యాయుల పర్‌ఫామెన్స్ నిర్ణయించే విషయాన్ని నిర్ధారించడం జరుగుతోంది. హాస్టళ్ళ వసతి పై పరిమితి. హాస్టళ్ళ వసతిలో సీలింగ్ అనేది పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొంతమంది విద్యార్థులు కంటిన్యూవస్‌గా హాస్టళ్ళలో ఉంటున్నారు. అందుకని ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు 5 సంవత్సరాలు, పాలిటెక్నిక్ కోర్సులు చదివే విద్యార్థులకు నాలుగు సంవత్సరాల గరిష్ట కాలానికి పరిమితం చేయాలని అనుకొంటున్నాము.

ఇంజనీరింగ్ కళాశాలలు, పాలిటెక్నిక్ విద్యార్థుల గ్రేడింగ్ తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. చాలా కోర్సుల పున: వ్యవస్థీకరణ, ఏ సైక్లింగ్ of Courses కూడా ఈ సంస్కరణలలో ఒక భాగముగా ప్రతిపాదించడమైనది. ఈ రోజు వృత్తి మరియు శిక్షణా కేంద్రాలను ప్రారంభిస్తే బాగుంటుందని ప్రతిపాదించడమైనది. అలాగే పాలిటెక్నిక్ కాలేజీలకు అధికార సంక్రమణ అనేది ఈనాడు ప్రతిపాదించడమైనది. ఉపాధ్యాయుల పెర్ఫార్మెన్స్ నిర్ధారించ విషయం కూడా ఈ సంస్కరణలలో ఒకటిగా పెట్టడంజరిగింది. అలాగే రెవ్యూ కమిటీలు ఏర్పాటు చేయడం ఒక ప్రతిపాదనగా ఈనాడు సభముందు ఉంచడం జరిగింది. అలాగే ఈ ప్యారడాక్స్ ఫీడ్ బ్యాక్ అనే విషయంలో కూడా ఈ ప్రతిపాదనలో ఉంచడం జరిగింది. అదే విధంగా ఈ ప్రయివేటు కళాశాలలో ఈ పెర్ఫార్మెన్స్ అప్రోయిజల్

12.40 తీసుకురావలని యోచిస్తోంది. అలాగే అకడమిక్ ఇన్‌స్పెక్షన్స్ అవ్వవి ఈనాటి
మ॥ సంస్కరణలలో భాగంగా ప్రతిపాదించడం జరిగింది. అలాగే సిబ్బందికి శిక్షణ ఇస్తే బాగుంటుంది. అలాగే బదిలీలు విషయానికి వచ్చినట్లయితే ఎప్పుడు పడితే అప్పుడు, ఎక్కడికి పడితే అక్కడికి చేయడం వల్ల ఇబ్బందులు పడతారు. కనుక మే, జూన్ నెలలో మాత్రమే బదిలీలు చేస్తే బాగుంటుందని ఇక్కడ ప్రతిపాదించాము.

సాంఘిక ప్రయోజనకరమైన విషయాలను ఇక్కడ ప్రతిపాదించడం జరిగింది. జన్మభూమి వంటి కార్యక్రమాలను పెట్టాలని కూడా ఈ సంస్కరణలలో ప్రతిపాదించాము. ఈ విషయాలన్నింటిని గౌరవ సభ్యులకు వారి వారి టేబుల్స్ మీదకు సర్క్యులేట్ చేయడంజరుగుతుంది. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

## అర్జీల సమర్పణ

శ్రీ కె. సుబ్బరాజు :- అధ్యక్షా, రాష్ట్రంలో ఆర్.టి.సి లో ఉన్న15 వేల లైసెన్సుడు పోర్టర్ల విషయం తమకు తెలియ చేస్తున్నాను. ఆ పోర్టర్లు అందరూ పిటిషన్ తీసుకుని ర్యాలీగా చలోఅసెంబ్లీ పేరుతో ఇక్కడికి వచ్చారు. అందరూ వీరికి ఉద్యోగ భద్రత కల్పించాలని, బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కలుగ చేయాలని రెస్టు రూములు ఏర్పాటు చేయాలని, వాళ్ళకు యూనిఫాం ఏర్పాటు చేసి సప్లయి చేయాలన్న చిన్న చిన్న డిమాండ్స్ పెట్టారండీ. వారి ఈ డిమాండ్స్‌ను మీరు అంగీకరించాలని పిటిషన్ పంపుతున్నాము.

(పిటిషనును ఉప సభాపతికి అందచేసారు)

శ్రీ కె. రామకృష్ణ :- అధ్యక్షా, ఈరోజు మన రాష్ట్రంలో వేలాది మంది హెల్త్ గైడ్స్ వున్నారు. వారంతా ఇక్కడికి వచ్చారు.1977లో అక్టోబరు రెండవ తేదీన పెద్దలు రాజనారాయణగారు ఆరోగ్య శాఖా మంత్రిగా ఉన్నప్పుడు కేంద్రంలోప్రవేశపెట్టిన స్కీము ఇది. మన రాష్ట్రంలో దాదాపు 30వేలమంది ఈ హెల్త్‌గైడ్స్ ఉన్నారు. గతంలో ఆరోగ్య శాఖామంత్రి

శ్రీ రోశయ్యగారు 1.10.93 న ఈ స్కీమును మనకు కూడా ఇవ్వడం జరిగింది. ఇది కేంద్ర ప్రభుత్వ స్కీము. దీనికి మనం ఒక్క పైసా కూడా ఖర్చు చేయవలసిన అవసరం లేదు. దీనివల్ల వేలాది మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఈ విషయం పరిశీలించవలసిందిగానూ, వారికి న్యాయం చేయవలసిందిగానూ కోరుతూ, వారిచ్చిన పిటీషనును మీకు పంపుతున్నాను.

(పిటిషనును ఉపసభాపతికి అందచేశారు)

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి :- అధ్యక్షా, వరంగల్లు జిల్లా తేజనకూర్ మండలంలో ఒకగ్రామ పట్వారీ 18 ఎకరాల హరిజన భూమిని తన పేర తప్పుడు రికార్డులను సృష్టించుకున్నాడు. అందుకు అతను అధికార యంత్రాంగంలో కుమ్మక్కయ్యాడు. కారణం అతని కొడుకు ఒకతను ఎం.ఆర్.ఓ. ఒకతను డిప్యూటీ కలెక్టరు. కనుక ఈ హరిజనుడు అనేక సార్లు దరఖాస్తు చేసుకున్నా ఆ భూమి విషయంలో ఎటువంటి చర్యా తీసుకోబడలేదు. అతనికి న్యాయం చేయవలసిందిగా కోరుతూ ఈ పిటీషనును తమకు పంపుతున్నాను.

(పిటిషను ఉప సభాపతికి అందచేశారు)

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :- రాష్ట్రంలోని హాకర్స్‌కు గతంలో 30 లీటర్ల కిరోసిన్‌ను కంట్రోలు రేటుకు ఇచ్చేవారు. దానిని రద్దు చేయాలని ప్రభుత్వం అనుకుంటున్నట్లుగా తెలిపింది. దానివల్ల గ్రామాలలో దీనినే జీవనాధారంగా చేసుకునిబ్రతుకుతున్న వారు నిరాశ్రయులయ్యే అవకాశం ఉంది. కనుక ఈ విషయాన్ని గౌరవ సివిల్ సప్లయ్ శాఖా మాత్యులు స్పందించి వారికి ఇదివరకులాగే 30 లీటర్లు, 25 లీటర్లు కిరోసినును ఇవ్వవలసిందిగా కోరుతూ తమకు పిటీషనుసుపంపుతున్నాను.

(పిటిషను ఉప సభాపతికి అందచేయబడింది)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- మహబూబ్ నగర్. తిమ్మాయిపేట మండలం చేకోట్ గ్రామంలో గిరిజప్రసాద్ సన్ ఆఫ్ శివలింగప్ప ఎన్నికల్లో పాల్గొన్నాడు. అతను బి.సి సర్టిఫికేట్‌ను ప్రొడ్యూస్ చేశాడు. అయితే అతను లింగాయతు బలిజ. ఓ.సి కాబట్టి అతని ఎన్నిక చెల్లనేరదు. దానిమీద కలెక్టరు గారికి ఫిర్యాదు చేయడంతో కలెక్టరు ఎంక్వయిరీ నిర్వహించి రిపోర్టును పంపవలసిందిగా ఆర్.డి.ఓకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అయినప్పటికీ అతనిపై ఎంక్వయిరీ పెట్టి అతనిని తొలగించి. వేరే ఓ.సిలకు డిక్లేర్ చేయడం జరుపాలని మీ ద్వారా కోరుతూ పిటిషను పంపుతున్నాను

(పిటిషను ఉప సభాపతికి అందచేయబడింది)

శ్రీ ఎ.జె.వి. బుచ్చి మహేశ్వరరావు :- తూర్పుగోదావరి జిల్లాలో 11 మార్కెటింగు కమిటీల ఉద్యోగస్తులు రాసుకున్న విన్నపము. వారికి ప్రభుత్వపరంగా ఎటువంటి రాయితీలు అందడం లేదని తమ ద్వారా తెలియచేస్తున్నాను. వారి ఉద్యోగాలను [illegible] చేయాలని కూడా వారు కోరుతున్నారు. ఈ పిటీషనును తమకు పం[illegible]

( ఈ పిటిషను ఉప సభాపతికి అందచేయబడింది)

శ్రీ సి.హెచ్. రామచంద్రారెడ్డి :- చిత్తూరు జిల్లా వాయిలపాడు ప్రాంతంలో 30పడకల హాస్పటల్ ఉంది. దానిని 50 పడకలకు పెంచాలని ప్రజలు చాలాకాలంగా కోరుతున్నారు. జిల్లా తాలూకా కేంద్రంలో ఉన్నహాస్పిటల్స్‌లో ఎక్కడా ఎక్కువ పడకలు లేవు. కనుక ఈ హాస్పటల్ పడకలను 30 నుంచి 50కి పెంచవలసిందిగా కోరుతూ పిటిషనును పంపిస్తున్నాను. తప్పకుండా దానిని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషను ఉప సభాపతికి అందచేయబడింది)

శ్రీమతి పి. భారతి :- గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం లంకల కోడూరు ప్రజలు రాసుకున్న విన్నపం. దాదాపు 40 సంవత్సరాల నుంచి బంజరు భూమిని అక్కడ ఉన్న పేదలు సాగు చేసుకుంటున్నారు. అయితే ఈ భూమిలో ఇప్పుడు చెరువు త్రవ్వాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. ఈ భూమిపై ఆధారపడిన రైతులు చాలా కలవర పడుతున్నారు వీరు సాగు చేసుకుంటున్న భూమి ప్రక్కనే తూర్పు భాగంలో వందలాది ఎకరాల బంజరు భూమి ఉంది మరి ప్రభుత్వం సాగు చేసుకుంటున్న పేదల భూమిని మినహాయించి దాని ప్రక్కన గల భూమిలో చెరువును ఏర్పాటు చేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను ఈ విషయం పిటిషను ద్వారా తమకు పంపుతున్నాను.

( పిటిషను ఉప సభాపతికి అందచేయబడింది.)

## సభా కార్యక్రమం

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- అధ్యక్షా, అప్పర్ కృష్ణా డ్యామ్ నిర్మాణం గురించివేసిన నిపుణుల కమిటీ ఇచ్చిన రిపోర్టును ఈ రోజు ఇక్కడ హౌస్‌లో చర్చకు పెడుతున్నామని అన్నారు. నిర్ణయాలు చేయడం మీ వంతు అయినా, ముఖ్యమైన విషయం కనుక ప్రతిపక్ష కాంగ్రెసు పార్టీ వారు కూడా అందులో పాల్గొంటే బాగుంటుంది. కనుక సస్పెండు చేయబడిన కాంగ్రెసు సభ్యులను అందరినీ రివోక్ చేయాలనీ మీ ద్వారా మన శాసనసభా వ్యవహారాల మంత్రిని కోరుతున్నాను. వాళ్ళ అభిప్రాయాలను కూడా సేకరించవలసిన అవసరం ఉంది. కనుక వారిపై సస్పెంక్షనును రివోక్ చేయవలసిందిగా మరొసారి కోరుతున్నాను.

శ్రీ. బి. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా,ఇది మనరాష్ట్రానికి సంబంధించిన అత్యంత కీలకమైన సమస్య. కనుక విఠల్‌రెడ్డిగారు చెప్పినట్లుగా మన శాసనసభా వ్యవహారాల మంత్రిగారు కాంగ్రెసు సభ్యుల సస్పెంక్షనును రివోక్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఐద్దం బాల్‌రెడ్డి :- సస్పెండు చేయబడిన కాంగ్రెసు సభ్యులందరినీ,నేటి ఈ జలవివాద చర్చల్లోపాల్గొనే విధంగా అవకాశం కల్పించే నిమిత్తం వారి సస్పెంక్షనును రివోక్ చేయవలసిందిగా మన శాసనసభా వ్యవహారాల మంత్రిని తమ ద్వారా కోరుతున్నాను. వారిని మన సభకు పిలిపించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :-ముఖ్యమంత్రిగారు ఆల్‌మట్టి డ్యాం విషయంలో చేయడం కోసం చర్చలు జరుపుతామని అన్నారు. ఈచర్చలో ఆల్ పార్టీలు

పాల్గొనవలసి ఉంది. కనుక సస్పెండుచేయబడిన కాంగ్రెసు సభ్యులందరినీ రీవోక్ చేయవలసిందిగా తమ ద్వారా శాసన సభా వ్యవహారాల మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.పురుషోత్తమరావు :- ఇది చాలా ముఖ్యమైన ఇష్యూ. కనుక ఇందులో అందరు సభ్యులూ. అన్ని పార్టీల వారు పాల్గొనవలసి ఉంది. కాబట్టి కాంగ్రెసు పార్టీవారిపై సస్పెంక్షనును రివోక్ చేయవలసిందిగా తమ ద్వారా శాసనసభా వ్యవహారాల మంత్రిగారిని కోరుతున్నాను.

**Sri Asaduddin Owaisi:** - Sir, our party also fully support with the suggestion given by various political parties. As it is an important issue, the view of all the parties should be taken. I, therefore . request to revoke the suspension and let them come inside and participate in the debate.

శ్రీ పి. అశోక గజపతి రాజు :- అధ్యక్షా, ఎంతో బాధ కలిగితేనే సభ్యులను సస్పెండు చేయడం జరుగుతుంది. ప్రతిపక్షాల వారందరూ వుంటేనేసభకు నిండుదనం కలుగుతుంది. ఈ ఆల్మట్టి డ్యాం విషయంలో మనం చర్చకు పోయే ముందు ఇది మన రాష్ట్రానికి సంబంధించిన అతి ముఖ్యమైన విషయంగా గుర్తించాలి. అందువల్ల ఇందులో అందరు సభ్యులు తప్పకుండా పాల్గొనవలసి ఉంది. అయితే ఇక్కడ కొందరు సభ్యులు సస్పెండుచేయబడి ఉన్నారు. అయితే ఇందులో రెండువిధాల సస్పెంక్షను ఉంది. ఒకటి మనం రెజల్యూషను ద్వారా సస్పెండు చేశాము. రెండోది తమరిపైన అంటే అధ్యక్ష స్థానంపైన దౌర్జన్యం చేయడంతో నూ మోటొగా సస్పెండు చేయడం జరిగింది. కానీ నాకు కాంగ్రెసు సభ్యులపైన సస్పెంక్షను రివోక్ చేయడానికి ఎటువంటి అభ్యంతరం లేదు కానీ మా టి.డి.పి సభ్యులు ఒకరు సభలో అసహ్యంగా ప్రవర్తించి మైకులను విరగగొట్టడం వల్ల సస్పెండు చేయబడ్డారు. అటువంటి దౌర్జన్యకర చర్యలను. మిస్ బిహేవియర్ టాలరేట్ చేసే ప్రశ్నే లేదు. ఇప్పుడు ఇక్కడ మనం హౌస్‌లో ప్రతిపాదించిన రెజల్యూషన్‌ను మళ్ళీ ఇంకో రెజల్యూషను ప్రతిపాదించడం ద్వారా సస్పెంక్షను రివోక్ చేయవచ్చు. దౌర్జన్యం తమరిపైన జరిగింది కాబట్టి తమరు నిర్ణయం తీసుకోవాలి. కాంగ్రెసు సభ్యులను సస్పెంక్షను నుండి రివోక్ చేసేందుకు నాకు అభ్యంతరం లేదు. ఏది ఏమైనా తమనిర్ణయాన్ని నేను ఒప్పుకుంటాను. వారిపైన సస్పెంక్షనును రివోక్ చేయవలసిందిగా వేడుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

Sir. under proviso to sub-rule (2) of Rule 300 of the Rules of Procedure. I beg to move:

"That the suspension of the following Members be revoked with immediate effect:

1) Sri P. Janardhan Reddy

2) Sri K.Bapi Raju

3) Sri M.Kodanda Reddy

4) Sri T.Jeevan Reddy

5) Sri K.R.Suresh Reddy

6) Sri E.Pratap Reddy

7) Sri S.Sambaiah

8) Sri M. Sikhamani

9) Sri M.Narayana Reddy

10) Sri J.C.Diwakar Reddy

11) Sri Gade Venkata Reddy

12) Sri N.Varadarajulu Reddy

13) Sri R.Damodar Reddy

14) Sri D.Nagender

15) Sri Dr. D.L.Ravindra Reddy

16) Sri R.Venkata Reddy

17) Sri D. Rajasekhar

18) Sri N.Venkata Rama Raju

19) Sri K.Yanadi Reddy

20) Sri M.Sashidhar Reddy

21) Sri Kanna Lakshminarayana

22) Sri K.Rambhupal Reddy

23) Sri P.Rajesekharam

24) Sri Y.S.Vivekananda Reddy

25) Sri D.S.Redya Naik"

**Mr. Deputy Speaker:** Motion moved. Now, the question is:

"That the suspension of the following members be revoked with immediate effect:

1) Sri P. Janardhan Reddy

2) Sri K.Bapi Raju

3) Sri M.Kodanda Reddy

4) Sri T.Jeevan Reddy
5) Sri K.R.Suresh Reddy
6) Sri E.Pratap Reddy
7) Sri S.Sambaiah
8) Sri M.Sikhamani
9) Sri M.Narayana Reddy
10) Sri J.C.Diwakar Reddy
11) Sri Gade Venkata Reddy
12) Sri N.Varadarajulu Reddy
13) Sri R.Damodar Reddy
14) Sri D.Nagender
15) Dr. D.L.Ravindra Reddy
16) Sri R.Venkata Reddy
17) Sri D. Rajasekhar
18) Sri N.Venkata Rama Raju
19) Sri K.Yanadi Reddy
20) Sri M.Sashidhar Reddy
21) Sri Kanna Lakshminarayana
22) Sri K.Rambhupal Reddy
23) Sri P.Rajesekharam
24) Sri Y.S.Vivekananda Reddy
25) Sri D.S.Redya Naik"

. (Pause)

The Motion was adopted and the suspension was revcked.

## ప్రకటన :

## ఆల్‌మట్టి డ్యామ్ నిర్మాణంపై ముఖ్యమంత్రి ప్రకటన

**Sri N. Chandrababu Naidu:** - As the Hon'ble Members are aware, the Karnataka State is constructing Upper Krishna Project across river Krishna to impound and utilise large quantities of water. The project consist of construction of two dams across the river Krishna, viz., the Almatti

and the Narayanapur and a network of canals. The Krishna river water inflows to Andhra Pradesh are routed through these two dams and, therefore, the storage at these two dams are of vital concern to the peopl̃e of Andhra Pradesh. It is for this reason that our Government has given the highest priority to examine this project to know the real intentions of the Karnataka State with regard to appropriation of water of the river krishna and to determine the exten̓t to which such appropriation is in violation of the rights of the people of Andhra Pradesh as protected as per the Krishana Waters Dispute Tribunal (KWDT).

From time to time, I have kept this august House informed of the developments taking place in Karnataka in this regard. and the role being played by the Central Government in aiding such constructrion. This House, after taking due note of unauthorised and ambitious designs of karnataka to expropriate large quantities of water of river krishna at Almatti Dam have on two earlier occasion, that is, on March22, 1996 and on July 17, 1996, unanimously condemned the unilater illegal constructionof the project and demanded the Prime Minister of India to intervene in the matter and to stop immediately the unauthorised construction of Almatti dam.

Andhra Pradesh Government has been requesting the Central Government and the Karnataka State to furnish full details of all the constructions undertaken in Upper Krishna Project from 1978 onwards. The Government of India whichis constitutionally obligated to protect the rights of all the States failed to furnish any tangible information to Andhra Pradesh. On the contrary it gave various sanctions/clearances to facilitate construction of the projects and also assisted in securing World Bank loan in 1989 for its completion.

Considering the gravity of the situation, for the first time our government constituted a Special Cell with the Secretary and experts drawn from the field of hydrology, agriculture, power, environment, law and related areas and directed the team to make all-out effort to collect complete information on the construction of various projects across the river Krishna in Karnataka State and also to ascertain the extent to which Government of India had permitted such constructions. It is only then that the shocking information about the designs of the karnataka State to expropriate the entire dependable water of river krishna at Almatti dam, is revealed. This process started in 1978 when the Planning Commission sanctioned irrigation in an extent of 40,000 acres under Almatti left Bank Canal while the decision of the

KWDT was not to allow any such irrigation.Later in 1985 and in 1989. Central Ministry of Environment gave clearances to the construction of Almatti dam without considering the inter-state aspects. The world Bank loan was also sanctioned in1989. It was in 1990 that the Planning Commission allowed increasing the height of the Almattidam spill-way and power dam portion to 528.75m. and permitted installation of embedded parts for high radial gates(15m) in Almatti dam. I have Kept the Floor Leaders of All Political Parties informed of these details from time to time.

Keeping in view the likely devastating effect due to the construction of over-sized dam at Almatti. I prevailed upon the Prime Minister of India to convence a meeting with the Chief Minister and other Party Leaders of all the riparian States on 10th August, 1996 and demanded immediate stoppage of work at Almatti dam. When the meeting failed to yield any tangible result, I raised this issue in the political forum of the United Front Government on 12th August, 1996, Stating that there was an immediate need for all the Political Leaders of the Country to make an immediate assessment of the situation and advise Government of India and Karnataka State to act prudently in the interests of the Nation. It is only then that at the instance of the Committee of Four Chief Ministers a "Committee of Experts" from different states was constituted and Andhra Pradesh for the first time, was allowed to visti various schemes which are under construction in the Upper Krishna Project, in Novermber, 1996. For the first time, the Karnataka Government and the Central Government were forced to part with the information with regard to such constructions which were hitherto denied right from 1978 onwards. The Expert Committee after hearing both the States and after examining all relevant documents have given their considered report. This report authentically has stated that the height of Almatti dam as planed by karnataka is not required.The Report states:

"Stage-II of Upper Krishna Project with the FRL of +524.256m. for the Almatti dam is still under examination. it has not so far been approved by the Government of India vide D.O. Letter No. 7/3/95-P.1, dt, 11.7.1996 from the Minister for Water Resources, Goverrnment of India to the Chief Minister of Andhra Pradesh.

Government of Karnataka have stated that considering the allocation of 700 TMC as per the decision of the Tribunal, 34 TMC from regeneration waters, 23 TMC available to the State from Godavari Diversion Scheme at Polavaram and 165 TMC from Scheme'B' allocation of surplus, to provide adequate storage to hold these addititonal waters, right from the intitial stage,

the Almatti FRL had been planned as +524.256m...' It is also seen that many canals under Upper Krishna Project have been designed and constructed for a large capacity meant for future increased uses.

Karnataka states that "the FRL of + 524.256 m. enables the State of Karnataka to store its share of Waters available to it under Scheme 'B' (When it comes)". This means that only when Scheme 'B' fructifies there will be need for a large storage at Almatti. Availability of a quantity of 23 TMC under Polavaram Diversion and 165 TMC from scheme 'B' allocation of suplus water, may not fructify in the immediate future. It is, therefore, not necessry at present to build a bigger storage of 227 TMC at Almatti Dam with top of shutters at 524.256m. When ther e is need/justification to raise the FRL on a future date, such a raising of the FRL is technically feasible".

The report has also upheld the stand taken by Andhra Pradesh that it had the right to utilise surplus water and was within its legal rights to construct its projects, viz, Telugu Ganga Project, Srisailam Left Bank Canal and Srisailam Right Branch Canal. I have placed a copy of the report on the Table of this August House.

In the meanwhile, I have already taken administrative steps and lodged my strong objection with various Central Ministries, viz, Water Resources, Environement, Food, Power, Finance, Industry and Planning Commission with a request to prevent Karnataka from going ahead with its illegal constructions of Upper Krishna Project any further and to take up a comprehensive review of the sanctions/clearances accorded to the said project giving due opportunity to the Andhra Pradesh to present its views in this regard. Central Electricity Authority has already returned the Almatti dam power project report which envisaged generation of 1107 MW hydel power at the Upper Krishna Project. Ministry of Environment has asked the views of the Minsitry of Water Resources to give their detailed comments on the objections raised by the Andhra Pradesh with regard to Upper krishna Project. We requested the Minstry of Industry not to allow chamundi Power Corporation to raise foreign investment for the Almatti power project in view of the inter-State implications.

Our Government is taking all possible steps to prevent Karnataka from going ahead with the unauthorised construction of over-sized reservoir at Almatti. I seek the counsel and advice of this August House for further action to be collectively taken to protect the rights of the people of Andhra Pradesh over the waters of the river Krishna.

1.00 మ॥ శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు కర్ణాటక ప్రభుత్వం నిర్మిస్తున్నటువంటి ఆల్‌మట్టి డ్యామ్‌కు సంబంధించి టెక్నీషియన్స్ సమర్పించిన రిపోర్ట్‌తో సహా వారు కూడా ఒక నోట్‌ను సమర్పించారు. దానిల్లో ప్రభుత్వం యొక్క అభిప్రాయాన్ని స్పష్టంగా నిర్ద్వంద్వంగా పున:శ్చరణ చేయటం జరిగింది. భారతదేశంలో నదులు ఒక రాష్ట్రంలో బయలు దేరి మరో రాష్ట్రం ద్వారా సముద్రంలో కలవటం జరుగుతుంది. మన భారతదేశం యావత్తూ అన్నిరాష్ట్రాలలో సమగ్రంగా సమన్వయంగా ఈ నదుల సంధానం చేసుకోవటం గానీ, నీరును ఉపయోగించుకోవటంలో కానీ, ఒక అభిప్రాయంతో సమిష్టిగా కృషి చేస్తే తప్ప ఈ దేశంలో అభివృద్ధి సాధించడంగాని వ్యవసాయ సమస్యలు పరిష్కారం గాని కావు. కృష్ణా నది మహారాష్ట్ర,. కర్ణాటకల ద్వారా ప్రవహించి ఆంధ్రప్రదేశ్‌లోకి రావటం జరుగుతున్నది. వీటన్నింటిని దృష్టిలోపెట్టుకుని వివిధ రాష్ట్రాలకు ఉన్నటువంటి నిర్దిష్టమైన హక్కుల గురించి కేంద్ర ప్రభుత్వం బచవత్ కమిటీని వేసి, సమగ్రంగా చర్చించి మనము నీరు 75 సంవత్సరముల వరకు ఏరాష్ట్రం ఎంత వరకు వాడుకోవాలో నిర్దిష్టంగా చెప్పటం జరిగింది. అందులోమిగులు జలాలను. సముద్రంలో కలిసేవాటికి 2,000ల సంవత్సరం వరకు ఆంధ్ర రాష్ట్రం స్వేచ్ఛగా ఉపయోగించుకొని వ్యవసాయాభివృద్ధి చేసుకోవచ్చని స్పష్టంగా చెప్పటం జరిగింది. ఈ చరిత్ర అంతా మనకు తెలుసు. ఇటువంటి నిబంధనలు ఉన్నప్పుడు, ఆంధ్ర రాష్ట్రంలో బచావత్ అవార్డ్ ప్రకారం మనం ఉపయోగించుకుంటున్నప్పుడు, కేంద్రప్రభుత్వ అనుమతిని ఆలస్యంగా అయినా పొందినప్పుడు ఈరోజు కర్ణాటక ప్రభుత్వం ఈ సమస్యను గుర్తుంచుతానని అర్థం చేసుకుంటానని అంటూ బచావత్ అవార్డ్ ప్రకారం తమ పరిధిలో ఉన్నటువంట్ ఆల్‌మెట్టి డ్యామ్‌ను ఎత్తు పెంచటం గాని,ఎక్కువనీటిని నిల్వ చేయాలనుకోవటం గాని, వీటికొరకై కెనాల్స్ త్రవ్వే కార్యక్రమం ప్రారంభించటం గాని చేయటం సరియైన పద్ధతి కాదు. భవిష్యత్‌లో మరలా రెవ్యూ చేసినప్పుడు అంతకంటే ఎక్కువ నీరు వస్తుందని ఇప్పటినుండే డ్యామ్ ఎత్తు పెంచుకొని నీటిని నిల్వ చేసుకోవడానికి కర్ణాటక ప్రయత్నిస్తున్నది. ఈ విషయంలో కేంద్రం యొక్క అనుమతిని పొందడం అన్నది మరో పేరుతో పొందడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలియకుండా ఈవిధంగా చేయడం మంచిది కాదని మనమంతా గర్హించాము. ఈ రెండు రాష్ట్రాల మధ్యే కాదు., భారతదేశంయొక్క సమైక్యతకు ఇది తీరని ఆటంకం అని స్పష్టంగా చెప్పటం జరిగింది. కేంద్రంలో ఐక్య సంఘటన ప్రభుత్వం రూపొందిన తరువాత ముఖ్యమంత్రిగారి చొరవ వలన అక్కడ స్టీరింగ్ కమిటీలో ముఖ్యమంత్రిగారు ఈ విషయాన్ని లేవదీయటం, బేసికల్‌గా ముఖ్యమంత్రిగారు చాలా శ్రద్ధ చూపించారు. బెంగాల్ ముఖ్యమంత్రిగారు జ్యోతిబాసుగారు కూడా ఈ విషయం చాలా శ్రద్ధ చూపించారు. కేంద్ర నాయకత్వంవారు చర్చించడమే కాకుండా దానికి వారు ఒక టెక్నీషియన్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఆటెక్నీషియన్స్ కమిటి కర్ణాటకకు వెళ్ళి, పరిశీలన చేయాలనుకొంటుంటే ఏ టెక్నీషియన్స్ రావటానికి వీలులేదు. ఆంధ్రప్రాంతం నుండి ఎవరూ రావటానికి వీలులేదని కర్ణాటక అనటం జరిగింది. యావత్ భారతదేశసమగ్రత కోసం, దానిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర నాయకత్వం ఈ కమిటీని ఏర్పాటుచేసి పంపటం వలన దానిని బాగా పరిశీలించి అంకెలతో సహా దీనిని తయారు చేయటం చాలాసంతోషకరమైన

విషయం. సమగ్రంగా సరియైన పంపకాలు చేయటంలో బచావత్ అవార్డ్‌నుగుర్తించాలని మర్యొసారి సుస్పష్టంగా చెప్పటానికి తొప్పడే నివేదిక ఈనాడు ఉంది. అవసరమైతే ఇంకా తిరిగి పరిశీలన చేయవలసిన అవసరం ఉంది. యావత్ భారతదేశంగాని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గాని మన హక్కుల కొరకు ముఖ్యమంత్రిగారు చేస్తున్న ప్రయత్నంను విశ్వసిస్తున్నాను. గౌరవిస్తున్నాను. దానిని అమలులోపెట్టడానికి చర్యలు తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇంకా దీనిపైన సమగ్రంగా. సమిష్టిగా ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోలేదు. జ్యోతిబసుగారు చొరవ తీసుకుని, చంద్రబాబునాయుడుగారు చొరవతీసుకుని కేంద్ర ప్రభుత్వ కేబినెట్ వారు ఈ రిపోర్ట్‌పైన పూర్తి ఆలోచన చేసి వివరాలు అర్థం చేసుకుని వెంటనే ఆల్‌మట్టి డ్యామ్ యొక్క ఎత్తును ఎంతగా పెంచుతున్నారొ. ఇంకా కడుతున్నారో. ఎక్కడ నిలువరించాలో, అడ్డగించాలో స్పష్టంగా చర్చించి ఆల్‌మట్టి డ్యామ్ ద్వారా వారికి కేటాయించిన నీటినే సమకూర్చుకోవటానికి మాత్రమే ఉపయోగించుకోవాలి కాని అంతకంటే ఎక్కువగా ఎత్తు కట్టుకోవటానికి కేంద్రం తమ ఆమోదం ఇవ్వకుండా ఉండాలని, ఆవిధంగా ఆంధ్ర రాష్ట్రానికి నీరు ఇవ్వటానికి ఏ పాలసీ అవసరమో స్పష్టంగా ఎంచుకోవాలని కొరుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఇచ్చిన నివేదిక, కేంద్రటెక్నీషియన్స్ ఇచ్చిన నివేదిక ద్వారాకేంద్రం పరిశీలించి తగిన చర్యలు తీసుకునేందుకు ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకోవాలని కొరుతున్నాను. అంతేత్వరలో సానుకూలమైన నిర్ణయం కొరకు పాటుపడటం ఎంతైనా అవసరం. కమిటీ రిపోర్ట్ ఆధారంగా రాష్ట్రాలకు నీరిచ్చేందుకు మన మందరంకూడా ఏకగ్రీవంగా పోరాడాలి. శాసనసభలో అందరం కలసి ఒక నిర్ణయం చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి.వెంకటేశ్వరరావు :- అధ్యక్షా. ఈ ఆల్‌మట్టి డ్యామ్ విషయంలో మొదటినుండి కర్ణాటక ప్రభుత్వం తాను పైన ఉన్నాననే ధీమాతో అన్ని అవాస్తవాలను ప్రకటించటం, మాకు బచావత్ కమిటీ ఎలొకేట్ చేసిన వాటర్ మాత్రమే ఉపయోగించుకుంటామని చెబుతూ వచ్చింది, 1985 నుండి ఈ సమస్య అనేకమార్లు శాసనసభలో చర్చకు వచ్చింది. ఈ సమస్యను పరిష్కారం చేయటంలో ఏమాత్రం ఆసక్తిని ఆనాడు చూపలేదు. ప్లానింగ్ కమీషన్ వైస్ చైర్మన్‌గా పనిచేసిన రామకృష్ణ హెగ్డేగారు కేంద్ర ప్రభుత్వంలో ఉన్న పలుకుబడిని ఉపయోగించుకుని దీనిని అనుమతించిన దాని కంటే ఎత్తుకు పెంచుకోవటం జరిగింది. మన రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తొందనేది చాలా
1.10 స్పష్టం. సరే, ఇంత తీవ్రమైన వచ్చుజరిగిన తరువాత కేంద్రంలో యునైటెడ్ ఫ్రంట్
మ॥ ప్రభుత్వం ఉండడం, మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీనారా చంద్రబాబు నాయుడు
గారు ఆఫ్రంట్ స్టీరింగ్ కమిటీకి కన్వీనర్‌గా ఉండడం వల్ల దీనిని ఏదో రకంగా సామరస్యంగా పరిష్కరించుకుందామని ప్రధానితోమాట్లాడితే, ఆయన ఒక దేశప్రధానిగా వ్యవహరించకుండా, దాని మీద తనకు ఏమీ బాధ్యతలేనట్లుగావ్యవహరించారు. ఇవన్నీ మనం శాసనసభలో కూడా చర్చించుకున్నాము. ఈవిషయంలో స్టీరింగ్ కమిటీ ఉన్న అన్ని రాజకీయ పక్షాల వారిని కొంచెం ఒత్తిడి చేసిప్రధాన మంత్రి గారుపాల్గొన్న ఒక సమావేశంలో పశ్చిమ బెంగాల్ అస్సాం, తమిళనాడు ముఖ్యమంత్రులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి వారు చెప్పిన దానికి బద్ధులమవుతామని అంగీకరించారు. ఆ తరువాత లేదన్నారు. దానికి చట్టబద్ధత లేదన్నారు.

అసలు ఎవరి వాదన తప్పు, ఎవరి వాదన ఒప్పు అనేదానికి నిర్ణయించడం కోసం ఏడుగురు నిపుణులతో కూడిన ఒక కమిటీని వేస్తే ఆ కమిటీని వేసిన దగ్గర నుంచి మేము ఒప్పుకోమని, ఆ కమిటి ఇచ్చిన నివేదికకువాలిడిటీ లేదని ప్రకటించారు. మన రాష్ట్ర ప్రభుత్వం చాల నిగ్రహంతో వ్యవహరించి ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరించుకుందామని ప్రయత్నం చేస్తే దానిని పడనీయకుండా అత్యంత దుర్మార్గంగా వ్యవహరించింది కర్ణాటక ప్రభుత్వం. తన సమక్షంలో ఏర్పాటుచేసిన కమిటీకి చట్టబద్ధత లేదని వాళ్ళంటుంటే నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరించారు ప్రధానమంత్రిగారు. ఈ పరిస్థితి మనకు ఆందోళన కలిగిస్తున్నప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వంఈ విషయంలో ఏంచేయాలన్నది నిర్ణయించడానికి అనాడు ఫ్లోర్ లీడర్స్‌తో చర్చించాము. మన ముఖ్యమంత్రిగారు. ముఖ్యమంత్రులిద్దరు కూర్చొని చర్చించాలనుకుంటే తీరా మనం వెళ్ళిన తరువాత ఆయన వాయిదా వేశారు. వాయిదావేయడమే కాకుండా నిపుణుల కమిటీని పంపించి కూర్చొని మాట్లాడుకోమని శ్రీజ్యోతిబసు గారు చెబితే ఒకసారిరానని, ఒకసారి వస్తానని చెప్పి మన ముఖ్యమంత్రిగారు వెళ్లినతరువాత ఆయన రాకుండా ఎగ్గొట్టారు. అంతేకాకుండా అక్కడడ్యాం నిర్మాణం ఆపకుండాచకచకా చేయిస్తున్నారు. అసుల ఆ కమిటీ మా దగ్గరకురాకూడదని రెచ్చగొట్టే ఉపన్యాసాలు కూడా చేశారు. ఆ కమిటి ముందు మన రాష్ట్రంలో పర్యటించాలని అన్నారు.

బచావత్ కమిటీ రెండు వేలసంవత్సరం వరకు కృష్ణా జలాలను ఎలా ఉపయోగించుకోవాలో చాలా వివరంగా పరిశీలించి ఒక రిపోర్టు ఇచ్చారు. దీనిని మేము ఆమోదించమని చెప్పడంతో బాటు తీసుకెళ్ళి ఇతర ముఖ్యమంత్రులతో మాట్లాడతామని చెప్పి ఆ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రిగారికి అప్పచెప్పారు. నిపుణుల కమిటీ ఇచ్చిన రిపోర్టులో 524 మీటర్ల ఎత్తుకు పెంచుకోడానికి నిర్ణయం తీసుకుని, దానికితగిన కాలువలను అప్పుడే తయారు చేసుకుంటున్నారు. ఈ రకమైన దుర్మార్గపు చర్యలకు కర్ణాటక ప్రభుత్వం పాల్పడుతున్నది. ఈ సందర్భంలో మన రాష్ట్ర ప్రయోజనాలను బలిపెట్టకుండా ముఖ్యమంత్రిగారు ఈ రోజు ఈ తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం మంచిదని మా అభిప్రాయం. ప్రధాని నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ కర్ణాటక రాష్ట్ర ప్రయోజనాలను ఏవిధంగా కాపాడుతున్నారో తెలియచేస్తూ, మనవాదనను పార్లమెంట్‌లో కూడా వినిపించవలసిందిగా మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు నేను మరొక విజ్ఞప్తి చేస్తున్నాను. నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులపై ఒత్తిడి తెచ్చి వారుప్రధానమంత్రిగారితో చర్చించిన తరువాత వారు ఏమంటారో తెలుసుకోండి. నాఅభిప్రాయం ప్రకారం కర్ణాటక ప్రభుత్వం అనుసరిస్తున్న తీరునుగురించి ప్రధాని వైఖరి గురించి తప్పనిసరిగా దేశవ్యాప్తంగా అర్థమయ్యేలా చేయవలసిన అవసరం ఉంది. ఇప్పటి దాకా మన రాష్ట్రం ఆచి తూచి. న్యాయంగా వ్యవహరించింది. బాధ్యతాయుతంగా ప్రవర్తించింది. దీనిని సామరస్యంగా పరిష్కరించడానికి మనం ఏవిధంగా వ్యవహరించింది దేశప్రజలకు తెలిసింది. మరొకసారి ప్రయత్నం చేయండి. ఈ ముఖ్యమంత్రులను ప్రధాన మంత్రిని అడగమని చెప్పండి. ఆయన ఏం సమాధానం చెబుతారో చూద్దాం. ఇవన్నీ విఫలం అయిన తరువాత ప్రజలతో చర్చకు రావాలి. రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడడానికి ఏ చర్యతీసుకున్నా మా పార్టీ బలపరుస్తుంది. మా పార్టీనే కాదు. అన్ని పార్టీలు కూడా బలపరుస్తాయని అనుకుంటున్నాను. ఈ శాసనసభలో ముఖ్యమంత్రిగారు తీసుకురావాలని మా పార్టీ అభిప్రాయం. ఇంతవరకు ఎంతో ఓపికగా వ్యవహరించిన మనం ఈ విషయాన్ని దేశ ప్రజలకు కూడా తెలియ చేయవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను .

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- అధ్యక్షా. బచావత్ అవార్డు ప్రకారంమన రాష్ట్రం కర్ణాటక రాష్ట్రం కృష్ణా జలాలను 2000 సం॥వరకువాడుకునే హక్కువుందని అందరికీ తెలిసిందే. అయినా ఇందులో కర్ణాటక ప్రభుత్వం చేస్తున్న దుర్వినియోగాన్ని ఖండించవలసిన అవసరముంది. దీనిని ఆపమని మనం విజ్ఞప్తి చేసినా, వారు ఖాతరు చేయడం లేదు. ప్రధానమంత్రిగా ఉన్న శ్రీదేవగౌడ గారు జోక్యం చేసుకొని ఆపని చురుకుగా సాగడానికి కేంద్రనిధులు కూడా ఇవ్వడం బయటపడింది. ఏది ఏమయినా యునైటెడ్ ఫ్రంట్‌కన్వీనర్‌గా ఉన్నమనగౌరవ నీయ ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రిగారితో చర్చించి ముఖ్యమంత్రుల కమిటీని ఏర్పాటు చేయించారు. ఆ ముఖ్యమంత్రులకమిటీ సిఫారసు మేరకు ఒక నిపుణుల కమిటీని వేసి. ఆ కమిటీ కర్ణాటకు పరిశీలన కోసం వెళ్తుంటే వారినిఅక్కడకు రావద్దని హెచ్చరికలు చేయడం జరిగింది. ఆ కమిటీ వెళ్ళి అన్ని వివరాలతో మన ముఖ్యమంత్రిగారితోనూ ఇతర ముఖ్యమంత్రులతోనూ చర్చించడం ఇవన్నీ మనకు తెలిసినవే. ఇప్పుడు కర్ణాటక ప్రభుత్వం డ్యామ్ గేట్లను 15మీ. వరకు పెంచడం జరిగింది. వారు డ్యాంను 524 మీటర్ల ఎత్తుకు పెంచితే దిగువ ప్రాంతమయిన మనకు నీరు అందుతుందన్న నమ్మకం లేదు. ఈ ఆల్మట్టి డ్యాం విషయంలో కర్ణాటక ప్రభుత్వం ఎత్తు పెంచరాదని మన శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. మన పార్లమెంట్ సభ్యులు ఈ విషయాన్ని పార్లమెంట్‌లో కూడా ప్రస్తావించడం కూడా జరిగింది. ఈ విషయంపై మనం ఇంకా పోరాటాన్ని కొనసాగిస్తున్నాము. ఇంత చేసినా కర్ణాటక ప్రభుత్వం తన పనులను ఆపకుండా డ్యాం ఎత్తు పెంచుకుని కాలువలను త్రవ్వుకుంటున్నది. ఈ డ్యాం నిర్మాణం కోసం రైతులు నుండి బాండ్ల రూపంలో కోట్లాది రూపాయలు కూడా సేకరించి ఖర్చుపెడుతున్నారు. ఈ విషయంలో మనకు అన్యాయం జరిగిందని మనం అంటుంటే. మాకు అన్యాయం జరిగిందని కర్ణాటక వారంటున్నారు. నేను చిన్నప్పుడు ఒక కథ విన్నాను. ఈ సందర్భంలో ఆ కథ జ్ఞాపకమొస్తున్నది. అది తోడేలు -మేక పిల్ల కథ. ఒకవాగుపై ఉన్నతోడేలుకు క్రింద ఉన్న మేక పిల్లను తినాలనే ఆలోచన కలిగి ఆ మేకపిల్లతో నానీరు ఎంగిలి చేస్తున్నావు. ఇది మంచిది కాదు. ఈ రకంగా ఎంగిలిచేస్తే నేను నిన్ను చంపి తింటాను " అంది. ఆవిధంగా మాట్లాడిన తోడేలు మాటలకు మేక పిల్ల భయపడి
1.20 తోడేలా, అసలు నేను ఎంగిలి నీళ్ళే త్రాగుతున్నాను, నా ఎంగిలి నీకు రావడం లేదు.
మ॥ అన్నది. అప్పుడు తోడేలు మాట్లాడుతూ, అలా కాదు, నాకు నిన్ను తినాలనిపిస్తున్నది. అందుకే అలా అన్నానని చెప్పింది. ఆవిధంగా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది. వాళ్ళు ఆ డ్యాము ఎత్తును పెంచడం వల్ల మనరాష్ట్రరైతులు నష్టపోతారు. లక్షలాది ఎకరాలలో పంట ఎండిపోతుంది. అందుకే మేము కూడా బ్రతుకుతాము అంటే మీరు బ్రతకటానికి వీలు లేదు. మేము మాత్రమే బ్రతకాలి అంటున్నది కర్ణాటక ప్రభుత్వం. వాళ్ళ రాష్ట్రానికి చెందిన వ్యక్తి ప్రధానమంత్రిగా ఉన్నందున, అధికారంలో వాళ్ళకు సంబంధించిన వాళ్ళు ఉన్నారు కాబట్టి ఈ విధంగా వారు అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఇది అందరికీ అవమానం. కమిటీ ఇచ్చిన రిపోర్టును కూడా వారు ఖాతరు చేయడం లేదు. మన రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని ప్రతిపక్షాల పూర్తి సహకారం ఉంటుంది. బి.జె.పి. పార్టీ తరపున నేను కూడా ముఖ్యమంత్రిగారికి పూర్తి సహాయసహకారాలను అందిస్తాను. ఈ డ్యామ్ యొక్క ఎత్తును కాల్వలను త్రవ్వడం ఆపివేయడం. క్రస్టు గేట్లను వాటి ఎత్తును తగ్గించడానికి మన రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకున్నా వాటిని మేము బలపరుస్తాం.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- అధ్యక్షా, బచావత్ అవార్డు ప్రకారంమన రాష్ట్రం కర్ణాటక రాష్ట్రం కృష్ణా జలాలను 2000 సం॥వరకువాడుకునే హక్కువుందని అందరికీ తెలిసిందే. అయినా ఇందులో కర్ణాటక ప్రభుత్వం చేస్తున్న దుర్వినియోగాన్ని ఖండించవలసిన అవసరముంది. దీనిని ఆపమని మనం విజ్ఞప్తి చేసినా, వారు ఖాతరు చేయడం లేదు. ప్రధానమంత్రిగా ఉన్న శ్రీదేవగౌడ గారు జోక్యం చేసుకొని ఆపని చురుకుగా సాగడానికి కేంద్రనిధులు కూడా ఇవ్వడం బయటపడింది ఏది ఏమయినా యునైటెడ్ ఫ్రంట్‌కన్వీనర్‌గా ఉన్నమనగౌరవ నీయ ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రిగారితో చర్చించి ముఖ్యమంత్రుల కమిటీని ఏర్పాటు చేయించారు. ఆ ముఖ్యమంత్రులకమిటీ సిఫారసు మేరకు ఒక నిపుణుల కమిటీని వేసి. ఆ కమిటీ కర్ణాటకు పరిశీలన కోసం వెళ్తుంటే వారినిఅక్కడకు రావద్దని హెచ్చరికలు చేయడం జరిగింది. ఆ కమిటీ వెళ్ళి అన్ని వివరాలతో మన ముఖ్యమంత్రిగారితోనూ ఇతర ముఖ్యమంత్రులతోనూ చర్చించడం ఇవన్నీ మనకు తెలిసినవే. ఇప్పుడు కర్ణాటక ప్రభుత్వం డ్యామ్ గేట్లను 15మీ. వరకు పెంచడం జరిగింది. వారు డ్యాంను 524 మీటర్ల ఎత్తుకు పెంచితే దిగువ ప్రాంతమయిన మనకు నీరు అందుతుందన్న నమ్మకం లేదు. ఈ ఆల్మట్టి డ్యాం విషయంలో కర్ణాటక ప్రభుత్వం ఎత్తు పెంచరాదని మన శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. మన పార్లమెంట్ సభ్యులు ఈ విషయాన్ని పార్లమెంట్‌లో కూడా ప్రస్తావించడం కూడా జరిగింది. ఈ విషయంపై మనం ఇంకా పోరాటాన్ని కొనసాగిస్తున్నాము. ఇంత చేసినా కర్ణాటక ప్రభుత్వం తన పనులను ఆపకుండా డ్యాం ఎత్తు పెంచుకుని కాలువలను త్రవ్వుకుంటున్నది. ఈ డ్యాం నిర్మాణం కోసం రైతులు నుండి బాండ్ల రూపంలో కోట్లాది రూపాయలు కూడా సేకరించి ఖర్చుపెడుతున్నారు. ఈ విషయంలో మనకు అన్యాయం జరిగిందని మనం అంటుంటే. మాకు అన్యాయం జరిగిందని కర్ణాటక వారంటున్నారు. నేను చిన్నప్పుడు ఒక కథ విన్నాను. "ఈ సందర్భంలో ఆ కథ జ్ఞాపకమొస్తున్నది. అది తోడేలు -మేక పిల్ల కథ. ఒకవాగుపై ఉన్నతోడేలుకు క్రింద ఉన్న మేక పిల్లను తినాలనే ఆలోచన కలిగి ఆ మేకపిల్లతో నానీరు ఎంగిలి చేస్తున్నావు. ఇది మంచిది కాదు. ఈ రకంగా ఎంగిలిచేస్తే నేను నిన్ను చంపి తింటాను " అంది. ఆవిధంగా మాట్లాడిన తోడేలు మాటలకు మేక పిల్ల భయపడి
1.20 తోడేలా, అసలు నేను ఎంగిలి నీళ్ళే త్రాగుతున్నాను, నా ఎంగిలి నీకు రావడం లేదు.
మ॥ అన్నది. అప్పుడు తోడేలు మాట్లాడుతూ, అలా కాదు, నాకు నిన్ను తినాలనిపిస్తున్నది. అందుకే అలా అన్నానని చెప్పింది. ఆవిధంగా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది. వాళ్ళు ఆ డ్యాము ఎత్తును పెంచడం వల్ల మనరాష్ట్రరైతులు నష్టపోతారు. లక్షలాది ఎకరాలలో పంట ఎండిపోతుంది. అందుకే మేము కూడా బ్రతుకుతాము అంటే మీరు బ్రతకటానికి వీలు లేదు. మేము మాత్రమే బ్రతకాలి అంటున్నది కర్ణాటక ప్రభుత్వం. వాళ్ళ రాష్ట్రానికి చెందిన వ్యక్తి ప్రధానమంత్రిగా ఉన్నందున, అధికారంలో వాళ్ళకు సంబంధించిన వాళ్ళు ఉన్నారు కాబట్టి ఈ విధంగా వారు అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఇది అందరికీ అవమానం. కమిటీ ఇచ్చిన రిపోర్టును కూడా వారు ఖాతరు చేయడం లేదు. మన రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని ప్రతిపక్షాల పూర్తి సహకారం ఉంటుంది. బి.జె.పి. పార్టీ తరపున నేను కూడా ముఖ్యమంత్రిగారికి పూర్తి సహాయసహకారాలను అందిస్తాను. ఈ డ్యామ్ యొక్క ఎత్తును కాల్వలను త్రవ్వడం ఆపివేయడం. క్రస్టు గేట్లను వాటి ఎత్తును తగ్గించడానికి మన రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకున్నా వాటిని మేము బలపరుస్తాం.

شری محمد امان اللہ خان :۔ ہمارے چیف منسٹر صاحب الماٹی ڈیم کے تعلق سے بیان دیئے ہیں میں چیف منسٹر صاحب کو مبارکباد دیتا ہوں۔ اس مسئلہ کو پورے ہندوستان لیول پر ایک مسئلہ بنادیا۔ چیف منسٹر صاحب کی کوششوں کی وجہ سے وزیر اعظم مجبور ہوگئے ایک کمیٹی تشکیل دینے کیلئے۔ اس کمیٹی کے اندر چار منسٹرس ہیں۔ (۱) آسام (۲) بہار (۳) ٹاملناڈو (۴) ویسٹ بنگال۔ ایکسپرٹ کمیٹی نے بچاوت اوارڈ میں صاف طور پر لکھدیا تھا کہ ....٢٦٢ تک پانی کا استعمال آندھرا پردیش اور کرناٹک کس طریقہ سے کیا جائے۔ کرناٹک اسٹیٹ آندھرا پردیش کے ساتھ ناانصافی کرتے ہوئے الماٹی ڈیم کے لیول کو ٥٢٤.٥ اضافہ اٹھالیا ہے وہ تقریباً ٤-٥ میٹر اونچائی تک اٹھالیا ہے اور ابھی بھی کام چل رہا ہے۔ خود وزیر اعظم کرناٹک کے ہونے کی وجہ سے تکلیف ہورہی ہے۔ چندرا بابو نائیڈو صاحب کو میں مبارکباد دیتا ہوں ان کی جدوجہد کی وجہ سے ایک ایکسپرٹ کمیٹی بنائی تھی۔ اس کمیٹی نے بھی آندھرا پردیش کے حق میں اپنی رپورٹ دی ہے۔ وہاں پر کانگریس اور بی جے پی کے ممبرس ہیں وہ بھی ساتھ دیں گے۔ بی جے پی کے ممبرس پہلے بابری مسجد کیلئے کارسیوا کئے تھے۔ اب الماٹی ڈیم کیلئے کارسیوا کررہے ہیں۔ حالانکہ وہ ایک نیشنل پارٹی ہے۔ اسے چاہیئے کہ آندھرا پردیش کے ساتھ جو ناانصافی ہورہی ہے اسکے خلاف بی جے پی ممبرس کرناٹک کے خلاف کارسیوا کریں۔ بابری مسجد کو توڑنے کے لئے کارسیوا کئے تھے پھر اب کیوں کرناٹک کے خلاف کارسیوا کررہے ہیں۔ وہ ایک نیشنل پارٹی ہے اسے نیشنل لیول پر ایک پالیسی بنانے کی ضرورت ہے۔ کانگریس کے لوگ یہاں پر ہیں۔ یہ پارٹی بھی ایک نیشنل پارٹی ہے۔ سیتارام کیسری صاحب کو یہاں کے فیصلہ کے تعلق سے ان کے علم میں لائیں۔

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- ఇపుడు కూడా బాబ్రీ మసీదు అంటే ఇది మంచి పద్ధతి కాదు. మీరు అక్కడ మసీదును కట్టగలరా?మేముమాత్రం ఖచ్చితంగా అక్కడ బాబ్రీ మసీదును తొలగించి దేవాలయాన్ని కడతాం. ప్రతసారి బాబ్రీ మసీదంటే ఎలా సార్ ?

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :- మేము తప్పకుండా అక్కడ బాబ్రీ మసీదును కడతాం. ఈ చంద్రబాబు నాయుడుగారు అసెంబ్లీలో ఉంటే తప్పకుండా బాబ్రీమసీదును కడతాం.

శ్రీ సి.హెచ్.రాజేశ్వరరావు :- శాసనసభలో మత కలహాలు వద్దు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :- బాబ్రీ మసీదును మీరే కూలగొట్టారు కదా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- సార్, ప్రతిసారీ బాబ్రీ మసీదు, బాబ్రీ మసీదంటే మంచి పద్ధతి కాదని చెబుతున్నాను సార్.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :- చంద్రబాబునాయుడు గారు పవర్‌లో ఉంటే, ఆయన సహకారంతో మేము ఖచ్చితంగా మసీదును కడతామండీ.

(అంతరాయం)

కాంగ్రెస్ పార్టీ కూడా నేషనల్ లెవెల్‌లో ఉంది. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన విషయంలో ఈ ఎక్స్‌పర్ట్స్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం దానిని అమలు చేయడానికి ప్రయత్నం చేయండి.అక్కడ నిలబడి ఇలా చేస్తాం, అలాచేస్తాం అంటే చంద్రబాబునాయుడు గారు మాత్రం ఏమి చేస్తారు? జ్యోతిబసు గార్కి నా అభినందనలు తెలుపుతున్నాను. మనమంతా ఏమి చేయగలమో ఒకసారి ఆలోచించాలి. ఈ విషయంలో నేను చంద్రబాబునాయుడు గార్కి థ్యాంక్స్ చెబుతున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి :- అధ్యక్షా, ఆల్‌మట్టి డ్యాం గురించి గతంలో ఈ సభలో చర్చ జరిగినపుడు, శాసనసభ్యులందరూ కూడా, ప్రజల ఆందోళన, మా ఆందోళన వెలిబుచ్చడం జరిగింది. ఆ రోజున మన ముఖ్యమంత్రిగారి ఎఫర్ట్స్ వల్ల ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ ఏర్పాటు కావడం జరిగింది. వారు చెప్పిన కృషి వల్ల ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టును మనం ఒకసారి చదివితే, దాదాపు అది మనకు ఫేవర్‌గా ఉందనే విషయం తెలుస్తుంది. గతంలో ఇచ్చిన బచావత్ ట్రిబ్యునల్ అవార్డ్ ప్రకారం, కృష్ణానది మిగులు జలాలను రెండు వేల సంవత్సరాల దాకా పూర్తిగా వాడుకోవడానికి మనకు సర్వ హక్కులున్నాయి. మనం అనేక ప్రాజెక్టును కడుతున్నామని చెప్పి, అప్పర్ కృష్ణాలో కర్ణాటక ప్రభుత్వం ఈ ఆల్‌మట్టి డ్యామ్‌ను మొదలు పెట్టి దాదాపు పూర్తి చేసింది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆందోళనలు చేసి, ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చుకొని ఈ ఎక్స్‌పర్ట్స్ కమిటీని ఏర్పాటు చేయడం, నిజంగా మనం చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలపాలి. ఈ రిపోర్టు అన్ని విధాల అన్ని రకాల మనకు ఫేవరబుల్‌గా వచ్చింది. డ్యాము ఎత్తును 519.6 మీటర్ల కంటె ఎత్తుకు పెంచడానికి వీలు లేదని స్పష్టంగా తెలియచేశాడు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆల్ క్లియరెన్స్‌ల విషయంలో పర్మిషన్ ఇచ్చారు.

1.30 మ॥ ముఖ్యంగా చాముండి పవర్ కార్పొరేషన్‌కు ఇచ్చిన పర్మిషన్‌ను కూడా పునఃసమీక్షించుకోవడం జరుగుతోంది. వారు సర్‌ప్లస్ వాటర్‌ను ఇంకా వాడుకొంటామని చెప్పారు.కమిటీ రిపోర్టులో ఈ విషయం క్లియర్‌గా ఉంది. A quantity fo about 47 TMC (20 TMC under Telugu Ganga Project and 18TMC under SLBC) is proposed to be utilised out of the surplus in the Krishna System. The contention of Andhra Pradesh is that under Cl.V.-C of the Award of the Tribunal, Andhara Pradesh is at liberty to use the ramaining waters without acquiring prescriptive right. Andhra Pradesh also feels that no restriction has been placed by the Tribunal on construction of new works to utilise the remaining waters and that there is no restriction on Andhra Pradesh for the diversion of Krishna Waters outside the basin Telug Ganga Projcet etc.

Andhra Pradesh utilising the surplus waters of the Krishna under the projects mentioned above without acquiring any prescriptive rights apperars to be in order. However, this issue of Andhra Pradesh using the surplus waters may come up when the riparian States viz., Maharastra, Karnataka & Andhra Pradesh start discussions after 31st May, 2000 on sharing the surplus waters of the river Krishna. అందువల్ల ఈ సభ చేసే తీర్మానాన్ని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఖచ్చితంగా పాటించేట్లు చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఇక రెండవది ఈ ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టు ప్రకారం All the works pertaining to the Almatti project should be stopped forth with and the works relating the Stage I and Stage II should be kept in obeyance. అట్లాగే ఫైనాన్షియల్ సాంక్షన్ Should also be stopped immediately. అట్లాగే ముఖ్యమంత్రిగారు నేను కోరేది ఏమిటంటే వారు అక్కడికి వెళ్ళి దగ్గరుండి ఆ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి. అందుకు మా సహకారం పూర్తిగా ఉంటుంది. దానికి మరొక తీర్మానం పెట్టమని కోరుతున్నాను. లాస్ట్‌లో ఇంపార్టెంట్ మేటర్ మెన్షన్ చేస్తున్నాను. పేజ్ నెంబర్ 6 లో క్లియర్‌గా ఉంది. It is therefore not necessary at present to build a bigger storage of 227 TMC at Almatti Dam with top of shutters at 524.256m. When there is need/justification to raise the FRL on a future date such a raising of the FRL is technically feasible. అంటే 2 వేల సంవత్సరం తరువాత వారు కావాలంటే చేసుకోవచ్చు అని మెన్షన్ చేశారు. అందువల్ల మనం ఇమీడియట్‌గా యాక్షన్ తీసుకొనేందుకు ఇక్కడ తీర్మానం పాస్ అయిన తరువాత ముఖ్యమంత్రిగారు పర్సనల్‌గా వెళ్ళాలని మీద్వారా కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి (ఖైరతాబాద్) : - అధ్యక్షా, మా సస్పెన్షన్‌ను రివోక్ చేయగానే ఇప్పుడు మేము సభలోకి రావడం జరిగింది. రైతుల సమస్యమీద రెండు, మూడు రోజుల క్రితం మమ్మల్ని సస్పెండ్ చేస్తే రెండు రోజులు బయటే ఉన్నాం. ఈరోజున యాదగిరిరెడ్డి గారు,

చినమల్లయ్యగారు. విఠల్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగారితో మాట్లాడారు. వారు మాట్లాడిన తరువాత కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షం కాబట్టి ఈరోజు ఆల్‌మట్టి డ్యామ్‌పై జరిగే చర్చ ముఖ్యమైంది కాబట్టి మమ్ములను చర్చలో పాల్గొనమని కోరినమీదట మేము రావడం జరిగింది. ఈమధ్యనే మేము ఆల్‌మట్టి ఇష్యూను బయటకు తీయడం జరిగింది.

(అంతరాయం)

చెప్పేది వినండి, ఎందుకు తొందర పడుతున్నారు? గౌరవనీయులైన విఠల్ రెడ్డిగారు. బోడేపూడిగారు అమానుల్లాఖాన్. విద్యాసాగర్‌గారు మొదలైన ఫ్లోర్ లీడర్స్ మాట్లాడితే కాంగ్రెస్ వారు ప్రధాన ప్రతిపక్షం వారు కాబట్టి వారు కూడా పాల్గొనాలని కోరిన మీదట వారు మాకు వచ్చి చెప్పడం జరిగింది. అయితే మేము మొన్న రైతులపై పెట్టిన బూటకపు కేసుల్ని విత్‌డ్రా చేసుకొమ్మని కోరడం జరిగింది కాబట్టి ఆ రకంగా చేయాలని కోరడం జరిగింది. దీనిపై మాపార్టీ తరపున కోదండరెడ్డి, బాపిరాజు, జీవన్‌రెడ్డి, సురేష్ రెడ్డి మొదలైన వారితోమాట్లాడిన తరువాత హోం మినిష్టరు గారు కేసులను విత్‌డ్రా చేసుకొనేందుకు వాగ్ధానం చేశారని చెప్పారు. అందువల్ల మేము రావడం జరిగింది. అయితే ఇక్కడికి వచ్చిన తరువాత కూడా మీరు ఇక్కడ ఇద్దరు గౌరవ సభ్యులతో మాట్లాడించారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ముందే మాట్లాడడం మొదలు పెట్టారండీ..

శ్రీపి. జనార్ధన్ రెడ్డి :- ఏదిఏమైనా ఈ సమస్యకూ కరెంట్ సమస్యకూ లింక్ ఉంది. అందువల్ల ఆల్‌మట్టి డ్యామ్ వల్ల ఈ రాష్ట్ర ప్రజల నోట్లో మట్టి పడబోతున్నది. ఈ సమస్య తీవ్రతను గుర్తించి దీని గురించి చర్చించడానికి మేము ఇక్కడకి రావడం జరిగిందని మనవి చేస్తున్నాను. అసెంబ్లీలో ఈ రెజల్యూషన్ పెట్టడం ఇక్కడ ఆల్‌మట్టి గురించి చర్చించడం మొదటి సారి కాదు. 1996 మార్చి 22న కూడా రెజల్యూషన్ పెట్టడం జరిగింది. ఆనాడు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండింది. పి.వి. నరసింహారావుగారు ప్రధాన మంత్రిగా ఉన్నారు. కేంద్రంలో రంగయ్య నాయుడుగారు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నారు. ఇరిగేషన్ సెక్రటరీగా ఎం. ఎస్. రెడ్డి గారు ఉన్నారు. ఆరోజున అంటే పార్లమెంట్ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రిగారు ఇక్కడ రెజల్యూషన్ పెట్టి కేంద్రంలో ఆంధ్రరాష్ట్రానికి చెందిన పీవంతా ఉన్నప్పటికి ఈ రకంగా అన్యాయం చేస్తున్నారు. ఈ అన్యాయాన్ని ఎదుర్కొనేందుకు నేను ఎన్నిత్యాగాలైనా చేయడానికి సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చెప్పారు. అల్మట్టి డ్యామ్ వల్ల ఆంధ్రరాష్ట్ర ప్రజల నోట్లో మట్టి పడుతుంది. అంతేకాకుండా నాగార్జున సాగర్ హైడ్రో పవర్‌ప్రాజెక్ట్ శ్రీశైలం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఇవన్నీ పనికి రాకుండా పోతాయి. ఆంధ్రప్రదేశ్ అంధెరాప్రదేశ్‌గా మారిపోతుంది. కృష్ణనది నీటితో సాగయ్యే 35 వేల ఎకరాలకు నీరు అందక ఆ భూములన్నీ ఎడారి భూములుగా మారిపోతాయి. వచ్చే జనరేషన్ మనను క్షమించదు. కాబట్టి నేను ఎట్టి త్యాగానికైనా సిద్ధమేనని ఆనాడు ముఖ్యమంత్రిగారు అన్నారు.

(మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఆరోజున, పార్లమెంట్ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రిగారు ఈ విధంగా మాట్లాడడం జరిగింది. మీరు పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలోపెట్టుకొని ఈరకంగా మాట్లాడుతున్నారు. తప్ప నిజంగా రైతులను రక్షించాలన్న ఉద్దేశం మీకు లేదని మేము ఆనాడు చెప్పడం జరిగింది...

శ్రీమతి వై. సీతాదేవి. :- ఆల్‌మట్టి గురించి మాట్లాడమనండి.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :- ఆల్‌మట్టి గురించేమాట్లాడుతున్నాం.కూర్చోండి. మీరెందుకు తొందరపడుతున్నారు. ఆరోజున ముఖ్యమంత్రిగారు ఈవిధంగా చెప్పారు. ఇక్కడ రెజల్యూషన్‌ను పెట్టారు. నేను దేవుణ్ణి అయినా ఎదిరిస్తానన్నారు. ఆల్‌మట్టి నిర్మాణాన్ని ఎవిధంగానైనా ఆపుతామన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో గెలిచారు......

శ్రీ రెడ్డి సత్యనారాయణ (మాడుగుల) :- అనవసరంగా రెచ్చ గొడుతున్నారు.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :- మీరు రెచ్చగొడుతున్నారు మేము కాదు..

మిస్టర్ స్పీకర్ :- ఇంటరప్ట్ చేయకండి.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :- పార్లమెంట్ ఎన్నికల తరువాత యునైటెడ్‌ఫ్రంట్ గవర్నమెంట్‌లో దేవగౌడ గారుప్రధాన మంత్రి అయ్యారు. ముఖ్యమంత్రిగారు వారి పార్టీవారిని నలుగురిని కేంద్రంలో మంత్రులను చేయడం జరిగింది.పైగా వీరు యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా కూడా ఎన్నుకోబడ్డారు. అందువల్ల నలుగురికి కేంద్ర మంత్ర పదవులను ఇప్పించినట్టే ఆల్‌మట్టి డ్యామ్ సమస్యను కూడా ముఖ్యమంత్రిగారు పరిష్కరిస్తారని మేము అనుకున్నాం. కాని మేము 22 జూన్ వరకు కూడా చూశాం. ఈప్రభుత్వం ఎలాంటి చర్యా తీసుకోలేదు. అలాంటి సమయాన మేము మన రాష్ట్రానికి సంబంధించిన ప్రెస్ వారిని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ తరపున

1.40 ఆల్‌మట్టి డామ్‌కు తీసుకువెళ్ళడం జరిగింది. తరువాత అక్కడ చెప్పడం జరిగింది.
మ. పనిబాగా చురుకుగా జరుగుతోంది. ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వం మారిపోగానే, మాట్లాడకుండా ఊరుకోవడం జరిగిందనేది కూడా ప్రజలదృష్టికి తీసుకురావడం జరిగింది. దాని తరువాత ఫ్లోర్ లీడర్స్ అందరిని పిలిచి ఆల్‌మట్టి డామ్ గురించి చెప్పడం జరిగింది. చెప్పిన తరువాత, శ్రీ పి. నాగేశ్వరరావు, శ్రీ అమానుల్లాఖాన్, శ్రీ విద్యా సాగరరావు అందరు కలిసి ముఖ్యమంత్రి గారి దగ్గరికి వెళ్ళి ఆల్‌మట్టి డామ్ గురించి చెప్పడానికి వెళితే ఎందుకువచ్చారు. చెప్పండి అంటే, ఆరోజు ముఖ్యమంత్రి గారికి మా పార్టీ తరపున చెప్పడం జరిగింది మీరు ఆల్‌మట్టిడామ్ విషయంలో మీ రాష్ట్ర ప్రభుత్వం గాఢ నిద్రపోతున్నది. పట్టించుకోవడం లేదు. ఆల్మట్టి డామ్ కన్‌స్ట్రక్షన్ అవుతున్నది. మీకు నిద్ర లేపడానికి వచ్చామని చెప్పితే ఆరోజు మా మాటలు నమ్మలేదు. ప్రజలు నమ్మారు. మేము చెప్పింది నిజం అయింది. మేము చెప్పినట్లు ఆ రోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం గానీ అధికారులు గానీ గాఢ నిద్రపోతున్నారు అటువంటి పరిస్థితుల్లో పట్టించుకోవడం లేదు. అక్కడ ప్రాజెక్టు రేజ్ చేయడానికి పని బాగా జరుగుతున్నది. కార్యక్రమాలు బాగా జరుగుతున్నాయి. ప్రభుత్వం అసలు పట్టించుకునే పరిస్థితి లేదని మీ దృష్టికి తీసుకు వస్తున్నాము. అధ్యక్షా, రాష్ట్రముఖ్యమంత్రి గారికి ది. 17.2. 96 న మేము అడ్జరన్ మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది.

అన్నిపార్టీల వారు ఇచ్చారు. అల్మట్టి డామ్ పూర్తి అయిపోతున్నది. ఆ పనిని ఆపడం జరుగుట లేదని ఆ రోజు పేపర్లో వచ్చింది మీ దృష్టికి తెచ్చాము. ఇప్పుడు ఉన్న కేంద్ర మంత్రి గారు, శ్రీ జ్ఞానేశ్వర్ మిశ్రాగారు 11.7.96 న వారు ఇచ్చిన లిస్టిలో ఒక లెటర్ వుంది. వారు 17. 7. 96లో ముఖ్యమంత్రిగారికిలెటర్ వ్రాయడం జరిగింది. "Regarding proposl of Government of Karnataka to raise Almatti Dam (Upper Krishna Stage-II Project) to 1720 feet to create overaized reservoir"... The Stage I, envisaged construction of the Almatti Dam to crest level. of 509.00meter and Full Reservoir Level of 512.20 meter with 3.2 high radial gates over the crest for full utilisation 119 T.M.C. of water"... నాలుగు జూలై నాడే ఆరోజుల్లో కాంగ్రెస్ గవర్నమెంట్ కేంద్రంలో ఉన్నప్పుడు ఏమి చేశారు. అది ప్రక్కకు పెట్టి రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత. యునైటెడ్ ఫ్రంటులో దేవగౌడగారు ప్రధాన మంత్రి అయిన తరువాత మన రాష్ట్రం నుంచి కేంద్రంలో నలుగురు అయిన తరువాత ఏమి జరిగిందంటే 15.5 మీటర్లు రేడియల్ గేట్లకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. 15.5 రేడియల్‌గేట్లు అంటే 5.9 మీటర్లు క్రెస్టు లెవెల్ కన్‌స్ట్రక్షన్ చేసిన తరువాత దాంట్లో 15.5 మీటర్లు ఏడ్ చేస్తే 524. 5 మీటర్లు లెవల్ అయింది. దాని తరువాత. అంతకు ముందు 11 జూలైనాడు, 3.2 రేడియల్‌గేట్స్ కట్టడానికి పర్మిషన్ ఇచ్చారు. గతంలో కేంద్రమంత్రిగారు ఒప్పుకోవడం జరిగింది. ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉండి. అక్కడ కన్‌వీనర్‌గా ఉండగానే 15.5 మీటర్లు గేట్లకు పర్మిషన్ ఇస్తే తెలియదు ఎప్పుడు ఇచ్చారని చీఫ్ సెక్రటరీగారికి తెలియదు - ఆగష్టు 6న మీటింగులో ఉన్నారు. వారికి కూడా తెలియదు. ఆ లెటరు గురించి, ఆ పర్మిషన్ గురించి, 9 ఆగష్టున ప్రధానమంత్రిగారి దగ్గర ఢిల్లీలో మీటింగ్ పెడితే, అందరు ఫ్లోర్ లీడర్స్‌ను రమ్మంటే ముఖ్యమంత్రిగారు పక్షకు రమ్మంటే మేము వెళ్లాము. అప్పుడు లెటర్ చూసాము. ఆరోజు మేము లెటర్ చూసేవరకు ముఖ్యమంత్రిగారికి తెలియనిది మీ దృష్టికి తెస్తున్నాము. నలుగురు కేంద్ర మంత్రులు ఉండి, స్టీరింగు కమిటీకి కన్‌వీనర్‌గా ఉండి, ముఖ్యమంత్రిగా ఉండి ఏమి చేస్తున్నారు. ఆల్మట్టి విషయాలు తెలుసుకోలేకపోతే ఇంతకన్నా ముఖ్యమైనది ఏదైనా ఉందాయని మనవి చేస్తున్నాను. ఇదినిజంకాదా ? ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి? ముఖ్యమంత్రి గారికి లెటర్ ఇచ్చింది నిజం కాదా. లేదా? ఫ్లోర్ లీడర్స్ అంతా అక్కడ ఉన్నారు. ఈరోజు మాకు బాధ అనిపిస్తున్నది. సిగ్గు అనిపిస్తున్నది. లక్షావాలా అల్మట్టి విషయాలు కేంద్రంలో జరుగుతున్న సంఘటనలు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియకుండా ఉంది అంటే, ఎందుకు ఈ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు మీరు ? ఏ ప్రజలను ఉద్ధరిస్తున్నారు? రైతులకు కరెంటు ఇవ్వక బాధ పెడుతున్నారు. విద్యార్థులకు కరెంటు ఇవ్వక బాధపడుతున్నారు. రాష్ట్ర ప్రజలు, కార్మికులు బాధపడుతుంటే మీరు ఇంకా ఎవరిని ఉద్ధరిస్తున్నారు? రాష్ట్రాన్ని ఏమి ఏమి ఉద్ధరిస్తున్నారని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- అధ్యక్షా, గౌరవ కాంగ్రెసు పక్షం నాయకులు శ్రీ జనార్ధన్‌రెడ్డి గారి ఉపన్యాసం ఆల్మట్టి డామ్‌పై వింటున్నాము. సంతోషం - వీరందరి సస్పెన్షన్ రివోక్ కావడం, వారు రావడం జరిగింది. చర్చల్లో పాల్గొన్నప్పుడు వారి అనుభవాన్ని చర్చల్లో ఎవరూ కాదనడంలేదు. స్పందించబడాలి. ప్రతిస్పందించబడాలి. ఎవరు ముందు ఎవరు వెనుక అనే చర్చ కానేకాదు. ఈవిషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిన తరువాత మరుక్షణమే ఈ సమస్యను ఢిల్లీవరకు తీసుకెళ్ళి, ఢిల్లీలో ఉన్నటువంటి రాజకీయ గందరగోళ పరిస్థితుల్లో వారితో చర్చించి సలహాలు ఇచ్చి, తగుపరిష్కారం కొరకు ముఖ్యమంత్రిగారు తీసుకున్న చర్యల గురించి రిపేర్ చేసుకుంటే తప్పులేదు. ఎవరికి ఏమీ అభ్యంతరంలేదు. ఆనాడు అదివరకు తెలియకున్నా రాష్ట్రంలో, దేశంలో పెద్ద ప్రచారం జరిగింది. నిందించడం కాదు. ఇవాళమనకు ప్రమాదం జరుగుతున్నది. అందరిని కాదని, బచావతు అవార్డును తోసిరాజని కర్ణాటక ప్రభుత్వం అనేక ఏకోన్ముఖ చర్యలు తీసుకున్న సందర్భంలో ముఖ్యమంత్రిగారు తీసుకున్న చర్యలు మీకు అద్దంలో కనిపిస్తున్నట్లు కనిపిస్తున్నాయి. అభినందించపోయినా గాని, వ్యతిరేకమైన చర్చలు తీసుకొచ్చి రాజకీయం చేసి.ఇవాళ ఈ చర్చకు ఉద్దేశ్యం, ప్రధాన లక్ష్యం ఏమిటని నేను గుర్తు చేస్తున్నాను. ఏకోన్ముఖంగా మన ముఖ్యమంత్రిగారు తీసుకున్న చర్యలు ఇవాళ స్పష్టంగా బయటికి వచ్చింది అంటే, వారికృషి తప్ప ఇంకొకటి కాదు. ఆ కృషిని ఒక మాట వారిని మనం అభినందించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్ళి కేంద్ర ప్రభుత్వంతో ఒప్పించి ఈ అనుకూలమైన రిపోర్టును ఆధారంగా చేసుకుని పరిష్కారానికి పాటుపడాలిగానీ, రాజకీయం చేసే పద్ధతిలో ఏమాత్రం ఆమోదించడానికి వీలులేదు.

శ్రీపి. జనార్ధన్ రెడ్డి :- పెద్దలు శ్రీ రాజేశ్వరావుగారు అంటే మాకు చాలా గౌరవం ఉంది. వారు చెప్పిన మాటలు మిత్ర పక్షాలు కాబట్టి సపోర్టు ఇస్తారు ఏమో సపోర్టు చేయనీయండి. ఈ ఇష్యూలో మేము రాష్ట్ర ప్రజలకు ఉన్నది ఉన్నట్లు చెప్పడం మా బాధ్యత. ఈ రాష్ట్ర ప్రజలు నష్ట పోతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వల్ల నష్టపోతున్నారు. వారికి తెలియకుండా - వారి ఇష్టం వారు ఎట్లా మాట్లాడాలో మాట్లాడండి గాని, నేను చెప్తాతున్నదాని మీద నిజమా లేదు అని చెప్పమనండి దేనికైనా సిద్ధంగా ఉన్నాం. మేము చెప్పేది తప్పు వుందంటే చెప్పమనండి తప్పు ఉంటే విత్‌డ్రా చేసుకుంటామని మనవి చేస్తున్నాను. కాని, అధ్యక్షా, ప్రభుత్వానికి మద్దతుచేయాలని చిలుక పలుకులు మాకు పలకమంటే మేము పలికేది లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :- ఒక విషయం అధ్యక్షా, ఎగువ కృష్ణా డ్యామ్ ప్రారంభం అయినప్పటి నుంచి కమ్యూనిస్టు పార్టీ హౌసులో చెప్తూనే ఉంది. చెన్నారెడ్డి గారి హయాంలో, విజయ భాస్కరరెడ్డి గారి హయాంలో ఇవన్ని చెప్పడం జరిగింది. డామ్ ఎత్తు పెంచుతున్నారని మన రాష్ట్రానికి విపరీతంగా నష్టం సంభవిస్తుందని చెప్తూనే ఉన్నాం.ఉభయ కమ్యూనిస్టులం. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ఉంటే, అప్పుడు నిర్మించారు. ఇవన్ని జరిగాయి. కేంద్ర ప్రభుత్వం అప్పుడు చర్యలు తీసుకోలేదు. మేము, ఉభయకమ్యూనిస్టు పార్టీలుచెపుతూనే ఉన్నాం. కేంద్రాన్ని బలపరుస్తున్న సమస్య కాదు. ఇది ఆంధ్రప్రదేశ్

యొక్కసమస్య. దాని గురించి ఇప్పుడున్న ముఖ్యమంత్రిగారే చొరవ తీసుకున్నందువల్ల ఎక్స్‌పర్టు కమిటీ రిపోర్టు వచ్చింది. ఇది ఎట్లా పరిష్కారంచేసుకోవాలనే విషయం విస్మరించి రాజకీయ లబ్ధి పొందడానికి విమర్శలు చేస్తే సరైంది కాదు.

1.50 మ॥ శ్రీ పి. జనార్థన్ రెడ్డి :- అధ్యక్షా, నేను మనవి చేసేది ఏమంటే గౌరవ సభ్యులు విఠల్‌రెడ్డి గారికి, రాజేశ్వరరావుగారికి ముఖ్యమంత్రిగారుఇచ్చిన బుక్‌లెట్‌లోని లాస్ట్ పేజీలో చూడండి. లాస్ట్‌పేజీలో 509 మీటర్స్ క్రస్ట్ గేట్స్ లెవెల్. 3.2 మీటర్స్ రేడియల్‌గేట్స్ అని ఉంది. ఇది 11, జులై, 1996 వరకూ విజయభాస్కరరెడ్డిగారి టైంలో మాట్లాడారు. చెన్నారెడ్డి గారి టైంలో మాట్లాడారు. ఇప్పుడు ప్రాజెక్ట్ పూర్తి అవుతుంటే చంద్రబాబు నాయుడుగారిని ఇంకా సపోర్ట్ చేస్తామంటే, వారి ఇష్టం చెయ్యమనండి. అది వారి పార్టీ వ్యూ. వారి పార్టీ తరపున ఒకసారి ఒక విషయం గట్టిగా మాట్లాడతారు. మరొకసారి సపోర్ట్ చేస్తాము. ఒక ముఖ్యమంత్రిగారు ఉంటే అంటారు. చేసుకోనీ, అది వారి రాజకీయం. మాది రాజకీయం అనడం అవాస్తవం. లెటర్ చూడండి ఏముందో. 509 మీటర్స్ క్రస్ట్ లెవెల్ 3.2 మీటర్స్ రేడియల్ గేట్స్‌కి పర్మిషన్ ఉంది. జ్ఞానేశ్వర్ మిశ్రాగారు లెటర్ వ్రాసారు. విజయభాస్కరరెడ్డి గారు సి.ఎం అయిన తరువాత జనార్ధన్‌రెడ్డిగారు సి.ఎం.అయిన తర్వాత, చెన్నారెడ్డిగారు సి.ఎం. అయిన తర్వాత, ఇప్పుడు చంద్రబాబునాయుడుగారు సి..ఎం అయిన తరువాత లెటర్ వ్రాయడం జరిగింది. ఈ విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- మేము చెప్పే దానిలో తప్పు ఉంటే చెప్పమనండి. ఈరోజు రైతులు కరెంటు లేక ఇబ్బంది పడుతున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇది ఇట్లాగే అయితే ఆత్మహత్యలు కాదు హత్యలు అవుతాయి. జ్ఞానేశ్వర్ మిశ్రాగారు చెప్పారు. లాస్ట్‌పేజ్‌లో చూడండి.

మిస్టర్ స్పీకర్ :- ప్లీజ్, హియర్ మి.

శ్రీ పి. జనార్థన్ రెడ్డి :- మేము చెప్పింది తప్పుంటే ఏ శిక్షకయినా సిద్ధమే. అధ్యక్షా, మైక్ కట్ చేస్తే ఎట్లా ?

(ఇంటరప్షన్)

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :- ఎస్టిమేషన్ ఏ సంవత్సరంలో అయిందో చూడమనండి. వారు ఉండగానే..

మిస్టర్ స్పీకర్ :- విఠల్‌రెడ్డిగారూ కూర్చోండి.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ :- ఎస్టిమేషన్ అయిందంటున్నారు ఇప్పుడు ఒప్పుకుందామా చెప్పండి.

మిస్టర్ స్పీకర్ :- కంప్లీట్ చెయ్యనివ్వండి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- మాకు డైరెక్షన్ ఇచ్చి. ఇల్లా మాట్లాడండి, ముఖ్యమంత్రిగారిని అభినందించండి అంటే,ఇంత అన్యాయంగా ఉంటే ఎట్లా అభినందిస్తాము?జరిగే అన్యాయం జరుగుతుంటే ఎట్లా?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :- డోంట్ ఇంటరప్ట్....

శ్రీకన్నా లక్ష్మీ నారాయణ :- ఎవరు ఇంటరప్ట్ చేశారు?

మిస్టర్ స్పీకర్ :- ప్లీజ్ హియర్ మి. వినకుండా మాట్లాడతారేమిటి? It depends upon every Member but I can allocate only Five minutes. You please conclude within that time.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- ఎట్లా అవుతుంది ?

**Mr. Speaker:-** I cannot give more than that. Let him complete Rajeswara Rao garu. Let him complete please.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- ఒక్కసారి కాదు మూడుసార్లు తీర్మానం చేశాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- అధ్యక్షా, ......

మిస్టర్ స్పీకర్ :- రాజేశ్వరరావుగారూ, వారిని పూర్తి చెయ్యనివ్వండి . ప్లీజ్

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- మేము మాట్లాడేటప్పుడు వారు లేస్తే ఎట్లా? ఎన్నిసార్లు పాయింట్ ఆఫ్ సబ్మిషన్? వారికేం బాధ? ముఖ్యమంత్రి గారు అన్నారు. వారికేం పోయింది?

మిస్టర్ స్పీకర్ :- రాజేశ్వరరావు గారూ. వారిని కానివ్వండి. తరువాత మీరు మాట్లాడండి.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :- గౌరవ సభ్యులు జనార్ధన్‌రెడ్డిగారు చెప్పారు. వారుచెప్పింది అంగీకరిస్తాను. అంగీకరిస్తాను అనేది మరీ మరీ చెబుతున్నాను. రెండు, మూడు సార్లు చెబుతున్నాను. జ్ఞానేశ్వర్ మిశ్రా గారి లెటర్ ఆ డేట్‌వారు చెప్పింది సరిగా ఉంది. అప్పటి వరకూ కాంగ్రెస్ గవర్నమెంట్ లేదు. మరొక గవర్నమెంట్ వచ్చింది. రాసిన దానిలో సబ్‌స్టెప్స్ చూడండి. వాక్యం చూడండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- మేము చెప్పిన తరువాత వారిని చెప్పమనండి.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :- ఇది స్టేజ్ - 1 కి సంబంధించినది. అది వరకు కథ జరిగింది.

(ఇంటరప్షన్స్)

ముఖ్యమంత్రి ప్రకటన.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- ఏమిటిది వారుమంత్రిగారా, ముఖ్యమంత్రిగారా? వారు సమాధానం చెప్పడమేమిటి?

శ్రీ కె. బాపిరాజు (అత్తిలి) :- ముఖ్యమంత్రిగారికి వదలమనండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- స్టేజ్ 1 గురించి జరిగిన కథ ఆ పరిస్థితిలోజరిగిందని చెప్పారు. అంతకు ముందు జరిగిన చరిత్ర అంతకుముందు జరిగిన కద ఉండాలి. స్పష్టంగా చెప్పారు. స్టేజ్ -1 గురించి గౌరవ సభ్యులకు నిర్ధారణ చేయడం జరిగింది దానిగురించి వారు ఉత్తరం వ్రాశారు.

(ఇంటరప్షన్)

అధ్యక్షా, నేను మీ ఆమోదంతో మాట్లాడుతున్నాను

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- పర్మిషన్ ఇవ్వకుండా మాట్లాడుతున్నారు.

శ్రీసిహెచ్. రాజేశ్వరరావు :- వారి సంతృప్తి కోసమే చెబుతున్నాను. వారు చూసి వచ్చిన తరువాతే చేశారు. కానీ ఈరోజు సమస్య ఏమిటి?

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- ఇదిప్రక్కకు పెడదాము. మేము సస్పెండ్ అయి తిరిగి వచ్చేలోగా రాజేశ్వరరావు ముఖ్యమంత్రి అయ్యారా, మంత్రి అయ్యారా నాకు తెలీదు. ఆయనకు ఏదయినా పదవి ఇచ్చారేమో నాకు తెలీదు. ఎందుకు ఇంత సపోర్ట్ చేస్తూ, మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. నేను ముఖ్యమంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను. 15.5 మీటర్స్ రేడియల్ గేట్స్‌కు పర్మిషన్ జులై, 4 వ తేదీ, 1996న సెంట్రల్ గవర్నమెంట్ పర్మిషన్ ఇచ్చినప్పుడు మీకు తెలియదా? ఇచ్చారా లేదా? ఎప్పుడయితే ఢిల్లీలో వారి ఛేంబర్ లోమీటింగ్ పెట్టి ప్రతిపక్ష నాయకులను పిలిస్తే, ఆ కాపీని మేము మీ చేతికి ఇచ్చామా లేదా? ఆ కాపీని అందించిన తరువాతనే అక్కడి మీటింగ్‌లో ప్రధాన మంత్రిగారికి చూపి 15.5 మీటర్స్‌కు రేడియల్ గేట్స్‌కు పర్మిషన్ ఇచ్చారని చెప్పారు . అవునా. కాదా? రెండు సార్లు రెజల్యూషన్ పాస్ చేశాము. ఇది కొత్తది కాదు. రెండు సార్లు ముఖ్యమంత్రిగారు, కాంగ్రెస్‌పార్టీ మీద ఎంత దుమ్ము పొయ్యాలో అంతా పోశారు. 22 మార్చి 1996న రెజల్యూషన్ పెట్టినప్పుడు చాలా మాట్లాడారు. తరువాత ఆల్‌మట్టి గురించి మరచి పోయారు. మా పార్టీ తరపున రెయిజ్ చేసినప్పుడు మాత్రమే మేము వెంటపడి తరువాతనే సెంట్రల్ గవర్నమెంట్ తో మాట్లాడతామని అన్నారు. ఈరోజు రేడియల్ గేట్స్ విషయంలో 15.5 మీటర్స్‌కి పర్మిషన్ వారికిచ్చారు. పెద్దలకు మనవి చేస్తున్నాను. రెండు సార్లు రిజల్యూషన్ ఢిల్లీకి పంపాము. ఏమని ? వెంటనే పనిని ఆపాలని. 22 మార్చిన 17 జులై, 1996 న రెజల్యూషన్స్ పాస్ చేసి ఢిల్లీకి పంపితే పని ఆగిందా? రాజేశ్వరరావుగారిని కాదు.ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. ఆ పని ఆగిందా? ఆల్‌మట్టి డ్యాం ఎంత హైట్ కట్టాలో అంతా కడుతూ పోతున్నారు. ఇరిగేషన్ యాక్సిలరేషన్ ఫండ్ అన్నారు. 40 కోట్లు ప్రధానమంత్రిగారు రిలీజ్ చేస్తే ముఖ్యమంత్రిగారు -వారిని దాని గురించి అడిగితే అదేం లేదు అన్నారు. అయినా చిట్టచివరికి ఆల్ మట్టి డ్యాంకు ఆ డబ్బు రిలీజ్ చేసిన సంగతి వాస్తవం కాదా అనేది

ముఖ్యమంత్రిగారు చెప్పాలి. పని యుద్ధప్రాతిపదిక మీద జరుగుతోంది. ఇప్పటికే రాష్ట్ర ప్రజలుకరెంటు లేదని బాధ పడుతున్నారు. ఆల్మట్టి కడితే రాష్ట్ర ప్రజల నోట మట్టే. 22 మార్చిన 96 లో ఏం మాట్లాడారో ప్రొసీడింగ్స్ చూడండి. వాస్తవంగా ఉందా. లేదా. అనాడు వారు చెప్పారు. నాగార్జునసాగర్ పవర్ ప్రాజెక్టు, శ్రీశైలం పవర్ ప్రాజెక్టు మూత పడతాయి. అని, రాష్ట్రం చిమ్మచీకటి అవుతుందని అన్నారు. ఏవిధంగా పరిష్కారం చేస్తారు? కేంద్రంలో మీ మాట వినే వారున్నారా? ప్రధానమంత్రిగారు మీకు విలువ ఇస్తున్నారా? నేను మనవి చేసేది ఏమంటే లక్డావాల రిపోర్టు విషయంలో విభేదించి, స్టేట్‌మెంట్ ఇస్తే రూరల్ డెవలప్‌మెంట్ మినిష్టర్ కేంద్రంలో ఉన్న ఎర్రంనాయుడు గారు శ్రీకాకుళంలో చెప్పారు. చాలామంచిది. రాష్ట్రంలో పేదతనం లేదని చెప్పడం జరుగుతోంది. తప్పుకాదు అన్నారు. మీ దృష్టికి తెస్తున్నాను. సెంట్రల్ గవర్నమెంట్‌లో తెలుగుదేశం పార్టీకి చెందిన మంత్రులు నలుగురు ఉండి కూడా ఏం చేశారు?

మిస్టర్ స్పీకర్ :- కంక్లూడ్ చెయ్యండి.

శ్రీపి. జనార్ధన్ రెడ్డి :- ముఖ్యమంత్రిగారు అక్కడ కన్వీనర్‌గా ఉన్నారు, జ్యోతిబసు కమిటీ వేశారు. బీహార్, అస్సాం, తమిళనాడు ముఖ్యమంత్రులతో కమిటీ వేశారు. ఎక్స్‌పర్ట్ కమిటీ అని ఆఫీసర్స్‌తో వేశారు. అక్కడ గల ముఖ్యమంత్రి వారిని రానివ్వద్దని చెబితే ముఖ్యమంత్రిగారు నోరు మూసుకుని ఉన్నారు. ఏం మాట్లాడలేదు. పటేల్‌గారు ఇక్కడికి - శ్రీశైలం వచ్చి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాజకీయం చేస్తున్నారు. అంటే కూడా ఏమీ మాట్లాడలేదు. ఆయన మన రాష్ట్రానికి వచ్చి అన్నా. నోరు మూసుకుని ఉంటే ఎవరు రక్షిస్తారు?

2.00 మిస్టర్ స్పీకర్ :- కన్‌క్లూడ్ చేయండి.
మ॥

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- అధ్యక్షా, నేను మనవి చేసేది ఏమంటే..

**Mr. Speaker:-** Then, I have to stop you.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- ఇప్పుడు బచావత్ అవార్డు ప్రకారం మహారాష్ట్రకు 560 టి.ఎం.సి లు కర్నాటకకు 700 టి,ఎం.సిలు, ఆంధ్రప్రదేశ్‌కు 800 టి.ఎం.సి వాటర్‌ఎలకేషన్ చేయడం జరిగింది. ఈ ఎలొకేషన్ చేసిన తరువాత ఆల్‌మట్టి డ్యామ్ కట్టడం జరుగుతోంది. దాని తరువాత నారాయణ్‌పూర్ ప్రాజెక్టు ఉంది. ప్రధానమంత్రి దేవగౌడ అయిన తరువాత ఇంకా రెండు ప్రాజెక్టులు శాంక్షన్ చేయడం జరిగింది. అక్కడ 15 షుగర్ ఇండస్ట్రీలకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఇప్పటి ముఖ్యమంత్రి గారు కాంగ్రెస్ గవర్నమెంట్‌లో ఇటువైపు కూర్చున్నప్పుడు విజయభాస్కరరెడ్డి గారు, చెన్నారెడ్డి గారు, జనార్ధన్‌రెడ్డి గారు ఢిల్లీకి పోతున్నారని చెప్పారు. ఇప్పుడు సంవత్సరంలో ఆరు నెలలు 100సార్లు ఢిల్లీకిపోయి రావడం జరిగింది. ఎన్నో సార్లు ఢిల్లీకి పోయి వచ్చిన ముఖ్యమంత్రి ఈ రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను ఏమి ఉద్ధరించారు.

(అంతరాయం)

వారి గౌరవ శాసనసభ్యులే చెప్పడం జరిగింది. మాకు దొరకకుండా పెరిగి పోతున్నారని అంటే ఎక్కడ పెరుగుతోంది, ఎవరి కొరకు పెరుగుతున్నవి? అటు వారి శాసనసభ్యులకు

అందకుండా మన రాష్ట్ర ప్రజలకు అందుబాటులో లేకుండా, రాష్ట్రాభివృద్ధికి అందుబాటులో లేకుండా పోతున్నారు. ఢిల్లీకి ఎన్ని సార్లు మళ్ళీమళ్ళీ పోవడం ఎందుకో నాకు అర్థం కావడం లేదు.

(అంతరాయం)

**Mr. Speaker:-** Please resume you seats.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి :- పి.వి. నరసింహారావు గారు 5 సంవత్సరాలు ప్రైం మినిస్టర్‌గా ఉన్నారు, రాష్ట్రానికి ఏమి చేశారు? 420కేసులు కూడా వారిమీద పెట్టిన ఘనత ఉంది.

(అంతరాయం)

**Mr. Speaker:-** He has to conclude.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- మీరేమి చేస్తున్నారో చెప్పండి

(అంతరాయం)

శ్రీ పి. రామస్వామి (మహారాజ్ గంజ్ ):- ఇప్పుడు రెండు గంటలు దాటింది అధ్యక్షా.

**Mr. Speaker:-** He has to conclude his speech. I cannot extend. There are other Member to speak. He has to conclude his speech otherwise I will close. Within one minute, you have to conclude.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- ఆల్‌మట్టి డ్యాంపైన ఇంకా రెండు ప్రాజెక్టులు కర్నాటక ప్రభుత్వం మొదలు పెట్టడం జరిగింది. ఆ పేర్లు కూడా మీ దృష్టికితీసుకు వస్తున్నాను.సిగ్గపాదవల్లి. ఎగ్గూరు ఈ రెండు ప్రాజెక్టుల పని ప్రారంభం అయింది. అంతే కాకుండా 15 షుగర్ ఇండస్ట్రీస్‌కు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. వాదాపు 3 లక్షల ఎకరాలతో చెరుకు పంట వేసుకోవడానికి నీరు కావాలి., ఇంకా 100 టిఎం.సి లవాటర్ వారు వినియోగించుకుంటారు. ముఖ్యమంత్రి గారికి ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. ఎన్ని త్యాగాలయినా చేస్తాము. దేనికైనా సిద్ధం అని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు దేవగౌడ గారు వారి రాష్ట్రానికి ఎంతో జాగ్రత్తగా చేసుకుంటూ ఆల్‌మట్టి డ్యామ్ కాని, ఇంకారెండు ప్రాజక్టులు ఇస్తూ 15 షుగర్ ఇండస్ట్రీలకు పర్మిషన్ ఇస్తూ అప్పర్ కృష్ణా దగ్గర వచ్చే నీరు రాకుండా ఆపడానికి సర్వ విధాల ప్రయత్నం చేస్తుంటే కేంద్రంలో ఉన్న4 మంత్రులు ఏమి చేస్తున్నారు? ముఖ్యమంత్రిగారు ఏమి చేస్తున్నారు ? ఆల్‌మట్టి డ్యామ్ పని పూర్తి అయింది. ఇక్కడ చర్చ వట్టిగాచేస్తూ ఈరోజు మన రాష్ట్రంలో రైతులు ఎలక్ట్రిసిటీ కొరకు, పవర్ షార్టేజ్ లో వోల్టేజి గురించి ఏదయితే చర్చ జరుగుతున్నదో దానిని డైవర్ట్ చేయాలని ఈరోజు దీనిని పెట్టారు. మీకు చిత్తశుద్ధిలేదు. డైవర్షన్ చేయాలని ఉంది. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఎప్పుడైతే అసెంబ్లీ మొదలయిందో..

మిస్టర్ స్పీకర్ :- నో ప్లీజ్. ఐయామ్‌సారీ, మిస్టర్ దయాకర్ రెడ్డి..

శ్రీపి. జనార్ధన్ రెడ్డి :- రెండు నిమిషాలు ఇవ్వండి.

**Mr. Speaker:-** I am sorry. No. Please. You are the leader of the Party.

శ్రీ కె. దయాకర రెడ్డి (అమరచింత) :-స్పీకర్ సర్, దయచేసి చెప్పనివ్వండి. ఈ సబ్జెక్టు మీద మాట్లాడడానికి ఎంత అవకాశం ఇస్తారు ? డైవర్ట్ అయి మాట్లాడితే ఎంత సమయం ఇస్తారో నాకు చెప్పాలి. ఇప్పటికే 40 నిముషాలయింది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- మీ ద్వారా మనవి చేసేది ఈ రోజు ఈ చర్చ డైవర్షన్ గురించి ముఖ్యమంత్రి గారు పెట్టడం జరిగింది కాబట్టి వీరికి చిత్త శుద్ధి లేదు. నిజంగా చిత్తశుద్ధి ఉన్నట్లయితే రెండు సార్లు రిజల్యూషన్ పెట్టినప్పుడు రాష్ట్ర ప్రభుత్వంలో అన్ని పార్టీలు సహకరిస్తామని చెప్పినప్పుడు, సపోర్టు చేస్తాము. అన్నా కూడా ఎందుకు ముఖ్యమంత్రి వెనుకకు పోయారు ?ఆల్ మట్టి డ్యామ్ హైట్ పెరిగిపోయింది. దీనిని ఆపే శక్తి ఎవరికి లేదు.

**Mr. Speaker:-** You have to conclude.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు దేవగౌడ తో కొల్యూడ్ అయి ఈ రాష్ట్ర ప్రజలను మోసం చేయడం, దగా చేయడం తప్ప ఏమీ లేదు. ఆల్‌మట్టి డ్యామ్ కట్టినట్లయితే సుమారు 35 లక్షల ఎకరాల సాగు భూమి..

**Mr. Speaker:-** You have to conclude. I cannot extend.

శ్రీ కె. దయాకర రెడ్డి :- గత సంవత్సర కాలంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రజల దృష్టికి తీసుకు వచ్చి. నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్ దృష్టికతీసుకు వచ్చి..

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- ఒక్క నిమిషం ఇవ్వండి. సర్.

**Mr. Speaker:-** You are the leader of the party.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- 35 లక్షల ఎకరాల్లో సాగు చేసుకునే భూమి ఎడారి క్రింద,బంజరు భూములుగా మారిపోతుంది. నాగార్జున సాగర్ కాని శ్రీశైలం పవర్ ప్రాజెక్టు కాని మూతపడి పోయి చిమ్మచీకటి అయిపోయే పరిస్థితి ఉంది. ఈ రాష్ట్రం ఎంత ఇబ్బందుల పాలవుతున్నదో అంతకన్నా ఎక్కువ ఇబ్బందులు ఈ ముఖ్యమంత్రి నాయకత్వంలో కాబోతున్నదని మనవి చేస్తున్నాను. పూర్తి అసమర్థులు ఎలా కంటిన్యూ అవుతారో మాకు అర్థం కావడం లేదు. ఈ ముఖ్యమంత్రి.

శ్రీ కె. దయాకర్ రెడ్డి :- అధ్యక్షా, గత సంవత్సర కాలంగా రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని సభ ద్వారా ప్రజల దృష్టికి తీసుకు రావడానికి తీర్మానం ద్వారా ప్రయత్నం చేస్తున్నారు. 1976లో ఈ ప్రాజెక్టు ప్రారంభం అయితే 26 సంవత్సరాలుగా నిద్రపోయిన ప్రభుత్వాలు, ఆ ప్రభుత్వంలో పనిచేసిన నాయకులు వివిధ స్కాములలో ఇరుక్కొని రాష్ట్ర ప్రభుత్వాలను దెబ్బ తీస్తున్న పరిస్థితిలో గత సంవత్సర కాలంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమే ఈ ఇష్యూ 1996 లో ఈ సభ దృష్టికి తెచ్చిన దానిని ఈ రోజు ఇగ్నోరెన్స్ స్థాయి నుంచి ఎవిడెన్స్ స్థాయికి తీసుకు వచ్చిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిది, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిది అనిచెప్పక తప్పదు.

20 సంవత్సరాలుగా జరుగుతున్నదని చెబుతున్నారు. అధికారంలో ఉన్నారు. వారు ఎక్కడా ఎవిడెన్సు కూడా ఎస్టాబ్లిష్ చేయలేక పోయారు. కాగితాలు కాని. జరుగుతున్న అన్యాయం కాని సంపాదించి సభ ముందు పెట్టలేక పోయారు. ఎప్పుడు కూడా సభలో చర్చించలేక పోయారు. ప్రజలలోకి తీసుకు వెళ్ళలేకపోయారు. ఒక సంవత్సర కాలంగా మాత్రం ఈ ఇస్యూ హైలైట్ అయింది. చంద్రబాబు నాయుడు గారు ప్రెస్‌లో వచ్చిన దానికి పట్టుకుని ఎక్కడ అన్యాయం జరుగుతుందోనని ఎందుకు వీళ్ళు పబ్లిక్ ఇస్యూక్ పోతున్నారోనని తక్షణమే స్పందించి ఢిల్లీలో అధికారులను పెట్టడం, దీనికి అనుసంధానం చేయడం, తనకున్న రిపోర్ట్ ద్వారా నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్ మీద వత్తిడి తీసుకురావడం తద్వారా ఇగ్నోరెన్స్ స్థాయి నుంచి ఎవిడెన్స్ స్థాయికి తీసుకు రావడం, ముందు పెట్టడం ద్వారా సభ మొత్తం అభినందిస్తున్నదనుకుంటే కొంత మంది స్వార్థ రాజకీయాల కొసం దానిని మర్చిపోతున్నారు. మళ్ళీ డైవర్ట్ చేస్తున్నారు సర్. ఈ రోజు ఈ ఎవిడెన్సు దొరికింది. ఈ యొక్కకమిటీ రిపోర్టు ద్వారా స్పష్టంగా ఎవిడెన్సు దొరికింది. దానిని పక్కన పెట్టి రాష్ట్ర ప్రజలను దెబ్బ తీయవద్దని ఈ సభ ద్వారా అందరినీ కొరుతున్నాను. ఇన్ని రోజులు మనకు మాట్లాడడానికి అవకాశం లేదు. ఎవిడెన్స్ లేదు. ఈ కమిటీ రిపోర్టు ద్వారా మనం చేస్తున్న పని సక్రమంగా ఏదయితే సర్‌ప్లస్ వాటర్ మనం వాడుకోవడానికి హక్కు లేదు. ఈ డ్యామ్ కట్టుకోవడానికి హక్కు లేదు. అందుకని మేము ఆల్‌మట్టి ఆపం అనే వాదన ఒక సంవత్సర కాలంగా ఈ ఇష్యూ లేవనెత్తినపుడు కర్నాటక ప్రభుత్వం చేస్తున్న వాదనలో పసలేదని మనం చేసేది కరక్టని ఈ యొక్క ప్రాజెక్టులు క్రింద లెవెల్లో కట్టుకునే తెలుగు గంగ కాని మిగతా ప్రాజెక్టులు కాని మనం సర్‌ప్లస్‌వాటర్ వాడుకోవడం కరక్టని. మన కన్‌స్ట్రక్షన్ కూడా కరక్టని క్లియర్ కట్‌గా ఎవిడెన్స్ మనకు దొరికింది. దానికి ఇప్పుడు మనకు బేస్ ఉంది. "Andhra Pradesh utilising the surplus waters of the Krishna under the projects mentioned above without acquiring any prescriptive rights appears to be in order. However, this issue of Andhra Pradesh using the surplus waters may come up when the riparian States viz., Maharastra, Karnataka and Andhra Pradesh start discussions after 31st May, 2000 on sharing the surplus waters of the River Krishna." 2000 తర్వాత కూడా ఈ మిగులు జలాలపై ఒక్క ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే హక్కు ఉంది. ఇది ఇక్కడ ఎస్టాబ్లిష్ అయింది. ఎందుకంటే 2000 తర్వాత. కొత్త ట్రిబ్యునల్ వుంటే, ఏ రాష్ట్ర మయినా కోరితే. అది ఏర్పడితే. ఆ ట్రిబ్యునల్ పని చేసి తీర్పును ఇస్తే. ఇచ్చేంతవరకు కూడా ఈ రాష్ట్రానికి మాత్రమే ఈ మిగులు జలాలపై హక్కు ఉందని ఇక్కడ ఎవిడెన్స్ ఎస్టాబ్లిష్ అయివున్నది. ఇన్ని రోజుల మనం దీనిని ఎస్టాబ్లిష్ చేయలేకపోయాం సార్. మీరు క్రింద ప్రాజెక్టులు కడుతున్నారు కాబట్టి మేము కూడా కడతామని ఏవిధానాన్ని అయితే వాళ్ళు చేస్తున్నారో దాన్ని ఈ ట్రిబ్యునల్ ద్వారా బయటకు తీసుకు రాగలిగాం. దీన్ని ఎందుకు డైవర్ట్ చేస్తున్నారో సభ్యులను అడుగుతున్నాను.

1976 లో మనకు ఈ తీర్పు వచ్చింది. కృష్ణా బేసిన్‌కు. సంబంధించి ఈ తీర్పు వెలువడింది. 1978లో మొట్ట మొదటసారిగా బచావత్ ట్రిబ్యునల్ తీర్పుకు విరుద్ధంగా

ప్లానింగ్ కమిషన్. ఏదో వ్యవసాయం చేసుకోవడానికి అంటే అనుమతి ఇచ్చింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు 18 సంత్సరాలు అయింది. 18 సంవత్సరాలలో ఎపుడూ కూడా చర్చకు రాలేదు. ఈ సభలో ఎవ్వరూ కూడా ఎవిడెన్స్ ఎస్టాబ్లిష్ చేయలేదు. ఎవిడెన్స్ కాదు గదా, తప్పు జరుగుతోందనే వాస్తవాన్ని గుర్తించి ఎవరూ మాట్లాడలేదు. ఎందుకంటే వాళ్లకు టైము లేదు. వారానికొ, నెలకో ముఖ్యమంత్రి మారాలి, మంత్రులు మారాలి. స్కాముల్లో ఇరుక్కొని జైళ్లకు పోకుండా బయటపడాలి. ఈవిధంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ ప్రభుత్వం ఇపుడు ఎస్టాబ్లిష్ చేసిన ఎవిడెన్స్ మీద మనం ముందుకు పోవలసిన అవసరం ఉంది. ఈ రాష్ట్రం మొత్తం అంతా కూడా ముఖ్యమంత్రి గారి వెంబడి ఉంది. ఈ విషయంలో సపోర్టు చేయాలి. రాజకీయాలకు అతీతంగా పూర్తిగా మనం సపోర్టు చేయాలి. దెబ్బతిన్న రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తిరిగి మళ్లీ కాపాడుదాం. దయచేసి దొరికినటువంటి ఎవిడెన్స్‌ను డైవర్ట్ చేయకండి. ఈ 18 సంవత్సరాలలో ఎవరయినా ప్రయత్నం చేసినా, ఏ ముఖ్యమంత్రి అయినా ఇంతమాత్రం చొరవ తీసుకొని చేసినట్లుంటే, ఈ పత్రాలు ఎపుడో దొరికేవి. ఈ రైట్స్ కూడా ఎస్టాబ్లిష్ అయ్యేవి. కాని ఎవరూ చేయలేదు.

ఇప్పుడు కొంతమంది సభ్యులు మాట్లాడారు. ప్రక్కన ఉన్నటువంటి కర్ణాటక స్టేట్‌లో అందరూ శాసనసభ్యులు ఒక స్టాండ్‌ను తీసుకున్నారు. అత్యధిక పార్లమెంట్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. కాని ఒత్తిడి తీసుక రాలేక పోయారు. మళ్ళీ ఇక్కడ ఒక ఒకంగా మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రయోజనాలను ఎవరు దెబ్బ తీస్తున్నారు? ఎవరు రాజకీయం చేస్తున్నారో ఒకసారి ఆలోచించాలి. ఇప్పటికైనా, రాష్ట్రంలో ఉన్నటువంటి పేద ప్రజానీకాన్ని కాపాడటానికి, రైతుల ప్రయోజనాలను కాపాడడానికి ప్రభుత్వానికి సపోర్టు చేయండి. ఇదే కాకుండా ఇంకా మీదగ్గర ఏదయినా ఎవిడెన్స్ ఉంటే అందించండి. ప్రభుత్వానికి సపోర్టు చేయండి. గతంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు చాలా అన్యాయం చేశాయి. దొంగతనాల ద్వారా, దొడ్డిదారిలో, రాజకీయ నాయకులు, అదికార్లు కుమ్మక్కై ఈ విధంగా జరిగింది. ఇటువంటి కుమ్మక్కులు ఏ విదంగా బయటకు వస్తాయో మీకు తెలుసు. అన్యాయాలను బయటకు తీయండి. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడండి. ఆవిధంగా ప్రభుత్వానికి సపోర్టు చేయాలనికోరుతున్నాను. 20 సంవత్సరాల తర్వాత దానిని మళ్ళీ ఈరోజు ముఖ్యమంత్రిగారు అధికార్లు గాని అడ్వకేట్లు గాని ఎస్టాబ్లిష్ చేసిన ఈ ఎవిడెన్స్‌ను పోగొట్టుకోకుండా మళ్లీ ఇగ్నోరెన్స్ స్థాయిలోకి తీసుకపోకుండా దీన్ని సరిదిద్దాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. రామస్వామి :- అధ్యక్షా, ఇప్పుడు అక్కడ డ్యాము ఏ హైట్‌లో పని జరుగుతుందో ఎవరూ కూడా చెప్పలేదు. ముఖ్యమంత్రిగారు గాని, ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టులో గాని ఈ డ్యాముకు సంబంధించి పని ఏ ఎత్తులో జరుగుతోందో తెలియ చేయలేదు. అక్కడ ఏ స్థాయిలో పనులు జరుగుతున్నాయి? వాటిని మనం ఆపగలమా? లేదా అని ఆలోచించకుండా, ఇక్కడ అనవసరంగా మనం ఎందుకు చర్చ జరుపుతున్నామో అర్థం కావడం లేదు. ముఖ్యమంత్రిగారు డ్యాముకు సంబంధించి పనులు ఏ హైట్‌లో జరుగుతున్నాయో స్పష్టంగా చెబితే సబబుగా ఉంటుందని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- చెబుతారు లెండి, రిప్లైలో చెబుతారు. దయచేసి కూర్చోండి.

శ్రీ పి. నాగేశ్వరరావు :- అధ్యక్షా, ఇపుడు ఒక కొత్త పరిస్థితి వచ్చింది. మిత్రులు జనార్ధన్ రెడ్డి గారు ఆ రెండు రిజల్యూషన్స్ గురించి ఏమయిందని కూడా అడిగారు. మనమంతా కూడా చర్చించాం. జనార్ధన్ రెడ్డిగారు కూడా వెనుకటికి కొంత సహాయం చేశారు. ఢిల్లీలో కాగితం తీసుకు వస్తే, దానిని కాంప్లిమెంట్ చేశాం. బట్‌హియర్. ఈ రెండు తీర్మానాలను మనం శాసనసభలో పాస్ చేసిన తర్వాత. మనమందరం కలిసి ముఖ్యమంత్రిగారికి హెల్ప్ ఇచ్చిన తర్వాత ఆయన పొలిటికల్ ఫైట్ చేశారు Ultimately he has come out with this document. It has to be recognised by one and all. The Expert Committee has given certain opinion which is a moral authority for us to fight for our cause. Something has to be done now. The Chief Minister of Karnataka is going on record again and again in the Assembly. ఇపుడు కొత్త స్టేజి ఏమంటే. ముఖ్యమంత్రిగారు మళ్ళీ ఉన్నపాక్ట్‌ను చెప్పడం కాదు. నేను మీదానికి కట్టుబడి ఉండదు. ఎక్స్‌పర్ట్ కమిటీకి మాకు సంబంధం లేదు. నేను అమలు చేయను. జ్యోతిబసుగారైనా, ప్రధానమంత్రి అయినా నేను అమలు చేయను. చంద్రబాబుగారితో మాట్లాడడం ఎవాయిడ్ చేస్తామని చెప్పారు. ఇటీజ్ ఫ్యాక్ట్. ఈ ఫ్యాక్ట్‌ను దృష్టిలో పెట్టుకొని. సెకండ్ స్టేజ్‌లో ఏమి చేస్తే బాగుంటుందని అందరం కలసి ఆలోచించాలి. విత్ ఆల్ సిన్సియారిటీతో ఆలోచించాలి. ఎట్ దిస్ స్టేజ్ మరొకసారి ఏమయినా అవకాశం ఉంటే. పొలిటికల్ ఫ్రంట్‌లో ఏమయినా ఛాన్స్ ఉంటే ( నాకు తెలిసినంతవరకు. చాలా వరకు ఎగ్జాస్ట్ అయిపోయిందని నా అభిప్రాయం) ఎందుకంటే ఆయనతో మాట్లాడినపుడు గాని, సి.ఎం. దగ్గరకు పోయినపుడు గాని చంద్రబాబుగారితో మాట్లాడినపుడుగాని చాలా అవెన్యూస్‌ను అన్నింటినీ. కూడా ఎగ్జాస్ట్ చేస్తూ వచ్చారు. ఆల్టిమేట్‌గా ఒక మోరల్ అథారిటీతో వచ్చారు. ఆ ఫైండింగ్ కూడా ఇక్కడ ఉంది. Availability of a quantity of 23 the Polavaram diversion-- పోలవరం గురించి ఆలోచన లేదు. అది ఎన్ని వేల సంవత్సరంలో వస్తుందో నాకు తెలియదు. 23ప్లస్ 165 టి.యం.సి. స్కీమ్ క్రింద సర్‌ప్లస్ వాటర్ వుంది. రెండువేల సంవత్సరం తర్వాత మే 31 తర్వాత కూర్చొని రివ్యూ చేసి ఎన్ని నీళ్ళు వాళ్ళకు పోతాయన్నది చూడాలి ( వాళ్ళు ఏదో అనుకుంటున్నారు. 165 టీఎంసీలు అని అనుకుంటున్నారు) కాని ఇది బేస్‌లెస్ అని ఎక్స్‌పర్ట్స్ కమిటీలో పేర్కొన్నారు. ఇటీజ్ ఎ మోరల్ అథారిటీ . మనం ఫైట్ చేశాం. దీన్ని మనమందరం బలపరచడం వల్ల ముఖ్యమంత్రిగారు సాధించారు ఈ సభాముఖంగా ఇందుకు ఆయన్ను అభినందిస్తున్నాను. దీంతో ఆగకుండా. ఈవేళ పటేల్‌గారు నేను ఆగను. ముందుకు పోతాను. ఎవరు వచ్చినా ఆగను ముందుకే పోతాను అని అంటున్నారు కాబట్టి ఆంధ్రప్రదేశ్ యొక్క ఇంట్రస్ట్‌ను కాపాడడానికి మేమంతా అరమరికలు లేకుండా ప్రభుత్వాన్ని బలపరుస్తున్నాము. ఇందాక జనార్ధన్ రెడ్డిగారు చెప్పినట్లు నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టు, వాటెవర్ ఇటీజ్ ఎస్ఎల్‌బిసి లో సర్‌ప్లస్ వాటర్ అంటే ఒప్పుకున్నాం. తెలుగుగంగ సర్‌ప్లస్ వాటర్ అంటే ఒప్పుకున్నాం. ఇవన్నీ కూడా ఒప్పుకున్నాం. దె హవ్ గాన్ ఆన్ రికార్డ్. ఒక్క ఎస్ ఆర్‌బిసి తప్ప. ప్రతి ఒక్కటి కూడా సర్‌ప్లస్ వాటర్‌అని

ఒప్పుకున్నాం. ఈ ఒప్పుకున్న బ్యాక్ గ్రౌండ్‌లో మనం సుప్రీంకోర్టుకు పోవాలా? లేదా? అవసరమయితే కన్‌సల్టేషన్స్ చేయండి. మడ్ స్లింగింగ్ వల్ల సమస్య పరిష్కారం కాదు. ఇట్స్ కన్‌స్ట్రక్షన్ ఈజ్ గొయింగ్‌ఆన్. వాళ్లు అపుడు ఏదో వర్షాలు ఉన్నాయని ఆపు చేశారు. గాని ఇపుడు అది చాలా స్పీడ్‌గా జరుగుతోందని తెలిసింది. వాళ్లను రెస్ట్రెయిన్ చేయడానికి, పొలిటికల్ ఫ్రంట్‌లో ఏమయినా అవకాశం ఉంటే, తక్కువయినా సరే. ఆశాజీవులం కాబట్టి,. మరొక సారి ప్రయత్నం చేసి, అవసరం అయితే సుప్రీంకోర్టుకు వెళ్ళాలి. ఎందుకంటే ఈఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టు మోరల్ అథారిటీ మన చేతుల్లో ఉంది కాబట్టి. దె హేవ్ ఆల్‌సో గాన్ ఆన్ రికార్డ్ వాళ్ళ ఇంటెన్షన్ ఏమంటే, సర్‌ప్లస్ వాటర్ మీద ఆధారపడి 700 టిఎంసిల నీటిని వాడుకోవడానికి అప్పర్ కృష్ణా ప్రాజెక్టు ఎత్తును పెంచుతున్నామని ఆరోజుచెప్పారు కాబట్టి, మనకులీగల్ ఒపీనియన్ అనుకూలంగా ఉంటుంది. సుప్రీంకోర్టుకు వెళ్ళయినా సరే, వాళ్ళు ఎత్తు పెంచకుండా ఆపు చేయడానిక ప్రయత్నించండి. పొలిటికల్‌గా అవకాశం ఉంటే మరొకసారి ప్రయత్నం చేయండి. తద్వారా ఆ పనిని ఆపు చేస్తే మంచిది. 1978 నుంచి చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మూడు సమావేశాల్లో ఆల్టిమేట్‌గా మూడవ సమావేశంలొ ఆపు చేశాం. వీరేంద్రపాటిల్‌గారు చనిపోయారు. చెన్నారెడ్డిగారు కూడా చనిపోయారు. శరద్‌పవార్‌గారు బ్రతికి ఉన్నారు. మూడు సమావేశాలు జరిగినా , మూడవ సమావేశంలో 9వ అసెంబ్లీలో పాస్ చేసి ఆపుచేశాం. అందుకని ఏదోఒక స్టేజికి వచ్చాం. ఈ మోరల్ అథారిటీ వల్ల ఫైట్‌చేసి ఒకస్టేజికి వచ్చాం. కాబట్టి అందరం కలిసి ఒక నిర్ణయంతో దీన్ని ఆపుచేయాలి కాంగ్రెస్ మంత్రులకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. దిస్ ఈజ్ ఆల్ టుగెదర్ డిఫరెంట్ పంటలు ఎండిపోతున్న విషయం దీనికి సంబంధం లేదు. దానికి ఫైట్ చేద్దాం. ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయి. కాని ఈ విషయంలొ మాత్రం అందరం ఒకే అభిప్రాయంలో వాళ్లను డ్యాము ఎత్తు పెంచకుండా అవసరం అయితే సుప్రీంకోర్టుకు వెళ్ళి పొలిటికల్ ఫ్రంట్‌లో ఏమయినా వీలైతే ప్రయత్నించి. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు తీసుకుంటున్నటువంటి చర్యలకు బలం చేకూర్చాలని ఈ సందర్భగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

2.20 శ్రీ పి. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, నేను మొదటేచెప్పాను. ముఖ్యమంత్రి గారు
మ. సమస్యను రాజకీయం చేయకుండా, సామరస్యంగా పరిష్కారం చేసుకోవడానికి అనేక ప్రయత్నాలు చేశారు. ఈప్రయత్నాలు విఫలం అయినాయి. మరొక ప్రయత్నం రాజకీయంగా చేయండని ఇందాకే చెప్పాను. కాంగ్రెస్ మిత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- అధ్యక్షా. వారికి రెండవసారి అవకాశం ఇస్తే మాకూ ఇవ్వాలి.

శ్రీ పి. వెంకటేశ్వరరావు :- చెన్నారెడ్డి గారి హయాంలో మిగులు జలాలను పంచుకునే ప్రతిపాదన వస్తే. శాసనసభలో చర్చించడం కూడా జరిగింది. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న చెన్నారెడ్డిగారు రెండుసార్లు ఎవరికీ తెలియకుండా సమావేశమై రెండువేల సంవత్సరం నాటికి వున్న మిగులు జలాలను పంచుకోవాలని అన్నారు. శాసనసభలో చర్చ జరిగినప్పుడు రెండు వేల సంవత్సరం వరకు మిగులు జలాలు వాడుకునే హక్కు ఆంధ్రప్రదేశ్‌కు ఉన్నందున, మన హక్కులను గురించి పోరాడాలే తప్ప ఇప్పుడే పంచుకోవడం తప్పు అని మేము ఆనాడే చెప్పాము. ఆనాడు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సపోర్టుతోఉన్న చంద్రశేఖర్ గవర్నమెంట్ హయాం నుంచి జరుగుతున్నవి అనేకం ఉన్నాయి. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర

ప్రయోజనాలను కాపాడడానికి ఏమీ పట్టించుకోలేదు. ఆ విషయం తమ ద్వారా మనవి చేస్తున్నాను. అధ్యక్షా. మైక్ కట్ అయింది.

మిస్టర్ స్పీకర్ :- మైక్ వస్తుంది, త్వరగా ముగించండి.

శ్రీ ఎం.ఎ. గపూర్ :- అధ్యక్షా, తమరి మైక్ కూడా లేదు. లో వోల్టేజి ప్రాబ్లం ఏర్పడింది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా. మేము ఎవరు పిలిచినా సమావేశాలకు పోయినాము. సిపిఐ వారు కూడా వచ్చారు. సమస్య ఏమిటంటే రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడం కోసం అందరం ఒకటిగా వ్యవహరించాలి. నేను కాంగ్రెసు మిత్రులను కోరుతున్నాను. వాస్తవాలు దాగవు. అందువల్ల మన ముఖ్యమంత్రిగారు మరొకసారి ముఖ్యమంత్రుల ద్వారా ఒత్తిడి చేయించాలి. ఆ ప్రయత్నాలు విఫలం అయిన తరువాత ఏమి చేస్తామనేది నిర్ణయించడంలో ప్రభుత్వానికి అధికారంఇవ్వాలి. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యమంత్రి తీసుకున్న చర్యను సపోర్టు చేయాలని రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తూ, ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. కోదండరెడ్డి (ముషీరాబాద్) :- అధ్యక్షా. ఆల్‌మట్టి డ్యాం పెంపుదల విషయంలో కేంద్రం నుండి ఏరకమైన అనుమతి లేకుండా డ్యాం ఎత్తు పెంచడం గేట్స్ ఎత్తు పెంచడం. గేట్స్ నిర్మాణానికి పూర్తిగా నిర్ణయం తీసుకోవడం ఇవన్నీ మన దృష్టికి వచ్చిన తరువాత రాష్ట్ర ప్రజలు బాగా ఆందోళన పడుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ చాలా బాధ్యతగా పత్రికలలో వచ్చిన వార్తలను ఆధారంగా చేసుకోకుండా అందులో ఉన్న నిజాన్ని గ్రహిస్తూ డ్యాం పరిశీలన గురించి సియల్‌పి వారు డ్యాం దగ్గరకు వెళ్ళి రావడం జరిగింది. డ్యాం ఎత్తు విషయంలో కానివ్వండి. గేట్స్ విషయంలో కానివ్వండి చూసివచ్చి యదార్థాలను చర్చించడం జరిగింది. ఆనాడు ఉభయ కమ్యూనిస్టు పార్టీలతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీలతో ఈ విషయాలను గురించి చర్చించడం జరిగింది అధ్యక్షా. దానిమేరకు ఈ శాసనసభలో రెండు సార్లు తీర్మానాలు కూడా చేయడం జరిగింది. ఆతీవ్రత ఎక్కడిదాకా పోయిందంటే కేంద్రం వరకు పోయి ప్రధానమంత్రి జరిపిన సమీక్షాసమావేశంలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి అన్నిరాజకీయ పక్షాల నాయకులు, కర్నాటక. మహారాష్ట్ర ముఖ్యమంత్రులు కూడా హాజరై చర్చించడం జరిగింది. అక్కడ చాలా విషయాలు, వివరాలు మాకు తెలియనివి తెలిశాయి. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఒక శాఖ అప్పటికే గేట్స్ విషయంలో కర్నాటక ప్రభుత్వానికి అనుమతి ఇచ్చిన విషయం తెలిసింది. ఆ విషయం మన ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తే వారుకూడా ప్రధానమంత్రి గారిని ప్రశ్నించడం జరిగింది. అధ్యక్షా. నేను మనవి చేస్తున్నాను. ఆల్‌మట్టి డ్యాం విషయంలో రాజకీయం చేసుకోవడానికి మేము తయారుగా లేము. మేము వాస్తవాలను దాచిపెట్టి, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నం చేయడం లేదని మనవి చేస్తున్నాను. కేంద్రంలో మేము కూడా అధికారంలో ఉన్నాము. మీరు రాష్ట్రంలో అధికారంలో ఉన్నారు. ఇప్పుడు యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో

నాగస్వామిగా ఉన్నారు. దాని రాజకీయం వికృతమైనదనే వాదన మొదటి నుంచీ ఉంది. అందువల్ల ఎన్నిసార్లు ముఖ్యమంత్రి పిలిచినా, ఎన్ని సమీక్షా సమావేశాలు పెట్టినా, చివరకు ప్రధానమంత్రి దగ్గర ఉన్నత స్థాయి సమావేశం పెట్టినా అందులో పాల్గొని మా అభిప్రాయాలు చెప్పాము. ఈ రిపోర్టులో చాలా విషయాలు వున్నాయని పెద్దలు అన్నారు. ప్రభుత్వ పక్షాన గౌరవ శాసనసభ్యులందరూ ముఖ్యమంత్రిని అభినందించారు. చాలా విషయాలు రాబట్టగలిగినట్లుగా చెప్పారు. మా పార్టీ అభిప్రాయం ఏమంటే ఇందులో కొత్త విషయాలు లేవు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ డిపార్ట్‌మెంట్‌లో దొరికే సమాచారాన్ని కాగితాల మీద పెట్టడం జరిగింది తప్ప ప్రాక్టికల్‌గా ఏమి లేదు. అక్కడ సమాచారాన్ని కాగితాల మీద పెట్టడం జరిగింది తప్ప ప్రాక్టికల్‌గా ఏమీ లేదు. అక్కడ కర్ణాటకలో ఏమి జరుగుతోంది. డ్యాం ఎత్తు పెంచడం కోసం ఎంతవరకు కన్‌స్ట్రక్షన్ జరిగింది. ఏ స్థాయిలో ఉంది అనేది రిపోర్టులో ఎక్కడా లేదు. ఎంత బాధగా ఉందంటే ఆంధ్రప్రదేశ్ నుండి పెద్ద పెద్ద కాంట్రాక్టర్లు వెళ్ళి అక్కడ పని చేస్తున్నారు. కర్నాటక ప్రభుత్వం టెండర్లు పిలవకుండా త్వరితగతిన ప్రాజెక్టును పూర్తి చేయడం కోసం టెండర్స్ కూడా పిలవకుండా త్వరితగతిన పూర్తి చేయడం కొసం ఆంధ్రరాష్ట్రం నుండి మాత్రమే కాకుండా ప్రక్క రాష్ట్రాల నుండి కూడా కాంట్రాక్టర్లను పిలిపించి ఆదరాబాదరా ప్రాజెక్టును పూర్తి చేయడం కోసం పని చేయిస్తున్నారని మనవి చేస్తున్నాను. ఆల్‌మట్టి డ్యాం గురించి చర్చ జరపాలని బిఎసి లో కూడా అనుకోలేదు.

**Mr.Speaker:-** In B.A.C. it came.

**శ్రీ యం కోదండరెడ్డి :-** దీనికి సంబంధించి రెండుసార్లు శాసనసభలో తీర్మానం చేసిన తరువాత, మూడవసారి ఎందుకు పెట్టారో అర్థం కావడం లేదు. ఒక్క మాట మనవి చేస్తున్నాను. ప్రజలు చూస్తున్నారు. మీ ప్రభుత్వాన్ని తప్పు పట్టాలని కాదు. ముఖ్యమంత్రి
2.30 చంద్రబాబు నాయుడు గారికి కేంద్ర ప్రభుత్వంలో ఎంతో అవకాశం ఉన్నప్పుడు
మ॥ ఆయన కన్వీనర్‌గా ఉన్నప్పుడు ఎందుకు ఆల్‌మట్టి ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపలేక పోతున్నారని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అనుకుంటున్నారు.అందువల్లనే నేను మనవి చేస్తున్నాను. శాసనభలో తీర్మానాలు చేసినంత మాత్రాన ఏమి ప్రయోజనం లేదు అధ్యక్షా. పుస్తకాల్లో, కాగితాల్లో ఏమి ఉందో చూడకుండా, ప్రాక్టికల్‌గా ఏమి జరుగుతున్నదో చూడండి. దాని గురించి ఏమి చేయాలో ఆలోచించండి. న్యాయపరంగా సుప్రీంకోర్టుకు వెళతారా, ప్రధానమంత్రిని నిలదీస్తారా, లేక మీ మంత్రులు రాజీనామా చేస్తారా. ఏ రకంగా మీరు నిరశన తెలియచేస్తారో చెప్పండి. మా రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నదనిచెప్పడానికి మీరు ఏమి నిర్ణయం తీసుకుంటారో ఈ రోజు ప్రజలకు తెలియచేయాలి. ఆ రకంగా చేయకుండా, తీర్మానాలు చేసినంత మాత్రాన ప్రయోజనం లేదని మనవి చేస్తున్నాను. ఇక్కడ రెండు ప్రశ్నలున్నాయి. వాళ్లు డ్యామ్ పనులను చాలా వేగంగా అది వేగంగా రాత్రింబగళ్లు పనిచేసి పూర్తిచేస్తున్నారు. టెండర్లు కూడ పిలవడం లేదు. అదే విధంగా కర్ణాటక ముఖ్యమంత్రిగారు పదే పదే నేను అసలు లెక్క చేయను అనే పద్ధతిలో మాట్లాడుతున్నాడు. కాబట్టి ప్రత్యామ్నాయంగా మీరు ఏమి ఆలోచిస్తారో, ప్రాజెక్టును ఏవిధంగా అపుదల చేస్తారో, ఏ విధంగా రాష్ట్ర ప్రజల

ప్రయోజనాన్ని కాపాడటంలో ఇక్కడ ముఖ్యమంత్రిగారు తమ సమాధానాన్ని మాకేకాదు. ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉందని తెలియ చేస్తున్నాను. మీరు ఆవిధంగా కనుక చేయదలచే నేను రాజాజీ రోజుల్లో పెట్టే ప్రమాదం వస్తుందని మీద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి :- ముఖ్యమంత్రి ఈవేళ చర్చను ప్రత్యేకంగా ఈ సభలో పెట్టిన ఉద్దేశం ఏమిటంటే ఈ డిబేట్ ద్వారా జనాన్ని ఎడ్యుకేట్ చేయాలని. అందరం యునైటెడ్ కావాలనే సదుద్దేశ్యంతో పెట్టారు. కాని, దురదృష్టం సభలోనే యూనిటీ లేకపోతే ప్రజల్ని ఎట్లా ఎడ్యుకేట్ చేస్తామో తెలియని పరిస్థితి ఉంది. ప్రత్యేకించి ఇలాంటి సున్నితమైన విషయాల్లో రాజకీయాలను, విభేదాలను ప్రక్కన పెట్టి యునైటెడ్ కావలసి ఉంది. కర్ణాటక శాసనసభలో దీని మీద చర్చ జరిగితే అందరూ ఐకమత్యంగా ఒకే వాయిస్‌తో యూనిటీగా మాట్లాడారు. కాని ఇక్కడ రకరకాలవాయిస్‌లతో మాట్లాడుతున్నారు. మీ పార్టీలో కర్ణాటక కాంగ్రెస్, ఆంధ్ర కాంగ్రెస్ జాతీయ కాంగ్రెస్ అంటూ రకరకాల పార్టీలుంటే మా దురదృష్టం కొలది, ఈవేళ మేము ప్రాంతీయ పార్టీగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతిన కూడదనే ఉద్దేశ్యంతోనే మాట్లాడుతున్నాం. తప్ప మరొకటికాదని తెలియ చేస్తున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- కేంద్రంలో ఉన్నది మీరే అని మరచిపోకండి.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి :- కేంద్రంలో ఉన్న పార్టీకి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కన్వీనర్‌గా ఉన్నా గత 5 సంవత్సరాల్లో కేంద్రాన్ని పాలించిన, రాష్ట్రానికి సంబంధించిన వ్యక్తే ప్రధానిగా ఉన్నాడు. జలవనరుల శాఖ మంత్రి ఉన్నాడు. ఈ రాష్ట్రానికి ఏమి జరిగింది.....

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ :- వన్ సబ్మిషన్ సార్..

మిస్టర్ స్పీకర్ :- కంప్లీట్ చేయనీయండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- వన్ సబ్మిషన్ సార్..

మిస్టర్ స్పీకర్ :- ఏమిటో చెప్పండి.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ :- ఇప్పుడు చీఫ్ విప్‌గారు మాట్లాడుతూ మేము ఏదో అన్నాం అని అంటున్నారు. జనార్ధన్ రెడ్డి గారు మాట్లాడినా, కొదండరెడ్డి గారు మాట్లాడినా ఈ సమస్య మీద మేము అంతా మీతో కలిసి వస్తామనే చెప్పారు. ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీల వారు కలిసి. రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి అధికారం ఇచ్చారు. మీరు దీని మీద ఏమి చర్య తీసుకొన్నా. మీరు ఏమి చేసినా మేమంతా మీ వెనకే ఉంటామని రెండుసార్లు రిజ్యూల్యూషన్ పాస్‌చేసేటప్పుడు చెప్పడం జరిగింది. మళ్లీ ఇవ్వాళ పెట్టి 1993 నుండి చరిత్ర చెప్తూకొంటూ రావడం ఎందుకు ? సరే చెపుతున్నారు. కాని చీఫ్ విప్‌గారు ప్రొవొకేట్ చేసి మాట్లాడటం మంచిది కాదు. రెండు సార్లు చెప్పాం- మేము మీ వెనకే ఉంటామని. మీ వెనక ఢిల్లీకి వచ్చాం. అంతాచెప్పారు. కాని ఒక ప్రక్కన పనిజరిగిపోతూ ఉన్నది. పని ఆగిపోలేదు. పోనీ ఇంత చర్చ జరిగిన తరువాత పనిని ఆపుచేయించామంటే మిమ్మల్ని అప్రిసియేట్ చేసి

ఉండేవాళ్ళం. పని రాత్రింబగళ్ళు జరుగుతున్నది. దానిని ఏమి చేశారో చెప్పకుండా పి.వి నరసింహారావు, రంగయ్య నాయుడు అంటూ ఇంకా పాత చరిత్ర ఎందుకు? ఇప్పుడు మీరు ఏమి చేయగల్గుతున్నారు . చెప్పగల్గుతారా. చెప్పండి. అది వదిలివేసి పాత చరిత్ర ఎందుకు?

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, నేను కన్నా లక్ష్మీనారాయణ గారికి సానుభూతి తెలియ చేస్తున్నాను. ఎందుకంటే వాళ్ళు అర్థం చేసుకొలేక పోతున్నారు.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ :- నాకు సానుభూతి అక్కర్లేదు.

శ్రీ పి. జనార్థన్ రెడ్డి :- సార్, చీఫ్ విప్ ఏమి మాట్లాడుతున్నాడు?

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి :- చాలా స్పష్టంగా చెపుతున్నాను. మీ ప్రవర్తన వల్ల ఇప్పటికే రాష్ట్రం నష్టపోయింది. మీరు మరింత నష్టం చేయకండని..

శ్రీ పి. జనార్థన్ రెడ్డి :- సార్, మీరు మైక్ ఇస్తే ఆయన ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎట్లా?

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- ఎందుకు సానుభూతి తెలుపుతారు? దేనికి సానుభూతి?

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి :- నేను ఇప్పుడు మాట్లాడే పరిస్థితిలో లేను కాబట్టే సానుభూతి తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- కమ్ టు ది సబ్జెక్ట్.

శ్రీ ఆర్ . చంద్రశేఖర్ రెడ్డి :- నేను సబ్జెక్టుకే కన్‌ఫైన్ అవుతున్నాను. దురదృష్టం ఏమిటంటే. జనార్థన్‌రెడ్డిగారు సబ్జెక్టును వదిలివేసి. ముఖ్యమంత్రిగారి వేగాన్ని అందుకోలేక మౌనంగా వెనక్కి ఉండిపోవడం చూసి సానుభూతి తెలియచేస్తున్నాను. ఐ యామ్ కమింగ్ టు ది సబ్జెక్ట్. ముఖ్యమంత్రిగారు 96 మార్చిలో ఈ సభలో డిబేట్ పెట్టారు. అనాడు కర్నాటక ప్రభుత్వం బాండ్స్ జారీ చేసినప్పుడు మొట్టమొదటిసారిగా ఈ సమస్య వెలుగులోకి వచ్చింది. శాసనసభలో డిస్కస్ చేశాం. అప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వం దగ్గర నిజానికి - ఎవరైనా వాస్తవాలు ఒప్పుకోవాలి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- 89 డిసెంబర్‌లోనే 304 క్రింద నోటీసు ఇచ్చాం. అది చెప్పమనండి. మీ దగ్గర రిటన్ అన్సర్స్ ఉన్నాయి.

**Mr.Speaker:-** Whatever you have given and what ever he has given it is on record.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- వాస్తవాన్ని తప్పుదోవ పట్టిస్తే ఎట్లా అధ్యక్షా.

**Mr.Speaker:-** Everybody went on record

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి :- నేను మినిస్టర్‌ను కాను. The Hon'ble Ministers will give reply to him. 89 డిసెంబర్‌లో 304 ఇస్తే, ఈ అయిదేళ్ళు ఏమి చేశారు? సెంట్రల్‌లో మీ గవర్నమెంటే ఉంది. రాష్ట్రంలో మీ గవర్నమెంటే ఉంది. గల్లి మొదలు కొని ఢిల్లీ వరకు మీరే అధికారంలో ఉన్నప్పుడు, ఒక చిత్తు కాగితం అయినా ఆప్రభుత్వం దగ్గర ఉందా అని అడుగుతున్నాను. అధ్యక్షా, 96లో డిబేట్ అయిన తరువాత ప్రత్యేకించి అధికారులను ఢిల్లీలో కూర్చుండబెట్టి, మనకు సంబంధించిన హక్కుల్ని కాపాడేందుకు అవసరమైన డాక్యుమెంట్స్‌ను ముఖ్యమంత్రిగారు తయారు చేయించారు. వాటి పర్యవసానంగా ఈవేళ ముఖ్యమంత్రులు కమిటీ ఏర్పడటం, ఆ కమిటీ ఎక్స్‌పర్ట్స్ కమిటీని వేయడం. మన రాష్ట్రంలో గాని కర్నాటకలో గాని ఆ ఎక్స్‌పర్ట్స్ తిరిగిన పలితంగా ఈవేళమనకు ఒక వ్యాలిడ్ డాక్యుమెంట్ వచ్చింది. దానిని అర్థం చేసుకోలేక , డైజెస్టు చేసుకోలేక పోవడం శోచనీయం. గతంలో మన వాదనలకు బలం చేకూర్చే రిపోర్టులు డాక్యుమెంట్స్ ఏమీ లేవు. ఈరోజు ఈ రిపోర్టు ఆధారంగా మన ప్రయోజనాలను కాపాడుకొనేందుకు మన వాదనలకు బలం చేకూరింది...

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- మెడలో వేసుకొని తిరగండి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి : - దాని వల్ల పని ఆగిందా?

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి :- అధ్యక్షా. వారుమాట్లాడుతున్నప్పుడు వింటూ కూర్చొన్నాం. మేము మాట్లాడుతున్నప్పుడు ఈ రన్నింగ్ కామెంటరీ ఏమిటి సార్? ఇప్పటికే రాష్ట్రాన్ని నాశనం చేశారు. అధికారులందరూ కూడా రిపోర్టును డిటేల్డ్‌గా చూడడం జరిగింది. దాంట్లో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. మనది టేయిల్ -ఎండ్ స్టేట్ కాబట్టి. మన రాష్ట్రందాటిన తరువాత కృష్ణా నది జలాలు సముద్రంలోకి వృధాగా వెళ్లి పోతున్నాయి. బచావత్ అవార్డు ప్రకారం రెండు వేల సంవత్సరం నాటికి అదనపు నీటిని వాడుకొనే హక్కు. తెలుగుగంగ, ఎస్.ఎల్.బి.సి మొదలగు వాటిని వారు జస్టిపై చేశారు ఈ రిపోర్టు ద్వారా. అట్లాగే కర్నాటక ప్రభుత్వం ఆల్‌మట్టి డ్యామ్ ఎత్తున 524 మీటర్ల వరకు పెంచవలసిన అవసరం లేదు. 519 మీటర్లకే కన్‌ఫైన్ కమ్మని చాలా స్పష్టంగా ఈ రిపోర్టులో వచ్చింది. ఇంతకు ముందు మన దగ్గర ఇటువంటి రికార్డ్సు లేవు. ఇప్పుడు ఈ వ్యాలిడ్ రిపోర్టును సాధించినందుకు ముఖ్యమంత్రిని అభినందించవలసింది పోయి. రక రకాల వ్యాఖ్యానాలతో ఇబ్బంది పెట్టడం ఎంత మాత్రం భావ్యం కాదని మీకు తెలియ చేసుకుంటున్నాను. ఈవేళ కర్నాటక ప్రభుత్వం బాండ్స్ జారీచేస్తే, ఆశించిన దానికంటె ఎక్కువ రెస్పాన్స్ వచ్చింది. మన రాష్ట్రంలో మరి అటువంటి రిస్పాన్స్ రాకపోవడానికి కారణం ఏమిటి? ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని గతంలో పాలించిన పాలకుల నిర్ణయాల వల్లే. గతంలో ఉన్న పాలకులు అప్పులకు పోతే. అప్పులు పుట్టని పరిస్థితిని కాంగ్రెస్ పార్టీ తెచ్చిపెట్టిందని మీకు మనవి చేస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు :- సహకారం అంటే ఇట్లాగేనా మాట్లాడేది?

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి :- ఈనాడు ఈ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్య గాని, కరెంట్ సమస్య గాని ఆల్‌మట్టి డ్యామ్ విషయంలో గాని. వారే (కాంగ్రెస్) బాధ్యత వహించవలసి ఉంటుంది. ఈవేళ చిత్తశుద్ధితో నీతి నిజాయితీలతో, రాష్ట్ర

ప్రయోజనాల్ని కాపాడేందుకు ముఖ్యమంత్రి శ్రమిస్తున్నప్పుడు మీరు కూడా కలిసి రావలసిన
2.40 అవసరం ఉంది. ప్రధాన రాజకీయ పార్టీగా చెబుతున్నారు. అసలు మీ పార్టీ విధానం
మ॥ ఏమిటి? ఆంధ్రకాంగ్రెస్ విధానం ఏమిటి? కర్నాటక కాంగ్రెస్ విధానం ఏమిటి?జాతీయ కాంగ్రెస్ విధానం ఏమిటి? దానిలో వున్న వివిధ నాయకుల విధానాలు ఏమిటి? పునరాలోచన చేయండి. ఆత్మ విమర్శ చేసుకోండి. ప్రత్యేకించి దేవెగౌడ ఉన్నపుడురకరకాల ప్రాజెక్టులు వచ్చేయన్నారు. మీరున్న 5 ఏళ్ళలో ఏమి తెచ్చారు? ఐ.పి.సి. లో ఉన్నమొత్తం సెక్షన్లన్నీ మన నాయకుల మీద పెట్టారు. ఐ.పి.సి లో ఇంక ఏమీ సెక్షన్లు మిగల లేదు. ఇంతకన్న దౌర్భాగ్యం ఏమిటి?ఇదీ మీరు తెచ్చిన కీర్తి. కాంగ్రెసు నాయకులకు బాధలేదు. వారి నాయకులు జైళ్ళలో ఉన్నారు. కర్నాటకకు నీళ్ళు మనకు కళ్లల్లో నీళ్లు. అంతే. కాంగ్రెసు వారు కలసి రాకపోతే రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటాయి. వారి నాయకులు కొందరు జైలుకు పోతే, కొత్తనాయకులు వస్తారు. రోజుకొకరు జైలుకుపోతున్నారు. ఎట్టి పరిస్థితిలోనూ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటానికి రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రిగారి నాయకత్వాన్ని బలపరచాలని, ఆయన తీసుకోబేయే అన్నిచర్యలనూ గట్టిగా సమర్థించాలనే కోరుతూ నాకీ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా. కర్నాటకలో భగత్ కోట పట్టణాన్ని కూడా త్యాగం చేసి రూ. 700 కోట్లు ఎక్విజిషన్ కోసం ఇచ్చారు. ఈ ప్రాజెక్టును 524 మీటర్ల వరకూ తీసుకు పోవడం కోసం సిద్ధంగా ఉన్నారు. ప్రధానంగా దీనిని చాలా సందర్భాలలో చర్చించాం. ఆల్మట్టి ప్రాజెక్టు గురించి ఎవరు హైలైట్ చేశారనే అంశానికి వస్తే 1985 నుండి చర్చలు జరుగుతున్నాయి. అప్పర్ కృష్ణా ప్రాజెక్టుల గురించి., ఎన్.టి.రామారావు గారు దీనిని గురించి ఎన్నో కమిటీలు వేయడం జరిగింది. ఎన్నో వారాలు చర్చలు జరిగాయి. కృష్ణా భాగ్యజల నిగం పేరుతో కర్నాటకలో బాండ్సు ఫ్లోట్ చేయడం, దానిని ముఖ్యమంత్రిగారుశాసనసభలో ప్రస్తావనకు తీసుకు రావడం దాని తర్వాత అది హైలెట్ కావడం జరిగింది. దాని తర్వాత జనార్ధన్ రెడ్డి గారు అల్మట్టి దగ్గరకు పోయి వచ్చారు. సమస్యను హైలెట్ చేసినందుకు చంద్రబాబునాయుడు గారికి, జనార్ధన్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాం. మొన్న లక్ష్మీ పార్వతిగారు జిరో అవర్లో ఈ అంశాన్ని లేవనెత్తితే ప్రభుత్వం సభలో చర్చిస్తామన్నారు. ముఖ్యమంత్రిగారు శాసనసభలో రిపోర్టు పెట్టడం. కాంగ్రెసు పార్టీ వారి సస్పెన్షన్‌ను రివోక్ చేయాలని విఠల్ రెడ్డి గారు కోరి, సస్పెన్షన్‌ను ఉపసంహరింప చేయడం వారిని కూడా చర్చలలో పాల్గొనేలా చేసినందుకు లక్ష్మీపార్వతి గారికి ధన్యవాదాలు చెప్పవలసిన అవసరం ఉంది. ఈ విధంగా హైలెట్ చేసినందుకు ధన్యవాదాలు మనం చెప్పుకుని చర్చలు చేస్తూ ఉంటే, మేము 524 మీటర్లకు పెంచి ప్రాజెక్టును పూర్తి చేయబోతున్నాం అని కర్నాటక ప్రభుత్వం, ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి చాలా ఖచ్చితంగాక్లెయిమ్ చేస్తున్నారు. ఏమయినప్పటికీ పార్టీలకు స్టాండ్సు ఉన్నాయి. ఈ రిపోర్టుకు సంబంధించి కొన్ని విషయాలు ఆంధ్రప్రభుత్వానికి కొంత బలాన్ని చేకూర్చిన మాట వాస్తవం. ఈరిపోర్టులో చివరికి ఫుల్ రిజర్వాయరుకు సంబంధించి శాండ్ కాస్టింగ్, సిల్టింగ్ పర్ప్యూలోతీసుకుని 519. 6 మీటర్ల వరకూ పోవచ్చునని చెప్పడం జరిగింది. ఈ రిపోర్టులో ఎక్స్‌పర్టులు సూచించిన దాని మీద

మనకు అభ్యంతరాలుంటాయని ఉండాలని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. మనం అంటున్నాం. 512 మీటర్ల కంటే ఎక్కువగా 524 కు పోతున్నారని అభ్యంతరం చెప్పాం. 519 మీటర్ల కమిటీ సూచించడం సమంజసం కాదు. దీని వల్ల ఎన్నో వందల ఎకరాలకు సరిపడ నీటిని రిటైన్ చేసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి 519 మీటర్లు మనకు ఆమోదం కాదని, ముఖ్యమంత్రిగారు ప్రకటిస్తారని ఆశిస్తున్నాను. జ్ఞానేశ్వర్ మిశ్రా గారు ఇచ్చిన లెటర్‌లో 518 మీటర్లు కన్నా మించి పోవడానికి వీలు లేదని వారు చెప్పారు. సెకండు ఫేస్‌కి ప్రమాదం లేదని అన్నారు. జ్ఞానేశ్వర్ మిశ్రాగారి లెటర్‌లో 518 మీటర్సు డేంజరస్‌గా వారు ప్రకటించడం జరిగింది. కాని 519 మీటర్సు వరకూ కట్టవచ్చున్నట్లు చెప్పారు. దీనిని ముఖ్యమంత్రిగారు పర్వ్యూలోకి తీసుకోవాలి. దీనిని అన్ని రాజకీయ పార్టీలూ ఫైట్ చేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రజల ఇంట్రెస్టుకు సంబంధించి 30 లక్షల ఎకరాలు సర్వనాశనం అవుతున్నాయన్న విషయాన్ని సీనియర్ సభ్యులు . చాలా స్పష్టంగా అనుభవంతో చెబుతున్నారు. పార్టీలకు అతీతంగా ఖచ్చితంగా అన్ని రాజకీయ పార్టీలూ కలిసి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేకపోతే ఆముదం రాసుకుని కుస్తీ పట్టే పహిల్వాన్‌ల మాదిరి ఎవరు ఎవరిని పట్టుకుంటున్నారో తెలియదు. శాసనసభలో చర్చించేక రిజల్యూషన్ పాస్ చేయడం జరిగింది. మండలాలలో రిజల్యూషన్ పాస్ చేస్తారు. అధికారులపైననో, మండలాలకు సంబంధించిన పనులకొరకో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం. జడ్.పి. కి పంపడం జరుగుతుంది. జడ్.పి..లు కూడా తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుంది. కాని ఏ ఒక్క తీర్మానం ఈనాడు రాష్ట్రంలో ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చిన సందర్భాలు లేవు. ఆ విధంగా మన రాష్ట్ర శాసనసభలో చేసిన తీర్మానాలకు అర్థం లేకుండా పోవడానికి వీలు లేదు. విప్‌గారు చెప్పారు. జాతీయ పార్టీలకు ఇబ్బంది గురించి. వారిది రాష్ట్ర స్థాయి పార్టీ కాబట్టి వారికి యిబ్బంది లేదు. వారు లెఫ్ట్ అంటే లెఫ్ట్, రైట్ అంటే రైట్. ఈనాడు కాంగ్రెసు పార్టీ గాని, బి.జె.పి. గాని వున్నాయి. చాలా స్పష్టంగా వుంది మా పార్టీ విధానం. కర్నాటకలో మా పార్టీ వారు దీనిని అభ్యంతరం పెడుతున్నారు. ఆల్మట్టి 524 మీటర్లకు పెరిగే విషయంలో చెబుతున్నారు. మేము అంటున్నాం పెరగడానికి వీలులేదని. గాని 517 మధ్య ఉండాలని స్పష్టంగా చెబుతున్నాం. ఈ విధంగా మీరు ఎందుకు డిఫరెంట్ వ్యూస్‌తో ఉన్నారని అడగవచ్చు. బిజెపి వారు కర్నాటకలో కన్నడం ఎందుకు మాట్లాడుతున్నారు? బిజెపి వారు ఆంధ్రలో తెలుగు ఎందుకు మాట్లాడుతున్నారని అనే ప్రశ్నలో అర్థం లేదు. జాతీయ స్థాయిలో చర్చజరిగింది మొత్తం భారతదేశంలో ఈ సమస్య వచ్చింది. హైకోర్టుకు పోవాలా సుప్రీం కోర్టుకు పోవాలా ఎవరు పోవాలి అనే విషయాలలో ముఖ్యమంత్రి గారితో మేము చర్చించాము. దీనికి అధికారం ఎవరికి వుంది. ఈ తర్జన భర్జనలు జరిగేక కోర్టుకు పోవడం జరిగింది. ఈనాడు జాతీయ స్థాయిలో అంతరాష్ట్రాల నదీ జలాలకు సంబంధించి ఒక చట్టం లేకపోవడం వల్ల ఈ చిక్కులు వస్తున్నాయి. కేవలం ఆల్మట్టి విషయమే కాదు. ఇంకోటి కావచ్చు. కేవలం ఒక పార్టీ నిర్ణయం తీసుకోవడం కాదు. జాతీయ స్థాయిలో ఆలోచిస్తున్నాం. మార్పు తేవాలని ఆలోచిస్తున్నాం. మాకేంద్ర పార్టీ చాలా స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారు. ఆంధ్ర బిజెపి వారు ముఖ్యమంత్రి వెంట ఉండాలని ముఖ్యమంత్రిగారిని అభినందించడంతో బాటు వారి అడుగులో అడుగు

వేసుకుంటూ ఖచ్చితంగా పోవాలని నిర్ణయం తీసుకున్నాం. కాంగ్రెసు పార్టీ నుంచి జనార్ధన్ రెడ్డి గారు హైలైట్ చేశారు. కాంగ్రెసు పార్టీని కూడా సమర్ధిస్తున్నాం. మాకు అర్ధం కానిది మాత్రం ఒకటుంది. ఎందుకు మీరిద్దరూకలిసి ముందుకు పోలేక పోతున్నారు అని ఆంధ్ర రాష్ట్రంలో లేని సమస్య యిది. ఇద్దరూ కలిసి కూర్చుని ఢిల్లీలో ఒక క్షణంలో పరిష్కారం చేసుకోవచ్చు. జాతీయ పార్టీ కాంగ్రెసు అధికారంలో ఉన్న తెలుగు దేశం పార్టీ తలచుకుంటే అయ్యే పరిస్థితి ఇది. అయితే వారికే చిక్కులున్నాయి. లేవనడం లేదు. కాని రాజకీయాలు చేయడం మాత్రం సరికాదు. అల్మట్టికిసంబంధించి రాష్ట్ర ప్రయోజనాలు ఇందులోఉన్నాయి కాబట్టి. ఇందులో మార్గాన్ని అన్వేషించడం కోసంప్రయత్నిస్తే సరిపోతుంది. మరో మార్గం వల్ల
2.50 లాభం లేదు. ఈ ఆల్‌మట్టి ప్రాజెక్టు ఈనాడు కట్టడం జరుగుతోంది. దీనిని
మ. ఆపుతామా ఆపలేమా? ముఖ్యమంత్రిగారు ఒకటి చెప్పవచ్చు. జాతీయ స్థాయిలో బి.జె.పి కాంగ్రెస్ స్టాండ్ చెప్పమంటే , సాల్వ్ అవుతుంది అంటే చెబుతారా? ఇది ముఖ్యమంత్రిగారి చేతుల్లో ఉంది. అనవసరంగా చర్చ చేయించడం అనవసరంగా కమిటీ వేయడం ,నలుగురు ముఖ్యమంత్రులు ఆరుగురు ఎక్స్‌పర్ట్‌లకు దేశవ్యాప్తంగా త్రిప్పడం మన రాష్ట్రంలో ఇదివరకు కట్టిన ప్రాజెక్టులను చూపించడం జరిగింది. ఇవన్నీ కాకుండా ఒకనిర్ణయం తీసుకోండి. కాంగ్రెసు పార్టీ వారు సహకరించినా లేకపోయినా మనకు ఈ రిపోర్టు వలన హక్కు ఉందా? కర్నాటక వారు ఈ ప్రాజెక్టును ఎంత త్వరగా పూర్తి చేస్తే రెండువేల సంవత్సరం తరువాతబి స్కీము వలన వచ్చే వాటర్ కలుపుకొని చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నారు. దీనిని మనం ఆపగలుగుతామా లేదా? దీని హైట్ ఎంత. ప్రాజెక్టు ఆ ఎత్తుకు కడుతున్నారా లేదా అనే విషయం లేకుండా గాలిలో సాము చేసినట్లు కాకుండా ముఖ్యమంత్రిగారు అన్ని రాజకీయపార్టీల సలహాలు తీసుకొని ఆపడానికి ప్రయత్నంచేయండి. లేదా ఆంధ్రరాష్ట్ర ప్రజలతోవిశ్వ ప్రయత్నం చేశాము. కట్టడం ఆపలేకపోయామనే విషయం స్పష్టం చేయాలిగానీ చర్చలు, తీర్మానం వలన కాదనీ, తగిన నిర్ణయం కాంగ్రెస్ పార్టీ అధికారం తెలుగు దేశం పార్టీ కలిసి తీసుకోవాలనే ముఖ్యమంత్రిగారు స్పష్టమయిన ప్రకటన దీనిపై చేయాలనీ మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీ పార్వతి :- అధ్యక్షా, విషయం చాలా సామస్యాపూర్వకమయిందే. ఆల్‌మట్టి విషయంలో అటు కాంగ్రెస్, ఇటు బిజెపి జాతీయపార్టీలు అయినందున. భిన్న రాష్ట్రాలలో వారి పార్టీలు ఉన్నందున రకరకాలయిన వాదనలు వినిపిస్తున్నాయి. నేను చెప్పేది ఏమిటంటే, భారతదేశంలో ప్రజాతంత్ర ఫెడరలిజం వ్యవస్థగా 13 పార్టీలతో భారతదేశాన్ని పరిపాలిస్తోంది. దీనికి ప్రధానిగా ఈ 13 పార్టీలచే ఎన్నుకోబడిన వ్యక్తి కావడం విశేషం. ఇదే ఫెడరిలిజం అని చెబుతున్న యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్ ఈ సమస్యపరిష్కారం చేస్తే, ఈరోజు చర్చించవలసిన అవసరం ఉండేది కాదు. ఫెడరలిజం అంటే 13 పార్టీలు సమైక్యంగా ఏర్పడి ప్రభుత్వాన్ని పాలించడం అని మాత్రమే కాకుండా జాతీయ సమస్యలు రాష్ట్ర ప్రయోజనాలకు ఇబ్బంది కలిగించే సమస్య పరిష్కారం చేయడం కూడా ఫెడరలిజం అని భావించి పరిష్కారం చేస్తే బాగుంటుంది. ముఖ్యమంత్రిగారికి ఒక విధంగా ధన్యవాదాలు చెబుతున్నాము. సభలో జీరో అవర్లో ఈ అంశాన్ని ప్రస్తావనకు తెచ్చినప్పుడు వారు ఈరోజే

ఈ అంశానికి అనుమతి ఇవ్వడం, ఎందరో అనుభవజ్ఞులు మాట్లాడటం జరిగింది. ఇందులో రెండు విషయాలు మనప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. ప్రధానంగా ఈ కృష్ణా నదీ విషయానికి వస్తే మహారాష్ట్ర గానీ, కర్నాటక గానీ, ఆంధ్రులు కానీ ఎవరికి వారు మహారాష్ట్రవారు మా రాష్ట్రం లో పుట్టిందనే భావన ఆంధ్రులకు తమ వ్యక్తిత్వాన్ని కాపాడుతోందనే భావన. కర్నాటక వారు మాకు సోదరి వంటిదని వారి అభిప్రాయంవెలిబుచ్చే ఈ సాంస్కృతిక పరమయిన సంబంధాలు కాపాడడానికి ప్రభుత్వం ప్రత్యేక పాత్ర వహించవలసిఉంది. సాంస్కృతిక పరంగా, భాషా పరంగా స్నేహ సంబంధంగా సంవత్సరాల తరబడి కర్నాటక, ఆంధ్ర ప్రక్క ప్రక్కఉండి, సుహృద్భావ వాతావరణం పెంచుకున్న వీటిని సత్సంబంధాలు కాపాడాలనే విషయం దృష్టిలో పెట్టుకోవాలి. మనం చూశాము. తమిళనాడు, కర్నాటక వారు కావేరి జలాల కోసం హింసాత్మక చర్యలు రక్తపాతం జరిగి కొన్నివందల మంది చనిపోవడం జరిగింది. ఉత్తరాన ఇదే పరిస్థితి ప్రాంతీయ తత్వాలతో భాషాపరమయిన అభిప్రాయ భేధాల సృష్టించే ఈ కృష్ణానదీ మిగులు జలాల విషయంలో కర్నాటక ఆంధ్రకూడా హింసాత్మక ధోరణి ఏర్పడేవలసి వస్తుందనే విషయం ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీస్తాము అంటే తన్ను తాను కాపాడుకోవడం ప్రదానమయిన విషయం కనుక, కొన్ని లక్షల ఎకరాలు ఆంధ్ర ప్రదేశ్ నాశనం అయ్యే అవకాశం ఉంది కనుక రైతుల ప్రయోజనాలు కాపాడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది. ప్రధానంగా ఈ పరిస్థితి మన రాష్ట్రానికి వచ్చింది. దీనిని ప్రధానాంశంగా తీసుకొని ఈ సమస్యను పరిష్కారం చేయాలి. మిగులు జలాలవిషయంలో బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం 800 టి. ఎం.సి ఆంధ్రప్రదేశ్‌కు 700 టి ఎం.సి కర్నాటక ప్రభుత్వం వాడుకోవాలి. అదనంగా ఉన్న నీటిని దృష్టిలో పెట్టుకొని కర్నాటక ప్రభుత్వం ఈ వివాదాన్ని లేవదీసిందనే దానిని మనం ప్రధానాంశంగా తీసుకోవాలి. మన రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినే విషయాల గురించి ఆలోచించాలి. మిగులు జలాల విషయం దృష్టిలో పెట్టుకొని మన ముఖ్యమంత్రిగారు హంద్రీ-నీవా గాలేరు - నగరి ప్రాజెక్టులకు శంకుస్థాపనా చేశారు. తెలుగు గంగ కూడా మిగులు జలాలను దృష్టిలో పెట్టుకొనే మన ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. రేపు ఈ జలాలు వారికి ఉపయోగించనప్పుడు వారికికూడా సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. కర్నాటకలో ఎగువ కృష్ణా ప్రాజెక్టు క్రింద అవార్డు ప్రకారం 5.6 లక్షల హెక్టార్లు మాత్రమే సాగుబడికి అవకాశం ఉంటుందని అవార్డులో చెప్పబడింది. కానీ కర్నాటక ప్రభుత్వంఏడున్నర హెక్టార్ల సాగుబడికోసం బచావత్ అవార్డును అతిక్రమించి నిర్మాణం చేస్తున్నారనేది నిర్వివాదాంశం. అసలు ఈ బచావత్ అవార్డు ప్రకారం ఆల్‌మట్టి ప్రాజెక్టును సాగునీటికి ఉపయోగించుకోడానికి వీలు లేదు. అవార్డులో ఆ విధంగాఉంది దానిని అతిక్రమించారు. వారు నారాయణపూర్ వద్ద ఉన్న రిజర్వాయరు నుండి మాత్రమే సాగునీటికి ఉపయోగించాలి. ఆల్‌మట్టిక్రింద కుడి, ఎడమ కాలువలు నిర్మించి ఏడున్నర హెక్టార్ల సాగునీటి కోసం ఈకట్టడం ఎత్తుపెంచడానికి ప్రయత్నించారు. బహుశా ఈ నెలాఖరు వరకు 519 అడుగుల ఎత్తుకు చేరుకొంటుంది. వచ్చే సంవత్సరానికి 524 అడుగులు దాటవచ్చు. ఇప్పటికే ఎగువ జిల్లాల్లో మనకు రావలసిన నీరు మనం నష్టపోయే ప్రమాదకరమయిన పరిస్థితి ఉంది. ఇందులోరాజకీయాలకు అతీతంగా, యుద్ధ ప్రాతిపదిక

మీద ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకోవాలి చర్చ అయింది. ఆ ముఖ్యమంత్రిగారితో చర్చలో చేశారు. ప్రధానమంత్రి గారితో అనేకసార్లు చర్చించడం జరిగింది. ప్రధానమంత్రి కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రిగా కర్నాటక రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకోవడానికే వ్యవహరిస్తున్నారు తప్ప ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకోలేదు. ఈ విషయాన్ని మన ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోకపోతే. సంవత్సరం కండ్లముందే కదిలిపోతుంది. ఎన్నో లక్షల ఎకరాలకు నీరు రాక రైతులు అల్లాడిపోయే ప్రమాదకరమయిన పరిస్థితి రాబోతోంది. ఇందుకోసం ప్రభుత్వం ఫైనల్‌గా ఒకనిర్ణయం తీసుకొవలసి ఉంది. మన రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకోవడం మనకు ప్రధానం. మనం ఈనాడు ఫ్రంట్ గవర్నమెంట్‌ను నిలబెట్టాము. మనంనిలబెట్టిన ప్రధాని ఇప్పుడు రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తుంటే ఈ పరిస్థితి లో ఇంకా సపోర్టు కొనసాగించడం కేవలం అధికారం కోసమే తప్ప రాష్ట్ర ప్రజల కొసం కాదనే ప్రజావిమర్శ వస్తున్నది కాబట్టి ఈ పరిస్థితి గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బారెడ్డి ( కోయిలకుంట్ల) :- అధ్యక్షా. ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాలకు సంబంధించి ఎక్స్‌పర్ట్ కమిటీ ఇచ్చిన ఫైండింగ్‌కు సంబంధించి ఈ సభ కూడా అపోహలో ఉంది.ఇదేదో ఒరగబెడుతుంది. దీనివలన బలమయిన ఎవిడెన్స్ క్రియేట్ అయింది. దీని వలన మనం కర్నాటక రాష్ట్రాన్ని చట్టరీత్యా ఛెల్చి చెండాడవచ్చు అనే అపోహలో మన ప్రభుత్వం కూడా ఉంది. మన శాసనసభలో మాట్లాడినవారు కూడా ఇదేవిధంగా మాట్లాడారు. నాకు తెలిసినంతవరకు గైడ్ చేయాలనే ఉద్దేశ్యంతో మాట్లాడుతున్నాను. First of all this expert committee is not legally constituted. It is neither constituted by the Supreme Court. nor by the Central Government. This only gentlemen's committee. Asit not constituted either by the Supreme Court or has any legal authority...

(Interruptions)

3.00 శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- వీలైనంతవరకూ ఇందులో కాంట్రావర్సీకి పోకుండా
మ॥ దీనినిమెయిన్ టెయిన్ చేస్తేబాగుంటుంది. రాష్ట్ర ప్రయోజనాలున్నాయి. రాష్ట్ర ప్రయోజనాలను గురించి ఆలోచించుకొకుండా మాట్లాడితే మనద్వారా రాష్ట్రం నష్ట పోయే ప్రమాదం ఉంది. దయచేసి ఆవిధంగా మాట్లాకండి.

శ్రీ కె. సుబ్బారెడ్డి :-దీనిని నమ్ముకుంటే మనంమునిగిపోతామని చెబుతున్నాను. మన రాష్ట్ర ఇంటరెస్టు దెబ్బతీయాలని కాదు. లేక తమరి ఇంటరెస్టు దెబ్బతీయాలనీ కాదు. This is not going to help us legally ఇంతవరకూ మాట్లాడమంటారా? And more over it has dominated our right. ఈ డామ్ విషయంలో 524.256 మీటర్ల వరకూ ఫ్యూచర్‌లో రెయిజ్ చేసుకోవచ్చు.. టెక్నికల్‌గా పాజబిలిటీ ఉందని చెప్పడం. This report is totally damaging our rights. అసలు మనకు మెయిన్ పాయింట్ మీదే వ్యతిరేకత వచ్చింది.

(అంతరాయం)

ఒ.కె. అంతటితోస్టాప్ చేస్తాను దాని విషయం. లీగల్గా, డీప్గా పోవద్దని నాకు సలహాలు వస్తున్నాయి. నాకు తెలిసిన విషయం చెప్పాను.నాకు తెలిసిన విషయం. లీగల్ నాలెడ్జ్ వున్నంతవరకూ it is not even going to be admissible as evidence in any Court.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి : సర్, ఒక పక్క మంత్రిగారు మరొక పక్క చీఫ్ విప్గారూ కూర్చుని ఆయనను మాట్లాడనివ్వడం లేదు. నిజాలు బయట పెడితే ఏమవుతుంది.

(అంతరాయం)

**Mr.Speaker:-** Not necessary, Please take you seats.

శ్రీ కె. సుబ్బారెడ్డి :-రాష్ట్రాల మధ్య ఇంటర్ స్టేట్ డిస్ప్యూట్స్ యాక్ట్ ఉంది It has to be decided as per Bachwat Award. బచావత్ అవార్డు లాగ ఈవిషయం పై ఒక కమిటీ వేసుకుని Whether Karnataka in its constructions at Almatti is violating the Bhacawat Award terms...అనే విధంగా ఒక కమిటీని వేయించుకుని చేయవలసింది. That has to be constituted by the Central Government. The Government of India has to take a judge from the Supreme Court and he will decide the matter. That is the legal position and procedure. The proceedings of such procedure is only binding. మనం ఇప్పుడు ఆల్మట్టి విషయంలో బచావత్ అవార్డుకు సంబంధించినంతవరకూ వయొలెట్ చేస్తుంది కనుక బచావత్ అవార్డును ఇంప్లిమెంట్ చేయమని సెంట్రల్ గవర్నమెంటును ప్రశ్న వేయవలసిన అవసరం ఉంది. అది లీగల్ యాస్పెక్ట్. వారు ఎవరినీ లెక్కపెట్టకుండా ఆల్మట్టి డామ్ కడుతున్నందువల్ల ఆంధ్రరాష్ట్రంలో కృష్ణానదిపై ఉన్న ఎగ్జిస్టింగ్ ప్రాజక్టులకు నీళ్ళుపోతాయి. ఇందులో దురుద్దేశ్యం ఏమిటంటే. కృష్ణా నదిలోఎక్సెస్ వాటర్ ఉండి అది ఆంధ్రప్రదేశ్కు పోయింది కనుక వచ్చే కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎక్సెస్ వాటర్ ఏమాత్రం ఒక చుక్క భాగము ఇవ్వడానికి అవకాశం లేకుండా ఆ ఎక్సెస్ వాటర్ను కర్నాటక వారు ఉపయోగించేకోవాలనే దురుద్దేశంతో వారుపోతున్నారు. మనకు ఉన్న ఎగ్జిస్టింగ్ రైట్స్ పోతున్నాయి. రేపు కట్టబోయే ఫ్యూచర్ ప్రాజక్టుల రైట్స్ పోతున్నాయి కనుక మన అన్నపూర్ణయైన ఆంధ్రరాష్ట్రం ఈప్రాజక్టు కట్టడం వల్ల అన్నమో రామచంద్రా అనవలసివస్తుంది.

నేను ఎక్కువ చెప్పను, ఇక్కడ అందరూ డిస్కస్ చేశారు. ఏమి చెయ్యాలి ఈ స్టేజ్లో అంటున్నారు. అక్కడ కర్నాటక రాష్ట్రంలో వినేవారు లేరు. అక్కడ కర్నాటక రాష్ట్రం వారికి దేవెగౌడ సపోర్టు ఉన్నారు. మనం దేవెగౌడను ఎందుకు సపోర్టు చెయ్యాలి? మన అన్నిపార్టీలు కలిసి మనం ఎం.పిల సపోర్టు విత్డ్రా చేసుకుని సర్వైవ్కాగలము. మనకుఎంత బాధ్యతుందో కాంగ్రెసు వారికి అంత బాధ్యత ఉంది. అన్ని పార్టీల వారికి అంతేబాధ్యత ఉంది. కనుక మనకు ఇక వేరే మార్గంలేదు. దయచేసి.

(అంతరాయం)

**Mr.Speaker:-** That is the legal aspect. Please take your seat.

(Interruptions)

That is a different matter, Please take your seat.

శ్రీ కె. సుబ్బారెడ్డి :- దేవెగౌడ మన రాష్ట్ర హక్కులను హరిస్తున్నారు. కాబట్టి ఆయనకు సపోర్టు విత్‌డ్రా చేయవలసిందిగా కోరుతున్నాను... సర్. మైకు ఇవ్వండి.

**Mr.Speaker:-**This is a serious issue, please confirm to the issue. We have no time

(అంతరాయం)

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :- మీ శాసన సభ్యునికి కూడా మాట్లాడే అవకాశం ఇవ్వకపోతే ఎట్లా సర్ ?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- ఆయన మా శాసన సభ్యుడు ఏమీ కాదు. ఇప్పుడు మా పార్టీలో ఉన్నారు కాని మొన్నటి వరకూ మీ పార్టీలో ఉండి ఇక్కడకు వచ్చారు. అందుకే మీ బుద్ధులు వచ్చాయి ఆయనకు.

(అంతరాయం)

**Mr.Speaker:-**In what way you are concerned? (adressing congress benches) please take your seats.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :- ఇదే అన్యాయం సర్.మాట్లాడేఅధికారం లేకపోతే ఎట్లా?

**Mr.Speaker :-** I have permitted him an d stopped him. For that, in way you are concerned? please take your seats.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :- నిజాలు చెబితే వారి పార్టీలో ఉండకూడదా? ఇక్కడ చర్చించకపోతే ఇంక ఎక్కడ చర్చిస్తారు? మీరే కదా సర్, పర్మిట్ చేశారు?

**Mr.Speaker:-** Yes, I have permitted him and stopped him. Both I have done.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :- ఒక శాసనసభ్యుని గొంతు నొక్కేస్తే ఎట్లా సర్?

**Mr.Speaker:-** It is my prerogative, please take your seat.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, ఈ రోజు మనం అందరమూ కలసి ఒక ముఖ్యమైన విషయాన్ని మాట్లాడుకుంటున్నాము. రాష్ట్ర ప్రయోజనాలనుకాపాడడం కోసం, వీలైతే ఎవరెవరికి ఎంతెంత శక్తి ఉంటే ఆ శక్తి మేరకు రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడం కోసం ముందుకు రావాలి కాని స్వార్థ ప్రయోజనాల కోసం వ్యక్తిగత ప్రయోజనాల కోసం,రాష్ట్ర

ప్రయోజనాలను తాకట్టు పెట్టే పరిస్థితి వస్తే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఎవరినీ ఎక్స్‌క్యూజ్ చెయ్యరని సభాముఖంగా తెలియచేస్తున్నాను. వారు ఏ పార్టీ వారైనా కావచ్చు. ఏ వ్యక్తులైనా కావచ్చు. రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినే పరిస్థితి వచ్చినా, వారు సహకరించిన వారు వపోర్టు చేసినా అటువంటి వ్యక్తులు చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోతారు తప్ప మరొకటికాదు.

చాలామంది మాట్లాడారు. ఈరోజు ఒకసారిపరిశీలించినట్లయితే 1978 నుండి ఆల్‌మట్టి డామ్ వర్క్సు జరుగుతున్నాయి. 1978 నుంచి కేంద్రంలో రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం చాలా సంవత్సరాలు - ఎప్పుడో 1.2 సంవత్సరాలు తప్ప మిగిలిన సంవత్సరాలలో అధికారంలో ఉంది.

3.10. ఈనాడు ఆల్‌మట్టి డ్యాం రికార్డ్సు మొత్తంగా చూసినట్లయితే ఎన్. టి. రామారావు

మ. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రెండు సార్లు 21.9.87న 25.3.89 న రాజీవ్‌గాంధీగారికి లెటర్స్ వ్రాసారు. వీరి చరిత్రలో ఒక్కసారి అది కూడా విజయ భాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 25.2. 94 న మాత్రమే ఒక లెటర్ వ్రాసారు. తరువాత సుమారు 17లెటర్స్ నేను ప్రధానమంత్రిగారికి మిగిలిన మంత్రులకు వ్రాసాను,

(అంతరాయం)

ఈనాడు ఇన్నీ కరస్‌పాండెన్స్ చేసాము. ఈనాడు ఎక్స్‌పర్ట్ కమిటీలో చాలా క్లియర్‌గా తెలుగు గంగ ప్రాజెక్టు నుండి సర్‌ప్లస్ వాటర్ వాడుకోడానికి అధికారం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ లోయర్ రైపేరియన్ స్టేట్‌కాబట్టి అన్నారు. 100 సంవత్సరాలలో 75 సంవత్సరాలు నీళ్ళు అనుకొన్నట్లు వస్తాయి. 25 సంవత్సరాలు రావు. ఆ విధంగా రాని సంవత్సరాల్లో నష్టపోయేది మీరే. వచ్చే సంవత్సరాల్లో ఈ వాటర్‌ని వాడుకోవచ్చు అని బచావత్ అవార్డ్‌లో క్లియర్‌గా ఉంది. ఈ ఆర్గ్యుమెంట్‌ని బేస్ చేసుకొని ఎన్.టి.రామారావు ముఖ్యమంత్రి అయిన తరువాత తెలుగు గంగ ప్రారంభోత్సవం చేసారు. ఈ దేశాన్ని, ఈ రాష్ట్రాన్ని ఇన్నిసంవత్సరాలు పరిపాలించిన వీరికి క్రొత్త ప్రాజెక్టులను ప్రారంభించాలనీ, సర్‌ప్లస్ వాటర్ వాడాలనీ, బచావత్ అవార్డ్ ఉందనీ ఏదీ కూడా కాంగ్రెస్ పార్టీకి తెలియలేదు.

(అంతరాయం)

శ్రీ యం. కోదండరెడ్డి :- రాజకీయం చేయవద్దని అన్నారు.

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు :- నేను రాజకీయం చేయడం లేదు.

మిస్టర్ స్పీకర్ :- లెట్ హిమ్ కంప్లీట్ .

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- ఈరోజు ఒక విషయం ఆలోచించాలి. రాష్ట్ర ప్రజలు ఆలోచించాలి. ఈ హౌజ్ ద్వారా రాష్ట్ర ప్రజలు తెలుసు కోవలసిన అవసరం ఉంది. ఈరోజు బి. జె.పి. అధికారంలో లేదు. కమ్యూనిష్టు పార్టీలుఅధికారంలో లేవు. అధికారంలో ఉన్నది వీరే. తప్పులు చేసింది వీరే. తప్పులుచేసారని చెప్పబోతేనే ఇంతకలవర పడుతుంటే నాకు అర్థం కావడం లేదు.

(అంతరాయం)

ఈవాడు సర్‌ప్లస్ వాటర్ విషయం వచ్చినప్పుడు మొట్ట మొదటిసారిగా సరప్లస్ వాటర్ ఉందని, వాడుకోవాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలను కాపాడు కోవాలని చెప్పింది మొట్ట మొదటి వ్యక్తి ఎన్. టి. రామారావు అని పదే పదే చరిత్రలో ఉండే సత్యం. ఇది వాస్తవం.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- అటువంటి వ్యక్తినే వెన్నుపోటు పొడిచారు. పదవి నుండి దించారు.

(అంతరాయం)

అవసరం ఉన్నప్పుడు పొగడండి......

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు :-నేను ఇప్పుడు ఒక్కటే చెప్పదలచుకొన్నాను. ఈరోజు ఈ లెటర్ చూపినట్లయితే ఏమి పనిష్మెంట్ ఇవ్వాలో వారినే చెప్పవలసిందిగా కోరుతున్నాను. 20.11.95న రంగయ్యనాయుడుగారు నాకు లెటర్ వ్రాసారు

The Tribunal has considered a Scheme "B" which envisaged utilisation of average flow in Krishna river. For implementation of the scheme it was envisaged to set up a Krishna Valley Authority, it have ensured fuller utilisation of water of Krishna river. However, the Tribunal did not include the Scheme "B" in its final order అని మాట్లడుతూ I am like to suggest that the issue of establishment of Krishna Valley Authority should be taken up on priority so that various projects in the Krishna basin which are pending due to non-resolution of inter-state issues such as Telugu Ganga Project and other projects of Andhra Pradesh, Upper Krishna Stage-II Project of Karnataka, Bhimpuri pumped storage priorit of Maharashtra may be cleared. అంటే ఈ రాష్ట్ర ప్రయోజనాలను తగులబెట్టే విధంగా ఆరోజు మంత్రిగా ఉన్న వ్యక్తి నన్ను అడిగారు. మీరు ఒప్పుకుంటావంటే ఆల్‌మట్టి ప్రాజెక్టు క్లియర్ చేయడం కోసం తెలుగుగంగ ప్రాజెక్ట్ క్లియర్ చేస్తామన్నారు. నేను అప్పుడు ప్రధానమంత్రికి లెటర్ వ్రాసాను. 17.3.96న పి.వి. నరసింహారావు, ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు నేను ఈ ఆబ్జెక్షన్ అన్ని వివరిస్తూ మా అధికారులు ఉన్నారు. మీరు ఈ మీటింగ్ పెట్టరు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టే విషయంలోతెలుగు దేశం పార్టీ రాజీపడదని నేను స్పష్టంగా లెటర్ వ్రాసానని తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఈరోజు ఎక్స్‌పర్ట్ కమిటీతో ఎన్నో సార్లు పోరాడాము. పి.వి. నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు కేంద్రంలో వాటర్ రిసోర్సెస్, మినిస్టర్‌గా రంగయ్య నాయుడుగారు ఉన్నారు. ఆ రోజు ఈ రాష్ట్రంలో ఉన్న వీరికి . కేంద్రంలో ఉన్న మంత్రులకు వీరి ప్రధానమంత్రికి ఈ విషయం తెలియదా? ఈరోజు ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్ట్ ఇచ్చారు. ఈ విషయం మనం ఆలోచించాలి. నలుగురు ముఖ్యమంత్రులు..

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి :- దీనికి శాంక్టిటీ ఏమిటి?

(అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు :- రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు..

(కాంగ్రెసు సభ్యులు తమ స్థానాల్లో నిలబడ్డారు)

(అంతరాయం)

3.20 మ. శ్రీ పి. జనార్ధన్ రెడ్డి : - రైతుల విషయాన్ని డైవర్ట్ చేయాలని ఈ విషయాలన్నీ చెబుతున్నారు.

(అంతరాయం)

**Mr.Speaker:-** I do not permit. We are discussing very important issue. Please take your seats. Let him complete his reply.

శ్రీఎం. కోదండరెడ్డి :- ముఖ్యమంత్రి గారు ఈ విధంగా మాట్లాడటం మంచిది కాదు. సొల్యూషన్ చెప్పమనండి.

(అంతరాయం)

**Mr.Speaker : -** Your leader spoke. I don't permit you. It seems, you are not interested in running of the business. Please take you seat. రిప్లయి అయిన తరువాత మెంబర్స్ కావాలంటే క్లారిఫికేషన్స్ ఒకటి, రెండు అడగవచ్చు. This is not the way. You are the senior Member. If you all co-operate the Chair, we will be able to take up the proceedings.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, 22.4.1978న ప్లానింగ్ కమీషన్ పర్మిషన్ ఇచ్చింది. ఏదైతే కె. డబ్ల్యు .డి..టి వారికి నారాయణ్ పూర్ లెఫ్ట్ కెనాల్ ద్వారా, అదేమాదిరిగా 40వేల ఎకరాలకు ఆల్‌మట్టి లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ద్వారా ఇరిగేషన్ ఫెసిలిటీలు లేవు. మొట్టమొదటి సారిగా 1978లో దీనికి ప్లానింగ్ కమీషన్ పర్మిషన్ ఇచ్చింది. 26.2. 1985న డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఎఫ్.ఆర్.ఎల్. 524 మీటర్లకి ఆల్‌మట్టి ఎత్తు పెంచుకోవచ్చని ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ ఇచ్చారు. ఆ రోజు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని తెలియజేస్తున్నాను. 15.10.1986న టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ ఆఫ్ ప్లానింగ్ కమీషన్ టెక్నో ఎకనమిక్ క్లియరెన్స్ ఆఫ్ ఎపిగరీ స్కీమ్‌కి ఆరోజు పర్మిషన్ ఇచ్చారు. అదే మాదిరిగా 5.4.1989న కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది. మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ గేజ్ క్లియరెన్స్‌ఫర్ హైట్ 524 ఎత్తు కట్టుకోవచ్చని స్టేజ్ 1 ఫేజ్ 2, 524 కి పోవచ్చని ఆరోజు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉండి పర్మిషన్ ఇచ్చింది. 1989న మినిస్ట్రీ ఆఫ్ వాటర్ రిసోర్సెస్‌ని ఏర్పాటు చేశారు. బ్యాంకు కోసం వారు అడిగినప్పుడు ఆల్‌మట్టి డ్యాం హైట్ 528.75 మీటర్లకి పెంచవచ్చని

ఆరోజు క్లియరెన్స్ ఇచ్చారు. 1990 లో ప్లానింగ్‌కమీషన్ రిజెక్ట్ యు.కె.పి. స్టేజ్ 1 ప్రాజెక్ట్‌కి 524 మీటర్స్‌కి పోవచ్చని ఎఫ్.బి. ఎల్. లెవెల్ వస్తే 528కివెళ్ళ వచ్చని మీరు పర్మిషన్ ఇచ్చారు. శ్రీ పి.వి. నరసింహారావుగారు ప్రధానిగా ఉన్నప్పుడు 17.1.1996లో చాముండి పవర్ కార్పొరేషన్‌కి ప్రిన్సిపాల్ క్లియరెన్స్ 1107 మెగావాట్ల పవర్ జనరేట్ చేసుకోవచ్చని ప్రిన్సిపుల్ సాంక్షన్ ఇచ్చారు. ఇటీవల మా స్టేట్ మినిస్టర్ ఢిల్లీలో ఉన్నప్పుడు అడ్డంపడితే దానిని రివర్స్ చేసి పంపించారు. ఆయన స్టేట్ మంత్రిగా ఉంటే పోర్టు పోలియో ప్రధానమంత్రి దగ్గర ఉంటే ఆయన అర్థం పెట్టుకొని నెగెటివ్ చేశారు. వేర్ ఆజ్ మన రాష్ట్రం నుంచి వీరు ప్రధాన మంత్రిగా చేసి కేంద్రములో మంత్రులుగా చేసి ఈ క్లియరెన్స్‌లన్నీ ఇచ్చారు. రాష్ట్రంలో కేంద్రములో మీరు ఉన్నప్పుడే ఇన్ని క్లియరెన్సులు ఇచ్చారు. ఆరోజు మనమందరం పోరాడాము. కనీసం నలుగురు మంత్రులు 7గురు ఎక్స్‌పర్ట్స్ మొత్తం ఆల్ ఇండియా లెవల్లో డిఫరెంట్ స్టేట్స్‌లో ఎక్స్‌పర్ట్‌లు వెళ్ళేమన దగ్గర ఇన్‌ఫర్మేషన్ లేని పరిస్థితిలో ఇన్ని సంవత్సరాలు మనం పరిపాలిస్తే కనీసం రికార్డులు లేవు. లెటర్స్ పోనీయండి. ఆల్‌మట్టి ఎక్కడ ఉంది? నారాయణపూర్ ఎక్కడ? ఏమేమి కడుతున్నారు అని ఉండదని ప్రశ్నించే ఒక్క డీటేల్స్ లేవు. కేంద్రం డీటేల్స్ ఇచ్చే పరిస్థితి లేదు. 20 సంవత్సరాలుగా మీరు అక్కడ ఇక్కడ పరిపాలించారు. ప్రధానమంత్రులుగా ముఖ్యమంత్రులుగా పని చేసిన వ్యక్తులు ఎప్పుడూ పట్టించుకోలేదు. ఈ ఆల్‌మట్టి ఇష్యూ ఎప్పుడైతే పేపర్‌లో వచ్చిందో. నాడు పబ్లిక్ ఇష్యూకి వెళ్ళినట్లు శ్రీ విద్యాసాగర్ రావు కూడా చెప్పారు. పేపర్‌లోకూడా వచ్చింది. ఆరోజే తీర్మానము చేసి పంపించాము. దీనిపైన యాక్షన్ తీసుకోలేదు. కేంద్రములో కర్ణాటకకు సంబంధించిన శ్రీ దేవెగౌడ ప్రధానిగా ఉన్నా రాజీ పడకుండా నేను పోరాడుతున్నాను.

(అంతరాయం)

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల) :- ఇప్పుడేమి చేశారు ?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- వినండి. ఏమి చేశామో చెపుతాను. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా మిగులు జలాలు పంచుకొంటామంటే, రెండు సమావేశాలు పెడితేఅక్కడ ఉన్న ఫ్లోర్ లీడర్స్‌అందరూ అప్పుడు నేను అపోజిషన్‌లో ఉన్నాను. రికార్డులు ఉన్నాయి. అప్పుడుగొడవ చేస్తే చెన్నారెడ్డిగారు సరెండరై నేను ఆ మాటను అనలేదు అన్నారు. నేను పంచుకోడానికి సిద్ధముగా లేనని చెప్పించే విధంగా మేమందరం ప్రయత్నం చేశాము. అదే విషయం ఇప్పుడు శ్రీ నాగేశ్వరరావు గారు చెప్పారు. ఇది వాస్తవము. కాంగ్రెస్ వారుఏదైతే అనుకొంటున్నారో, మన రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టాలంటే ఆవిధముగా చేయాలంటే ఒక్క రోజు పని. మీ మంత్రులు వ్రాసిన లెటర్స్ ఉన్నాయి. మీ ముఖ్యమంత్రులు ప్రతిపాదించిన ప్రతిపాదనలు ఉన్నాయి. మీ ప్రయోజనాలు ఆంధ్ర రాష్ట్రంలోనే కాదు ఉన్నఅన్నిరాష్ట్రాలు ఎక్కడా వాటంగా ఉంటే అటు పోతారే తప్ప ఈ రాష్ట్రాన్ని కాపాడాలని ఎప్పుడూ మీరు అనుకోలేదు. ఈరోజు ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్ట్ ఇచ్చారు. చాలా మంది లీగల్‌సాంగ్‌టిటీ గురించి అడిగారు. యునైటెడ్ ఫ్రంట్ పార్టీ ఎక్స్‌పర్ట్ కమిటీని నామినేట్ చేసింది. ఆ రోజు ప్రధానమంత్రి చైర్మన్‌గా ఉన్నారు. ఆయనే ఈ కమిటీని అక్సెప్ట్ చేశారు. ఆరోజు కర్ణాటకకు వెళ్ళి

సందర్శిస్తామంటే అక్కడి వారు రానీయమని అన్నారు. ఆజిటేషన్స్ చేశారు. కాని ఏ మాత్రం
భయపడకుండా వీరు వెళ్ళారు. మన ఆఫీసర్స్ వెళ్లారు. మొత్తం రిప్రజంట్ చేశాము. వారి
దగ్గరకు వెళ్ళి మొత్తం సమాచారం ఇచ్చాము. ఇంతవరకు సర్‌ప్లస్ వాటర్ గురించి మేము
మాట్లాడుతున్నాము. మీరు మాట్లాడడం లేదు. మీకు ఇంట్రస్ట్ లేకపోవచ్చు. కనీసం నలుగురు
ముఖ్యమంత్రులు నాలుగు రాష్ట్రాలు ఈరోజు ఆంధ్రరాష్ట్రం సర్‌ప్లస్ వాటర్ గురించి అంటున్నారో
వారికి రైట్ ఉంది. ఎస్. ఎల్.బి.సి. ఎస్. ఆర్.బి.సి తెలుగు గంగ ఈ మూడు ప్రాజక్టులు వారు
కట్టడం సమంజసమేనని కరెక్టేనని అంటున్నారు. రెండువేల సంవత్సరం తరువాత వారికి రైట్స్
రాకపోవచ్చు. కానీ అంత వరకు ఈ వాటర్ ఏ విధంగా అయినా వారు ఉపయోగించుకోవచ్చని
చాలా క్లియర్‌గా రిపోర్ట్ ఇచ్చారు. రెండవ విషయంకూడా స్పష్టంగా చెప్పారు. కర్నాటక వారు
ఆల్మట్టి విషయంలో ఏదైతే కట్టుకుంటున్నారో ఎట్టి పరిస్థితులలో మీరు సర్‌ప్లస్ వాటర్ స్కీమ్
బి వస్తుందని, పోలవరం డైవర్షన్ వస్తుందని మిగిలిన ప్రాజక్టులను పెట్టి మొత్తం ఎత్తు
కడతామని అంటున్నారు. అది సమంజసం కాదు. ఈరోజు మీ వర్క్స్ స్టాప్ చేయండి మీ గేట్స్
హైట్ 519.ఁకే స్టాప్ చేయండి. దీనివల్ల మీ రైట్ ఏదైతే ఉందో మీరు దానిని ఉపయోగించుకోవచ్చు.
ఒకవేళ ఎప్పుడైనా స్కీమ్ బి వస్తే ఆరోజు మళ్ళీ మీరు ఆలోచించుకొని గేట్స్ పెంచుకోవానికి
అవకాశం ఉంది. అంత వరకు పెంచకూడదని ఆ రిపోర్ట్‌లో స్పష్టముగా ఇచ్చారు. ఆంధ్ర రాష్ట్ర
ప్రయోజనాలు ఎవరైనా ఆశిస్తే మనకు న్యాయం జరగడం కోసం న్యాయం మనవైపు ఉంది
కాబట్టే నలుగురు ముఖ్యమంత్రులు చెప్పారు. వేరే రాష్ట్రానికి సంబంధించిన ఇక మంది
ఇంజనీర్స్‌కూడా చెప్పారు. దీనిని కూడా విలువలు పలవలు వర్తించే పరిస్థితి మీ దగ్గర
3.30 ఉందంటే నిజంగా నేను చాలా బాధ పడుతున్నాను. ఎందుకంటే ఒకన్యాయం కోసం
మ॥ మనంవెళ్ళాము. నలుగురు పెద్ద మనుషులుచెప్పారు. ఆ రిపోర్టు వచ్చింది. ఈరోజు
ఆ రిపోర్టును ఉపయోగించుకుని మనం అందరం కలిసి ఒత్తిడి తెచ్చి న్యాయం కోసం పోరాడ
వచ్చు. కనుక మీరంతా ఆపోరాటానికి నైతిక బలం ఇవ్వాల్సిందిపోయి. మీరు ఆ రిపోర్టును
తప్పు, మేము ముందు ఏదోచేశాం. ఇప్పుడు ఏదోచేయలేదని అంటే చాలా బాధాకరంగా
ఉంటుందని తెలియ చేసుకుంటున్నాను. ఈ రోజు కర్నాటక వారు పైనున్నారు.. వారు పైన
ఉన్నారు కనుక ప్రాజెక్టులు కడుతున్నారు. లేకపోతే ఈ మాదిరి చేసే సమస్య ఉండేది కాదు.
ఆ ఒక్క ఆలుసుతో వారుమన రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ప్రయత్నం
చేస్తున్నారు. కనుక నేను మిమ్ములనందరినీ కోరేదిఏమంటే రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే
పరిస్థితులను రానీయకండి. రాష్ట్ర ప్రజలను ప్రజా ప్రతినిధులు అయిన మిమ్ములనందరినీ నేను
ఆ విషయం మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. దీనిని రాజకీయం చేయకండి. మనకు ఎన్నో
సమస్యలు ఉన్నాయి. వాటిపైన పోరాడండి. ప్రజలు మనంమంచి పనులు చేస్తే మనకు ఓట్లు
వేస్తారు. ప్రజలంతా వాచ్ చేస్తున్నారు. ఎవరు ఏవిధంగా ప్రవర్తిస్తున్నారో వారు చూస్తున్నారు.
ఈరోజు కర్నాటక వాళ్ళు అల్‌మట్టి డ్యాం విషయంలో అది అన్యాయం అయినా సరే అంతా
ఒక్కటై మాట్లాడుతున్నారు. విద్యాసాగరరావుగారు చెప్పారు. ఈ రోజు కర్నాటక బిజెపి ఉంది.
కాంగ్రెసు ఉంది. నేను మిమ్ములను అందరిని ఒక్కటే అడుగుతున్నాను. ఈ రిపోర్టు
రాకముందు వాళ్ళు ఏమి మాట్లాడినా బాగుండేది. నేను ఈ ఒపీనియన్‌ను నేషనల్

ఒపీనియన్‌గా భావిస్తున్నాను. మనం చెప్పుకుంటే మనది న్యాయం అని మనం అంటాము. వాళ్ళు చెప్పుకుంటే వాళ్ళది న్యాయం అని వాళ్ళు అంటారు.

నలుగురు ముఖ్యమంత్రులు .నాలుగు రాష్ట్రాలకు చెందినవారు, నాలుగు పార్టీలకు చెందిన వారు ఉరిపోర్టును ఇచ్చారు. మరి మనం ఈరోజు ఈవిషయం ఆలోచించవలసిందే. పెద్ద మనుషులు చెప్పారు. న్యాయం ఉంది కాబట్టి బి.జె.పి కానీ, కాంగ్రెసు కానీ. మీరు కూడా ఢిల్లీలో నేషనల్ పార్టీలు ఉన్నాయి కాబట్టి. మీరు వారి దృష్టికి తెచ్చి,ఒత్తిడి తెచ్చి ఆంధ్ర రాష్ట్రంలో న్యాయం ఉంది కాబట్టి న్యాయంవైపు పోరాడవలసిందిగా మీ ప్రతి ఒక్కరికీ నేను విజ్ఞప్తి చేసుకుంటున్నాను.

వ్యక్తిగతంగా మీరు ఎన్నోవిషయాలు చెప్పారు. రామస్వామిగారు ఒక అనుమానం వ్యక్త ంచేశారు. డ్యాం ఎత్తు ఎంత అని అడిగారు ? ఎత్తును గురించి మనం ఆలోచిస్తే అది వారు ఎప్పుడో కట్టారు. 509 క్రస్ట్ గేట్స్ వస్తున్నాయి. ఆగేట్స్ 24 మీటరు మాత్రమే పెట్టాలి. మనం 19మీటర్లుమాత్రమే పెట్టాలని మనం ఆలోచిస్తున్నాం. మధ్యలో గ్యాప్ 509 నుంచి 524 వరకు ఎంతవరకు ఉంటేబాగుంటుందో ఎంత పెట్టాలని మనం ఆలోచిస్తున్నాము. మనం 519.6 పెట్టగలిగితే మన రాష్ట్ర ప్రయోజనాలను కాపాడు కోవచ్చు. లేకపోతే మన రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినే అవకాశం ఉంది. కనుక మనంఅందరం ఆలోచించి ఈ సమస్య గూర్చి సమన్వయంతో ఆలోచించాలి. మీ అందరూ నాతో సహకరించండి. తీర్మానంతో అయిపోతుందని కాదు. మనం ఇంతకు ముందు రెండు తీర్మానాలు పాస్ చేశాము. నేను మళ్ళీ ఈరోజు ఒక తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను. వ్యక్తిగతంగా మీ డెసిషన్స్ చెపితే వాటిని కూడా నేను కన్సిడర్ చేసి. రాష్ట్ర ప్రయోజనాలకు కృషిచేస్తానని తమ ద్వారా మనవి చేస్తున్నాను. మీ అందరికీ ఈ తీర్మానాన్ని మీటేబుల్స్‌కు సర్క్యులేట్ చేస్తాను. కాబట్టి మీ అందరూ కూడా యునానిమస్‌గా ఈతీర్మానాన్ని పాస్ చేసి అదేవిధంగా మీరంతా సహకరించాలని. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని తెలుపుతూ మీ అందరి దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

## ప్రభుత్వతీర్మానం

"కృష్ణానదిపై ఆల్మట్టి డ్యామ్ మరియు ఇతర ఇరిగేషన్ ప్రాజక్టులు , విద్యుత్ ప్రాజక్టుల నిర్మాణం వెంటనే ఆపుచేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుట గురించి"

**Sri N.Chandra Babu Naidu:** Sir, I beg to move:

"That this House unanimously resolves to request the Government of India (i) to direct the State of Karnataka to stop forthwith further construction of Almatti Dam and all other irrigation and power schemes coming under the Upper Krishna Project as a whole and (ii) to cancel all approvals/sanctions/

clearances in Principal clearances granted by the Union of India through its various Ministries and Agencies to various projects coming under the Upper Krishna Project after the KWDT Award came into force and (iii) to stop financial assistance to Almatti Dam and allother schemes coming under the Upper Krishna Project through its Ministries or any of its financing Agencies."

**Mr.Speaker :-** Motion moved. Now, the question is:

'That this House unanimously resolves to request the Government of India(i) to direct the State of Katnataka to stop forth with further construction of Almatti Dam and all other irrigation and power schemes coming under the Upper Krishna Project as a whole and (ii) to cancle al approvals/sanctions/clearances in Principal clearances granted by the Union of India through its various Ministries and Agencies to various projects coming under the Upper Krishna Project after the KWDT Award came into force and (iii) to stop fianancial assistance to Almatti Dam and all other schemes coming under the Upper Krishna Promect through its Ministries or any of its financing Agencies."

(Pause)

The Resolution was adopted.

శ్రీ పి.జనార్దన్ రెడ్డి :- అధ్యక్షా. నాకుఅవకాశం ఇవ్వండి. ముఖ్యమంత్రిగారు అన్ని చెపితే నేను ఆ విషయంలోనే చెప్పేందుకు ఒకనిమిషం సమయం ఇవ్వండి. ఈ ఆల్మట్టిడ్యాం కట్టడం వల్ల మనకువచ్చే బచావత్ అవార్డ్ ట్రిబ్యునల్ ప్రకారం మనకు అసలు జలాలు రావని ఇంతకుముందు ముఖ్యమంత్రి గారు రెండుసార్లు తీర్మానాలు చేశారు. అవి మొదటిది 22.3.1996 లోనూ, రెండవది 17.7.1996 లోనూ ముఖ్యమంత్రిగారుచెప్పారు. మరి ఇప్పుడు జ్యోతిబసు ఆధ్వర్యంలో ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేశారు. అందులోఅస్సాం. బీహార్, కర్నాటక ముఖ్యమంత్రులు ఉన్నారు. వారంతా ఒకనిర్ణయం చేశారు. మనం అంతా సంతోష పడాలని అంటున్నారు. అందులో మిగులు జలాల గురించి చెప్పారు కాబట్టి సంతోషపడాలని. అసలు జలాలే లేనప్పుడు మిగులు జలాలు ఎక్కడనుంచి తెస్తారు? ఈ ఆల్మట్టి డ్యాం కట్టిన తరువాత అసలు జలాలే రావు. ఇక మిగులు జలాలప్రశ్న ఎక్కడ ఉంటుందని నేను అడుగుతున్నాను. పి.వి.రంగయ్యనాయుడు,ఎం.ఎస్ రెడ్డిగారు

ఈ విషయంలో లెటర్స్ రాయడం జరిగింది. దీనికి ఆనాడే పర్మిషను ఇచ్చారు. వాళ్ళు ఎప్పుడెప్పుడు పర్మిషను ఇచ్చారో టేబుల్స్‌పైన పెట్టండి. నేను రిజల్యూషన్‌కు వ్యతిరేకంగా చెప్పడంలేదు. దానికి సపోర్ట్ చేస్తాను. అయితే 509 మీటర్స్‌కు ఇంతకు ముందు ఫస్ట్ స్టేజ్‌లో పర్మిషను ఇచ్చారని చెప్పారు సెకండ్ స్టేజ్ మాత్రమేములో పర్మిషను ఇచ్చారని ప్రక్కన రాజేశ్వర రావుగారుచదివారు మీరు అదె లెటర్‌లో లాస్ట్ పేరా చదివి చూడండి.

మిస్టర్ స్పీకర్ :- అవసరం లెదు

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :- ఇక్కడ లాస్ట్ పేరా చదువుతాను చూడండి.

"Clearance has been given only to stage I of the Project and Stage II of the Project is still under examination in the Central Water Commission. The Commission have been directed to examine the project strictly in accordance with the provision of the Krishna Water Tribunal Award."

**Mr.Speaker** - You have already discussed. Please take your seat.

The House is adjourned to meet again tomorrow at 9.00 AM.

(Then the House adjourned at 3.38 PM to meet again at 9.00 a.m. on Thursday, the 20th March 1997.)

— ★ — ★ — ★ —

4. 1997, భారత స్టాంపు (ఆంధ్రప్రదేశ్ రెండవ సవరణ) బిల్లు

5. 1997, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసులకు నియామకములలో రిజర్వేషనుల క్రమబద్ధీకరణ బిల్లు (ప్రతి పాదించబడినది)

7. 1996-97 సంవత్సరమునకు వ్యయపు అనుబంధ అంచనాల సమర్పణ 404

8. 1997 - 98 సంవత్సరమునకు బడ్జెట్ (ఆదాయ వ్యయపట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన (పద్నాల్గవ రోజు) 405

1. అభ్యర్థన నెం . XXIV - సాంఘిక సంక్షేమం
2. అభ్యర్థన నెం . XXVII - మహిళా, శిశు సంక్షేమం
3. అభ్యర్థన నెం . XXV - గిరిజన సంక్షేమం
4. అభ్యర్థన నెం . XXVI - గిరిజన ఉప ప్రణాళిక (ప్రతిపాదించబడినది)

9. ప్రకటన : 424

"ప్రభుత్వ విద్యా సంస్థల పనితీరును మెరుగుపరచేందుకు చేపట్టవలసిన చర్యల గురించి"

10. అర్జీల సమర్పణ 425

11. సభకార్యక్రమం 427

12. ప్రకటన : 430

అల్‌మట్టి డ్యామ్ నిర్మాణంపై ముఖ్యమంత్రి ప్రకటన

13. ప్రభుత్వ తీర్మానము : 472

"కృష్ణానదిపై అల్‌మట్టి డామ్ మరియు ఇతర ప్రాజక్టులు, విద్యుత్ ప్రాజక్టుల నిర్మాణం వెంటనే ఆపు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుట గురించి"
(ఆమోదించబడినది)

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."